RNI No. APTEL/2003/12253

# భావవీణ

కళలు, సాహిత్య సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక

ज्ञान-विज्ञान विमुक्तये
UGC
University Grants Commission
UGC Care List Group - 1
Journal Sl. No 34 under
Arts and Humanities
Category

# BHAVA VEENA

Journal of Arts, Literary, Culture & Language Study

Vol : 19 Issue No. 1 (2) Monthly January (2) 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-



## పింగళి లక్ష్మీకాంతం




మాతెలుగు తల్లికి మల్లెపూదండ - మాకన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

Journal of Arts, Literary, Culture & Language Study

(కళలు - సాహిత్య-సాంస్కృతిక భాషాధ్యయన పత్రిక)

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963,
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2.

**Vol. 19 - Issue. 1 - January (2) 2022 - ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253 - Rs. : 15/-**



**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
***M.A.(Tel), M.Sc(Psy).,M.Ed.,M.Phil(Edu),(Ph.D).,***
**C/o. Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4 Th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jyothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr. Busi Venkataswamy,** M.A. (Tel)., M.A (San)., M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedanandipadu.
5. **Thottempudi Sree Ganesh,** M.A., M.Phil (Computational Linguistics) (Ph.D)
Research Scientist, Centre for Applied Linguistics and Transalation Studies, Universityof Heidelberg, Germany.
6. **Dr. Ponnama Reddy Kumari Neeraja** M.A., Ph.D.
HOD, Dept. of Telugu,
Govt. Degree College, Puttur, Chittor Dist.

**ASSOCIATE EDITORS**

1. **Dr.N. R. SADASIVA REDDY**, M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Prof. V.SANKARA RAO**, M.A.,M.A.,M.Phil,PhD.
HOD, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamilnadu.
3. **Dr. D. SESHUBABU**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.A., M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizamabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO,** M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Nagarjuna Nagar, Guntur District.
6. **Dr. A. JYOTHI,** M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.

7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai,
Tamilnadu.

8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Yogi Vemana University, Kadapa.

9. **Prof. P.R. Harinadh,** M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi,** M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T.SATYANARAYANA,** M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY, East Godavari, A.P.

12. **Mr. D.ESWARA RAO,** M.A.,
Principal,
P.A.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr. P. VIJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr. K. RAVI**, M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD.
Asst. Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi,** M.A., PhD.
Rt Principal,Govt .Degree College,
Chebrole , Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri,** M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18. **Dr. Kakani Sudhakar,** M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD.
HOD, Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

20. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

21. **Dr. Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

22. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, Nellore.

23. **Dr. G. Sailamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

24. **Dr. M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

25. **Dr. M. Prasad,** M.A., M.A. (San)., PhD. Diploma in Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

26. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

27. **Dr. Mark Poloneyes,** M.A., M.Phil., PhD.
Principal & HOD,
P.G. Centre, Gadwal,
Palamuru University, Mahabobnagar, Telangana.

**LEGALADVISER**

**Dr. A. GURAVAIAH**, ***M.A., L.L.M., PhD.,***
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**DTP & PRINTING**

**TENALI PRAKASH**, G.L.S. GRAPHICS, LEMALLE, Guntur. 94 94 660 509.

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - **ఎడిటర్.**

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 002. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph. 94 94 660 509.

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# పింగళి లక్ష్మీకాంతం

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన తెలుగు కవులలో సుప్రసిద్ధులు ఆచార్య పింగళి లక్ష్మీకాంతం. పింగళి లక్ష్మీకాంతం అష్టదిగ్గజాలలోఒకడైన పింగళిజ సూరన వంశానికి చెందినవారు. జంట కవులుగా ప్రసిద్ధులైన పింగళి కాలూరిల్లో పింగళి ఈయన. "తెలుగులో సుప్రసిద్ధ కవిగా తనకంటూ ఒక ప్రత్యేకతను పదిలపరచుకున్నారు. వృత్తి రీత్యా అధ్యాపకులైనా ప్రవృత్తి రీత్యా నటుడిగా, అనేక రంగాల్లోనూ అనూహ్యంగా తన ప్రతిభను కనపరిచిన బహుముఖ ప్రజ్ఞాశాలి.

పింగళి లక్ష్మీకాంతం 1894 జనవరి 10న కృష్ణా జిల్లా ఆర్తమూరులో వెంకటరత్నం, కుటుంబమ్మ దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం రేపల్లెలో పూర్తిచేసిన ఉన్నత విద్యకోసం మచిలీపట్నంలోని హిందూ ఉన్నత పాఠశాల, నోబుల్ కళాశాలలో చేరారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో ఎం.ఏ పట్టా పొందారు. తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రికి శుశ్రూష చేసి, సంస్కృతాంధ్రాలలో బాగా పఠించి వారి శిష్యులలో అగ్రగణ్యులయ్యారు.

ఒకవైపు అధ్యాపకుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే అనేక రంగాల్లో కీలకపాత్రలు పోషించారు. నోబుల్ కళాశాలకు చెందిన పాఠశాలో ఆంధ్ర పండితులుగా పనిచేశారు. మద్రాసు విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధన విభాగంలో కొంతకాలం పరిశోధన చేశారు. ఆంధ్ర విశ్వకళా పరిషత్తు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోను ఆంధ్రాచార్యులుగా, అధ్యక్షులుగా పనిచేశారు. బందరు నోబుల్ హైస్కూలులో తెలుగు పండితుడిగా, మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీలో పరిశోధకుడిగా, అనేక విశ్వవిద్యాలయల్లో విభిన్న హోదాల్లో సేవలు అందించారు.

నాటకరంగంలో కూడా తనదైన ప్రత్యేకకతను స్థిరపర్చుకున్నారు. నటనాపరంగా కాటూరి వెంకటేశ్వరరావుతో కలసి ఆంజనేయస్వామిపై శతకం చెప్పారు. వీరిద్దరు జంటకవులుగా ముదునురు, తోట్లవల్లూరు, నెల్లూరు మొదలగు చోట్ల శతావధానాలు చేశారు. పాండవోద్యోగ విజయములు, ముద్రా రాక్షసము నాటకాలలో ధర్మరాజు, రాక్షసమంత్రిగా పాత్రలు పోషించి పేరుపొందారు. కేంద్ర సాహత్య అకాడమీ కార్యవర్గ సభ్యుడిగా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వీరికి విశిష్ట సభ్యత్వం ఇచ్చి సత్కరించింది. తెలుగు సాహిత్యరంగంలో ప్రసిద్ధ కవిగా పేరుగాంచిన లక్ష్మీకాంతం ఎన్నో రచనలు చేశారు. పింగళి కాలూరి వేంకటేశ్వరరావుతో కలసి జంట కవిత్వం చెప్పారు. పింగళివారు విడిగా గౌతమ వ్యాసములు, మధుర పండిత రాయము, సాహిత్యశిల్ప సమీక్ష, కుమార వ్యాకరణము, నా రేడియో ప్రసంగాలు, ఆత్మలహరి, ఆంధ్ర సాహిత్య చరిత్ర, గౌతమి నిఘంటువు మొదలగు రచనలు చేశారు.

1931 సంవత్సరంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం, తెలుగుశాఖ మొట్టమొదటిగా బి.ఏ ఆనర్స్ కోర్సు ప్రారంభించిన సమయంలో అక్కడ పింగళి అధ్యాపకుడిగా చేరారు. నూతన కోర్సులకు రూపకల్పన చేశారు. 18 సంవత్సరాలపాటు బాధ్యతలు నిర్వర్తించి 1949 సంవత్సరంలో పదవీ విరమించారు. పింగళి చేసిన పాఠ్య ప్రణాళికలే ఇతర సంస్థలకు మార్గదర్శకాలయ్యాయి. ఇతని బోధనల నోట్సులే సాహిత్య చరిత్ర, విమర్శకులకు ప్రామాణికాలయ్యాయి. తెలుగు సాహిత్య క్షేత్రాన్ని సుసంపన్నం చేసిన పింగళి 1972 సంవత్సరం జనవరి 10వ తేదీన పరమపదించారు.

- సంపాదకవర్గం

# Contents (విషయ సూచిక)


| | | |
|---|---|---|
| 1. బంజారాల గేయాలు - శ్రామిక జీవనం : ఒక పరిశీలన | - అజ్మీర సుజాత | 5 |
| 2. దాశరథి వచన కవిత్వం | - బోజనపల్లి లక్ష్మణ్‌కుమార్ | 10 |
| 3. కొలకలూరి మధు జ్యోతి కథానికలు - హక్కుల చిత్రణ | - డా॥. బి.లక్ష్మిప్రియ | 13 |
| 4. తెలుగు కథానిక శ్రీపాద విశిష్టత | - డా॥. సి. సంపత్ | 16 |
| 5. జానపద సాహిత్యం - సమకాలీన దృక్పథం | - డా॥. డి. విజయ కుమారి | 18 |
| 6. తొలితరం తెలుగు కథకుడు - 'చింతా దీక్షితులు' | - డా॥. జరుపుల రమేష్ | 23 |
| 7. గ్రంథాలయోద్యమ విశిష్టత - మహీధర రామమోహనరావు కృషి | - డా॥. పత్తూరి శ్రీనివాసులు & - డా॥. కచ్చుళ్ళ బలరామ్ | 32 |
| 8. ఆధునిక తెలుగు కవిత్వంలో దిగంబర కవిత్వోద్యమం - సామాజిక స్పృహ | - డా॥. కొయ్యా శ్రీనివాసులు | 36 |
| 9. గురజాడ అప్పారావు భాషా దృక్పథం | - డా॥. మానమ మునిరత్నం | 40 |
| 10. జానపద సాహిత్యంలో - యోగ శాస్త్ర విజ్ఞానం | - డా॥. ఎమ్.ఎన్ కృష్ణవేణి | 44 |
| 11. ఆంధ్ర మహాభారతం - గిరిజనుల సామాజిక జీవనం | - డా॥. నూనావత్ రాంబాబు | 51 |
| 12. సంక్లిష్టత ఎందుకు? | - డా॥. పి.ఎ. సత్యనారాయణ | 57 |
| 13. అభ్యుదయ కవితావేత్తగా కుందుర్తి | - డా॥. ఎన్. రజని | 60 |
| 14. శివతాండవ కావ్యం - వర్ణనామృతం - పుట్టపర్తి | - డి. ఉదయ కుమారి | 66 |
| 15. మునివాహనుడు నాటకం - సామాజిక స్పృహ | - డా॥. వి. శ్రీదేవి | 68 |
| 16. శ్రీశ్రీ కథలు - నవరసాలు | - వేదాంతం బాలమురళీకృష్ణమాచార్యులు | 71 |
| 17. తెలుగు కవిత్వంలో 'ఆసిఫా' ప్రకంపనలు | - డా॥. వెల్దండి శ్రీధర్ | 74 |
| 18. శ్రీరామనామ - వైశిష్ట్యం | - డా॥. వై. విజయలక్ష్మి | 79 |
| 19. "కన్నతల్లి" కథలో - "తల్లి ప్రేమ వ్యవసాయం" | - శ్రీమతి దూలం స్వరూప & - డా॥. పంతంగి వెంకటేశ్వర్లు | 82 |
| 20. తెలుగులో హైకూ ప్రక్రియ - ఒక పరిచయం | - డా॥. గైని రవి | 85 |
| 21. అల్లం రాజయ్య కథలు - ప్రజా రాజకీయాలు | - గంధసిరి రాజేష్ | 88 |
| 22. నెల్లూరు జిల్లా డప్పుల విన్యాసం | - కె.వి. రమేష్ బాబు | 92 |
| 23. తెలంగాణ గ్రామీణ సమాజం - కుల వృత్తులు | - కె. వెంకటేష్ | 95 |
| 24. ముదిగంటి సుజాతారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ నవలల్లో కుల వృత్తుల... | - డా॥ కొప్పు సుభాష్ చంద్రబోస్ | 100 |
| 25. తెలుగులో స్త్రీవాద రచయితలు - విభిన్న కోణాలు | - ఎల్. పద్మజ | 104 |
| 26. హోసూరు కథలు - వృద్ధుల సమస్యలు | - ఎన్. పుష్ప & - ఆచార్య మూలె విజయలక్ష్మి | 107 |
| 27. తమిళంలో మహాభారతాలు | - డా॥. వి. పళని | 110 |
| 28. ఆధునిక తెలుగు సాహిత్యం – వ్యవహారిక భాష విశిష్టత | – డా॥. జి. శ్రీనివాసరావు | 115 |
| 29. Yoga : Consciousness Inhibition | - B.Venkateshwarlu | 118 |
| 30. Femistic Device of Subversion for Female Gender | - K.Thamaraiselvi & - Dr. K. Mangayarkarasi | 123 |
| 30. English as a Tool of Empowerment in Untouchable... | - Mahadeva Swamy N. N. | 127 |
| 30. Romantic Love, Misunderstanding and Mistrust.. | - S. Shalini & - Dr. K. Mangyarkarasi | 135 |

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# బంజారాల గేయాలు - శ్రామిక జీవనం: ఒక పరిశీలన

- **అజ్మీర సుజాత,** పరిశోధక విద్యార్థి, తెలుగు శాఖ, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

జానపద గేయాల్ని పండితులు వివిధ పేర్లతో పిలిచారు. అందులో ఒక భాగమైన శ్రామిక గేయాల్ని కొంతమంది పండితులు వివిధ పేర్లతో పిలిచారు. తెలుగు జానపద సాహిత్యానికి ఒక రూపమిచ్చిన జానపద సాహిత్య బ్రహ్మ ఆచార్య బిరుదురాజు రామరాజుగారు వీటిని శ్రామిక గేయాలుగా వ్యవహరించారు. డా॥నాయని కృష్ణకుమారిగారు కూడా శ్రామిక గేయాలనే పేర్కొన్నారు. జానపద సాహిత్యంలోని మాధుర్యాన్ని, సౌందర్యాన్ని విడమరచి చెపుతూ ఈ సాహిత్యం గురించి కృషిచేస్తున్న శ్రీ ఎల్లోరాగారు వీటిని ఒక పేరుతో పిలవక "పొలం పాటలు" "శ్రామిక సారస్వతం", "మేల పదాలు" అని పిలిచారు. మొట్టమొదట జానపద సాహిత్యాన్ని సేకరించడానికి నడుం బిగించిన వారిలో ఒకరైన శ్రీ శ్రీహరి ఆదిశేషువుగారు కలుపు పాటల్ని, రోడ్డు రోలర్లు లాగుతూ పాడే పాటల్ని, మంచె పాటల్ని, తిరగలి పాటల్ని, పడవ పాటల్ని వేరు వేరు ప్రకరణాల క్రింద పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా తిరిగి జానపద గేయాన్ని సేకరించిన శ్రీ దేవేంద్ర సత్యార్థిగారు శ్రామిక గేయాలకు సంబంధించిన కొన్ని గేయాల్ని Songs of the spinning wheel అనే అధ్యాయంలో వివరించారు. "దేర్ బహా గంగా" అనే గ్రంథంలో 'చుక్ కే గీత్' అని పేర్కొన్నారు. హిందీ జానపద సాహిత్యంలో కృషిచేస్తున్న శ్రీరామ నరేష్ త్రిపాఠిగారు వీటినొక పేరుతో పిలవక 'ఖత్ గి గీత్', 'కొల్లూకే గిత్', 'చక్కీ కే గీత్' అని పేర్కొన్నారు.

శ్రమ గిరిజనులకు జన్మత: వచ్చింది. ఒకరు సంపాదిస్తే పదిమంది కూర్చొని తినే నాగరిక వాతావరణం గిరిజనుల్లో అరుదు. ఇంటిల్లిపాది పగలనక, రాత్రనక శ్రమిస్తేనేగాని పూట గడవదు వారికి. నిరంతరం శ్రమజీవులైన గిరిజనులు ఎవరైనా, ఎక్కడైనా, ఏ సందర్భంలోనైనా సరే పాడుకునే పాటలన్నీ శ్రామిక గేయాలే.

నిరంతర శ్రమజీవుల్లో విసుగును పొగొట్టి వారి జీవితాల్ని సరసంగా ఉంచేవి ఆటలు, పాటలు. ఆటల కంటే పాటలే గిరిజనులకు వినోద విజ్ఞానదాయకాలు. శ్రామికులైన గిరిజన తెగ బంజారాల అనుభవాలు, ఆచార వ్యవహారాలు, అలవాట్లు, సంస్కృతి, ఆటపాటల్లో ప్రతిబింబిస్తాయి. ఇంట్లో పని చేసే సమయాల్లో, నాట్లు, కోతల సమయాల్లో పాడే గేయాలు చోటుచేసుకుంటాయి. శ్రమజీవులైన వీరు తమ శ్రమలోని అలుపును, సొలుపును మరచిపోవడానికి రెట్టింపు ఉత్సాహం పొందడానికి పాటలను పాడుతుంటారు. ఈ పాటలు వారు చేసే పనికి తగిన లయతో మధురంగా ఉంటాయి.

బంజారా స్త్రీలు పగలంతా కష్టపడి ఇంటికి వచ్చిన తరువాత అప్పటి వంట కోసమో తర్వాత రోజు వంట కోసమో 'గటక', 'పిండి పప్పులు' విసురుతారు. బంజారాలు ఎక్కువగా తెలంగాణ ప్రాంతంలో వ్యవసాయాన్ని వృత్తిగా నమ్ముకున్నవారు. చాలామంది గటక, జొన్న రొట్టెలు తింటారు. మొక్కజొన్నలు గాని, పచ్చ జొన్నలుగాని విసిరితే రవ్వ మరియు పిండి వస్తాయి. రవ్వతో గటక వండుకుంటారు. పిండితో రొట్టెలు చేసుకుని తింటారు.

### విసుర్రాయి : గేయాలు :

బంజారా స్త్రీలు రాత్రిగాని, పగటిపూట గాని జొన్నలు లేదా మొక్కజొన్నలు, పిండి, పప్పులు విసుర్రాయిలో పోసి దాన్ని తిప్పుతూ హాయిగా గేయాన్ని ఆలపిస్తారు. ఈ పాటను విసుర్రాయి చుట్టూ ఇద్దరు గాని ముగ్గురు గాని స్త్రీలు కూర్చుంటారు. వదిన, మరదళ్ళు కలిసి

విసరడం సాధారణం. విసుర్రాయి గరగర చప్పుడే పాటకు శృతి. విసుర్రాయి విసిరితే అలసట రావడం సహజం. అలసట నివారణ, ఉల్లాసం కోసం పాటలు పాడు తుంటారు.

ముఖ్యంగా బంజారాలు ఎక్కువగా జొన్న రొట్టెలను తింటారు. ఆ రొట్టెలు చేయడానికి పిండి అవసరం. అందుకే వారు ఇసుర్రాయితో పిండిని ఇసురుకుంటూ ఈ గేయాన్ని పాడుతారు.

ఆది ఆది రాతేరో ఘట్టి పీసు గేరియ
నణేదరాణి హత్తో కోస ఛయాడియ
ఆది ఆది రాత గొబరపాడు వీరేణ
సాసు వొల్డ కీసచ వీరేణ
సమిసాంజేరో ఖీడో కూటి వీరేణ
నణేదజ సోర కోసఛ
ఆది ఆది రాతేరి జాగతాని వీరేణ
జఠాణయేజ బాణ్ని కోసచ
బ్యాసేన పీడి గూంతుచూ వీరేణ
నణేదజ పీడిన కోసచ
దాళన్, బాటి ఘూలుచు కూఛు వీరేణ
సాసు థాళి కోసచ
ఆది రాతేతి కాయికీదియోబాయి
ఏ బాయి మఛలేజే ఆవూచు
ఆజి రాతేతి మత రోవబాయి
ఏ బాయి మారిఛాతి ఫాటఛ

(గుగులోతు మంగిబాయి, వయస్సు 60 సంవత్సరాలు, రాంక్య తండ, ఖమ్మం జిల్లా)

మధ్యరేత్రికి లేచి ఇసుర్రాయి (ఘట్టి) ఇసురుతాను. కాని నా ఆడపడుచు వచ్చి ఇసురు కర్ర (హత్తో)ను గుంజుకుంటుంది. నేను పేడకాయలు తీస్తే పేడ తట్టను గుంజుతారు. జొన్నలు దంచితే రోకలి బండను గుంజు తారు. ఇంటివాకిలి ఊడిస్తే తోడి కోడలు చీపురు గుంజు తారు. ఇక పప్పు, రొట్టెలు పెట్టిస్తాను పళ్ళెం ఇవ్వు అత్తా అంటే పళ్ళెం చేతికివ్వరు. నన్ను అందరూ కలిసి ఇబ్బంది పెడుతున్నారు. అన్నయ్యా నీవు ఏమి బాధపడకు, ఏడ్వకు చెల్లి నేను వస్తున్నాను. నీవు ఏడిస్తే నా హృదయం తరుక్కుపోతుంది. అంటూ ఈ గేయంలో అన్నా చెల్లెళ్ళ అనుబంధం అత్తింటి ఆరళ్ళు వ్యక్తమవుతాయి. పుట్టింటి నుండి మెట్టింటికి వచ్చిన కొత్త కోడలికి కొత్త పరిసరాలను పరిచయం చేయాలి. ఆమెలో ఉన్న భయాన్ని పోగొట్టాలి. అంతేకాని, అత్తా ఆడపడుచు, తోటి కోడళ్లందరూ కలిసి ఆమెపై పెత్తనం చెలాయిస్తారు. ఆడదానికి ఆడదే శత్రువు అంటారు అంటే ఈదేనేమో మరి. తాను చేసిన పనిని ఇష్టపడక, కష్టపెడుతుంటారు. ఈ వైపరిత్యం ఆనాటి కాలంలో బంజారాలలో ఉండేది. ప్రస్తుతం మారుమూల తండాలలో కూడా నేటి వ్యవహారాలుకు అనువుగా రూపాంతరమై కన్పిస్తుంది.

జాలు బాలురే బోంబోలరో వాట్
సోనెర సుయ్యి మంగాన్ కాంటో కాత్రాల
పటనేరో చపువా మంగాన కాంటో పకడాల
జాళు బాళురే బోరి బోలిరొ వాట్ కాంటో బంజాన
నోనెర సుయ్యి మంగాన కాంటో కోత్రాల
ఎడిమ బంజ కాంటో తళువా దుకచ

(భదవత్ సొన్కిబాయి, వయస్సు 57 సంవత్సరాలు, కురవి, మహబూబాబాద్ జిల్లా)

బంజారా స్త్రీలు ఇసుర్రాయిలో పిండి ఇసురుకుంటూ పై విధముగా పాడుతారు. వారు సాధారణంగా పగ లంతా పనిచేసి ఇంటికి వచ్చిన తరువాత వంటచేసి అందరికి భోజనం వడ్డించి వాళ్ళు తిన్న తరువాత పండుకునే ముందు రేపు రొట్టె చేయడానికి పిండిలేదు పిండి ఇసరాల అని వారు కష్టం చేసి మళ్ళీ రాత్రి గంట రెండు గంటల సేపు ఓపికతో పిండిని ఇసురుతారు. దీనినిబట్టి చూస్తే వాళ్ళు ఎంతటి కష్టమైన కూడా చేయగలరని అర్థం అవుతుంది.

## వ్యవసాయ గేయాలు :

### మోట గేయాలు :

విత్తనాలు వేయగానే అవి మొలకెత్తి పచ్చగా కళ్ళ

కింపుగా పెరుగుతాయి. అందుకోసం పంటపొలాలకు వాటికి నీరు అత్యవసరం. పచ్చజొన్న, వేరుశెనగ, శనగ, పెసర మొదలైన మెట్ట పంటలకు వర్షపు నీరు సరిపోతుంది. కాని ముఖ్యంగా వరి పంటకు మోట ద్వారా నీటిని పారిస్తారు. నేడు నాగరికత పెరిగి సౌకర్యాలు ఎక్కువగా ఉండటంతో విద్యుచ్ఛక్తితో పంపుల ద్వారా పంటలకు నీటిని పారిస్తున్నారు.

మోట తోలేటప్పుడు రైతులు పాడే పాటల్ని మోట పాటలంటారు. మోట కట్టినప్పుడు మొదట మోట కట్టిన రైతు గొంతెత్తగానే మిగిలినవారు అందుకుంటారు. ఆ రాగం మైలుదూరం వరకు వినిపిస్తుంది.

బంజారా మోట పాటలు చాలా పెద్దవిగా ఉంటాయి. బంజారాలు ఇంటికి దగ్గరలో మోటలు తోలుతుంటే తండాలో స్త్రీలు చాలామంది నీళ్ళకని వచ్చి నీళ్ళు తీసుకొని పోతుంటారు. ప్రతిరోజూ వచ్చినట్లే ఆరోజు కూడా నీళ్ళు తీసుకోవడమనే వంకతో ప్రియుడిని చూడటానికి వచ్చిన ప్రియురాలికి అతడు కనబడతాడు. అసలే మోటను కట్టలేదు. నీళ్ళు కూడా లేవు అని విచారిస్తున్న సమయంలో ఈ గేయాన్ని పాడటం జరిగింది.

"తూ -- మోట హంకాలేన గోతో ఛ్వారా
మ పానీన ఆయితో కూణి ఛేనిరే ఛ్వారా
ఢాబేమ పాని ఛేని మోట కత్తి హంకాలు ఛ్వారి
పాని ఛేని కా--యి చెని జో అతేతి
తూ -- పాని చెని కన కెరోతో మా
హాయి కరన రోయితో టోకణో భరగోచ్ ఛ్వారా"

(రామావత్ ఈరీబాయి, వయస్సు 65 సంవత్సరాలు, దేవరకొండ, నల్లగొండ జిల్లా)

**భావం :**

ఈ మోట పాటలో ప్రియుని, ప్రియురాలి బాధ కనిపిస్తుంది. ప్రియుడు లేకపోవడం వల్ల ఏడ్చిన కళ్ళతో బిందె నిండుకపోయిందని, నేను బావికి నీళ్ళకోసం వెళితే నువ్వు లేవు మోట ఎట్లా తోలేది. ఇక్కడ నుండి వెళ్ళిపో అనగానే ఆయన మీద బెంగతో తాను తెచ్చిన బిందెలో కన్నీళ్ళతో నీరు చేరిందని దీని భావం.

**నాగలి దున్నేటప్పుడు పాడే గేయాలు :**

కుకడోబొలేర్ రాత్ ఉటన్
బల్దూన చోడన్
తా కట్టు బద్నా గోళ కరన్
నాగరేన పాళ్ళేన్
ఖేతేమా జాన
నాగర భాందొతో దోప్పెర ఏగొ

(భూక్యా తారాబాయి, వయస్సు 55 సంవత్సరాలు, రెడ్యానాయక్‌తండ, మహబూబ్‌నగర్ జిల్లా)

కోడి కూసిన సమయంలో లేచి ఎడ్లను వదిలిపెట్టి తాళ్ళు, నాగలి ఎత్తుకొని వెళ్లి పొలందున్నే సరికి మధ్యాహ్నం ఒంటిగంట అయిందనే భావం ఈ పాటలో వ్యక్తమైంది.

కోడి కూత కంటే ముందే లేచి పని మొదలు పెట్టినా పని అయ్యేసరికి మధ్యాహ్నం అయిందని పాడుకునే పాటలో వారి శ్రామిక జీవన విధానం చిత్రించబడింది.

**నాట్ల గేయాలు :**

లంబాడీలు పెళ్ళి, పండగల సందర్భంలోనే కాక వ్యవసాయం చేస్తూ, ఇంటిపనులు చేస్తూ ఎన్నో పాటలు పాడుతూ తమ శ్రమను మరచిపోతారు.

బంజారా స్త్రీలు వరి నాట్లు వేసేటప్పుడు పాడే పాటలలో వారి జీవితానికి, వారి సంస్కృతి, సంప్రదాయాలకి, వారి అలవాట్లకు, అభిరుచులకు సంబంధించిన అంశాలు ఎక్కువగా చోటుచేసుకుంటాయి. నాట్ల కాలంలో తండా వాసులు పెద్ద సంబరంగా ఆనందగా ఉంటారు. కారణమేమంటే పొలాలన్నీ దాదాపు ఒకేసారి నాటుకు వస్తాయి.

వరినాట్ల సందర్భంలో పాడేపాటలో చెల్లెలు అక్కతో తండ్రిని ఉద్దేశించి ఈ విధంగా అంటుంది.

అగేల బగేల బాయి గాడి హిండరీ!
ఓ గాడిమా బాపు బేటో, కూణ దీటో

చాలతీఏ గాడిమా కాండు వేణ వళకి
ఊ మారొ బాపు మరసామ కొని దీటో!
ఘర నై దీటో బారనై దీటో జూ డగరగో.
(భదవత్ బోడిబాయి, వయస్సు 60 సంవత్సరాలు,
వాంక్డోతుతండ, సూర్యపేట జిల్లా)

ఈ పాటలో "ఓ అక్కా! ఆ పక్క ఈ పక్క రైళ్ళు వెళు తున్నాయి. ఆ రైళ్ళో నాన్న కూర్చున్నాడు. నీవు చుశావా! వెళుతున్న రైళ్ళో నాన్న కప్పుకున్నా తువాలను (కండువాను) చుశాను. అయినా నాన్న నా వైపు చూడనైనాలేదు. ఇల్లు, వాకిలి మరచి మన మంచి చెడ్డలు చూడకుండానే వెళ్ళిపోయినాడు" అని చెల్లెలు అక్కతో తన బాధను వ్యక్తం చేసింది. ఒక పెళ్ళయిన స్త్రీ తన పుట్టింటి పరివారాన్ని చూసి చాలా రోజులయి ఉంటుంది. వారి మధ్య చాలా కాలంగా ఉన్న యెడబాటుతో తను పని చేసే పొలం పక్క నుండి వెళుతున్న రైలులో తన తండ్రి వెళుతున్నట్లు ఊహించుకుని అతను తనవైపు చూడకుండా, తనను పలకరించకుండా, యోగక్షేమాలు అడగకుండా వెళ్ళి పోయాడని బాధపడుతూ ఈ పాటను పాడుకున్నది. తమ తల్లిదండ్రులను కలుసుకోవడానికి ఎంతగా నిరీక్షించేవారో తెలుపుతున్నది ఈ పాట.

**కలుపు గేయాలు :**

క్షణం తీరికలేని బంజారాలు తమ అనుభవాన్ని, ఆకాంక్షల్ని, ఆవేదనల్ని ఊహాలోకంలో వివరించే అను భూతుల్ని కలుపు పాటలుగా మలిచి పాడుతూ కలిగే శ్రమను మరిచిపోయే ప్రయత్నం చేస్తారు. నాట్లు అయిన కొద్దిరోజులకు వరి మడుల్లో పెరిగిన కలుపు మొక్కల్ని తీసివేస్తారు.

బంజారాలు వ్యవసాయ సంబంధమైన పనులు కలుపుతీసే సమయంలోను, కళ్ళాలలోను, ఇతరత్రా ఎండ వేళల్లోను లేక రాత్రి వేళల్లోను పంట కావలి కాచే సమయంలోను, ఈ పాటను పాడుతారు.

"మోటో మొటో గట్లాపర ఏ బాయి
దోయి గట్లార సందుమాయి చందమామ ఏ బాయి
కా--యి ధగ ధగ మెరసెన నికలరో ఏ బాయి
ఊతో తారో మామ మార మామ కచ బాయి
మతో ధ్వాలే లతాకాడ బాందన గీతో బాయి
ధ్వాలే జార కాటన గీతో ఏ బాయి
ఊతో ఆంకితి దేకన యాండో కరనాకో ఏ బాయి
మెటో మొటో గట్లాపర ఏ బాయి
రాతడో లతకాడ బాందన గీతో ఏ బాయి
రాతడ జార కాటేన గీతో ఏ బాయి
ఓరి ఆంకీతి మార లతకొడ రాతడ ఏగేయే బాయి"
(గుగులోతు మంగిబాయి, వయస్సు 65
సంవత్సరాలు, కస్నాతండ, మహబూబాబాద్ జిల్లా)

**భావం :**

బంజారా జాతిలో అచ్చమైన, స్వచ్ఛమైన శృంగారం తొణికిసలాడుతుంది. దానికి కాలం, ప్రదేశం ఏమి ఉండవు. పరిహాసాలు, పలుకరింపు బంజారా కుటుంబంలో కనబడుతూనే, వినబడుతూనే ఉంటాయి. పై పాటలో తెల్ల జొన్నలు వేయడానికి పోయిన వయ్యారిని చూడగా ఆమె కట్టుకున్న చీర తెల్లగా కనబడుతుంది. ఆ తెలుపు తెల్లని మనసు నుండి వచ్చిన కపటం లేని చూపులది అయి ఉంటుంది. ఎర్రజొన్నలు వేయబోయినప్పుడు ఆమె కట్టుకున్న ఎర్రచీర మరింత ఎరుపైందని, ఎందుకంటే అతడు చెప్పిన సమయానికి ఆమె రాలేదని, అందుకే కోపం వచ్చిందని, ఎరుపు కోపానికి గుర్తు కదా!

**కోత గేయాలు :**

కలుపుల తర్వాత కొంత కాలానికి వరిపొలం 'ఈని' గొలుసెపెట్టి పాలుపట్టి గట్టిపడి ఎర్రబారి కోతకు వస్తుంది. ఆ సమయంలో బంజారాలు తాము కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చిందని ఎంతో సంతోషంతో ఉప్పొంగిపోతారు. కొడవళ్ళకు సానలు పెట్టడం, పంట నూర్పిళ్ళకు 'కళ్ళం' చెక్కడం మొదలైన పనుల్లో మునిగి ఉంటారు. నాట్లు, కలుపు మొదలైన పనులకంటే ఈ కోతలు ముఖ్యమైనవి. ఇది వాళ్ళకు

తిండిగింజలను అందించే సమయం కాబట్టి ఎండని, వానని, చలిని పట్టించుకోకుండా కోతలు సాగవలసిందే. కోతల సమయంలో బంజారాలు తమ ఇష్ట దేవతలకు కొబ్బరికాయలు కొట్టి కోతలు ప్రారంభిస్తారు. బంజారా స్త్రీలు గుంపులుగా ఏర్పడి వారి పనిని చక్కగా చేస్తుంటారు.

నణదోయి వరంగల్ జామ ఆపణదోయి!
నణదోయి భూరియా లామా ఆపణదోయి.
నణదోయి నణదోయి జామ ఆపణదోయి
నణదోయి డోర్నకల్ జామ ఆపణదోయి.
నణదోయి హంసలో లామా ఆపణదోయి
నణదోయి మానకోట జామ ఆపణదోయి
నణదోయి టొప్లి లామా ఆపణదోయి

(గంగవత్ చాంప్లి, వయస్సు 65 సంవత్సరాలు,
పెద్ద కిష్టాపురం, మహబూబాబాద్ జిల్లా)

ఈ పాటలో తమ ఇంటి ఆడపడుచు ఏవో సొమ్ములు కావాలని అడిగిందని, అవి అందరం కలసి తెద్దామని వదిన తమ ఇంటి అల్లునితో అంటున్నట్లుగా ఈ పాటలో తెలుపబడింది.

"వరంగల్లుకు పోయి మనం ముక్కు పోగు తెద్దాం, ములుగుకు పోయి కంఠాభరణాన్ని, మానుకోటకుపోయి జడటోప్లీలు తెద్దామని" తెలిపే ఈ పాటలో కుటుంబ సంబంధాలే కాక వారు ధరించే వివిధ రకాల ఆభరణాలు కూడ వ్యక్తమైనాయి.

గేయాలలో ఎన్ని రకాల గేయాలున్నా శ్రామిక గేయాల ప్రత్యేకత మిగతావాటి కంటే చాలా భిన్నమైంది. ఈ శ్రామిక గేయాలలో ఆయా శ్రామిక సమాజ ప్రజల సిసలైన జీవితాలను చూడవచ్చు. ఇది బంజారాలకు కూడ వర్తిస్తుంది. బంజారాలు అనాదిగా శ్రామికులుగానే ఉన్నారు. నేటి ఆధునిక కాలంలో కూడా బంజారాలు శ్రమశక్తి అనేక రూపాలుగా కనిపిస్తున్నది. వీరు అన్ని శ్రామిక రంగాల్లో ఉన్నప్పటికి వ్యవసాయం, పశుపోషణ వీరి ప్రధాన వృత్తులు. వీరు నిరంతర శ్రామికులు. వీరి శ్రమ జీవనం కోడి కూతకు లేచింది మొదలు తిరికి నిదురకు ఉపక్రమించేవరకు కొనసాగుతూనే ఉంటుంది. ఉదయం లేవగానే మొదలు పెట్టే విసుర్రాయి పనుల నుండి వ్యవసాయ సంబంధమైన ఎన్నో పనులో మునిగి తెలుతారు. ఈ పనులన్నింటిలో తమ అలసటను, శ్రమను మరుపుగా పాటను తోడు చేసుకుంటారు. ఈ పాటలన్ని తమ శ్రమనుండి కొంత ఉపశమనం పొందడానికి అయినా వాటన్నింటిలో తమ జీవితంలోని సాధక బాధకాలను క్రోడికరించి పాడుకున్నారనే విషయం ఈ గేయాలో స్పష్టమవుతున్నది. విసుర్రాయి, మోట, నాట్ల, కోతల పాటలన్నింటిలో తమ జీవితాలను పొందుపర చారు. బంజారాల శ్రామిక గేయాలలో వ్యవసాయ సంబంధ గేయాలకు ఒక ప్రత్యేకత ఉంది. అది ఏమనగా! జానపద సాహిత్యంలోని వ్యవసాయ సంబంధ గేయాలలో మోట, నాట్లు, కలుపు, కోత పాటలని వరుస ఉన్నట్లు బంజార గేయాలకు ఖచ్చితమైన విభజనలు లేదు. బంజారాలు వ్యవసాయ పనులన్నింటిలో పాటలను అన్ని సందర్భాలలో పాడుకుంటారు. నాట్ల పాట, కలుపు పాట, కోతలపాట అనే తేడా లేకుండా వ్యవసాయ పనుల్లోన్ని అన్ని సమయాల్లో పాడుకుంటారు. ఈ శ్రామిక గేయాల్లో బంజార స్త్రీలు పాడుకున్న వాటిలో వారి శ్రమను, శ్రామిక జీవితాన్నే కాకుండా వారి ఆంతరిక మనస్సు, మనోవేదన, కుటుంబ బంధాలను గురించి తెలుస్తున్నది.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# దాశరథి వచన కవిత్వం

– **బోజనపల్లి లక్ష్మణ్‌కుమార్,** తెలుగు స్కూల్ అసిస్టెంట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గ్రా. ముత్తారం, జి. పెద్దపల్లి, తెలంగాణ.

పద్యాన్ని, గద్యాన్ని, వచన కవిత్వాన్ని, గేయాన్ని సమానంగా ప్రేమించిన డా. దాశరథి కృష్ణమాచార్య ఈ అన్ని ప్రక్రియలలో ఎంతో గాఢంగా రాశాడు. పద్యాన్ని ఎంత పదునుగా వాడుకున్నారో వచనాన్ని కూడా అంతే బలంగా వాడుకున్నాడు. వచన కవిత్వంలో ఎన్నో ప్రయోగాలు చేశాడు. అగ్నిధార నుంచి నేత్రపర్వం దాకా దాదాపు 15 కవితా సంపుటాల్లో అంగారాన్ని శృంగారాన్ని సమపాళ్లలో చూపించాడు. వీటన్నింటిలో వచన కవిత్వం కనిపిస్తుంది.

"ఇదే మాట ఇదే మాట/పదే పదే అనేస్తాను
ఖదం తొక్కి పదం పాడి/ఇదే మాట అనేస్తాను
................................................
దగాకోరు బటాచోరు/రజాకారు పోషకుడవు
వూళ్ళకూళ్ళు అగ్గిపెట్టి/ఇళ్ళన్నీ కొల్లగొట్టి
తల్లిపిల్ల కడుపుకొట్టి/నిక్కిన దుర్మార్గమంత
నీ బాధ్యత నీ బాధ్యత"

('పదేపదే అనేస్తా' కవిత)

నిర్బంధంలో పెట్టి హింసించినా శత్రువు మీద ధిక్కారం చూపిన కవి దాశరథి. క్రూర నిజామును ఎదిరించి నిలబడి పోరాడిన కవి. నిజామాబాద్‌లోని ఇందూరు జైలులో ఖైదు చేసినా వెరవక 'పదే పదే అనేస్తా'నంటూ జైలు గోడలపై బొగ్గుతో కవిత్వం రాసేవాడు. బాల్యం నుండి పోరాటమే ఊపిరిగా బతికిన దాశరథి నిజాం ప్రభువుకు వ్యతిరేకంగా ఎన్నో పద్యాలు రాశాడు. అంతే స్థాయిలో వచనంలో కూడా తెలంగాణ ధిక్కార స్వరాన్ని, అస్తిత్వాన్ని విని పించాడు. దోపిడి, దౌర్జన్యాలకు గురయ్యే ప్రజానీకాన్ని అత్యంత దగ్గరగా చూసి తల్లడిల్లిపోయాడు. అందుకే 'మా నిజాం రాజు తరతరాల బూజు' అని రాశాడు. పీడితుల వైపు నిలబడే మనస్తత్వం దాశరథిది. తెలంగాణలో జరిగిన అనేక పోరాటాలకు తీవ్రంగా స్పందించాడు. భూస్వామ్య విధానాన్ని, పెట్టుబడీదారి విధానాన్ని వ్యతిరేకించాడు. సమసమాజ స్థాపన కోసం సకల పీడనల నుంచి విముక్తి కావాలని పిలుపునిచ్చాడు. ముఖ్యంగా రైతులు, పేదలు ఇంకా అదే దినదినగండంలా బతకడం చూసి చలించిపోయాడు.

"జగత్తులో నేడు సగం/దగాపడుట మానుకుంది
పేదజనం నేడు మొగం/తుడుచుకొని మేలుకుంది
......................................................
తమ ఉచ్చు పొరదింక/ఉచ్చు త్రెంచుకొనెను జింక
ఇక స్వేచ్ఛా ప్రయాణము/ఇదే తెలంగాణము

(తెలంగాణం కవిత)

సామాన్య ప్రజలను ఎవరైనా అన్నిసార్లు మోసం చేయలేరంటాడు దాశరథి. ఎందుకంటే వారిలో సగం మంది ఇప్పుడు మేల్కొని ఉన్నారు. ఇంకా మోసం చేయడం, అన్యాయం చేయడం సాగదు. ఇక నుండి తెలంగాణది స్వేచ్ఛా ప్రయాణమే అంటాడు. ముక్కు సూటిగా చెప్పడం, కఠినమైన భాషలో తన భావాల్ని వ్యక్తీకరించడం దాశరథి కవిత్వంలో చూస్తాం. సహజంగానే దాశరథి స్వేచ్ఛాప్రియుడు. ఆయనకు బానిసత్వమన్నా, అన్యాయమన్నా ఎక్కడలేని చీదరింపు. అందుకే ఎంతో మంది పేదల పక్షాన, దీనుల పక్షాన, అణగారిన వర్గాల పక్షాన తానే వేదన చెందుతాడు. ఆ వేదన నుండే తన కలం బలంగా సాగిపోతుంది.

"అబద్ధాలాడడమంత సులభం
అవదు సుమా కవిత అల్లడం
అయితే హరిశ్చంద్రునంతగా
అలమటించ నక్కరలేదు కావ్య కల్పనకు
..........................................

మనసు మల్లె పొదల్లోంచి
పసందైన వాసనలు వీచి
అవి పద్యాల సీసాల్లో
అనంత కాలం నిలిస్తే కవిత్వం" (పునర్నవం)

నాటి అల్లసాని పెద్దన నుంచి నేటి డా. ఎన్. గోపి దాకా ఎంతోమంది తెలుగు కవిత్వాన్ని నిర్వచించారు. కాని కవితా మర్మం మాత్రం కొంత మందికే తెలిసింది. మనం రోజూ చూసే వాటినే కొత్తచూపుతో చూడడం, వాటి నుండి కొత్త అనుభూతి పొందడమే కవిత్వమంటాడు కవి. కవి చెప్పిన కవిత్వంలో ఏమేం చమత్కారాలున్నాయో నిశితంగా పరిశీలించాలంటాడు. మనం చూస్తున్న చూపు కన్నా ఎంతో లోతైంది మన మనో దృక్కు అంటాడు.

"రాజుల మాటేగాని
రైతు మాట వినం వినం
అణుబాంబుల మాటెగాని
మనిషి గూర్చి అనం అనం
.............................
కవి మాటకు విలువ హెచ్చి
కలహం మాట నశిస్తుంది
రూపాయికి విలువలేని
రోజు రేపు వస్తుంది"

(రూపాయికి విలువలేని రేపు వస్తుందిట కవిత)

ఇవాళటి పరిస్థితిని ఆనాడే చెప్పిన క్రాంతదర్శి దాశరథి. మనిషిని కేంద్రంగా చేసుకొని, రైతును కేంద్రంగా చేసుకొని మాట్లాడడం దాశరథికి చిన్నతనం నుంచీ అలవడిన ఒక గొప్ప లక్షణం. అందుకే ఆయన కవితా పాదాలకు అంతటి తీవ్రత, తీక్షణత ఉంటుంది. ఏది రాసినా పేదప్రజల పక్షాన నిలబడి రాయడం దాశరథి లక్షణం.

"తోటలోని పూవులు యుద్ధం చేస్తే
తోటంతా రణరంగంగా మారుతుంది
పరిమళాలు నశించిపోతాయి
శవాల దుర్వాసన పెరుగుతుంది
తోటవంటి లోకాన్ని
ఎడారిలా చేయకండి" (కవితా పుష్పకం)

సృష్టిలో ఏ రెండింటి మధ్య యుద్ధం లేదు. కాని మనుషుల్లో మాత్రమే ఇన్ని వైరుధ్యాలు, ఇన్ని కలహాలు ఎందుకో అని ప్రశ్నిస్తాడు కవి. ఈ ప్రపంచాన్ని తోటతో పోల్చి, అందులోని పూవులను మనుషులతో పోల్చి మానవులు పరస్పరం యుద్ధం చేస్తే ఈ సమాజమంతా ఇక రణరంగమేనంటాడు. మానవీయ పరిమళాలు నశించిపోయి శవాలు కుప్పలుగా పోగుబడి ఈ లోక మంతా ఎడారిగా మారుతోందని హెచ్చరిస్తాడు. తక్కువగా, మెత్తగా, చల్లని భాష మాట్లాడాలని సూచిస్తాడు. ఈ ప్రకృతంతా నిశ్శబ్దంగానే మాట్లాడుతుంది. నిజానికి అదే అసలైన భాష అంటాడు. ద్వేషాలు కలిగించే భాష మనకు వద్దే వద్దని హితవు పలుకుతాడు.

"మసీదు కెళ్ళలేదు/నమాజు కెళ్ళలేదు
కురాను చదవలేదు/త్యాగశీలి దయాశీలి
ఇంద్రధనుస్సు హృదయం/చంద్రబింబం వదనం
బ్రతుకురోసిన ప్రజలకు/బ్రతుకు అంకితం చేశాడు
హింసల కల్లోల సరస్సులో/హంసలా ఈదులాడాడు
ప్రపంచపు పంకంలో/ప్రజాసేవా పద్మం వెల
యించాడు"

(ఉస్మాన్ కవిత)

దాశరథికి మత భేదం లేదు. అందుకే 'నిప్పుపూలు' లాంటి కథల్లో కూడా ముస్లిం స్త్రీల దైన్యాన్ని వర్ణించాడు. ఈ కవితలో కూడా ముస్లిం జీవితాన్ని, వారి సమాజ సేవను కొనియాడుతాడు. ఒక్క రోజును దొర్లించడానికి ముస్లిం యువకుడు ఎంత కష్టపడుతాడో చెప్పి మనల్నందరినీ వారిపట్ల సవ్యదిశలో ఆలోచించమని చెప్తాడు.

శ్రీశ్రీ తరువాత వచన కవిత్వాన్ని అంత బలంగా రాసిన కవి దాశరథి మాత్రమేనని చెప్పాలి. పద్యంలో ఎన్ని నవ్య భావనలను చెప్పాడో వచన కవిత్వంలో కూడా దాశరథి అన్ని ప్రయోగాలు చేశాడు. కొత్త కొత్త వస్తువులతో వచన

కవిత్వం రాయడం వలన దాశరథి కవిత ఎప్పటికీ తళతళ మెరుస్తుంది. వచన కవిత్వానికి కొత్త సొబగులు అద్దిన కవిగా తెలంగాణ నుంచి దాశరథిని కూడా చెప్పుకోవాలి. వట్టికోట ఆళ్వారుస్వామి మీద రాసిన ఎలిజీ ఎప్పటికీ నిలిచిపోతుంది. దాశరథి భావనా బలం కూడా సగటు పాఠకునికి ఎంతో ఆసక్తి కలిగిస్తుంది. ఆయన వచనం రాసినా, పద్యం రాసినా దానిలో ఆవేశం పాలు ఎంతో ఆర్ద్రత పాలు కూడా అంతే. ఎంత మెత్తగా చెప్పగలడో అంత వాడిగా చెప్పగలడు. అందుకే దాశరథిని చాలా మంది కొత్తపాతల మేలు కలయికగా చెప్తారు. వచన కవిత్వం రాసేటపుడు దాశరథి కవిత్వ సామాగ్రి వేరేగా ఉంటుంది. ఈ పదజాలాన్ని ఎంతో నేర్పుతో వాడుతాడు. వచన కవితా ప్రయాణంలో దాశరథి మార్గం అనన్య సామాన్యం.

★★★

# కొలకలూరి మధు జ్యోతి కథానికలు - హక్కుల చిత్రణ

- డా॥. బి.లక్ష్మిప్రియ, అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్), తెలుగు అధ్యయనశాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.

అతిపెద్ద లిఖిత రాజ్యాంగం కల్గిన దేశం మనక భారతదేశం. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం సత్యమేవ జయతే అంటూ ధర్మ మార్గంలో నడిచే దేశం మన భారతదేశం ఇటువంటి మన భారతదేశంలో భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులను ప్రసాదించింది.

అవి :సమానత్వపు హక్కు
స్వాతంత్ర్యపు హక్కు
మత స్వాతంత్ర్యపు హక్కు
దోపిడిని నివారించే హక్కు
సాంస్కృతిక మరియు విద్యా హక్కులు
రాజ్యాంగ పరిహారపు హక్కు
ఆస్తి హక్కు.

ఈ హక్కులలో కొన్ని నా పత్రసమర్పణలో తెలియజేశాను. నేను తీసుకున్న కథలు 3 అవి "అమ్మమ్మ కో అప్పగింత" కథా సంపుటిలోనివి. ఈ పుస్తకం నా మనస్సును కదిలించిన పుస్తకం, మనసుకు అనుభూతులతో చలనాన్ని ఇచ్చిన పుస్తకం, నా కన్నులు చమర్చిన పుస్తకం, ప్రేమ, అనుభూతి, అనుభవాల్లో ముంచి లేపిన పుస్తకం, అక్షరాలను ప్రేమ అనే ఆయుధాల్లో చూపించే పుస్తకం మనసులోని భావాలను ఎంతో సున్నితమైన అంశాలను తెలియజేసిన నా మనసుకు నచ్చిన పుస్తకమే అమ్మమ్మ కో అప్పగింత.

రచయిత కొలకలూరి మధుజ్యోతి గారు రచించిన అమ్మమ్మ కో అప్పగింత కథాసంపుటిలోని కథ 'సంఘర్షణ' (2019) శీర్షికకు తగినట్లుగా రచయిత ఈ కథలో ప్రతిబింబింపజేసిన పాత్రల మధ్య కథాగమనం ముగింపు వరకు అబ్బింది. ఈ శీర్షిక, రచయిత ఈ కథలో కొన్ని హక్కులను భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను తెలియజేస్తుంది.

కథలో లత, సుధ ఇద్దరూ ప్రాణ స్నేహితులు ఇద్దరు వివాహితులు, లత జీవితం ఆనందాల సమాహారం. సుధ కూడా అటువంటి కాపురమే అయినా జీవితంలో అందరికి ఏవో కొన్ని సంఘటనలు మరచిపోలేని కొన్ని జ్ఞాపకాల్ని మిగులుస్తాయి అవి మంచి కావచ్చు. చెడు కావచ్చు అలా సుధ జీవితంలో ఒక సంఘటన మిగిలింది. పెళ్ళి అయిన కొత్తలో భర్తతో ఒక బిడ్డ చాలు మరో బిడ్డను పెంచుకుందాం అని అడిగింది. అప్పుడు ఒప్పుకున్న భర్త తరువాత ఆచరణలో పెట్టలేదు. ఈ సందర్భంలో రచయిత సంతాన సంఖ్యను నిర్ణయించుకునే హక్కు ప్రతిఫలింపచేస్తారు. తన ఒక్కగానొక్క బిడ్డ యాక్సిడెంట్‌లో చనిపోవడం. బిడ్డ చనిపోయి ఒక సంవత్సరం అయినా బాధలో భర్త ప్రసాద్ భార్యపై కోపాన్ని, విసుగుని, బాధని వ్యక్తం చేసాడు. ఇంట్లో ఉండొద్దు, నా కళ్ళకు కనిపించకు అని అరవడం విసుక్కోవడం, పదునెక్కిన ఈ మాటలు మనసుని కృంగదీసాయి.

సుధ భరించలేక తన ప్రాణ స్నేహితురాలైన లత దగ్గరకు ప్రయాణమైంది వెళ్ళింది కాని మనసులోని బాధని చెప్పుకోలేక భావ వ్యక్తీకరణ చేయలేకపోయింది. ముఖంలో కళ్ళలో బాధను గమనించిన లత సమస్యను అడిగి తెలుసుకుంటుంది. మనసులో బాధను తన స్నేహితురాలు అడిగేసరికి కళ్ళనిండా నీరు పెట్టుకొని వివరించింది.

ఈ సందర్భంలో లత సుధకి గుర్తు చేసిన విషయాలు ఈ కథకు మలుపు (వంటిది) తిరిగింది. తన హక్కులు, హక్కులతో పాటు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వివరించింది లత.

సుధ "ఒక బిడ్డ ముద్దు ఇద్దరు వద్దూ" అనడం మంచిదే కానీ ప్రసాద్ ఎంత బాధపడుతున్నాడో అంతకన్నా

ఎక్కువ నష్టం నీకే ఉంటుంది. తల్లివి కాబట్టి నిజాలు ఇద్దరికి తెలిసినవే బాధపడేవారిని ఎందుకు నొప్పించాలి అనుకుంటే ఇబ్బంది ఖచ్చితంగా విడమర్చి చెప్పు నిజం చేదుగా ఉన్నా జీవితాంతం కలిసి ఉండడానికి దోహద పడుతుంది. పామున్నాడని ఎంతకాలం ఇల్లు పట్టకుండా ఉంటావు. అదే నీ ఇల్లు..., అతను నీ మనిషి ..., అది అచ్చంగా నీ సమస్య...,

నువ్వే పరిష్కరించుకోవాలి కాని పారిపోకూడదు. అని బాధలో మరచిన హక్కుల్ని గుర్తుచేసి లత లోపలికి వెళ్ళిపోయింది. ఇప్పుడు సుధకు మసకబారిన మార్గం సుస్పష్టంగా ఉంది. మొక్కవోని నిశ్చయంతో ప్రశాంతంగా తల వెనక్కి వాల్చి ఇద్దరు పిల్లల్ని పెంచుకోవాలని నిర్ణయం చేసింది. భర్తను ఒప్పించడానికి, ఒప్పిస్తాననే ధైర్యంతో లత ఇచ్చిన మనోధైర్యంతో తిరుగు ప్రయాణం అయింది సుధ.

మరో కథ "బతుకు భారం" కాంట్రాక్టర్‌గా జీవితాన్ని ప్రారంభించిన వ్యక్తి చదివినది సివిల్ ఇంజనీరింగు. పదేళ్ళుగా అన్నం పెడుతున్నది బిల్డింగ్ కాంట్రాక్టర్ వృత్తి, ఈ పనిలో ఎవరైనా నిలకడగా ఉండటం కష్టం అయితే ఈ కాంట్రాక్టర్ దగ్గర పదేళ్ళుగా పనిచేస్తున్న వాళ్ళూ ఉన్నారు.

శివ అనే పిల్లోడు 14 ఏళ్ళు కూడా లేని పసితనం శివ కాంట్రాక్టర్ దగ్గరికి కూలి పనికి వచ్చాడు పని ఏమాత్రం చేతకాదని కలవ కలుపుతేంటే తెలిసిపోతూ ఉంది మేస్త్రీని అడిగాడు. ఎవరీ కుర్రాడు అని మా చెల్లి కొడుకని బదులిచ్చాడు. శివకు తల్లి చనిపోతూ 6.7 లక్షల విలువ చేసే ఇల్లు ఇచ్చింది తల్లి చనిపోయిన 3 నెలల నుంచి శివ వాళ్ళ మామ మేస్త్రీ పని చేస్తాడు, అతని దగ్గరే ఉంటూ పనికి వచ్చేవాడు. మేస్త్రీ భార్య శివకు (చి) పిన్నమ్మ, కాంట్రాక్టర్ దగ్గరకు వచ్చి మా శివ కాయ కష్టం చేయలేడు సార్ ఎక్కడకైనా ఆఫీసులో పనిచూడండి అని అడిగింది పది చేరాడు పూర్తి కాలేదు అని చెప్పింది.

ఈ పనిచేస్తూ మధ్యలో పనికి ఆగిపోయి "కొట్టు" లో పనికి వెళ్ళాడు 3 నెలల తర్వాత మేస్త్రీ పనికే వచ్చాడు ఏం "రా" మళ్ళీ ఈ పనికే వచ్చావని యజమాని అడిగితే శివ ఈ పనే సులువుగా వుంది సార్, అక్కడ బస్తాలు దింపాలి వాటిని అంగళ్ళకు దింపాలి. కంటికి నిద్ర లేకుండా పనిచెయ్యాలి, ఒళ్ళంతా నొప్పులతో రాత్రి నిద్ర పట్టేది కాదు అని చెప్పాడు అంతలోనే పెళ్ళి ఆలోచన చెప్పారు మామ (మేస్త్రీ).

పనిలో చేరినప్పుడు పసివాడు సంవత్సరం కూడా తిరగకనే యువవకుడయ్యాడా...? అంటూ నవ్వుకున్నారు కాంట్రాక్టరు, మొత్తానికి (లక్ష కట్నం తీసుకొని) శివకు పెళ్ళి జరిగింది. శివ అమ్మ ఇచ్చిన ఇళ్ళు చూసి కట్నం ఇచ్చారు.

శివ ఓ ఇంటివాడయ్యాడు కొద్ది రోజులకి కాంట్రాక్టరు దగ్గరికి వచ్చి నేను కూలీగా చేయను మేస్త్రీగా చేస్తాను అని చెప్పాడు.

మేస్త్రీగా చేయడానికి పని ఎంత వచ్చు అని కట్టుడు పని ఎవరైనా చేయగలరు కానీ దర్వాజా పెట్టడం... అంతెందుకు తూగ్గుండు సరిగా పెట్టి చూడగలవా? అంటూ యజమాని అడిగిన మాటలకు నేర్చుకుంటాను అని బదులిచ్చాడు శివ. శివ భార్యకి మాత్రం బయటి పనులు రావు, మేస్త్రీ పని మొదలేరాదు ఇలా గడుస్తూ ఉంగా 20 యేళ్ళైన నిండని శివ బిడ్డకు ఆరోగ్యం బాలేదని చికిత్స చేయించుకోవడానికి కాంట్రాక్టర్ దగ్గర డబ్బులు లక్ష తీసుకొని పాప అనారోగ్యాన్ని గురించి చెప్పాడు. యజమాని డబ్బులు చేతికిస్తుంటే శివ కళ్ళలో కృతజ్ఞత, కాంట్రాక్టర్ కళ్ళలో చదువుకునే తన బిడ్డ గుర్తొచ్చి కంట నీరు కనబడకుండా వెనుదిరిగిన కథ ఇది.

మరో రచన "పట్టుదల" ఈ కథలో రచయిత పై రెండు కథల్లోని అంశాలకంటే భిన్నమైన అంశంగా కథా వస్తువు తీసుకుని విద్యార్థులకు సూచనలిస్తూ మనో ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని కలుగజేస్తూ స్కాలర్‌షిప్‌తో విద్యార్థి చదువు పూర్తి చేయడానికి లెక్చరర్ ఇచ్చిన

సలహాలు, మనోధైర్యాన్ని మనసులో నింపుకొని పట్టుదలతో ఉద్యోగం సంపాదించిన ఓ విద్యార్థి గాథ ఈ కథ.

లత ఎం.ఏ విద్యార్థులకి పాఠాలు బోధిస్తున్న లెక్చరర్ లతకి ఒకానొక విద్యార్థి సుధ. సుధకి డిఎల్‌గా ఉద్యోగం వస్తుంది. ఉద్యోగం వచ్చిన సంతోషాన్ని తను ఈ స్థాయిలో ఉండటానికి కారణం అయిన లెక్చరర్‌తో చెప్పడానికి కాలేజికి వస్తుంది లత సుధను చూసి సంతోషపడి లేచి ఆలింగనం చేసుకుంటుంది. విద్యార్థి అయిన సుధ కళ్ళలో ఆనందపు తడి, బిడ్డ ప్రయోజకుడు అయినప్పుడు తల్లిదండ్రికి ఎంత సంతోషం ఉంటుందో విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉంటే గురువుకు అంతే సంతోషం అనే విషయాన్ని రచయిత తెలియజేశారు.

సుధ విద్యార్థి దశలో ఉండేటప్పుడు వాళ్ళ మేనమామ ఇంట్లో నుంచి కాలేజికి వచ్చి చదువుకునేది. తండ్రి లేని బిడ్డ తండ్రి సుధ చిన్న బిడ్డ అప్పుడే దుబాయ్‌కి వెళ్ళాడు ఇంకా తిరిగి రాలేదు. వేరే పెళ్ళి చేసుకున్నాడని, తన కన్నతల్లిని చూసుకోలేదని, బిడ్డ ఆలనాపాలన పట్టించు కోలేని వ్యక్తి అంటే సుధకి అసహ్యం. కాని కాలేజిలో సుధ స్కాలర్‌షిప్ కోసం తండ్రి ఆధార్‌కార్డు అడిగారు. తన మనసులోని బాధను లెక్చరర్‌కి వివరించుకుంది. లత ఇచ్చిన సలహాలు మనోధైర్యం, ఆత్మవిశ్వాసం అనేవి ఎన్ని కోట్లు పెట్టినా ఎవ్వరు ఇవ్వలేనిది. ఆ ధైర్యంతో ముందుకు సాగి లత సూచన ప్రకారం సుధ ఊరి సర్పంచ్ నుండి చాలా కాలంగా తండ్రి దుబాయ్‌లో ఉన్నాడని తెలుపుతూ ఒక లెటర్ గెజిటెడ్ హోదా ఉన్న ప్రభుత్వ ఉద్యోగి దగ్గర ఒక లెటర్ తెచ్చింది చిత్తూరు కలెక్టర్ ఆఫీసుకు వెళ్ళి స్కాలర్‌షిప్ గురించి మాట్లాడి వచ్చింది. అలా తన పని తాను పట్టుదలతో నిర్వర్తించి ఎవరిపై ఆధారపడకుండా జీవించడం నేర్పింది లెక్చరర్, కనీసం ఊరు కూడా దాటని, బయటి ప్రపంచం తెలియని విద్యార్థికి చిత్తూరు కలెక్టర్ ఆఫీసు వరకు వెళ్ళి తనకు వున్న అన్ని అర్హతలను, తండ్రి విదేశాల్లో వున్నాడనే విషయాన్ని వివరించి స్కాలర్‌షిప్‌ను మంజూరు చేయించు కోవడం గొప్ప విషయమే. ఇలా రచయిత భిన్న కథలు విభిన్న రకాల హక్కులను తెలియజేస్తూ వివరించారు.

★★★

# తెలుగు కథానిక శ్రీపాద విశిష్టత

- డా॥. సి. సంపత్, తెలుగు శాఖాధ్యక్షులు, కందస్వామి నాయుడు బాలుర కళాశాల, అన్నానగర్, చెన్నై.

తెలుగు కథానికా సాహిత్యం ఆవిర్భావ కాలంలోనే మూఢవిశ్వాసాలను, దురాచారాలను నిరసించటం ద్వారా అభ్యుదయ మార్గంలో అడుగుపెట్టింది.

గురజాడ అప్పారావు గారు రచించిన 'దిద్దుబాటు'తో కథానిక తెలుగులో ప్రారంభంకాగా అనంతరం చెప్పు కోదగినవారు శ్రీపాదసుబ్రహ్మణ్య శాస్త్రి. ఈయన తొలి కాలపు రచనల్లో వితంతువుల కడగండ్లు, పునర్వివాహా కాంక్షా ప్రాముఖ్యం వహిస్తాయి. రాను రాను ఇతర సమస్యలు కూడా ఆయన దృష్టిని ఆకట్టుకున్నాయి. వాటిలో కుల విచక్షణ ఒకటి. వికాసానికి ఎదురయ్యే అవరోధాలనన్నింటిని తొలగించుకొని అనుకూలమైన అవకాశాలన్నింటినీ వినియోగించుకొని తెలుగు జాతి సర్వాత్మనా వీర్యవంతం, సుసంపన్నం కావాలనే ఆంకాక్షను వెలిబుచ్చారు శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

వీరి కథానికలలో పాత్రల వైవిధ్యం ఎక్కువ. సంప్రదాయక కుటుంబ జీవనంలోని రకరకాల వ్యక్తులే శాస్త్రిగారి కథా పాత్రలు. వారు సృష్టించిన పాత్రలలో సనాతనాచార పరులై సంస్కార భావాలను వ్యతిరేకించే తండ్రులూ ఉన్నారు. సంఘసంస్కారానికి నడుంకట్టిన తండ్రులూ, ప్రోత్సహించిన తల్లులు ఉన్నారు.

వీరు ప్రారంభ కాలంలో వితంతువుల జీవిత సమస్య లచే అనేక కథలకు వస్తువులుగా స్వీకరించారు. వీరేశ లింగంగారి ఉద్యమ ప్రభావం వీరి మీద సుస్పష్టంగా కనిపిస్తుంది. 1925 మే' రెడ్డిరాణి' పత్రికలో 'బుచ్చి' వెంకయ్యమ్మ కథా రాస్తూ 'భూ మంచి రెడ్లలో వితంతు వివాహ వాంఛయైనా పొడమని రోజులవి -బాల వితంతువగు ఒక రెడ్డి యువతి మరల పెళ్ళి చేసుకున్నట్లు ఒక కథ కల్పించండి' అని తమ మిత్రులైన రెడ్డిగారు ఒకరు తమను కోరినట్లుగా నేర్కొన్నారు.

అమ్మ మనసు, మార్గదర్శి, శుభికే! శిర ఆరోహ, వడ్ల గింజలు మొదలైనవి ఎన్నో వారి కథలలోని వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించేటటువంటివి. భాషలోను, భావంలోను, పాత్రల ప్రవృత్తిలోను, తెలుగు దనం తప్ప అన్యం చొరరాదనే పట్టుదలతో, అత్యంత సహజమైన కథన నైపుణ్యం చూపిన, అచ్చమైన తెలుగు కథకుడీయన. వీరు రచించిన తొలి దశలోని కథలు 'పూలదండ' అనే పేరుతో ఒక సంపుటంగా ముద్రింపబడ్డాయి. దీనిలోని 19 కథలలో 'రామలక్ష్మి' వెలిపెడితే అల్లుడైనాడు. ముందు హాలాహలం - పిదప అమృతం, మేనఱికం తప్పలేదు. అన్న కథలు వితంతు పునర్వివాహానికి సంబంధించినవి. 'జానియరూకాదు - వర్తకుడు, చీకటి - వెలుగు, నలుగుర్ని పోషిన్తున్నపుడు' అన్నవి స్వతంత్ర ప్రవృత్తి మీద మొగ్గుచూపే కథలు. 'జన్మానికల్లా వకటే ముద్దు' అనేది 'పూలదండలోని కథలకు తలమానికం వంటిది.

సంభాషణల్లో అచ్చమైన వ్యావహారికం, వర్ణన కథనాల్లో సరళగ్రాంథికం వాడటం 1925 ప్రాంతాల వరకు శ్రీపాద వారు ఏర్పరచుకొన్న పద్ధతి తరువాత అది పూర్తిగా వ్యావహారికంలోనికి వచ్చింది. 'గులాబీ అత్తరు, రాచపీనుగుతోడు లేకుండా వెళ్ళదు, గూడు మారిన కొత్తరికం, ముళ్ళచెట్టూ - కమ్మని పువ్వాను' మొదలైన కథలన్నీ శాస్త్రిగారి రచనా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాయి.

ఆధునిక కాలంలో భారతదేశంలో మొదట సంఘసంస్కరణోద్యమం వచ్చింది. అనంతరం స్వాతంత్ర్యోద్యమం వచ్చింది. అప్పటి రచయితలలో ఏది ముఖ్యం అనే చర్చ జరిగింది.

శ్రీపాద రచించిన 'మొదటిదాడి' అనే కథలో జానకమ్మ, సుభద్ర పాత్రల ద్వారా రచయిత రాజ కీయోద్యమం కంటే సంఘసంస్కరణోద్యమం మిన్న అని

చాటారు. దీనికి భిన్నమైన కథ 'పూర్వజన్మ దాంపత్యం' దీనిలో సీతారామశాస్త్రి స్వాతంత్ర్యాభిమాని, కృష్ణారావు కేవలం సంఘ సంస్కరణాభిలాష. స్వతంత్రం వచ్చిన తరువాత మనకు కర్తవ్యాన్ని నిర్దేశించిన కథ 'కొత్తచూపు'.

ఆధునిక సాహిత్యం తొలిదశలో స్త్రీ ప్రాధాన్యంగా వచ్చింది. శ్రీపాద స్త్రీ పాత్రల సృష్టిలో అగ్రగామి. చలం కుటుంబం వ్యవస్థను తిరస్కరిస్తూ స్త్రీ పాత్ర రచన చేస్తే శ్రీపాద దానిని తిరస్కరించకుండా ఆ వ్యవస్థలో లోపాలను ఎత్తి చూపారు. బ్రాహ్మణ సమాజ పతనదశను అందులోని పురుషాధిపత్యాన్ని, అస్వతంత్రతను వారు స్త్రీ పాత్రలచేత ప్రశ్నింపజేశారు.

''అన్నపూర్ణ, కిందకా పైకా, కచ్చితమైన జవాబు, పెళ్లాడతగ్గ మొగుడేడే, అన్నంతపనీ జరిగింది, అరి కాళ్ళ కింద మంటలు తల్లి ప్రాణం'' మొదలైన కథలన్నీ ఇటువంటివే.

20 వ శతాబ్ది తొలి రోజుల్లోనే శ్రీపాద మరో రకం చైతన్యంగల స్త్రీ పాత్రలను సృష్టించారు. వరకట్నాన్ని తిరస్కరించారు.

'కలెక్టరే గాదు గవర్నర్లే వచ్చినా డబ్బిచ్చి నేను మొగుణ్ణి కొనుక్కోను అని ప్రతి ఆడదీ ఏ తలమాసిన వాడినో కట్టుకోక తప్పదేం అని పెళ్ళి అనివార్యతను ప్రశ్నిస్తుంది. కీలెరిగిన వాత అనే కథలో కృష్ణవేణి. పెక్కు కథలలో కుటుంబస్త్రీలు కుటుంబాలలో పురుషాధిపత్యాన్ని ఎత్తి చూపించటం ఒక ఎత్తు అయితే ''కలుపు మొక్కలు - కథలో దుగ్గిరాల శేషాచలం అనే వేశ్య మొత్తం వ్యవస్థ మీద ప్రశ్నలు కురిపించటం మరొక ఎత్తు. శేషాచలం గురజాడ 'కన్యాశుల్కం' లోని మధురవాణిలోని గడుసుతనాన్ని, 'సంస్కర్త హృదయం' లోని సరళతని అమాయక సంస్కారాన్ని జీర్ణించుకున్న తిరుగుబాటు పాత్ర.

శ్రీపాద స్త్రీ పాత్రలతో అడిగించిన ప్రశ్నలలో చాలా వాటికి ఈ పురుష సమాజం ఇంకా సమాధానం చెప్పవలసే ఉంది.

ఈ విధంగా తెలుగు కథానికా సాహిత్య చరిత్రలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారిది ఒక విశిష్టమైన ముద్ర.

**ఆధార గ్రంథాలు :**

1. కథానిక స్వరూప స్వభావాలు - పోరంకి దక్షిణామూర్తి
2. తెలుగు కథాసాహిత్యం - ఆధునిక దృక్పథాలు -ఎన్. యస్. శరత్ జ్యోత్స్నారాణి
3. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానాశాస్త్రి
4. తెలుగు సాహిత్య సమీక్ష - జి. నాగయ్య
5. తెలుగు కథాకోశం - కాళీపట్నం రామారావు.

★★★

# జానపద సాహిత్యం - సమకాలీన దృక్పథం

- డా॥. డి. విజయ కుమారి, అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

జానపద సాహిత్యం విశ్వవ్యాప్తమైంది. లిఖిత సాహిత్యం కంటే ముందు నుండి మౌఖికంగా ప్రచారంలో ఉంది. మొదట్లో కొంత నిరాదరణకు గురైనా, నేడు పామరులను, పండితులను కూడా అలరింపజేస్తు ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. లిఖిత సాహిత్యాన్ని అక్షరాస్యులు మాత్రమే గ్రహించగలుగుతారు. కాని మౌఖిక సాహిత్యం అక్షరాస్యులను, నిరక్షరాస్యులను కూడా చైతన్యం చేస్తుంది. ఈ సాహిత్యం మారు మూల ప్రాంతాలలో ఉన్న ప్రజలకు కూడా అతి వేగంగా చేరు తుంది. నిరుపేద దగ్గర నుండి కోటీశ్వరుడు వరకు అందరినీ ఆహ్లాదపరుస్తుంది. మౌఖిక సాహిత్యంలో సామాజిక పరమైన, మానవజీవితానికి సంబంధించిన అనేక అంశాలు ప్రస్ఫుటమవుతున్నాయి. సమకాలీన సమాజానికి అన్వయించుకోదగిన అనేక అంశాలు జానపద సాహిత్యంలో ఉన్నాయి. ఎందుకనగా ఈ సాహిత్యం ప్రజల అనుభవాల నుండి వారి మనోభావాల నుండి వెలువడింది. వివిధ సందర్భాలలో ప్రజలకు ఎదురైన సంఘటనలు జానపద సాహిత్యంలో పొందపరచబడ్డాయి. వాటిలో కొన్ని కుటుంబ సంబంధమైనవి, స్త్రీల హక్కులు మరికొన్ని సామాజిక వివక్ష, లింగ వివక్ష, శ్రమదోపిడీ, ఆచారాలు, విశ్వాసాలు, వృత్తి మొదలైన అంశాలు వ్యక్తమవుతూ ఉన్నాయి. అవి సమకాలీన సమాజ అభివృద్ధికి ఏ విధంగా దోహద పడతాయి తెలియ జెప్పడమే ఈ పత్రం ఉద్దేశం.

**ఆస్తిహక్కు :**

'కాటమరాజు కథలు' కథాగేయంలో అన్నదమ్ములు తమ చెల్లెలికి వారితో సమానంగా ఆస్తిని పంచినట్టు చెప్పబడింది.

"ధనము పెట్టెలు దెచ్చి దాయ నిలుచున్న
సమముగా పెట్టెలు సోల్పుగా నిల్పిరి
కొమరక్క నావేళ గొబ్బున పిలచి
పేర్చిన పెట్టెలు ఎత్తుకొమ్మనిరి
కావలసిన చీరెలు కట్టుకొమ్మనిరి
అన్నల మాటలు అలించి అనియె
ఎన్నంగ పెట్టెలు ఎత్తెత్తి చూచి
పెట్టె లెత్తిన గొప్ప పెద్దైన పెట్టె
అయిదు పెట్టెల బరువు అణగి వున్నాది
అది ఎత్తి కొమరగిరి ఆశపాశమున
..............................
..............................
అన్నలార! నాపాలు ఆదిమాశక్తి వచ్చెను
అన్నలు అయిదుగురు అళ్ళున నవ్వుచును
చెల్లెలి మాటలు విని చేకొని పెద్దన్న
అలివేణి నీపాలు ఆదిమాశక్తి వచ్చెను
అన్నలు అయిదుగురు అళ్ళున నవ్వుచును
పూజించ కర్తలు పంగదుగా మీరు
చెయ్య రాజ్య కర్తలము మేము
అయిదు పెట్టెల ధనము అప్పుడు తీసి
ఆరో పెట్టె నిండా అమరకము చేసి
ఆరో పెట్టె చెల్లెలికి అందించినారు"

(సుబ్బారావు, టి.వి. 1976. 138)

ఆవుల వలురాజు వల్లమ్మలకు సింహాద్రిరాజు, పెద్ది రాజు, ఎరనూకరాజు, నలనూకరాజు, పోలురాజు అను అయిదుగురు కుమారులు, కొమరక్క అనే కూతురు గలరు. పెద్దిరాజుకు సంతానం కలగక పోవడం వల్ల, కళ్యాణ సోమేశ్వరుణ్ణి పూజించడానికి వెళతాడు. అప్పుడు అన్నదమ్ములుందరు ఆస్తిని పంచుకుంటు, అయిదు పెట్టెలలో ధనాన్ని ఉంచి, ఆదిమహాలక్ష్మిని ఆరవ పెట్టెలో పెట్టి తమ సోదరి అయిన కొమరక్కను మొదట తీసుకోమంటారు. అపుడు ఆమె అన్ని పెట్టెలను ఎత్తిచూసి,

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

బరువైన పెట్టెను తీసుకుని తెరచి చూస్తుంది. అందులో ఆదిమహాలక్ష్మి ఉంటుంది. ఆమె ఆ విషయం తన అన్నదమ్ములకు చెబుతుంది, అపుడు పెద్దన్న పక్కున నవ్వి, మీరు పూజించే వారు, మేము పాలించే వారము అని చెప్పి, అయిదు పెట్టెల నుండి ధనాన్ని తీసి ఆరవ పెట్టెలో ఉంచి చెల్లెలికి అందిస్తారు. కాటమరాజు కథలలో ఉన్న స్త్రీకి ఆస్తిలో సమాన వాటా ఇవ్వడం అనేది. నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని చెప్పవచ్చు. స్త్రీలకు ఆస్తిహక్కు చట్టరూపం దాల్చక ముందే జానపద సాహిత్యంలో ప్రస్తావించబడింది.

## కులవివక్ష :

చిన్నపరెడ్డికథ'లో అతని మీద పై వర్గం వాళ్ళు కులవివక్ష చూపినట్టు తెలుస్తుంది.

పత్తిపాటి నడివీధి గుండా
బండిప్రభా కదులుతున్నది
పత్తిపాటి కమ్మవారుగా
ఏమని రెడ్డిని అటకాయించిరి
"అబ్బి వినవోయి చిన్నారెడ్డీ
మేము చాలా కమ్మవారుగా
మీరు చాలా రెడ్లుగనుకా
నడి వీధిలో గుండా, రెడ్డీ
గుర్రం వెనుక వెళ్ళుతున్నవు
గుర్రాన్ని దిగే వెళ్ళు" మన్నరు ॥సైరా॥
........................
........................
వినండి మీరు కమ్మవారుగా
మీ మాటకు నే గుర్రాన్ని దిగను
పరాయి గ్రామం మాది యున్నది
మీ యొక్క మరి గ్రామమంతయూ
చాలైతే పోట్లాడు మన్నడు
..........................
..........................
వీరు వారు వాదిస్తుయున్నరు
బండి ప్రభ మోకులైన
సళ్ళించి యున్నరు
పత్తిపాటి నడివీధిలో రెడ్డీ
బండి ప్రభయూ మందుకొరిగెను"

(సుబ్బారావు, టి.వి. 2017. 138)

గుంటూరు జిల్లా కోటప్పకొండ రెడ్డిపాలెంలో గాదె సుబ్బారెడ్డి, లింగమ్మలకు అయిదవ కుమారుడు చిన్నపరెడ్డి. అతడు శివరాత్రి రోజున కోటప్పకొండకు 50 మూరల పెద్ద ప్రభను కట్టుకొని, అతడు ప్రభ వెనుక గుఱ్ఱ మెక్కి వెళుతుంటాడు. అతడు చేబ్రోలు చేరుకోగానే ఆ ఊరిలో కమ్మవారు, చిన్నపరెడ్డిని గుఱ్ఱం దిగి నడిచి వెళ్ళమంటారు.అతడు తాను గుఱ్ఱం దిగను, వారికి చేతనైత నాతో పోరాటం చేయమంటాడు. అపుడు వారు అతనితో పోరాడి గెలవడం కష్టమని భావించి, ప్రభకట్టిన బండి మోకులను (తాళ్ళు) సడలిస్తారు. అపుడు అతడు ప్రభను సరిచేయడానికి గుఱ్ఱం దిగుతాడు. ఆ విధంగా కమ్మవారు రెడ్డిని గుఱ్ఱం దిగేలా చేస్తారు.

గ్రామాలలో పై వర్గాల వారు కింది వర్గాల వారిపై కుల వివక్షను ప్రత్యక్షంగా కనబరుస్తారు. సామాజికంగా, ఆర్థికంగా బలపడిన పైవర్గం వారు కింది వర్గం వారిని అవమానిస్తు ఉంటారు. వివిధ సందర్భాలలో వారిపై వివక్షను చూపిస్తారు. సమాజంలో ఉన్న ఈ వివక్షను రూపుమాపడం కోసం, తమ అస్తిత్వాన్ని చాటుకోవడం కోసం ఆయా వర్గాల వారు, తమ గళం విప్పి, కలం పట్టి రచనలు చేశారు. ప్రతి ఫలంగా దళిత, బహుజన, మైనారిటీ వంటి సాహిత్యాలు వెలువడ్డాయి.

## పాలనా దక్షత గల స్త్రీ :

'కాటమరాజు కథలు' లో అయితమరాజు పాలేటి యుద్ధానికి వెళుతూ తిరిగి వచ్చేంత వరకు రాజ్యాన్ని అగుమంచికి అప్పజెప్పి వెళ్ళినట్లు తెలుస్తుంది.

"అన్నల చెల్లెలా! అగుమంచి వినవు
అన్న మందకు మేము అరుగంగవలయు

యిది మొదలు శివరాత్రి యిటవచ్చుదాక
పదిలముగ దానకొండ పాలించు నీవు"

(కాటమరాజు కథలు. 1976. 645)

కాటమరాజు పినతల్లి సిరిదేవి కుమార్తె అయిన అగుమంచి కొంత కాలం రాజ్యాన్ని పరిపాలించినట్లు పై గేయం వల్ల తెలుస్తుంది. ఏ ఇది ఆమెకు గల విశిష్ట లక్షణంగా పరిగణించవచ్చు. అగుమంచిని పరిపాలనా సామర్థ్యం కలిగిన స్త్రీగా ఆమె సోదరులు భావించారు. వయస్సులో అగుమంచి కంటే పెద్దవారు ఉన్నప్పటికి, అయితమరాజు రాజ్యభారాన్ని ఆమెకే అప్పజెప్పడం వలన, ఆమె పురుషులతో సమానమైన ధైర్యసాహసాలు, సామర్థ్యం గల స్త్రీగా కనబడుతుంది. జానపద సమాజంలో స్త్రీలు తమ ప్రాబల్యాన్ని చాటుకుంటూ, పురుషులతో సమానమైన అవకాశాలను అంది పుచ్చుకునేవారు అనడానికి ఈ సంఘటనే తార్కాణం. నాగరిక సమాజంలో వివిధ రంగాలలో స్త్రీలు ఉన్నత పదవులను అలంకరించి, సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహించడం విదితమే.

### యజమానిచే మోసగింపబడిన స్త్రీ :

కూలిపనికి వెళ్ళిన స్త్రీని లోబరుచుకుని ఒక పురుషుడు మోసం చేసిన తీరు కింది గేయంలో కనబడు తుంది.

పక్కవూరి రెడ్డిగారి పొలానికి
కలుపుతీయ పనికి పోతిరా
కలుపుమాట దేవుడెరుగు
రోజంతా వాడుకున్నాడురా
బండిగింజలు యింటికి పంపుతానని
బరితెగించి నా మీద పడెరన్నా
బండిలేదు గింజలేదు రోజు
పస్తులుండె కాలమొచ్చెరా
సంతాకు రమ్మని సంతకు నేను బోతు
సందుచూసి పారిపోయెనేవాడు
సందుచూసి పారిపోయెనే వాడు
మాయమాటలు సెప్పెనమ్మా వాడు
నన్ను మోసాము చేసెనమ్మా వాడు

(వెంకటేశ్వర్లు, 1998:193)

ఒక స్త్రీ పక్కఊరి రెడ్డి పొలంలో కలుపు తీయడానికి వెళుతుంది. ఆమెకు పని చూపకుండ ఆ యజమాని ఆమెను లోబరుచుకుంటాడు. ప్రతిఫలంగా ఇంటికి ధాన్యం పంపుతానని అంటాడు. కాని అతడు ధాన్యం పంపడు. ఆమె కుటుంబం పస్తులుండవలసి వస్తుంది. తరువాత సంతకు రమ్మని చెప్పి, అతడు అమెను మరోమారు మోసగిస్తాడు. ఈ విధంగా మోసుపోయిన స్త్రీ ఆవేదన పై గేయంలో వ్యక్తమవుతుంది.

కూలి పనికి వెళ్ళిన స్త్రీలను యజమానులు మోసం చేయడం, శీలాన్ని దోచుకోవడం అక్కడక్కడ జరుగుతూ ఉంటుందని జానపద సాహిత్యం ద్వారా తెలుస్తుంది. సమాజంలోని స్త్రీల అమాయకత్వానికి, యజమానుల బలహీనతకు, లేమిరికానికి, యజమానుల దుష్టత్వానికి పై గేయం ఒక నిదర్శనం.

### భూస్వామిని ధిక్కరించిన స్త్రీ :

ఒక చాకలి స్త్రీ ఏటిలో బట్టలు ఉతుకుతూ ఉంటుంది. అపుడు ఒక భూస్వామి ఆమెను పిలుస్తాడు. అపుడామె అతన్ని ఎదిరించిన వైనం ఈ గేయంలో ఉంది.

ఏట్లె చాకలిది ఎన్నియాలో
ఈల బెట్టుతుంగ ఎన్నియాలో
ఈల విని ఆరాజు ఎన్నియాలో
బంట్ల దోలిండు ఎన్నియాలో
రావె చాకలిదాన ఎన్నియాలో
మారాజు బిలుస్తాండు ఎన్నియాలో
రాజన్న మాటలకు ఎన్నియాలో
రాదిరయ్యా ఎన్నియాలో
పోదిరయ్యా ఎన్నియాలో

(లింగారెడ్డి, 1982:143)

పై గేయంలో ఎంతో ఉత్సాహంతో బట్టలు ఉతుకుతున్న చాకలి పడుచును తోవ వెంట వెళుతున్న భూస్వామి చూచి పని వాళ్ళని పంపి, ఆమెను పిలుచుకుని రమ్మంటాడు. ఆమె భూస్వామి అధికారానికి భయపడక తనకు తీరిక లేదని చెబుతుంది. చాకలి స్త్రీ భూస్వామి ఆజ్ఞను ధిక్కరించగల ధైర్యం గలది. జానపద స్త్రీలలో కొందరు భూస్వాముల లేదా ధనవంతుల దౌష్ట్యానికి బలయ్యేవారు ఉండగా కొందరు వారి మాటను లెక్కచేయని ధైర్యవంతులుగా కూడా ఉంటారని ఈ గేయం ద్వారా వెల్లడి అవుతుంది.

### శ్రమకు తగిన వేతనం కోసం భూస్వామిని నిలదీసిన స్త్రీ :

స్త్రీలు పైరు నాటటానికి వస్తే తూమెడు జొన్నలు మొదలైనవి ఇస్తామని రైతులు ఆశ చూపినట్లు కింది గేయంలో వర్ణింపబడింది.

తూమడ తూమడ జొన్నాలిస్తము
జొన్నా పువ్వుల సీరాలిస్తము
వస్తారే మమ్మ పైరు నాటికి నాయక్కలార
వస్తారేమమ్మ పైరు నాటికి

అని స్త్రీలకు భూస్వామి ఆశ చూపిస్తాడు. కాని స్త్రీలు వాటికి లోబడకుండ శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వమని కింది విధంగా అడుగుతారు.

తూమడ తూమడ వడ్లూ ఇచ్చి
సాలికి తగినీ పైరే ఇస్తే
వస్తామన్నా పైరు నాటికి నాయన్నలారా
వస్తామన్నా పైరు నాటికి - అని

(సీతారాం, 1998:40, 41)

జానపద స్త్రీలు కూలి చేసైనా కడుపునిండా తిండి తినాలన్నదే వారి తాపత్రయం. చీరల కంటే తూమెడు వడ్లు ఇవ్వమని అడుగుతారు. స్త్రీలు తమ అలంకరణ కంటే జీవితం ఎలాంటి ఒడిదుడుకులు లేకుండ సాగాలని కోరుకుంటారు.

సమాజంలో శ్రమకు తగిన వేతనం ఇచ్చేవారు కాదని, శ్రమ దోపిడీ జరిగేదన్న విషయం పై గేయం ద్వారా స్పష్టమవుతుంది. అందువల్ల జానపద స్త్రీలు శ్రమకు తగిన ధనాన్ని చెల్లించమని, యజమానిని ధైర్యంగా అడగగలరని తెలుస్తుంది. యజమానులను ప్రశ్నించాలి. శ్రమకు తగిన ఫలితం తీసుకోవాలి అనే చైతన్యం స్త్రీలకు ఉన్నట్లుగా ప్రస్ఫుటమవుతుంది. ఇటువంటి సంఘటనలు జరిగినపుడు ప్రశ్నించే తత్త్వం ప్రజలకు అలవడిందని చెప్పవచ్చు. ఈ విధంగానే స్త్రీలు తమ ఉనికిని చాటుకుంటు, తమ హక్కులను తాము సాధించుకునే ప్రయత్నం చేశారు. సమాజంలో అక్షరాస్యత గల స్త్రీలు రచనలు చేసి, స్త్రీవాద సాహిత్యానికి నాంది పలికారు.

### ముగింపు :

పదం నుండే పద్యం పుట్టింది. సమాజంలో మౌఖికంగా ఉన్న పదాలు, ఆటలు, కళారూపాలు మొదలైన వాటిని ప్రబంధ కవులు తమ కావ్యాలలో పొందుపరిచారు. సమాజంలో ఉత్పన్నమైన అనేక వివక్షలను ప్రజలు మౌఖికంగా ఎదిరించారు. ఆ తరువాత అవి లిఖిత రూపం దాల్చాయి. లింగ వివక్ష నుండి స్త్రీవాద సాహిత్యం, కులమత, వర్గ వివక్ష నుండి దళిత, బహుజన మైనారిటీ మొదలైన సాహిత్యాలు వెలువడ్డాయి. వీటన్నింటికీ మూలం మౌఖిక సాహిత్యమే. జానపద సాహిత్యం మొదటి రూపం మౌఖికమే, కనుక లిఖిత సాహిత్యానికి జానపద సాహిత్యమే మూలం. జానపదులు తాము చూసిన వాటికి, తమ అనుభవాలను, మనోభావాలను జోడించి గేయాలుగా పాడుకుంటూ ఉంటారు. వారి జీవితంలో ఎదురైన అనేక వాస్తవిక, చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సంఘటనలను కూడా గేయాలుగా, కథాగేయాలుగా, కథలుగా, కళారూపాలుగా ప్రదర్శిస్తూ ప్రచారం చేస్తారు. కాబట్టి లిఖిత సాహిత్యానికైనా మౌఖిక సాహిత్యమే మూలం అని చెప్పవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. సీతారాం, 1998. జానపద కవిత్వం. కోలారు జిల్లా, కర్ణాటక
2. సుబ్బారావు, టి.వి. 1976. కాటమరాజు కథలు. నాగలక్ష్మి ఆర్ట్ప్రర్స్, గుంటూరు
3. సుబ్బారావు, టి. వి. 2017. వీరగల్లు ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
4. లింగారెడ్డి, జి. 1982. తెలంగాణా జానపద గేయాలు, సుష్మ పబ్లికేషన్స్, కరీంనగర్
5. వేంకటేశ్వర్లు, 1998. కర్నూలు జిల్లా జానపద గేయాలు - విమర్శనాత్మక పరిశీలన, లక్ష్మీగ్రాఫిక్స్, మద్రాసు.

★★★

# తొలితరం తెలుగు కథకుడు – 'చింతా దీక్షితులు'

– డా॥. జరుపుల రమేష్, హెడ్ & అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ, ఎస్.ఆర్. & బి.జి.యన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఖమ్మం.

"I can't change the direction of the wind, but I can adjust my sails to always reach my destination." ***- Jimmy Dean***

"The only way to do great work is to love what you do. If you haven't found it yet, keep looking. Don't settle. As with all matters of the heart, you'll know when you find it." ***- Steve Jobs***

మానవుడి సెన్స్‌ని అందించే అనుభవాల సాధారణీ కరణే సిద్ధాంతం. ఎప్పటికప్పుడు మానవుడి సెన్స్‌ని అందించే అనుభవాల్ని నింపుకుంటూ విశ్లేషించుకుంటూ తన్ను తాను మార్చుకుంటూ ముందుకెళ్ళకపోతే సిద్ధాంతం మొండిబారుతుంది. ప్రజలకు దూరమవుతుంది. నిష్ప్రయోజనమవుతుంది. ప్రజలకు గుదిబండగా మారుతుంది. మానవుడి సెన్సిబిలిటీని అందుకుంటూ ఆ సెన్సిబిలిటీకి పదును పెట్టేదే నిజమైన సిద్ధాంతం" అని సుంకిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

ఆధునిక కవుల తొలివరుసలో నిలబడేవారిలో ముందు ఉండే వ్యక్తి చింతా దీక్షితులు (1891-1960) గారు. వీరు తొలితరం కథా రచయితల్లో ఒకరు. చాలా గొప్ప రచయిత. విద్యాశాఖలో ఉద్యోగం చేసినా, తన జీవితమంతా రచనా వ్యాసంగానికీ, సృజనాత్మక రచనలకు అంకితం చేసిన వ్యక్తి దీక్షితులుగారు. రాయల సీమ ప్రాంతం నుండి తొలిసారిగా కరువు గురించి చిత్రించిన మొదటి రచయితగా దీక్షితుల్ని పేర్కొంటుంటారు. 1919 లో 'సాహితి' అనే మొదటి సంచిక వెలువడిన నాటి నుండి అందులో ఉన్న సభ్యులకు అన్నగారుగా చెలామణి అయ్యాడు. ఆ మొదటి సంచిక లోనే 'నాకొడుకు' అనే పేరుతో చిన్నకథను వారు రాశారు.

అదే సందర్భాల్లో భాషా పై ఉద్యమాలు జరుగుతున్న కాలామది. గ్రాంథికభాష, వ్యావహారిక భాష అని. దీక్షితులు గారు మాత్రం వ్యావహారిక భాషలో ఎన్నో కథలను రాశారు. ఎందరి చేతనో కథలను మరియు సృజనాత్మ కతను రాయించారు కూడా. ఆరుద్ర అన్నట్లు 'చలం కథలను దీక్షితులుగారే మొదట సాహితిలో వేయించారు' అలాగే చాలా మందికి మార్గదర్శకులు.

ఆధునిక యుగంలో ఎన్నో కథలను రాసిన దీక్షితులు గారు తెలుగులో 'కథక చక్రవర్తి' అనే బిరుదును కూడా సహచరుల వల్ల పొందారని చరిత్ర ఆధారంగా చెబుతున్నారు. కేవలం కథలనే కాకుండా వారు స్కెచ్, వ్యాసం, గేయం, మొదలైన ప్రక్రియల్లో కూడా ఆయన రచనలు చేశారు. ఉన్నవ లక్ష్మీనారాయణ గారు తెలుగు హరిజనుల మీద నవలరాస్తే చింతా దీక్షితులు గారు తెలుగు గిరిజన, వనజనుల పై కథలు రాశారు. వాటి వల్ల వారికి గిరిజనుల పట్లు ఉన్న సహృదయత వ్యక్తమవుతుంది. ఆ ఉద్దేశం తోనే 'అడవిజాతి వాళ్ళను అడవిని అనుభవించవద్దనడం పిల్లను తల్లి నీవు పాలు తాగరాదనడమే' అని 'సుగాలీ కుంటుంబం' కథలో చెప్తారు. ఇలా తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగు సాహిత్యంలో చెరగని ముద్రను వేశాడు.

దీక్షితులు కథలు రాసేకాలం 19వ శతాబ్ది. ఆ కాలంలో రెండు బలమైన పోరాటాలు జరుగుతున్నవి. ఒకటి దేశానికీ స్వాతంత్ర సాధించడం, రెండోది బుర్జువా వ్యవస్థ నుండి బయటపడటం.వ్యవస్థలో బలంగా నాటుకుపోయిన మూఢాచారాలను నిర్మూలించడం. ఇలా సాగుతున్న తరుణంలో కవులు, రచయితలు తమ రచనల ద్వారా విభిన్నమైన అభిప్రాయాలను చిత్రికరించారు. చిత్రిక

రించిన వాటిని ప్రజల్లో తీసుకెళ్ళడానికి ఉన్న ఏకైక ఆయుధం సాహిత్యం.అప్పుడే ముద్రణ యాత్రాలు రూపు దిద్దుకుంటున్నా సందర్భాలు. మెల్లమెల్లగా అచ్చుప్రతిలు జనాలకు చేరువైతున్నవి. ఈ రెండు ఒక ప్రక్క అయితే భూస్వామ్య వ్యవస్థ మరొకటి. చాలాభాగం భూములు వ్యవసాయం చేయని జమీందారుల చేతులలో ఉన్నావి. వాటి వల్ల ప్రజలు చాలా కరువును, పేదరికాన్ని అనుభ వించవలసిన అవసరం ఏర్పడింది. వాటికి సాక్ష్యం దీక్షితులు రాసిన కథలే సాక్ష్యం.

## తొలితరం కథకుడు - చింతా దీక్షితులు :

మానవ కార్యకలాపాలలో కళ గూడ ఒకటి. లలిత కళలు, రసతత్వం దీనిలోని భాగాలే. కళ ద్వారానే ప్రకృతిలోను, మానవ జీవితంలోను, సౌందర్యం చూడబడుతుంది. నిత్య జీవితంలోను, సాదార్థిక ఉత్పత్తి రంగంలోను, శ్రమ శక్తిలోను సౌందర్యాన్ని అన్వేషించటం ఒక చారిత్రక అవసరంగా గుర్తింపబడింది. దీనివల్ల ఉత్పత్తి, క్రమశక్తి, రసశస్త్ర పరిధిలోకి రావటం జరిగింది. శ్రమ సౌందర్యం అనే పదం ఈనాడు కళలో ఎక్కువగా వాటబడుతున్నది. మానవ విజ్ఞాన సంశయంలో యిది ఒక ప్రత్యేక శాఖగా రూపొంది వస్తు సౌందర్యం, ఉత్పత్తి పరిసరాల సౌందర్యం అనే సమస్యలను స్పృశించింది. కళాకారులు వారి ఆలోచనల పైన, భావోద్రేకాల పైన వాని ప్రభావితం చేసే శ్రమశక్తి దృశ్యాలను చిత్రిస్తారు. అలా చింతాదీక్షితులు తొలితరం ఆధునిక సాహిత్యాన్ని నూతనంగా మలిచారు. కొత్తదైన వస్తువును తీసుకొని మనముందుకు వచ్చారు. చింతా దీక్షితులు ఉన్నప్పుడు అతని సాహిత్యం వెలుగులోకి రాలేదు. తదనంతరం ఆయన రాసిన కథలు అనేక వేదిక పై చర్చకు పునాది అయింది. ఆనాటి పరిస్థితి రీత్యా...

1. సాహిత్యాన్ని సమాజం అంగీకరిచడానికి సంశ యిస్తున్న తరుణం ఒకవైపు. అగ్రేజుల భాషాను దేశంపై బలవంతంగా రుద్దడానికి జరుగుతున్న కుట్ర మరో వైపు.
2. దేశ సార్వభౌమతాన్ని ప్రజలందరూ స్వీకరించడానికి అనేక విభాగాలుగా విడిపోయి, ఎవరి అభి ప్రాయాల్లో వాళ్ళు ఉండడం మరొక కోణం. దానికి స్వప్రయోజానాలు ఒకటైతే, ప్రాంతాభిమానం మరొకటి.
3. సమస్యను చిత్రించడానికి రచయితలు భయ పడుతున్న సందర్భం. మానవుని జీవితాన్ని ఎలా చూశారు? ఆనాడు రచయితలు రాసిన కథల్లో వస్తువు, పాత్రలు...ఏ అడవినో, పక్షులనో, ఆకాశాన్నో చిత్రించారా? అలా అయితే ఆ అడవి, పక్షి, ఆకాశం'లు నిజమైనవి కావు, వాటి రూపంలో ప్రతికాత్మకంగా ఉన్న ఈ సమాజపు రుగ్మతలు.
4. సిద్ధాంతం బలమైనదిగా ఉన్నప్పుడు సమాజం బలహీనంగా అవుతుంది. సమాజం బలవంతంగా ఉన్నప్పుడు 'వస్తువు' మరింత బలవంతంగా తయారవుతుంది. నైతికంగా వాటి బలబాలాలను కాకుండా విషయానికే అధిక ప్రాధాన్యత ఇచ్చారు.
5. అన్నీ నిషేదాల ఆజ్ఞలో ఉండి కూడా సహసో పేతమైన విధానంతో ఈ కథలను అందించారు.

1910లో గురజాడ అప్పారావు రాసిన 'దిద్దుబాటు' కథనే మొదటి కథ అనే విషయం పై చాలా చర్చలు జరిగాయి. కథలు ఎలా రాయాలి? కథ నిర్మాణం ఎలా ఉండాలి? కథ శిల్పం, కథ వస్తువు, తదితర విషయాల పట్లు చర్చలు జరిగాయి. అయితే ఇక్కడ ఆ విషయం కాకుండా చింతా దీక్షితులు విషయంలో కూడా కొంత వరకు అటువంటి చర్చలు ఇప్పుడు జరుగుతున్నాయి. ఎందుకంటే తెలుగు సాహిత్యంలో మొదటి గిరిజన కథలు రాసిన వ్యక్తి అని వల్లంపాటి లాంటి వాళ్ళు పేర్కొన్నారు. ఆ విషయం కాకుండా వారు రాసిన కథల నిర్మాణం గురించి, కథ వస్తువు గురించి మాట్లాడాను. తద్వారా రానున్న పరిశోధకులకు నూతన వస్తుతత్త్వం వ్యక్తమయ్యే అవకాశం ఉంది.

## చింతా దీక్షితులు - కథ వస్తువు :

విశాలాంధ్ర పబ్లికేషన్ వారు1956లో 'దాసరిపాట' అనే పేరుతో దీక్షితులు రాసిన కథలను ప్రచురించారు. తిరిగి 1990 లో ద్వితీయ ముద్రణ కూడా వేయడం జరిగింది. ఇందులో పది కథలను పొందుపరిచారు. అవి చూస్తే... 1.ఎర్రజెండా 2. దాసరిపాల 3. ఊరిపేరు 4. కిష్కింధలో కోతి 5. అభిప్రాయభేదం 6. భార్యమృతి 7. గోదావరి నవ్వింది 8. పెద్దమేడ 9. చెంచురాణి 10. సుగాలీ కుటుంబము. ఈ పుస్తకాన్ని శ్రీ మహోపాధ్యాయ, వ్యాకరణాచర్య కళాప్రపూర్ణ, రావు సాహేబ్ శ్రీ గిడుగు వేంకట రామమూర్తి పంతులు గారికి అంకితం ఇవ్వడం జరిగింది.

తెలుగు సాహిత్య రూపుదిద్దుకుంటున్న తరుణంలో సాహిత్య సిద్ధాంత నిర్మాణానికి గొప్ప సేవ చేశారు. సాహిత్యంలోని మౌలిక అంశాలను ఆయన చర్చించారు. కొత్తవస్తువును తీసుకున్నారు. వాటిలో కొన్నింటిని పరిశీలిస్తే...

## దాసరిపాట :

ఈ కథను దీక్షితులు 1927 సంవత్సరంలో రాశారు. ఈ కథలు ప్రధానంగా వృత్తి ధర్మాన్ని, ఆనాటి సమాజంలో ఉన్న వ్యక్తుల అవగాహన తీరును చిత్రికరించింది.

'అతడు తెలగదాసరి. అతని నివానస్థలము తెలుగుదేశము. అతని పరివారము,చుట్టములు, అతని భార్యే. అతని ఆస్తి ఒక తాంబ్రా, ఒక గుమసీ, ఒక జత అంజెలులు'(చింతా దీక్షితులు కథలు.పుట:20)అంటూ కథను ప్రారంభిస్తాడు రచయిత.

దాసరి గొప్ప వ్యక్తిత్వం గలిగినవాడు. అతనికి తెలియని ప్రాంతం లేదు. ప్రతిరోజు పాట పడితే తప్ప, జీవన గమనం సాగదు. అతను మరాఠీ మనిషివలె, తలపాగా పెట్టుకొని, చిరిగిపోయిన పాత కోటు వేసుకొని, పాత జరీకండువా పల్లెవాటుగా ధరించి...కథ చెప్పే టప్పుడు వీరరసము ఉట్టేపడేది. తన పాట విననివారు ఉండరంటే నమ్మశక్యం కాదు.

తల్లిదండ్రుల నుండి వచ్చిన వారసత్వం పుణికి పుచ్చుకున్న దాసరి, తన ఇరవై ఏట పెండ్లి చేసుకున్నాడు. నిత్యం పాటలు పాడడం , కథలు చెప్పడం వల్ల తన జీవన గమనంలో భార్య తోడునీడై ఉండేది. అందువల్ల ఇద్దరు విడదీయలేని అన్యోన్య దాంపత్యాన్ని కొనసాగించారు. 'భర్త పాడేటప్పుడు అతని పాటకు తాను ఊతపదమును కలిపేది. వారి హృదయాలకు అద్వితీయ స్థితి లేనట్టే వారి పాటకు కూడా లేదు' అంటూ రచయిత వర్ణించారు.

అలా జీవన చక్రం కొనసాగిపోతున్న వీరికి ఒక కొడుకు పుడతాడు. ఎప్పుడు వారితోనే ఉండేవాడు. కింద నడవకుండా కొడుకును పెంచుతుంటారు.

దాసరికి ఏనాడు తాను నిర్వహిస్తున్న వృత్తి పట్ల చిన్నచూపు కలగలేదు. దాన్ని నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటాడు. "చదువుకున్న వాడంటే ఎవరు? వ్రాలు చేయగలవాడేనా! వ్రాలు చేయలేని భట్రాజులు, దాసరులు, జంగములు, సాతానులు, వీధిభాగవతులు వీరిమాటేమిటి? భారత భాగవతములను, మహావీరుల దేశీయ కథలను ఇతరులకు బోధించగల వీరు చేవ్రాలు చేయలేనివారనే కారణం చేత చదువురానివారని త్రోసి వేయవచునా? దేశములో కొందరు విద్యలను పోషించవలెను. కొందరు వృత్తులు పోషించేవారికి చదువులలో నిగ్గు తెలియాలి. దానికోసము సంఘములో కొందరు ఏర్పాటు కావాలి. భట్రాజులు, దాసరులు మున్నగువారు ఇట్టివారు. వీరు సర్వసౌఖ్యములను పరిత్యజించి భిక్షుకవృత్తి అవలింబించేరు పూర్వము. ముఖ్యముగా మత ప్రచారము కొరకై వారూరూరు తిరుగుతూ భిక్షుకులై దేశములోని అజ్ఞానమును ఒక విధముగా పోగొట్టుచున్నారు. వీరిని చూచి నేటివారు 'కూలిపని చేసుకోకూడదా?' అనడం ఆచారమైనది. వంశపారంపర్యంగా వస్తూన్న ఆచారాలని వొక్కమారు వదలిపెట్టడం కష్టం. అయినా వారికి భైక్ష్యవృత్తి నీచము కాదు. వారి దేవుడే వొక భిక్షకుడు కాబట్టి" (పుట:21,22) అని తన మనసులో భావాన్ని వ్యక్తం చేస్తాడు.

దాసరి చాలా పాటలు పాడగల్గిన కళానైపుణ్యం కల్గిన వ్యక్తి. బొబ్బిలి కథ, తిమ్మరాజుకథ, కోడిపుంజులకథ, సర్వాయపాపడు కథ, కామమ్మకథ, కాంభోజురాజుకథ మొదలైన కథలను రసవత్తరముగా వినిపించగలడు. దేవుడి దయతో ఎటువంటి కష్టాలు లేకుండా వాళ్ళ జీవనం కొనసాగుతుంది.

అనుకోకుండా ఒకరోజు దాసరి ఒక గ్రామంలో కోడి పుంజులకథ చెప్పుచున్నారు. దాసరి కూర్చుని చెప్పగా, అతని ప్రక్కనే భార్య, భార్య వొడిలో వారి పుత్రుడు పడుకొని ఉంటాడు. కానీ దాసరి చూపులు మాత్రం కొడుకు పైన ఉంటాయి. కొడుకుకు జ్వరం వస్తుంటుంది. దానివల్ల భార్య కూడా ఊతపదము పలకడం మరిచి పోయేది. కోడిపుంజుల యుద్ధము వర్ణించేటప్పుడు చూపే ఉత్సాహం దాసరి ఆ రోజు చూపలేకపోతాడు. ఆ రోజు ప్రజలు అతని పాటను విని పెదవి విరుచుకొన్నవారు ఉన్నారు, అతడు ముసలివాడైనాడని అన్నవాళ్ళు ఉన్నారు. కానీ సమస్య మాత్రం ఎవరికి అర్థం కాదు. కానీ ఆరోజు దాసరికి రాత్రికి సరిపోయేంత ఆదాయం కూడా రాలేదు. తన కొడుకు కాలికివున్న కట్టువిప్పి ఏదో పసరుమందు రాస్తారు. మెలమెల్లగా వేడి తగ్గుతుంది. ఊరుబయట చెట్టు క్రిందనే పడుక్కొని వుంటుంది దాసరి కుటుంబం.

ఒకరోజు రాత్రి ఎనిమిది గంటలకు చెట్టు క్రింద ప్రజలు కూర్చొని ఉండగా, దాసరి తాంబ్రా మీటుతూ బొబ్బలికథ చెపుతుంటాడు. కూర్చొనే చెపుతుంటాడు. ప్రక్కనే భార్య. ఆ రోజు బొబ్బలికథను చాలా రస వంతరంగా చెపుతున్నాడు. దాసరి యెలుగెత్తి రంగరాయ మరణమును విలపించాడు. ప్రజల్లో కళ్ల నీళ్ళు గిర్రున తిరుగుతాయి.కథలో తాండ్ర పాపయ్యకు బొబ్బిలి వీరుల మరణవార్త తెలిసినది... పాపయ్య బంధువుల మరణము నకై ఎన్నడు ఎప్పుడూ విలపించనట్లు ఆ రోజున విలపించేడు. దాసరి పాడిన పాట ఇంత కరుణా మయముగా ఎప్పుడూ లేదని అనుకొన్నారు ప్రజలు. పాపయ్యతోపాటు దాసరి పాట ప్రజలకు కూడా కన్నీళ్ళు పెట్టిస్తాయి. ఆనాడాదాసిరి ఆలపించిన విలాపగీతికకు ఆ తల్లి తన హృదయము మీద చేతులలో గుమిసి వాయించడంతో' కథ ముగిస్తుంది.

**ఊరి పేరు :**

ఈ కథలో ప్రధాన పాత్ర అంటూ ఏమి ఉండదు. ఊరి పేరు మీద ఈ కథను రాస్తారు రచయిత. ఒకరోజు రాజ్యామును పాలిస్తున్న రాజుగారి కీర్తి నలుమూలాల వ్యాపిస్తుంది. సమీప రాజ్యములో ఉన్న ప్రజలు కరువు వల్ల, తదితర ఇబ్బందుల వల్ల ప్రక్క రాజ్యంలో రావడానికి ప్రయత్నిస్తారు. శ్రీ భావరాజు గారు గురించి వింటారు. నెమ్మదిగా ఆ రాజ్యములోకి వచ్చి మేము మీ పాలనలో ఉంటామని రాజుగారిని వేడుకుంటారు బ్రాహ్మణులు. దాంతో రాజుగారు ఒప్పుకొని వారికి మంచి ఫలవంతమైన భూములు మధ్య గృహములు నిర్మించి వారికి దానం చేస్తాడు

అప్పటినుండి ఆ బ్రాహ్మణులు మహారాజు గారి పై కృతజ్ఞత కొద్ది ఆ గ్రామంకు 'భావాపురమని' పేరు పెట్టుకుంటారు. అలా కొన్ని సంవత్సారాల గడిచిపోతాయి. మళ్ళీ రాజు గారిని కలిసి మా గ్రామంలో మేము తప్ప వివిధ వృత్తుల వారు లేరని వేడుకుంటారు. అన్ని వృత్తులు వారు ఉండడానికి రాజు ఆజ్ఞ చేస్తాడు. అలా కొన్ని రోజుల తర్వాత మళ్ళీ రాజు గారిని కలిసి ఇలా వేడుకుంటారు. 'మీ రాజ్యములోని మంచి మంచి పశు వులూ, ఇతర గ్రామములలో మంచిమంచి పనివాండ్రు తయారుచేసిన వస్తువులూ మాకు లభించడం ఎట్లాగ. మేము దూరదేశములు వెళ్లగలమా మహారాజా' అని అంటారు. దానికి రాజు ఆ ఊరిలో వారానికి ఒకసారి సంత జరిగేటట్లు ఉత్తుర్వులు జారిచేస్తాడు.

ఇలా వీళ్ళు అడిగినవన్నీ సమకూర్చిన ఆ రాజుగారు కొన్నాళ్ళ తరువాత కాలం చేస్తాడు. వారి తర్వాత వాళ్ళ సంతతి వారు ఆ ఆచారాన్ని కొనసాగించారు. కొన్ని వందల సంవత్సరములు గడిచిపోతాయి. రాజ్యముల సరిహద్దుల మారుతాయి. స్వదేశీ పరిపాలన అంతరించిపోతాయి.

దూరదేశము నుండి వచ్చిన వారు రాజ్యామును ఆక్రమించుకుంటారు. తర్వాత ఆ గ్రామమునకు 'కూపరుపేట' అని నామకరణం చేస్తారు. చాలా మంది ఒప్పుకోకపోయినా తప్పలేదు. చరిత్రలో భావాపురమనే పేరు అంతరించిపోతుంది. సహజమైన పాలన పోయి, రాక్షసుల పాలన వస్తుందని ఊహించడంతో కథ ముగిస్తుంది.

**అభిప్రాయబేధం :**

చాలా చిన్న కథ. కానీ చాలా గొప్ప కథ. వడ్డీవ్యాపారం చేసే షావుకారి ఉంటాడు. అతని దగ్గర ఒక గుమాస్తా. ఈ గుమాస్తా ద్వారానే షావుకారి వడ్డీలకు అప్పులు ఇచ్చేవాడు. గుమాస్తా కూడా అప్పులు తీసుకున్న వారి నుండి నూటికి రూపాయిచొప్పున డబ్బులు తీసుకునే వాడు. తద్వారా తన భార్యకొక కాసుల పేరూ, కూతిరికొక కంటె చేయిస్తాడు.

వాళ్ళు ఉన్న ప్రాంతాన యానాదిమనిషి కాపురముంటుంది. ఆమెకు ఒక కూతురు ఉంటుంది. రెండు సంవత్సరాలకే ఆమెను వదిలి భర్త ఏటోవెళ్ళిపోతాడు. అప్పటి నుండి కూతురితోనే జీవితాన్ని గడుపుతుంటుంది. కూలీనాలీ చేస్తూ కూతుర్ని పోషించుకుంటుంది. ఒక్కొక్క సారి పోషించడానికి మార్గం లేక ముష్టికి కూడా వెళ్ళేది.

ఆ యానాది మనిషికి కూతురంటే ఏనలేని ప్రేమ. ఆ అడవిలో పూసే అనేక పూలతో తన కూతుర్ని ముస్తాబు చేసేది. గుమాస్తా కూతురు కంటెను ధరిస్తుంది. యానాది కూడా ఎప్పటికైనా కంటెను తన కూతురికి చేయించాలని మనసులో అనుకుంటుంది. ఆ కోరికను నేరవేర్చుకోలేక కూతున్ని పూలతో ముస్తాబు చేసి తీర్చుకుంటుంది.

'ఆ తల్లిప్రాణం ఉండబట్టిందికాదు. ఆ యానాది మనిషి ఆ పిల్ల దగ్గరికి వెళ్ళింది. పళ్ళుపెడతానని మంచి మాటలాడింది. మెళ్లో కంటె తీసింది. తన కూతురుమెళ్లో పెట్టింది. చూచింది. తల్లిప్రాణం కుదుటపడింది. తన కూతురిని ముద్దుపెట్టుకొంది. కాని ఒక సందేహ కలిగింది. తంగేడు పూవ్వులవల్ల కలిగే అందంకంటే ఈ కంటెవల్ల ఏమి ఎక్కువ అందం కలిగింది? ఎందుకో ఈ భాగ్య వంతులు ఈలాంటి నగలు పెట్టుకుంటారు?'' (పుట:43)

కంటె తీయడంతో గుమాస్తా కూతురు ఏడుస్తుంది. అందరు అక్కడికి చేరుకొని యానాది మనిషిని విప రితంగా కొడతారు. కంటె తీసినట్లు ఒప్పుకుంటుంది. వాళ్ళు మాత్రం పోలీసువాళ్ళకు అప్పచెప్పారు. దొంగతనం కింద జైలుకు పంపిస్తారు. దొంగతనం చేసిందని ప్రజలను కున్నారు. తన కూతురికి ముస్తాబు చేసినందుకని ఆమె అనుకొవడంతో కథ ముగిస్తుంది.

**చెంచురాణి :**

దీక్షితులు రాసిన కథల్లో మరొకటి చెంచురాణి. కర్నూలు నుంచి శ్రీశైలము వెళ్ళేటప్పుడు దారిలో నాగలూటి అనే గ్రామం ఉంటుంది. అక్కడ నివసించే వాళ్ళు చెంచులు. 'నాగలూటి గూడెములో చాలా వెదురు గుడిసెలున్నవి. కాని ఒక గుడిసె మాత్రము దూరముగా ఒక మామిడిచెట్టు కింద పుష్కరిణికి సమీపముగా ఉన్నది. ఆ గుడిసెలో ఒక చెంచెత ఒక చెంచు బాలుడూ కాపురమున్నారు' (పుట : 65)

ఆ చెంచు స్త్రీకి ముసలితనం వచ్చింది. ఆమె వయసులో ఉన్నప్పుడు చాలా అందకత్తె. ఇప్పుడు శరీరమంతా ముడతలు పడ్డది. ఆ ఊరిలో, అలాగే యాత్రికులు కూడా ఆమెను చెంచురాణి అని పిలుస్తారు. 'ముసలిదానికి చిన్నతనములో తల్లిదండ్రులుంచిన పేరు లచ్చి. మధ్యకాలములో వచ్చిన పేరు బెస్సి. అంత్య కాలములో వచ్చిన పేరు చెంచురాణి. ఆమె కొడుకు పేరు వీరభద్రుడు' (పుట:65)

ఆమె ఎవరితో మాట్లాడదు. అప్పుడప్పుడు కొడుకుతో మాట్లాడుతుంటుంది. ఆ మాట కూడా సముద్రాలు దాటి దేశాలు దాటి తనను తన కొడుకు తీసుకొని వెళ్ళగలడెమో అని అడుగుతుండేది. అది వీరభద్రుడికి అర్థం కాక పోయింది. వీరభద్రుడికి చాలా గౌరవం ఇచ్చేవారు. వీరభద్రుడు వేటాడడములో చాలా నేర్పరి. విల్లమ్ములు

పుచ్చుకొని అడవిలోకి వేటకువెళ్ళి అతడెప్పుడూ వట్టిచేతులతో ఇంటికి రాలేదని అనుకుంటుంటారు.

కానీ వీరభద్రుడి మనసులో ఎప్పుడు ఒక బాధ ఉండేది. నేను చెంచువాళ్ళ లాగా ఎందుకు లేనని. దానికి సమాధానం ఎంతమందిని అడిగినా ఎవరూ సరిగ్గా చెప్పరు.ఒకరోజు తన తల్లినే అడిగాడు. తల్లి సందేహించి ఇలా అంటుంది. "పాతాళగంగ కొండలమధ్య నుంచి ప్రవహిస్తూ ఉన్నదనీ ఆ పాతాళగంగ అక్కడకు తూర్పుగా ఎక్కడో అరణ్యము మధ్య కొండలలో మలుపు తిరిగినదనీ ఆ మలుపు దగ్గిర నీరు చలనము లేకుండా ఉం టుందనీ, ఆ మలుపు గుహవలె ఉంటుందనీ, దానిపేరు పీనుగులగొంది అనీ అక్కడకు వెళ్ళినట్లుయితే ఇద్దరు చెంచువాళ్ళు కనిపిస్తారనీ ఆచెంచువాళ్ళను కలుసుకొని తాను లచ్చికొడుకునని చెప్పి, లచ్చి సముద్రాల మధ్యకు వెళ్ళుతున్నదని చెప్పవలసినదనీ, వాళ్ళే నీకు జన్మ వృత్తాంతము యావత్తూ చెప్పుతారనీ ఆమె చెప్పింది" (పుట:67) వీరభద్రుడు తల్లిచెప్పిన ప్రదేశానికి వెళ్తాడు. దారిలో ఒక చెంచు అమ్మాయి కలుస్తుంది. ఆ అమ్మాయి తో వీరభద్రుడు చాలా సరాదాగా గడుపుతాడు. అనేక ప్రదేశాలు చూస్తారు. నదికి ఎగువన కొండ ఉంటుంది. దాన్ని పినుగులగొంది అని పేరని చెప్పి, దానికి దూరంగా ఒక చిన్న గూడెముంటుంది. ఆ చెంచు గూడెముకు గంగడు, గురవడు ఇద్దరు నాయకులు.

'మా అమ్మను చెంచురాణి అనీ నన్ను చెంచురాణి కొడుకనీ పిలువడానికి కారణమేమిటి? అని వీరభద్రుడు అడిగిన దానికి సమాధానం చెపుతారు. చిన్నతనంలో చెంచురాణి చాలా చురుకైన పిల్ల అని, అనేక విషయాల్లో పురుషులతో సమానంగా ముందు ఉండేదని చెప్తారు. ఒకరోజు ఆ గూడెంకు కరువు వచ్చింది. కరువు రావడానికి అధికారులే కారణమని నిర్ణయించుకొని, వారిని అడవికి రాకుండా చేయాలని, అలా చేసినవారిని లచ్చి పెళ్ళాడత నంటుంది. దాంతో, లచ్చి మీద ఉన్న ప్రేమతో గురవడు ఆ పని చేయడానికి ముందుకు వస్తాడు. చివరికి వారిని రాకుండా చేసి లచ్చిని గురవడు పెండ్లి చేసుకుంటాడు. అడవిలో చెంచులు చాలా సంతోషంగా కొన్నాళ్ళు జీవిస్తారు.

కానీ, కొన్ని రోజులకు పోలీసులు అడవుల్లోకి ప్రవేశించి చెంచులను అన్యాయంగా చంపేస్తారు. అలా చెంచుల రాజ్యం పోయి, తెల్లవాళ్ళ రాజ్యం అయిపోతుంది. కొన్నాళ్ళకు చెంచులను ప్రేమగా చూసుకునే 'తెల్లదొర' వచ్చాడు. అతడు చాలా ప్రేమగా వాళ్ళని చూసుకునే వాడు. రోజులు గడిచిపోతుంటాయి. గంగడు అంటే లచ్చికి చాలా ఇష్టం.గంగడు మీద ఉన్న ప్రేమకు వాళ్ళను మరింత దగ్గర చేస్తుంది. దీంతో గురవడు చెంచు పెద్ద వాళ్ళనందరినీ పిలిచి తగువు పెట్టాడు. వాళ్ళు 15 రూపాయిలు దండుగ వేసి లచ్చిని గంగడు పెండ్లి చేసుకోవాలని చెప్తారు. చాలా సంతోషంగా కొన్నాళ్ళు జీవనాన్ని గడుపుతారు. కానీ, కట్టల్సిన దండుగ రూపాయిల దొరకవు. ఆ డబ్బులను తెల్లదొర కడతాడు. దాంతో ఎవరైతే డబ్బులు కడతారో, లచ్చి వాళ్ళకు సొంతం అవుతుంది. చెంచు పెద్దవాళ్ళు లచ్చిని తీసుకెళ్ళి తెల్లదొరకు అప్పచెప్పి వస్తారు. అతను ఒప్పుకోకపోయినా అది మా ఆచారం అని చెప్పి వస్తారు. దాంతో కొన్నాళ్ళుకు లచ్చి తెల్లదొర వశం అవుతుంది.

తెల్లదొర ఆమెను స్వీకరిస్తాడు. ఆమె అనేక విషయాల్లో అతడికి సలహాలు ఇస్తుంటుంది. తెల్లదొర ఆమెను 'బెస్సీ' అని పిలిచేవాడు. కొన్నాళ్ళకు గర్భం దాలుస్తుంది. ఇంతలో తెల్లదొరకు బదిలీ అవుతుంది. ఆమె ఎన్ని చెప్పిన తనతో తీసుకెళ్ళడు. అనేక రూపా యిలు ఇచ్చి అడవిలోనే 'బెస్సీ'ని వదిలిపోతాడు. కొన్నాళ్ళకు నువ్వు పుట్టావు' అని సమాధానం చెప్తారు.

వీరభద్రుడు తన జన్మవృత్తాంతం తెలుసుకున్న తర్వాత చెంచుపిల్లను పెండ్లాడుతాడు. తన తల్లి దగ్గరకి తీసుకెళ్తాడు. అంతలో ఆమె చనిపోతుంది. వీరభద్రడు చాలాసేపు దు:ఖిస్తాడు. చెంచుపిల్ల అతనిని ఓదారు స్తుంది. మరునాడే వారిద్దరూ 'నాగలూటి' పుష్కరిణిలో

స్నానముచేసి దట్టముగా ఉన్న అడవుల్లో వన్య మృగములతో పాటు కాపురము చెయ్యడానికి వెళ్ళి పోతారు. 'నీ తల్లి చెంచురాణి సముద్రాలకు మధ్యకు పోయింది. నీ భార్య చెంచురాణి నిన్ను వదలకుండా ఈ అడవులలోనే నీతో తిరుగుతున్నది. ఇంకా నీకెందుకు విచారం' అనడంతో కథ ముగిస్తుంది.

## సుగాలీ కుటుంబం :

చింతా దీక్షితులకు మంచి కథకుడు అనే పేరు తెచ్చిన కథ. రాయలసీమ తొలి కరువు కథ కూడా. అలాగే తొలి గిరిజన కథగా కూడా పేరుపొందింది. ఈ కథలో ప్రధాన పాత్ర రూపల్ నాయక్. అతని భార్య పేరు చంద్రి. వీరికి ఏడుగురు పిల్లలు. భార్య భర్తలు ఇద్దరు అడవికి వెళ్ళి కాయలు, పాలపాళ్ళు, వెలగపళ్ళు, ఏవి దొరికితే అవి తెచ్చి పిల్లలకు పెట్టేవాళ్ళు. ఆ గ్రామానికి 'ముని సామి' అధికారి. 'సుగాలీవాళ్ళు కష్టపడి పనిచేసి యింత తింటారు గానీ ఒకరిని దేహీ అని చెయ్యిచాపి అడగరు. ఇస్తే వద్దనరు' (పుట:85)

కొంతకాలం ఈ రీతిగా జరిగిపోతుంది. తర్వాత క్షామము ఏర్పడి ఆకుకూరలు, పండ్లు కొనేవారి సంఖ్య పెరిగిపోతుంది. దీంతో వీళ్ళకు చాలా కష్టమైంది. కరువు వల్ల చింతగింజలు తెచ్చి, వాటితో చేసిన రొట్టేను పిల్లలకు పెట్టేవాళ్ళు. చింతా గింజలను వర్తకులు అమ్మడం మొదలుపెట్టారు. కొంతకాలానికి చింతాగింజలు కూడా దొరకవు. 'ఒకరోజు నల్లటి పదార్థము పెట్టుకొని ఆత్రముగా తింటుంటారు. దాంట్లో చింతచిగురూ, చింతపండూ బూడిదలో కలిపి పొయ్యిమీద ఉడికించగా తయారైన పదార్థము'.ఇలాకొన్నాళ్ళు గడుపుతారు. అంతా కరువు. ఎటు చూసిన భయంకరమైన కరువు.

దేవదారు ఆకులు కొయడం తప్పు అని అడవి అధికారులు ప్రకటించారు. దాంతో సుగాలీ కుటుంబం రెండు రోజులు పస్తులుంటారు. ఆకలి ఎంతవరకైనా మనిషిని తీసుకెళ్తుంది. దాంతో ఆ దంపతులు అధికారులను లెక్క చేయకుండా పిల్లలకు ఆహారం ఇవ్వాలనే కాంక్షతో అడవికి వెళ్ళి దేవదారు ఆకులు కోస్తారు. అధికారులు రూపల్‌నాయక్ ని పట్టుకొని నాలుగు సంవత్సరాలు శిక్ష వేస్తారు.

చంద్రి మాత్రం భర్త వస్తాడనే ఆశతో మూడు నాలుగు రోజులు చూస్తోంది.భర్తకు శిక్ష పడిన విషయం తర్వాత తెలుస్తుంది. కొన్నాళ్ళకు చంద్రి కూడా పిల్లలను తీసుకొని తెల్లకొండలో తన బంధువులు ఉన్నారని వెళ్తోంది. ఆ విషయం కూడా ఎవరికి తెలియనియదు. భూదేవత మళ్ళీ వాళ్ళనీ స్వీకరిస్తుంది. నాలుగు సంవత్సరాల తర్వాత రూపల్ నాయక్ వస్తాడు. భర్య లేని విషయం తెలుసు కుంటాడు. తెల్లకొండలో కూడా లేదని తెలుసుకుంటాడు. చివరికి ఏమీ అర్థమవ్వని పరిస్థితిలో ఉండిపోతాడు. కథ చివర్లో మాత్రం మునిస్వామి ధనము రోజురోజుకు పెరగ సాగింది. నా వాళ్ల కూడా అతన్ని దూరం చేయడంతో కథ ముగిస్తుంది.

## చింతా దీక్షితుల కథలు - వస్తువైవిధ్యం :

చింతా దీక్షితులు రాసిన కథల్లో కనిపించే వస్తు వైవిధ్యాన్ని పరిశీలిస్తే కొన్ని రకాలైన సమస్యలు, వైవిధ్య మైన జీవితాలు కనిపిస్తాయి. ప్రధానంగా ఒకే జీవితాన్ని కాకుండా ఆనాటి కాలంలో అనేక జీవితాలను స్పృశిం చాడు. తను చూసినవి, ఆ జీవితాలు అనుభవించినవి మచ్చుకు కొన్నింటిని కింద పేర్కొన్నాను. అవి...

1. కరువు 2. చెంచుల జీవితం 3. సుగాలీ జీవితం 4. కుల వృత్తి 5. అధికారం 6. గిరిజనుల ఆచారం 7. పేదరికం 8. మూఢనమ్మకాలు 9. ఆకలి 10. నిరక్షరాస్యత మొదలైన విషయాలను వస్తువుగా తీసుకొని ఈ కథలను రాశారని స్థూలంగా తెలుస్తోంది.

పై విషయాలను స్థూలంగా చూస్తే అభివృద్ధి చెంద లేని దేశంగా, కనీస అవసరాలు తీర్చలేని స్థితి కలిగిన ప్రాంతంగా మనకు అర్థమౌతుంది. రచయితలు సరాదా కోసం రాసే విధానం వేరు ఉంటుంది. సీరియస్‌గా రాసే పద్ధతి వేరు ఉంటుంది. ఇక్కడ చింతా దీక్షితులు చాలా సీరియస్‌గానే ఈ కథలు రాశాడు. ఇందులో రెండు మూడు కథలు అలా ఉన్న మిగిలిన కథలన్నీ కూడా అంకిత భావంతో, ఒక దృకోణంతో రాసినవి. 'దాసరిపాట'

లో వృత్తి చేయడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు వచ్చాడు దాసరి. ఆ ఆలోచన రావడానికి ప్రధానమైన కారణాలు ఏమిటి?

కులం, ధనం, బలం...ఈ మూడు ఒక వ్యక్తి జీవితంలో సర్వం మార్చడానికి కారణమవుతాయి. ఈ కథ రాసే కాలం నాటి పరిస్థితులు కూడా ఈ దేశంలో అలాగే ఉన్నాయి. అంబేద్కర్ అన్నట్లు 'ఒక కులం పునాది పైన, మతం పునాది పైన ఒక రాజ్యాన్ని నిర్మించలేరని' అంటాడు. నిచ్చనమెట్ల సమాజంలో దాసరి పాట పాడక పోతే... అతడి జీవితం, అతడి పిల్లాడి జీవితం ఏమిటి? జ్వరం వచ్చినా కూడా చూసుకోలేని పరిస్థితి.ఆనాడే అలా ఉంటే నేటికి కూడా ఈ పరిస్థితే కనిపిస్తుంది. వస్తువులో మార్పు వచ్చింది తప్ప, చూసే కోణంలో, ఆచరించే పద్ధతిలో మార్పు రాలేదు.

ప్రపంచ దేశాలలో కొన్ని మిగతా దేశాల కంటే ముందుగా అభివృద్ధి చెందినప్పుడు, ఆర్థర్ లూయిస్ లాంటి ఆర్థిక శాస్త్రవేత్తలు తమ నమూనాలో వీటిని సంప్రదాయ, ఆధునిక దేశాలుగా విభజించి, సాంప్రదాయ దేశాలు (వ్యవస్థ) గా పరివర్తన చెందడమే అభివృద్ధి అని ప్రతిపాదించారు. దీని వెనుక అభివృద్ధి అంటే డబ్బు కేంద్రంగా నిర్మాణమయ్యే పెట్టుబడిదారీ దేశంగా మారిపోవడం అనే భావన ఇమిడి ఉంది. దీనికి కారణం అభివృద్ధి చెందిన దేశాలలో అభివృద్ధికి సంబంధించిన పరిపూర్ణ జ్ఞానం, సాంకేతిక నైపుణ్యం వీటితో పాటు ఆర్థిక శక్తి కూడా సమకూరుతాయనీ, సాంప్రదాయ దేశాలకు వీటి కొరత ఉన్న కారణంగా అవి అభివృద్ధి చెందలేక పోతున్నాయనీ, తమ దగ్గర ఉండే ఈ వనరులను సాంప్రదాయ దేశాలకు అందుబాటులో తేగలిగిన పక్షంలో అవి కూడా అభివృద్ధి చెందగలవనే భావన. అలా చెందితే 'దాసరి' పాట కోసం ఎదరురు చూడవలసిన అవసరం లేదు. 'బెస్సీ' తెల్లదొర కోసం సముద్రాలు దాటిపోవల్సిన అవసరం లేదు.

'ఊరిపేరు' కథలో రాజుకు ప్రతిరూపం ఈ దేశం. దేశాన్ని పాలించే రాజు మంచివాడు, ఆదర్శప్రాయంగా ఉంటే ప్రజలు కూడా అలాగే ఉంటారు. తొలుతుగా ఎంతో గొప్పగా ఉన్న ప్రజలు రాజు తర్వాత పాలన మారింది. పాలన మారితే బతుకులు మారాతాయని ఈ కాలం సిద్ధాంతం. కానీ ఏ కాలంలోనైనా ఒక్కటే. పేరుకు మాత్రమే. దానికి ప్రత్యేక సాక్ష్యం ఈ కథ.

'అభిప్రాయ భేదం' కథ చాలా గొప్ప ఆలోచనని ఇచ్చింది. ఒక సాంస్కృతిక వస్తువు లేదా ఆచరణ ఏ వ్యవస్థకు సంబంధించినది. నిజానికి ఆమె కలలు కనడంలో తప్పు లేదు. బూర్జవా వ్యవస్థలో అందరికి చోటు ఉంది. శేషేంద్ర శర్మ 'నేను మండే సుర్యుడ్ని...కండలతో దోస్తి...నేనుండేది బాధాల బస్తి' అన్నట్లు మన జీవితాలు తయారయ్యాయి. యానాది స్త్రీ తన కూతుర్ని ఆధు నికంగా చూడాలనుకోవడం తప్పా! ఎందుకు ఈ సమాజం ఆమెను పట్టించుకోలేదు. షావుకారి దగ్గరి నుండి గుమాస్తా తెలియకుండా లంచం తీసుకోవచ్చు. కానీ, యానాది స్త్రీ మాత్రం తన కూతురు ఎదుగుదలను కోరుకోవద్దు. చివరికి న్యాయం కూడా అటువైపే మొగ్గుచూపింది. అందుకే రచయిత చాలా గొప్ప మాటను వాడాడు. 'ఆమె దృష్టిలో కూతురు ముస్తాబు కోసం.... సమాజం దృష్టిలో దొంగతనం చేసినందుకు' ఈ పదాల్లో చాలా అర్థాలు ఉన్నాయి. ఆమె అంటే కేవలం యానాది స్త్రీ మాత్రమే కాదు, ఈ లోకంలో ఏ స్త్రీ, పురుషుడు అయితే తన కూతురి అభివృద్ధిని కోరుకుంటారో వాళ్ళందరూ కూడా దొంగతనం చేసినట్లే. సమాజం అంటే ఎవరైతే అభివృద్ధి చెందామని (ఆలోచన పరంగా, అక్షరాస్యత పరంగా)అనుకుంటున్నారో వాళ్ళే.

'చెంచురాణి' కథలో మూడు ప్రధానమైన విషయాలు కనిపిస్తాయి. శ్రీ శ్రీ అన్నట్లు ' ముడతలు దేరిన దేహం, కాంతి లేని గాజు కళ్ళు'. ఒక స్త్రీ అందంగా ఉన్నప్పుడు, లేదా యవ్వనంలో ఉన్నప్పుడు అందరూ గుర్తుపడతారు. అదే స్త్రీ వృద్ధాప్యమోస్తేనో, ఆశ్రమంలో ఉంటేనో వాళ్ళను ఈ సమాజం గుర్తు పట్టదు. ఇక్కడ చెంచు 'ముసలి' మూడు పేర్లను మోసింది. యవ్వనంలో అన్నీ మోసిన లచ్చి, ప్రజలకు ఏమని చెప్పగలదు. లచ్చి, జెస్సి, చెంచు

రాణి. లచ్చిలో గిరిజన జీవితం కనిపిస్తుంది. జెస్సిలో పరాయికరణ కనిపిస్తుంది. అందమైన మోసం కనిపిస్తుంది. చెంచురాణిలో రానున్న ఈ కాలానికి గిరిజన స్త్రీలే రాణులుగా చెలమణి అయ్యే అవకాశం ఉందని ఆశవాదాన్ని ప్రకటిస్తాడు రచయిత. నిజానికి లచ్చి చాలా తెలివైన పిల్ల. అన్ని విషయాల్లో చురుకుగా ఉండడానికి కారణాలు కల్మషం లేని జీవితాన్ని వాళ్ళు జీవిస్తారు కాబట్టి. మైదాన ప్రాంతంలో అటువంటి పరిస్థితి ఉండదు, ఉండడానికి అవకాశం కూడా ఇవ్వరు. దానికి సాక్ష్యం తెల్లదొర. లచ్చిని అనుభవించి, తల్లిని చేసి చివరికి అడవిలోనే వదేలిసే వెళ్ళిన అతనిది ఏ సాంస్కరం. మన హిందూ ధర్మం ప్రకారం ఒక స్త్రీని భార్యగా స్వీకరించిన తర్వాత ఆమె జీవితాంతం అతని సొంతం. కానీ అటువంటి మానవ విలువలు లేని వ్యవస్థ ఈ దేశాన్ని పాలించడం వల్లే అనేక సమస్యలు, మానవ విలువలు లేకుండా పోయాయి అనడానికి 'తెల్లదొర' ఉదాహరణ. అమాయకత్వంతో మోసపోయిన 'జెస్సీ' ఇంకా మోస పోతూనే ఉంది. ఆమె కాదు...ఇలా..ఎంతోమంది...!

'సుగాలీ కుటుంబం' కథలో రూపల్ నాయక్ దేవదారు ఆకులు కోయడం తప్పు అయితే...ఈ అడవి ఎవరిదీ, ఆ అధికారం ఎవరు ఇచ్చారు! అనే ప్రశ్నలు వస్తాయి. నిజానికి రాయలసీమలో ఎప్పుడు కరువు ఉండేదనడానికి ఈ కథ సాక్ష్యం. భూములున్న నీళ్ళు ఉండవని, ఒకప్పుడు రత్నాలసీమగా పేరుపొందిన ప్రాంతం అయినా చివరికి చింతా గింజలతో తయారు చేసిన అన్నాన్ని తినడం దాకా వచ్చిదంటే పరిస్థితి మనకు అర్థమౌతుంది. రచయిత గిరిజన జీవితాలను చాలా దగ్గరగా చూసాడు. సానుభూతి కాకుండా కొంతవరకు వాళ్ళ హృదయంలోకి వెళ్ళగలిగాడు. 'రూపల్ నాయక్' శిక్ష అనుభవించడానికి అతనిలో ఉన్న నిజాయితీ. కానీ అతడికి శిక్ష వేసిన ఈ సమాజం ఏ నైతికత కలిగి ఉందో ఆలోచించాలి. అటువంటి రాజ్య పాలనలో ఉన్నారు కాబట్టే.

## చివరగా...

చివర్లో అడవుల్లోకి గిరిజనేతరుడ్ని రాకుండా చేసినా, తిరిగి అడవిని వాళ్ళ సొంతం చేసుకున్నారు. చివరికి అడవే లేకుండా చేశారు. గిరిజనుల ఆహారం కావచ్చు, వస్తువులు, ఆచార వ్యవహారాలు మొదలైన అన్నీ విషయాలు పరాయికరణ చెంది ప్రపంచ మార్కెట్లో అగ్ర వస్తువులుగా మారాయి. అందమైన ఆనందంలో అంద మైన దోపిడి ఇప్పటికి గిరిజనుడు మోస్తూనే ఉన్నాడనే విషయాన్ని చింతా దీక్షితులు అంతర్లీనంగా చెప్పాడు. కాబట్టి దీక్షితులు గొప్ప కథకుడు, అంతకంటే మనసు ఎరిగిన గిరిజన బాంధావుడు. తొలి రోజుల్లోనే సాహిత్యంలో చెంచులకు, యానాదులకు సుగాలీలకు (లంబాడీలకు) స్థానం ఇచ్చిన గొప్ప రచయిత.

## ఉపయుక్త గ్రంథాలు :

1. అడవిలో ఆదివాసుల భూమి హక్కు.2003, ఎవరిదీ అడవి? మానవ హక్కుల వేదిక.
2. ఆరుద్ర. 2004. సమగ్ర ఆంధ్ర సాహిత్యం. తెలుగు అకాడమి ప్రచురణ : హైదరాబాదు.
3. గూగుల్ లో లభించిన సమాచారం.
4. దీక్షితులు, చింతా. 1956. చింతా దీక్షితులు - కథలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్: హైదరాబాదు
5. నారాయణ రెడ్డి,సుంకిరెడ్డి. 2010. గనుమ. తెలంగాణ సాహితి పబ్లికేషన్స్
6. రవి, తెలకపల్లి. 2014. ప్రపంచీకరణ సంస్కృతి. ప్రజాశక్తి బుక్‌హౌస్: హైదరాబాదు.
7. రమేష్, జరుపుల.2018. తెలుగు నవల - గిరిజన జీవన చిత్రణ. ఆదిత్య ప్రచురణ : ఖమ్మం.

★★★

# గ్రంథాలయోద్యమ విశిష్టత – మహీధర రామమోహనరావు కృషి

– డా॥. పత్తూరి శ్రీనివాసులు
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
చేబ్రోలు, గుంటూరు జిల్లా.

– డా॥. కచ్చళ్ళ బలరామ్
పిహెచ్.డి. విద్యార్థి, తెలుగు మరియు ప్రాచ్య భాషా
విభాగం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు.

గ్రంథాలయోద్యమం అనగా పట్టణాలలో, గ్రామాలలో ప్రజలందరూ పత్రికలు, పుస్తకాలు చదువుకోవడానికి వీలుగా సార్వజనిక పౌరగ్రంథాలయాల స్థాపన. దీనికి పెద్దపెట్టున ఒక ఉద్యమం అవసరమైంది. అంతకు ముందు పుస్తకాలు, పత్రికలు కలవారి ఇంట్లోనే ఉండేవి. వాటిని చదువు కోవాలనుకునేవారికి అవి అందుబాటులో ఉండేవి కావు. వాటిని అంత సులభంగా కూడా పొందలేక పోయేవారు. ఇందువల్ల ఒక విధంగా విజ్ఞానవ్యాప్తి అరికట్టబడినట్లుగా ఉండేది. ఇక ముద్రణా యంత్రాలు రాకపూర్వమైతే లిఖిత పుస్తకాలు మహారాజుల ప్రాసాదాలలోనో లేక పండితుల ఇళ్ళలోనే ఉండేవి. ఒక కావ్యమంటే అభిమానం కలవారు అవి ఉన్నవారి దగ్గరకు పోయి తిరిగివ్రాసుకొని తెచ్చు కోవలసిందే. అయినా అలాగే దేశంలో అక్కడక్కడా కొన్ని కావ్యాల ప్రతులు, తాళపత్ర గ్రంథాలలో ఉండడం గమనిస్తే, పుస్తకమంటే విద్యావంతులకు ఎంత ప్రియమైనదో మనం గమనించవచ్చు. ముద్రణా సౌకర్యాలు వచ్చిన తర్వాత పుస్తకాలు కొనే శక్తిగలవారికి అందుబాటులోకి వచ్చాయే తప్ప అని జన సామాన్యానికి అందకుండానే ఉండిపోయాయి. ప్రజా సామాన్యానికి వాటిని అందుబాటులోకి తెచ్చినది గ్రంథాలయోద్యమమే.

1906లో బెంగాల్ విభజన సందర్భంగా ఆరంభమైన 'వందేమాతర ఉద్యమం', తిలక్, అనిబిసెంట్‌ల హోంరూల్ ఉద్యమం' 1913లో ఆరంభమైన 'ఆంధ్రరాష్ట్రోద్యమం' వంటి వాటి వలన బ్రిటీష్ ఆంధ్రలో 1914కే 'గ్రంథాలయోద్యమం' ఒక దృఢమైన ఉద్యమ స్వరూపం దాల్చింది. ఆ యేడే ప్రథమ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ ఏర్పడింది.

దేశమంతటా అక్కడక్కడా గ్రంథాలయాలు, రీడింగ్ రూమ్‌లు ఏర్పడ్డాయి. ఊరికొక దేవాలయంతోపాటు ఒక గ్రంథాలయం కూడా ఉండాలని ప్రజలు కోరుకున్నారు. ఈ సందర్భంలో గ్రంథాలయోద్యమానికి స్ఫూర్తినిచ్చిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులుగారి సేవను స్మరించడం అవసరం.వారు ఈ ఉద్యమాన్ని ఎంతగానో ఆదుకున్నారు. ప్రజలకు విద్యాభివృద్ధి, ప్రపంచ జ్ఞానాభివృద్ధి కలిగించటమే మా ముఖ్యాభిప్రాయం అనే పంతులుగారు కొన్ని గ్రంథాలయాలకు విరాళాలు కూడా యిచ్చారు. స్వయంగా ఎన్నో గ్రంథాలయాలు దర్శించి, గ్రంథాలయ వార్షికోత్సవాలకు అధ్యక్షత వహించి చైతన్యవంతమైన సందేశాలిచ్చి ఈ ఉద్యమానికి గణనీయమైన సేవలందించారు. తెలుగునాట గ్రంథాలయోద్యమం పట్ల కవి, పండితలోకం ఎంతగానో ఆకర్షింపబడింది. అంతే కాదు చాలామంది కవులు, రచయితలు గ్రంథాలయ ప్రచారంలో పాల్గొనిదాన్ని ఒక ఉద్యమం లాగా నడిపారు. ప్రచారంలో భాగంగా బోలెడంత కవిత్వంవచ్చింది.

వెంకట పార్వతీశ కవులు, నాళం కృష్ణారావు, రాయప్రోలు సుబ్బారావు, శిష్లా, మంగిపూడి వెంకటశర్మ, మారేపల్లి రామచంద్రశాస్త్రి, జంధ్యాల వెంకట కవులు, పిశుపాటి చిదంబర శాస్త్రి, జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి, ఉమర్ అలీషాకలి, ఏనుగు తిమ్మకవి లాంటి మహామహులంతా కవిత్వం, గేయాలు వ్రాయడం, అవి ఉద్యమ ప్రచారానికి ఎంతగానో తోడ్పడ్డాయి. ఇందుకు భిన్నంగా వచన రచనలలో సామాజిక స్పృహ కలిగిన

రచయితలు మాత్రమే తమ నవలలో గ్రంథాలయోద్యమాన్ని చిత్రించారు. అటువంటి వారిలో వట్టికోట ఆళ్వారు స్వామి, మహీధర రామమోహనరావు గార్లు ముఖ్యులు. స్వాతంత్రోద్యమ నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహీధర రామమోహనరావుగారు వ్రాసిన నవల లన్నింటిలో ఆనాటి రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగాల జీవన చిత్రం కనిపిస్తుంది. ముఖ్యంగా రాజకీయ ఉద్యమాలకు తోడుగా నిలిచిన సంఘసంస్కరణోద్యమాలు, అందులో భాగమైన గ్రంథాలయోద్యమాన్ని గురించిన ప్రస్థావన విశేషాల గురించి "కొల్లాయి గట్టితేనేమి"? "దేశంకోసం" "రథచక్రాలు" నవలల్లో డాక్యుమెంటరీగా కళ్ళకుకట్టినట్లు చిత్రీకరించారు. ఇందులో గ్రంథాలయాల స్థాపన, ఉద్దేశాలు, పుస్తకాలు, పత్రికలు చదివి వినిపించడం, దినపత్రికల ఆవశ్యకత, గ్రంథ చర్చలు, చదువరులను ప్రోత్సహించడంతో పాటు వ్యక్తిగత గ్రంథాలయాలు, అస్పృశ్యత వల్ల గ్రంథాలయాలు మూతబడటం లాంటి విషయాలను కూడా మహీధర తెలియజేశారు. మహీధర రామమోహనరావుగారు తమ నవలల్లో అన్ని ఉద్యమాలకు కేంద్రంగా ముంగండ అగ్రహారాన్నే తీసుకున్నారు. ముంగండను కేంద్రబిందువుగా అల్లుకొని తమ రచనలను కొనసాగించారు. గ్రంథాలయోద్యమానికి సంబంధించినంత వరకూ కూడా ముంగండ అగ్రహారాన్నే దృష్టిలో ఉంచుకుని కథలు నడిపారు.

"కొల్లాయి గట్టితేనేమి?" నవలలో విశాలాక్షి, తమ తండ్రి కాంగ్రెస్ రాజకీయాలలో మునిగి సగం ఆస్తి అమ్ముకున్నా, తమ తండ్రి ఆస్తి పాడుచేసాడంటే ఒప్పుకునేది కాదు. ఆయనతో ఎవరో పెద్ద పెద్ద వాళ్ళు తమ ఇంటికి అప్పుడప్పుడు రావడం గొప్పగా భావించేది. ఓసారి తమ ఊరిలోని వివేకోదయ పుస్తక భాండాగారానికి వార్షికోత్సవం జరిగినపుడు కాశీనాధుని నాగేశ్వరరావుగారు వచ్చి తమ ఇంటనే బస చేయడాన్ని జ్ఞప్తికి తెచ్చుకుంటుంది. గ్రంథాలయాలకే కాకుండా అస్పృశ్యులకు చెరువులో నీరు ముంచుకునే అవకాశం కల్పించే సంస్కరణలకు కూడా కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు గారినే పిలవడం వెనుక ".....ఆయనే అయితే తమకు తామే ఖర్చులు పెట్టుకుని వస్తారు 'ఆంధ్రపత్రిక' ఆయనదే కనుక ఆ వార్త బాగా వేస్తారు" అంటూ ఖర్చు లేకుండా ముంగండకి పేరుప్రతిష్టల గురించి కామేశ్వర రావు వర్ణిస్తారు. అవి మొదటి ప్రపంచయుద్ధం ఆరంభమైన రోజులు. ప్రజలు యుద్ధవార్తలను తెలుసుకోవడానికి నిత్యం గ్రంథాలయాలకు వస్తూ ఉండేవారు. కాశీనాధుని నాగేశ్వరరావు గారు 1914లో 'ఆంధ్ర పత్రిక'ను దినపత్రికగా మార్చారు. అప్పట్లో ఆంధ్ర పత్రిక ఆంధ్రులకు ఏకైక దినపత్రిక.

నాగేశ్వరరావుగారు తమ పత్రికను అనేక గ్రంథాలయాలకు ఉచితంగా పంపే ఏర్పాటు చేశారు. కొన్ని గ్రంథాలయాలకు తగ్గింపు రేట్లకూ, అర్ధచందాకు కూడా అందజేసేవారు. "కొల్లాయి గట్టితేనేమి?" నవలలో విశ్వనాథం 'ఆంధ్రపత్రిక'ను ప్రచురిస్తానని నాగేశ్వరరావు పంతులుగారు అనుకున్నారో లేదో కార్డు రాసి పడేసి, నాగా లేకుండా తెప్పించుకుంటారు. పత్రికలు ఆఫీసులో నన్నా ఉంటాయో లేవోగాని, అతని వద్ద ఆ ఆరేడేళ్ళ పత్రికలూ ఒక్కటీ పోకుండా నెలవారీగా కట్టలుకట్టి జాగ్రత్తగా ఉన్నాయి. తీరుబడిగా ఉన్నప్పుడు పాత ఉపన్యాసాలు, వ్యాసాలు చదువుకునేవారు. 'ఆంధ్రపత్రిక' ధర్మమాయని తెలుగు వ్రాయటం, చదవటం వచ్చింది. నిత్య వ్యవహారానికి మించి హిందీ రాదు. సభల్లో ఎవరేం మాట్లాడినా ఇంటికొచ్చి 'ఆంధ్రపత్రిక' చదివి తెలుసుకోవలసిందే. ఆ రోజుల్లో కొన్ని ఊళ్ళకు ఊరికొక పత్రికగా, గ్రంథాలయానికి ఒక పత్రికగా వచ్చేది. అందులో సంపాదకీయాలు, వార్తలు, వ్యాఖ్యానాలు, చిణుకులు చదవాలని లోకజ్ఞానం కల ప్రతి పాఠకుడు ఆసక్తి చూపేవాడు. అందుచేత ఒకరు బిగ్గరగా చదువుతూ ఉంటే తక్కినవారు వింటూ ఛలోక్తులు విసిరేవారు. ఈ విధంగా గ్రంథాలయాలు ప్రపంచ వార్తలకు, దేశ రాజకీయాలకు నలుగురు చేరి తమ అభిప్రాయాలను

వెల్లడించేవారు. పరస్పరం ఇలా నోటమాటగా ప్రపంచ సమాచారం పదిమందికీ తెలిసేది. జాతీయ, అంత ర్జాతీయ విశేషాలు తెలుసుకుని వ్యాఖ్యానించగల స్థితికి ప్రజలు వచ్చారంటే, ఎక్కడో కొన్నివేల మైళ్ళ దూరాన బ్రిటీష్‌వాడు, జర్మనీవాడు పోరాడుతూ ఉంటే సామాన్య ప్రజలు మన దేశంలో ఆసక్తి చూపాలంటే ఆ చైతన్యం కలుగజేసిన ఘనత గ్రామ, గ్రామానికి ఏర్పడ్డ గ్రంథా లయాలదే. ఈ వివరాలన్నీ మహీధర రామమోహనరావు గారి రచనల్లో చూడవచ్చు. "కొల్లాయి గట్టితేనేమి?" నవలలో నాయకుడు రామనాథం ప్రతిరోజు గ్రంథా లయం అరుగుమీద ఆనాటి పత్రికను చదివి విని పించడం ఆయన రోజువారి కార్యక్రమంలో ఒక భాగంగా మారిందని రచయిత తెలియజేస్తారు.

పుస్తకాలు కొని ఇతరులు చేత చదివించడం, ఉత్తమ సాహిత్యాభిరుచి, నిర్లక్ష్యం వల్ల పుస్తకాల నాశనం లాంటి విషయాలను తెలియజేయడంతో పాటు "మాలపల్లి", "మార్క్సిజం"మీద చర్చలను, నాటకం వేయడానికి బోయి భీమన్న "పాలేరు" మీద కూడా జరిపిన ఆసక్తికరమైన చర్చలు కూడా "దేశంకోసం" నవలలో చోటు చేసుకున్నాయి. అంతేకాదు, పుస్తకాల నిషేధం గురించి అప్పల రామమూర్తి మనదేశాన్ని ఇంగ్లీషు వర్తకులూ, బ్రిటీష్ ప్రభుత్వమూ ఏవిధంగా దోపిడి చేస్తున్నాయో చెప్పింది కుమారప్పగారి పుస్తకం. దాని తెలుగు అను వాదాన్ని ప్రభుత్వం నిషేధించింది. ప్రజలలో చైతన్యం కలిగించే పుస్తకాలు, సాహిత్యం వ్యాపించడం వాళ్ళకి భయం. లేకుంటే 1905 రష్యా విప్లవాన్ని, కారల్‌మార్క్స్ ఉపదేశాల్ని నిషేధించడం ఏమిటి? కాంగ్రెస్ ప్రభుత్వాన్నే ఏర్పరిస్తే ముందు చేయవలసింది. నిషేధం తొలగించడం అనీ, కాంగ్రెస్ వారు లేదా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే పుస్తకాల మీద నిషేధం ఉండదని అనుకుంటారు.

ఉత్సాహం కొద్దీ గ్రంథాలయాలను నెలకొల్పినా నిర్వ హించే వారు లేక మూతపడిన గ్రంథాలయాలు అనేకం. ఈ విషయాన్ని "కొల్లాయి గట్టితేనేమి"?లో రచయిత ఇలా తెలియజేస్తారు. "స్వరాజ్యం" ఏవన్నా చదవడానికి పుస్తకాలు కావాలని మూడు మైళ్ళ దూరం మనిషిని పంపింది.గ్రామాలలో పుస్తకాలు దొరకవు. స్వయంగా తెప్పించుకోవడం అందరికి సాధ్యం కాదు. అన్నీ తెచ్చు కోలేరు. ఆ లోటును గ్రంథాలయాలే తీర్చగలవు. కాని అవి ఊళ్ళల్లో లేవు. ఉన్నవి కూడా నిర్వహించే వాళ్ళు లేక మూతబడి ఉన్నాయి. ఇదే విషయాన్ని బాలకృష్ణ అనే విద్యార్థి "మా ఊళ్ళో లైబ్రరీలో చాలా మంచి పుస్తకాలున్నాయి. కానీ అవి తీయడం లేదు. పుస్తకాలిచ్చే వాళ్ళు లేరు." అని స్వరాజ్యంతో చెబుతాడు. అందువల్ల బాలకృష్ణ చిలకమర్తి వారి "రాజస్థాన కథావళి"ని స్కూల్ లైబ్రరీ తీసుకురాగా, జగన్నాధాచారి చదివేటందుకు తీసుకుని, దాని నిండా సిరా పోసేస్తాడు. అది మాస్టారుకిస్తే తంతాడని దానికి బదులుగా కొత్త పుస్తకం కొనివ్వడానికి స్వరాజ్యంతో పందెం కాసే సంఘటన వల్ల "స్కూల్ లైబ్రరీ" విశేషాలు తెలుస్తాయి.

## ముగింపు :

1930 ఉద్యమం రోజులలో వాళ్ళు చేపట్టిన కార్య క్రమాలను బట్టి అగ్రహారపు యువజన సంఘానికి మంచిపేరు వస్తుంది. ఉద్యమం విసురు తగ్గేక ఆ సంఘం కార్యకలాపాలు మారతాయి. మూలబడి ఉన్న గ్రామ గ్రంథాలయాన్ని చేబడుతారు. గ్రామ పంచాయితీ ఎత్తుకున్న ఉమ్మడి పనులలో పాలు పంచుకుంటారు. లక్షపత్రి పూజలకు మారేడు పత్రి తెచ్చి ఇస్తారు. ఊరి చెరువుకి నీరు పెట్టే పని తీసుకుంటారు. ఆ విధంగా పోగుచేసిన డబ్బుతో ఇటుక కొంటారు. స్వయంగా అడుగు తొక్కి, ఇటుక మోసీ గ్రంథాలయానికి ఓ భవనం ఏర్ప రుస్తారు. పుస్తకాల బైండింగ్ నేర్చుకుని, గ్రంథాలయాన్ని మంచిస్థితికి తెస్తారు. ఆ గ్రంథాలయాలే యువజన సంఘానికి కేంద్రం అవుతుంది. అప్పట్లో గ్రంథాలయాలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు, రాజకీయ చైతన్యానికి వేదికగా నిలిచాయి. రాజకీయ చైతన్యంలో భాగంగా ముంగండ గ్రంథాలయానికి అనుబంధంగా యువజన

సంఘంవారు తాలింఖానాను కూడా నిర్వహిస్తారు. దానికోసం ఓ ఉపాధ్యాయుడిని తీసుకొచ్చి కుర్రాళ్ళందరికి కర్రసాము నేర్పిస్తారు. అది ఆ సంఘానికి మంచిపేరు తేవడంతోపాటు దానిని పోలీసు రికార్డులలోకి కూడా ఎక్కిస్తుంది. అగ్రహారాన్ని వాళ్ళు "రెండో విట్టగాంగ్" అని ముద్దుగా పిలవడం, నెలకో, రెండు నెలలకో ఓమారు యువజన సంఘం కేంద్రంగా వుండిన గ్రంథాలయం మీద పోలీసులు దాడిచేయడం, సోదాలు చేయడం ఓ ఆనవాయితీగా మారుతుంది. ఇలా ఆర్భాటంగా ప్రారంభమైన ముంగండ గ్రంథాలయం అయిదారేళ్ళు వరకు జిల్లాలోనే పేరుపడ్డ గ్రంథాలయంగా పేర్కొన్న ముంగండ గ్రంథాలయం తర్వాతి కాలంలో మూతబడుతుంది. ఎందుకంటే అంతవరకు నిర్వహించిన వాళ్ళ సంసార జంజాటంలోపడి శ్రద్ధ చూపలేకపోతారు. కొత్త వాళ్ళొచ్చి ఆదుకోలేదు. ఎప్పుడన్నా ఎవరన్నా పడుచువాళ్ళ ఉత్సాహం చూపబోయినా వాళ్ళ పట్టుదల మీద పెద్దవాళ్ళకు విశ్వాసం ఉండేదికాదు. చివరకది మూలబడింది.

**ఆధార గ్రంథాలు :**

1. ముఖాముఖి 'పరకాల పట్టాభి'తో ఎ.బి. ఆనంద్, యూట్యూబ్
2. ముఖాముఖి 'మహీధర్'తో ఎ.బి. ఆనంద్, యూట్యూబ్
3. 'కొల్లాయి గట్టితేనేమి', నవల, మహీధర రామమోహనరావు

★★★

# ఆధునిక తెలుగు కవిత్వంలో దిగంబర కవిత్వోద్యమం - సామాజిక స్పృహ

- డా॥. కొయ్యా శ్రీనివాసులు, తెలుగు విభాగాధిపతి, యస్.టి.యస్.యన్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కదిరి.

స్వాతంత్ర్యం వచ్చాక తెలుగు సాహిత్యంలో అవతరించిన ఉద్యమం దిగంబర కవిత్వోద్యమం ఈ దిగంబర కవిత్వోద్యమానికి కారకులు ఆరుమంది కవులు, వారు నగ్నముని, నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, చెరబండ రాజు, భైరవయ్య, మహాస్వప్న అనే ఆరుమంది దిగంబర కవిత్వోద్యమాన్ని ముందుకు నడిపించారు. దిగంబర కవుల అసలు పేర్లు నగ్నముని - మానేపల్లి హృషికేశవరావు, నిఖిలేశ్వర్ - యాదవ రెడ్డి, చెరబండ రాజు - బద్ధం భాస్కర్ రెడ్డి, జ్వాలాముఖి - వీరవెల్లి రాఘవాచార్యులు, మహాస్వప్న - కమ్మిశెట్టి వెంకటేశ్వరరావు, భైరవయ్య - మన్‌మోహన్ సహాయ్, దిగంబర కవులు కుల వ్యవస్థకు వ్యతిరేకం కాబట్టి తమ పేర్ల చివరవున్న రావు, రెడ్డి, రాజు, ఆచార్యులు మొ॥ కుల గౌరవ సూచక పేర్లకు బదులు కొత్తపేర్లు ధరించారు. దిక్కులు అంబరంగా కలవారు దిగంబరులు, యోగివేమన వలె భౌతిక దిగంబరత్వం లేదు. వీరిది కేవలం మానసిక దిగంబరత్వం మాత్రమే. ఈ ఆరుగురు దిగంబర కవులుగా ఏర్పడి 1965-1968 సంవత్సరాల మధ్య, మూడు కవితా సంకలనాల్ని వెలువరించి తెలుగు సాహిత్యంలో సంచలనాన్ని సృష్టించారు. వీరు తమ కవితల్ని "దిక్"లుగా ప్రకటించుకున్నారు. వీరు అభ్యుదయ కవితా ధోరణి పై తీవ్రంగా తిరుగుబాటు చేసి, కులాలు, మతాలు, రాజకీయాలు, సిద్ధాంతాలతో తమ దిగంబర కవిత్వానికి సంబంధం లేదని నిర్ద్వంగా ప్రకటించుకొన్నారు.

దిగంబర కవులు తమ కవిత్వాన్ని గురించి వారే ఈ విధంగా చెప్పుకున్నారు.

- "నేటి చెత్త వ్యవస్థని సమూలంగా తొలగించి, నిత్యనూతన మహత్తర వ్యవస్థ కోసం తపన పడుతున్న వాళ్ళు" దిగంబర కవులు.
- "మంచికోసం, మనిషిలోని నిప్పులాంటి నిజమైన మనిషి కోసం, కపటం లేని చిరునవ్వు చిందే సమాజం కోసం" ఎలుగెత్తి నిల్చిన వాళ్ళు దిగంబర కవులు.
- "జీవితానికి అర్థం లేదని, నిరర్థక జీవన విధానంతో మనిషి జీవించలేడు. శూన్యంలో ఎక్కడో ఒక మూల లేశమైనా కానీ ఆశాకిరణం దాగివుంది" అన్న అభిప్రాయం గలవారు దిగంబర కవులు.

తెలుగు సాహిత్యంలో దిగంబర కవిత్వోద్యమానికి ఒక ప్రత్యేకత వుంది. ఆరుగురు కవులు కలిసి ఒకటిగా చేరి కవిత్వోద్యమాన్ని లేవదీయటం ఒకటైతే, శాలివాహనాది పూర్వశకాన్ని, ప్రస్తుత క్రీస్తు శకాన్ని కాలదన్ని దిగంబర శకాన్ని చేపట్టారు వీళ్లు, ప్రభవ, విభవాది సంవత్సరాలకు తిలోదకాలు అర్పించి, నగ్నమాది సంవత్సరాలకు నీరాజనం పలికారు. గ్రీష్మ, వసంతాది ఋతువుల్ని త్రోసిరజని ఆశ, మదిరాది ఋతువులకు ఆహ్వానం పలికారు, ఆది, సోమ వారాలను ప్రక్కన పెట్టి, స్నేహ, విశృంఖలాది వారాలకు జై కొట్టారు. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో దిగంబర కవిత్వోద్యమం ఎన్నో ప్రత్యేకతలు చాటుకుంది. ఈ ప్రత్యేకతలను సాహితీ విమర్శకులు అపరిణత, బాల్య చేష్టలుగా కొట్టిపడేశారు.

దిగంబర కవులు మొదటి సంపుటాన్ని 1965వ సం॥లోనూ, రెండవ సంపుటాన్ని 1966వ సం॥లోనూ, మూడవ సంపుటాన్ని 1968వ సం॥లోనూ ప్రచురించారు. దిగంబర కవులు మూడు సంపుటాల్లో కలసి రాసిన మొత్తం దిక్కులు తొంభై మూడు (93)

| | 1965 సం॥ | 1966 సం॥ | 1968 సం॥ | | మొత్తం |
|---|---|---|---|---|---|
| నగ్నముని | 4 | 7 | 14 | = | 25 |
| నిఖిలేశ్వర్ | 4 | 9 | 11 | = | 24 |
| చెరబండరాజు | 4 | 7 | 09 | = | 20 |
| భైరవయ్య | 4 | 4 | 04 | = | 12 |
| జ్వాలముఖి | 2 | 2 | 02 | = | 06 |
| మహాస్వప్న | 3 | 1 | 02 | = | 06 |
| మొత్తం | 21 | 30 | 42 | = | 93 |

దిగంబర కవులు తమ దిక్కుల్లో రాజకీయం, సాంఘికాది రంగాల్ని విమర్శించారు. రాజకీయ నాయకులు, ఛోటామోటా లీడర్లు, ధన పిశాచి బాబాలు, మతోన్మాదులు, ప్రభుత్వతొత్తులుగా మారిన కవులు, కళను వ్యాపారం చేసిన కళాకారులు, సనీ హీరోలు మొ॥ అంశాలను గ్రహించి, వాటిని తమ కవిత్వంలో ప్రతిబింబించారు. అంతేగాకుండా ప్రాచీన ఛందస్సు పట్ల, ప్రబంధ కవిత్వం పట్ల, అకాడమీల పట్ల, సెక్స్ సాహిత్యం పట్ల, పితృస్వామ్య వ్యవస్థ దుర్మార్గాల పట్ల, స్త్రీ, పురుష సమానత్వం పట్ల, పాలకుల అవినీతి పట్ల, నిరుద్యోగం పట్ల దిగంబర కవులు తమ కవితా సంకలనాల్లో స్పష్టమైన అభిప్రాయాన్ని ప్రకటించారు.

దిగంబర కవులు తమ దిక్కుల్లో నేటి వ్యవస్థకు మూల కారణం ఆర్థిక వ్యవస్థ, ఈ ఆర్థిక వ్యవస్థ దురవస్థకు ప్రధాన కారకులు రాజకీయ నాయకులు అంటుంది.

"జడలు కట్టిన శిరోజాల కొనలు
పట్టుకు వేళ్ళాడుతున్న
పేలు
నాయకులు"

జడలు కొనలు పట్టుకు వేలాడుతున్న 'పేలు' కింద పడే దశలో ఉన్నాయని, వేళ్ళాడేవి ఎంతో సేపు స్థిరంగా ఉండలేవని, అలాగే రాజకీయ నాయకులకీ కూడా కాలం సమిపించినదని, రాజకీయ నాయకులను 'పేల'తో పోల్చారు దిగంబర కవులు.

'ఇపుడు కొత్తరకం కొజ్జాలు దిగారు
లజ్జలేని బొజ్జలున్న కొజ్జాలు దిగారు
యూనిఫారం సరిచేసుకుంటూ
అయిదేళ్ల కొకసారి ప్రేమ వొలకబోస్తూ
బాకాలతో భజంత్రీలతో మందీ మార్బలంతో
వస్తున్నారు'

రాజకీయ నాయకులు వేసే వేషాల్ని, అనుకరించే విధానాన్ని నిశితంగా విమర్శించారు. ఐదేళ్ల కొకసారి వచ్చి, అనురాగం ఒలకబోస్తూ, వంగి వంగి దండాలు పెడుతూ ఓట్లివ్వమని అభ్యర్థిస్తారు. ఇది అచ్చంగా 'కొజ్జాల మేళం' లాగా ఉన్నదని దిగంబర కవుల భావన.

'మజిలి మజిలీకి వేశ్య
కొత్త చీర మార్చుకున్నట్టు
నపుంసకుడు పురీషాన్ని
ప్రతినిమిషం నలిపినట్లు
పార్టీలు మారే పగటి వేషగాళ్లు'

రాజకీయ నాయకులు నాటి నుండి నేటి దాకా తమకు ప్రయోజనం లేదు అనిపిస్తే పార్టీలు మారడం, పాత పార్టీని విమర్శిస్తూ, కొత్త పార్టీని పొగడుతూ ఉండడం దీన్ని దిగంబర కవులు దీన్ని నీచోపమతో సూచించారు. రాజకీయ నాయకులు అధికార దాహంతో తామేం చేస్తున్నామో గమనించటం లేదని అందుకే దిగంబర కవులు వారిని 'పగటి వేషగాళ్లు'గా అభివర్ణించారు. కుహనా

రాజకీయ నాయకుల పైన తీవ్రమైన పదజాలంతో విరుచుకుపడ్డారు.

దిగంబర కవులు ప్రాచీన కవితా సంప్రదాయాన్ని, భావకవిత్వాన్ని, అభ్యుదయ కవిత్వాన్ని, ప్రముఖ కవుల్ని ఈసడిస్తూ కవిత్వాన్ని రచించారు.

'నన్నయను నరేంద్రుడి బొందలోనే
నిద్రపోనియ్య .......................................'

అంటూ నన్నయ నించి తమ ముందటి తరం కవుల వరకు అందరికీ 'గుడ్‌బై' చెప్పి తమ ఉద్యమాన్ని ప్రారంభించారు. దిగంబర కవులు భాషాపరంగా కూడా ఎదురుతిరిగారు.

'అందమైన ఆడదాన్ని వెతికితెచ్చి
ఊపిరాడని గదిలో బంధించి
వొయ్యారపు ఊహలపల్లకిలో ఊరేగించి
పాదలు పట్టుక వ్రేలాడే కవి
కోలు కుంటా వెపుడు నీ తరతరాల వ్యాధి' అనీ
'ఎవత్తెవే నీవ్వు
స్త్రీవా, భావ కవివా, కొజ్జావా?
................................'

దిగంబర కవులు ప్రాచీన సాహిత్యంతో పాటు, భావ కవితా దృక్పథాన్ని ఈసడించుకొన్నారు.

'లారీ నిండా పుస్తకాలు రాసి
లారీలా అరచే
కుల, మతతత్వ 'సాౖమాట్టులు' .................... అంటూ

ప్రముఖ కవుల్ని కూడా దుయ్యబట్టారు.

దిగంబర కవులు తమ దిక్కుల్లో సాంఘిక వ్యవస్థని కూడా గర్హించారు. "ఆడది అంటే రాత్రి తన కింద పడుకొనే డన్‌లప్ పిల్లో" అన్న పనికిమాలిన మనస్తత్వాన్ని, ధన వ్యామోహాన్ని, కట్నాలు, వ్యభిచార గృహాలు, సమాజం పట్ల బాధ్యత లేని అపరిణిత వెన్నెముక లేని యువకుల్ని, యాంత్రిక జీవనం గడుపుతున్న ప్రజల్ని, వీళ్ల ఎక్కువగా విమర్శించారు.

'ఎక్కడ బతుకుతున్నావు నువ్వు
ధనం కుష్ఠ రసిమీదా హెూదాల రాచపుళ్ల మీదా
పీనుగు పెంటల అలగా జనం రస్తాల మీదా'

అని

డబ్బున్నవాడు డబ్బు సంపాదనలో పడి ఏం చేస్తున్నాడో తనకే తెలీని పరిస్థితికి కొంత మంది ధనికులు వచ్చారని వారిని తమ కవితల్లో గర్హించారు.

'నిన్న రాత్రి ఎన్ని గంటలకు తిరిగి
నీ పెళ్ళాన్ని వాడి మేడ నుండి యింటికి తీసుకొచ్చావు'

డబ్బు సంపాదనలో పడి నీతి, నిజాయితీ, అభిమానం, వ్యక్తిత్వం అన్న పదాల్ని డబ్బు వ్యామోహం వున్న మనుషులు వాటిని మరచి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని సాక్షిగా పెండ్లాడిన భార్యను సైతం పరాయివాడికి తార్చడానికి వెనుదీయని వాళ్లను నిలదీసి ప్రశ్నించారు దిగంబర కవులు.

నేటి సాంఘిక వ్యవస్థలో రాజకీయ నాయకులే గాకుండా ఛోటా మోటా నాయకులు కూడా అరాచకాలకు కారణమవుతున్నారని వారిని

'గాది కింద పందికొక్కు
ఊరికంత అదే దిక్కు'

అంటారు దిగంబర కవులు.

దిగంబర కవులు బాబాలు, మతాధిపతులు, జియ్యర్లు వారి మత మౌఢ్యాన్ని ఖండిస్తూ

'జనాన్ని జాతి నరనరాన్ని, మత మౌఢ్యాన్ని తీర్చి తీర్చి
వయసులో నానా పాయసాలు మరిగి మరిగి
క్రొవ్వెక్కిన పిట్టగూళ్ళ తల బుట్టల బాబాలే
చక్రవర్తుల్లా ఊరేగే జగద్గురు సాములోర్లే
ఈ కుష్ఠ వ్యవస్థకు మూల విరాట్టులు'

అంటూ ప్రజల్ని చైతన్య పరిచారు.

'చీము నెత్తురూ వున్న మానవుడు
మానవత్వాన్ని తప్ప మరో మతాన్ని అంగీకరించడు'

అంటూ కూడా తమ దిక్కుల్లో తార్కిక నిర్దేశం చేశారు.

దిగంబర కవులు అంతర్జాతీయ బావంతో విశ్వశాంతిని కాంక్షించారు.

'అణ్వహంకారంతో కావర మెక్కిన
అగ్రరాజ్య శ్వేనాలకు రెక్కలు నరికి
ఈకలు పెరికి చూపాలనుంది'

ప్రపంచమంతా ఒకటే, మానవులందరూ ఒకటే అనే విశ్వమానవ భావన దిగంబర కవుల్లో కనబడుతుంది.

నగర జీవనంపై దిగంబర కవులు దృష్టి పడింది. నగర జీవితం యాంత్రికంగా మారిపోయిందని వీరు అవేదన చెందారు.

'ఈ దేశంలోని ప్రతి నగరం
నవనవలాడే మహా గాయం
దూరం నుండి అది ఎర్రగులాబి
దగ్గరికి వెడితే రక్తస్రావపు వ్రణం'

నగరంలో ప్రజా జీవనాన్ని వారు పడే బాధల్ని, కష్టాల్ని దిగంబర కవులు ఏకరువు పెట్టారు.

సమాజంలో నివసిస్తున్న పేదలపై దిగంబర కవులు సానుభూతిని వ్యక్తం చేశారు. భూస్వాములపై తీవ్రమైన నిరసనను వ్యక్తం చేశారు.

'అలగా జనం ఆర్తనాదాలను
కుక్కల మొరుగుడని విర్రవీగే
కామాంధుల కళ్ళు పీకమని ' అంటూ పేదలు భూస్వాములపై తిరగబడాలని ఉద్భోదించారు.

ఈ విధంగా సంఘంలో ఊపిరి పీల్చే ప్రతిమనిషి ఉనికి కోసం తపనపడి అతడి భావిని చేసి వెక్కి వెక్కి ఏడ్చి పిచ్చెత్తి ప్రవహించిన కవిత దిగంబర కవిత కనుక ఈ కవితలో సామాజిక స్పృహ వుంది. ప్రియురాలి పదాల గుసగుసల్ని గాక, సాటి మానవుల కష్టాల్ని చూసి స్పందించిన వాళ్లు దిగంబర కవులు. సంఘంలోని అత్యధిక ప్రజలకు ఏది అవసరమో దాన్ని తమ కవితలో చొప్పించి ప్రజలలో, పాఠకుల్లో సామాజిక స్పృహ కలిగించారు.

దిగంబర కవుల ప్రభావం తెలుగు సాహిత్యంపై బాగా పనిచేసి అభ్యుదయ కవిత్వం తర్వాత తెలుగు సాహిత్యంలో ఏర్పడిన స్తబ్దతను 'దిగంబర కవిత్వం' తొలగించినదని చెప్పక తప్పదు. అందుకే శ్రీశ్రీ

'దిగంబర కవులు
ముళ్ళ గులాబి పువ్వులు
ఆగ్రహ భార్గవులు
ప్రభువుల శిరసులపై పరశువులు
పగబట్టిన చక్షుశ్రువులు'

అంటూ ప్రశంసించాడు. దిగంబర కవిత్వంలో 'అశ్లీలం' అన్న విమర్శ ఎక్కువగా వినబడుతుంది. కానీ స్వేచ్ఛగా కవులు, కళాకారులు, రచయితలు తమ అభిప్రాయాల్ని, అనుభూతుల్ని వ్యక్తీకరించడానికి అవకాశం కల్పించింది, మార్గ నిర్దేశం చేసింది మాత్రం దిగంబర కవిత్వోద్యమమే. మూడు సంవత్సరాలు మాత్రమే నడిచినా ఆ దిగంబర కవిత్వోద్యమ ప్రభావం విప్లవ, స్త్రీవాద, దళితవాద కవిత్వోద్యమాలకు స్వేచ్ఛగా భావ ప్రకటన విషయంలో మార్గదర్శకమయింది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**ఆధార గ్రంథాలు :**

1. స్వాతంత్ర్యోత్తర కాలాన తెలుగు కవిత - యన్.భక్తవత్సల రెడ్డి
2. తెలుగు సాహిత్య చరిత్ర - ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న
3. అభ్యుదయ కవిత్వానంతర ధోరణులు - ఆచార్య పేర్వారం జగన్నాథం
4. ఆధునిక తెలుగు సామాజిక కవిత్వ ఉద్యమాలు - ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రి
5. ఆధునిక తెలుగు సాహిత్యంలో భిన్న ధోరణులు - ఆచార్య కె.కె.రంగనాథాచార్యులు

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# గురజాడ అప్పారావు భాషా దృక్పథం

- డా॥. మానమ మునిరత్నం, తెలుగు శాఖాధ్యక్షులు, సర్ త్యాగరాయ కళశాల, చెన్నై, తమిళనాడు.

ఆధునిక సాహిత్య ప్రయోజనాలతోపాటు భాషా ప్రయోజనం కూడా మారింది. భావ ప్రకటన సాధనంగా వున్న భాష కాలక్రమంలో అనేక అవసరాలను తీరుస్తూ అలంకారికమైన భాషగా మారింది. కావ్యభాషగా పరిణామం చెందడంతో సామాన్య ప్రజలకు భాష దూరమై పోయింది. కావ్యభాషే ప్రజా భాషగా స్థిరపడిపోయి రచనా ప్రయోజనం దెబ్బతిన్నది. అందువల్ల భావప్రకటనకు భాషే అడ్డంకిగా నిలిచింది. అంటే దేనిద్వారా విషయాన్ని గ్రహించాలనే విషయ గ్రహణకు ఆటంకమైపోయింది. ఆధునిక కాలంలో భాషకున్న ప్రయోజనం మరింత పెరిగింది. కేవలం వాగ్రూపంలోనే కాకుండా రచనా రూపంలో విషయవ్యాప్తి చెయ్యాల్సిన అవసరం - ఏర్పడింది. అందువల్ల భాషలో మార్పులు తేవలసిన అవసరం ఏర్పడింది. ప్రజలు మాట్లాడే భాషకు రచనా వ్యాసంగంలో ఉపయోగించే భాషకు ఉన్న అంతరాన్ని తగ్గించాల్సి వచ్చింది. ఆ దిశలో రచయితలకు భాషకు సంబంధించిన ఒక దృక్పథాన్ని ఏర్పరుచుకోవలసిన అవసరం ఏర్పడింది. అలా భాషా దృక్పథానికి నాంది పలికినవాడు గురజాడ అప్పారావు.

గురజాడ అప్పారావుకు సాహిత్యానికి సంబంధించిన ఒక నిర్దిష్టమైన దృక్పథం ఉన్నట్టుగానే భాషకం సంబంధించిన దృక్పథం కూడా ఉంది. తాను రచనలు. ప్రారంభించే నాటికి తెలుగు సాహిత్యంలో గ్రాంథిక భాష వేళ్ళూనుకొని ఉంది. దాన్ని కదిలించడానికి ఎవరికి సాధ్యం కాలేదు. అలాంటి పరిస్థితులలో ఆ మహావృక్షాన్ని కూకటి వేళ్ళతో పెకలించడానికి ప్రయత్నించాడు గురజాడ. గ్రాంథిక భాష స్థానంలో వ్యవహారిక భాషను ప్రతిష్ఠించాడు. గ్రాంథిక భాష అంటే సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా.. గ్రంథరచనలో ఉపయోగిస్తున్న భాష. ఎంత సమాసభూయిష్టంగా ఎంత అవగాహన రాహిత్యంగా ఎంతకష్టంగా ఉంటే అంత గొప్ప భాష అని భావించే రోజులవి. అందుకని పండితులు అలాంటి భాష రాయడానికే మొగ్గు చూపేవాళ్ళు. దీనికి విరుద్ధంగా ప్రజలు మాట్లాడుకునే భాషలో కావ్య రచన కావించడం వాడుకభాషాకారుల లక్ష్యం. ఆ లక్ష్యానికి ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి అయినప్పటికి లక్షణకారుడు అప్పారావే.

వాడుకభాషను కావ్యభాషగా చేయడంలో గురజాడదే అడుగుజాడ. ఆయన 1892లో కన్యాశుల్కం రాసేనాటికే గ్రాంథిక వ్యవహార భాషలకు సంబంధించిన పూర్తి అవ గాహన కలిగి ఉన్నాడు. పాత్రోచితమైన భాషకం సంబంధించిన చర్చల్లో మిగిలిన సాహిత్యకారులు తలమునకలై ఉన్నకాలంలో గురజాడ పూర్తి కావ్యాన్నే వాడుక భాషలో రాయడానికి పూనుకున్నాడు. అంటే ఆయన తన రచనా వ్యాసాంగాన్ని వాడుక భాషలోనే ప్రారంభించాడన్నమాట తాను ఈ నాటకాన్ని వాడుక భాషలో రాయడానికి గల కారణాలను కూడా వివరిం చాడు.

''నేను ఈ నాటకాన్ని వాడుక భాషలో రాశాను. ఎందువల్లనంటే ఇది గ్రాంథిక భాషకన్న వ్యావహారిక భాషా నాటకాలు చూసే ప్రజలకు బాగా అర్థమవుతుందనే కాక, ఇది హాస్యరసానికి తగినదని నా నిశ్చితాభిప్రాయం. వాటక శైలిని కొంత వరకు నిర్ణయించేది మునుపటి వరవడి అనేది నిజమే. కాని, తెలుగులో నిజమైన వాటక సాహిత్యం లేనందువల్ల తన భావ ప్రకటనకు అత్యున్నతమైన దనుకొన్న బాహ్యారూపాన్ని ఎంచుకొనే స్వేచ్ఛ రచయితకు వుంది. తెలుగులో వాడుతున్న ఛందస్సులు యతిప్రాసాది ప్రతిబంధకాలు, భాషకు సంభాషణా సౌలభ్యాన్ని ఇవ్వ

లేవు: మరి అటువంటి సౌలభ్యం సుఖాంత నాటకానికి, మిస్టర్ వార్డ్ అన్నట్లు, వాస్తవ జీవితంలో అంతర్లీనంగావున్న పారంపర్యతకు తప్పనిసరి. నాటకాలకోసం కొత్త చందస్సులను సృష్టించుకోవచ్చు. కాని కనీసం సుఖాంత నాటకాలకు సంబంధించినంత వరకు, అది అనవసర శ్రమ ఎందువల్లనంటే ప్రపంచ మంతటా నాటక రచనకు వచనాన్ని వాడటం అంతకంతకు ఎక్కువవుతోంది.

గ్రామ్యభాష అనే తప్పుడు పేరుతో పిలిచే భాషను వాడటం వల్ల సాహిత్య రచనల ఔన్నత్యం మంట గలుస్తుందని కొందరంటున్నారు. కాని నేడు భాష గుణ గణాల్ని, ప్రయోజనాన్ని అంచనా కట్టేందుకు, పాతకాలపు పండితులైన వైయాకరణుల పైత్యాల కన్న పుత్తమ ప్రమాణాలు, భాషా శాస్త్ర ప్రగతి పుణ్యమా అని నెల కొన్నాయి. అందువల్ల ఇటువంటి విమర్శను మనం ఖాతరు చేయవలసిన పనిలేదు. తెలుగు గ్రాంథిక భాషలో, కాలం చెల్లిన ఎన్నో వ్యాకరణబద్ధ రూపాలు, ఇబ్బంది పెట్టేటంత విస్తారంగా వాడుకలో లేని పదజాలం, గణ, యతి, ప్రాస నియమాలపై ఆధారపడిన పద్యరచన కోసం ఇష్టమొచ్చినట్లు క్రియాపదాలకు చేసిన కుదింపులూ, విస్తరణలు కోకొల్లలుగా వున్నాయి. సంస్కృత పదాలను నిరవధికంగా ప్రవేశ పెట్టే స్వేచ్ఛను (అయితే, దీనివల్ల కొన్ని అనుకూలాలు వున్నమాట నిజమే) కవులు ఆవురావురమని వినియోగించుకొని, నిఘంటువులను ఆశ్రయించవలసిన అవసరం కల్పించారు. అనూహ్యమైన దీర్ఘసమాసాలను పరవళ్ళు తొక్కించారు. ఇలా గ్రాంథిక భాషను రెండు విధాలా మృత భాషగా చేసివేశారు. భాషా సంస్కరణ సమస్యను గురించి చర్చించడానికి ఇది అదను కాదు. కాని ఒక విషయం చెప్పవచ్చు తెలుగు సాహిత్య భాషను: నాగరికతా వ్యాప్తికి ఒక గొప్ప సాధనంగా చేయాలంటే, దాన్ని వ్యవహారిక భాషకు దగ్గరగా తీసుకు రావాలి. దానికి పూర్తిగా వినూత్నం చేయాలి. తెలుగు దేశంలోని వివిధ ప్రాంతాల్లో మామూలుగా మాట్లాడే తెలుగు భాషలో పాతుకొని పోయివున్న ప్రజల అలవాట్ల వల్ల మాండలిక భేదాలు పెద్దగా లేవు. సమర్థులయిన రచయితలు గట్టిగా పూనుకుంటే, ఒక కొత్త ఉమ్మడి సాహిత్య భాషను సులభంగానే రూపొందించవచ్చు". (గురజాడ రచనలు, కన్యాశుల్కం మొదటి కూర్పు, పీఠిక)

అలా భాషకు సంబంధించి ఒక నిర్దిష్టమైన దృక్పథంతో ఆయన రచనా వ్యాసాంగాన్ని కొనసాగించాడు. ఈ కొనసాగింపు ఆ తరవాత రచనల్లో మరింత బలంగా కొనసాగింది. కన్యాశుల్కం రెండవకూర్పులో వాడుక భాషను మరింత పదునుచేసి ఉపయోగించాడు. ఆ తరువాత రాసిన కథానికలలోనూ ముత్యాల సరాలు, దేశభక్తి, లవణరాజుకల, తదితర గేయాలలో వాడుక భాష పరిపూర్ణమైన స్థాయికి చేరుకుంది. గురజాడ అప్పారావుకి వ్యావహారిక భాష అంటే ఎంత అభిమానమంటే ఒకసారి తాను రాసిన రచనలో గ్రాంథిక ప్రయోగాలు, వాసనలు ఉన్నా వాటిని పూర్తిగా వ్యవహారిక భాషలోకి మార్చేంత వరకూ నిదురపోలేదు. ఇందుకు తార్కాణం దిద్దుబాటు కథే.

గురజాడ వ్యావహారిక భాషను రచనా వ్యాసాంగంలో ప్రవేశపెట్టడానికి ఎంత మందితో చర్చించాడో ఎన్ని భాషల పరిస్థితులను గమనించాడో జ్ఞానేంద్ర మోహన్దాసు ఆయనకు రాసిన ఉత్తరాన్ని బట్టి అర్థంచేసుకోవచ్చు. "నేను విజయనగరం నుంచి బయలుదేరి వచ్చేముందు మిమ్మల్ని మళ్ళీ ఒకసారి కలుసుకోలేక పోయాను. అందుకెంతో విచారిస్తున్నాను. మళ్లీ ఒకసారి కలుసుకుని భారతీయ భాషలలో అనుసరించదగు శైలిని గురించి, ఆధునిక బెంగాలీ భాషా ధోరణులను గురించి, మీతో నేను ప్రసంగించి వుండవలసింది. కాని, ఆ అవకాశం లేకపోయింది. ఠాగూరు ఒక వ్యాసం వ్రాస్తామన్నారు. ఆయనకా విషయం జ్ఞాపకం చేయమని. నేను విశాఖ పట్టణంలో వుండగానే, శ్రీ రామానంద ఛటర్జీకి ఉత్తరం వ్రాసాను. ఇక్కడకు వచ్చిన వెంటనే శ్రీ ఛటర్జీని కలుసుకుని ఈ విషయం ప్రస్తావించాను. మీరు కోరిన విషయాలను సేకరించి మీకు పంపలేకపోతున్నందుకు

ఒకవంక సిగ్గుపడుతూనే వున్నాను. కాని, నా వాగ్దానం త్వరలోనే, నెరవేర్చు కుంటాను. మెస్సర్సు బి. బెనర్జీ అండ్ కో వారొక చిన్న పుస్తకాన్ని ప్రచురించారు. మీరు నాతో చర్చించుదామనుకున్న విషయాలు కొన్ని అందులో వున్నాయి. ఆ పుస్తకం దొరికిన వెంటనే పంపించి, నా వాగ్దానం నిలబెట్టుకుంటాను.

విజయనగరం, విశాఖపట్టణాలలో నేను వున్న ఆ స్వల్ప కాలంలో, నేనొక విషయాన్ని గ్రహించగలిగాను. అక్కడి పండితులు రెండు వర్గాలు. మొదటి వర్గం వారి పద్ధతి అతి ప్రాచీనం. సాహిత్య రచనలో ఏ మాత్రం ప్రాచీన పద్ధతులు సడలినా, వారు సహించరు. మార్పుకు వారు విముఖులు. రెండవ వర్గంవారు సుముఖులు. కనుక ఈ ఇరు తెగలవారికి అన్నిటా చుక్కెదురు. ఒకప్పుడు బెంగాలీ భాష స్థితి ఇలాగే వుండేది. పదాడంబరంతో పడికట్టు రాళ్ళవంటి శబ్దాలతో సమానపు బిగింపులతో వచన రచన అధ్వాన్నంగా తయారయింది. విభక్తి ప్రత్యయాలను మాత్రం మార్చి అనుస్వార విసర్గ క్రియారూపాలను వరుబాటు చేసుకుని, సంస్కృత శబ్దాలను తస్సాకు తస్సాదించి పండితులు భాషను కృతకం కావించారు. ఈ క్రియా పదాలు సైతం సంస్కృత వ్యాకరణ మాత్రాలకు విరుద్ధంగా కటువుగా సృష్టి అయేవి. పండితులు వ్రాసే కృతక వచన శైలి ఇటు ప్రజలకు అటు విద్యావంతులు అర్థం కాక, కొరకరాని కొయ్యగా రూపొందింది. కాగా, ఎవరి ఆదరణ లభించక, గ్రంథాలలో మేట వేసుకుపోయింది. ఇలాంటి పరిస్థితు లలో రాజా రామమోహన్రాయ్ చదవతగ్గ వచనాన్ని సృష్టించాడు. దానిని విద్యాసాగరుడు అనుసరించి, వ్యాప్తిలోనికి తెచ్చారు. అయితే ఈయన శకం స్వతంత్ర కల్పనలకు యోచనకు ఆస్కారం లేక అనువాదాలతోనే గడిచి పోయింది. ఇది కేవలం అనువాద యుగం. అందువల్ల విద్యాసాగరుని శైలి, సంస్కృత వ్యాకరణ మర్యాదల, భాషా సంప్రదాయాల సంకెళ్ళను తెంచుకుని బయటపడలేక పోయింది. కాగా ఆ భాష విద్యా వంతులలో వ్యాప్తి చెందినా, ప్రజలకు సన్నిహితం కాలేదు.

టేక్ చంద్ సర్వస్వతంత్రుడు, అత్యంత సాహసి. ఆయన నిండు ధైర్యంతో నిజమైన స్వాతంత్రేచ్ఛతో తిరగబడ్డాడు. ఈ నియమాలను ఉల్లంఘించాడు. ఆయన భాషా ప్రవాహాన్ని తనకభిముఖంగా తిప్పుకుని, దానిని పండితులపై తిప్పికొట్టాడు. పద్యసాహిత్యంలో మైకేలు మధుసూదనదత్తు ఏ విధంగా పురోగమించాడో, అదే విధంగా టేక్ చంద్ గద్యసాహిత్యంలో ముందడుగు వేశాడు. ఈనాడు మనం ఆంధ్రసాహిత్యంలో బహుశా ఏయే పరిణామాలను కోరుకుంటున్నామో, వాటిని ఆనాడు ఆయన వంగ సాహిత్యంలో సాధించాడు. టేక్ చంద్ తరువాత అంతకంటే గొప్పదీశాలి. ప్రభవించవలసి వుంది. అలా ప్రభవించిన పురుషుడు, బంకిమ చంద్రుడు. ఆయన కాలంలో మరి ఇద్దరు ప్రసిద్ధి. చెక్కిన రచయితలు వుండేవారు. ఒకరు కాళీప్రసన్న ఘోష్, ఇంకొకరు చంద్రనాథబోస్, నరోష్ గారిది తూర్పు బెంగాలు-బోసుగారిది పశ్చిమబెంగాలు. అయితే వీరిద్దరూ పరిశుద్ధతా వాదులు.

ఇప్పుడు విద్యాసాగరుని భాషాపద్ధతి పాతబడి పోయింది. టేక్ చంద్ నవ్యుడు కాదు. పూర్వకాలపు మనిషి, శుద్ధ 'అతల్ శైలిలో అందరికి అభిరుచిపోయింది. ఇంకా బంకిమచంద్రుడు సాహిత్యంలో బ్రతికివున్నాడు. వ్రాసే, మాటలాడే, గ్రంథములలో పత్రికలలో వాడే భాషలను గురించి వివాదం జరుగుతూనే వుంది. వాద ప్రతివాదాలు, ఖండన మండనలు సాగుతూనే వున్నాయి. వాడుక భాషను గ్రామ్యమని, నింద్యమని కొందరు పండితులు నేటికీ అంటూనే వున్నారు. ఇంతవరకు ఏ నిర్ణయమూ జరగలేదు. మీరూ నేనూ మనమంతా, జనమూ జీవమూకల భాష కావాలని వాంఛిస్తున్నాము. అంటే ఆ భాష పరిపూర్ణమైనదిగా వుండాలని మన ఆశయం.

అ) ప్రజలకు సాధారణ జ్ఞానాన్ని కలిగించే

ఆ) పారిశ్రామిక, వైజ్ఞానిక, కళారంగాలలో కృషి చేస్తున్న విద్యార్థులకు సాంకేతిక జ్ఞానాన్ని ప్రసాదించే

ఇ) పండితులకు ఉదాత్త భావాలను, ఆదర్శాలను జ్ఞానాన్ని ప్రబోధించే

ఈ) ప్రసన్న గంభీరమధుర కావ్య సృష్టికి దోహదపడే అన్నివిధాలా అర్హమైన భాషను, భాషాశైలిని సృష్టించుకోవాలని మనం కృషి చేస్తున్నాము. ఈ కృషి ఫలించాలని సాహితీ పరులంతా ఆశిస్తున్నారు. ఈ ఆశయంతోనే వారు సాహిత్యాన్ని ఆరాధిస్తున్నారు. దైనందిన జీవితంలో నిత్యమూ చెవిని పడుతున్న మాటలను, సులభంగా అర్థమయే సరళ పదాలను, నుడికారాన్ని సాహితీపరులు స్వీకరిస్తున్నారు. వారు తమ పుస్తకాలలో వాడుతున్న భాష రైతులకు, రాజులకు, పూజారులకు, పురోహితులకు అందరికి సుపరిచమైనట్టిది. అందులో ఏమాత్రం సందేహం లేదు. ఇప్పుడు బెంగాలులో రచయితలు సరళ సుబోధక శైలిని అనుసరిస్తున్నారు. మామూలు మాటలతో అర్థగాంభీర్యాన్ని సాధిస్తున్నారు.

ఇలాంటి సరళ భాషను వాడుతూ రచనలో కృత కృత్యులు కావాలంటే, మాటల పొందిక, ఇమిడిక అవసరం కదా. సొగసయిన పదాలను ఎంచుకోవడంలో, వాటిని అర్థవంతంగా ప్రయోగించడంలో రచయితకున్న నేర్పును బట్టి అతని శైలికి అందం అమరుతుంది. అఖరికి నింద్యమని అపభ్రంశమని పండితులు ఈసడించే శబ్దాలను సైతం, అశ్లీలతాదోషం అంటనీయకుండా, సమర్థుడైన రచయిత ప్రయోగించవచ్చును. భాష నాజూకుగా, ఠీవిగా వుండాలి. ఆడంబరం అంద మీయదు. జటిలపద ప్రయోగం వల్ల భాషా సౌకుమార్యం కలగదు. తేటమాటలతో నాగరికమైన అనుభవాలను, ఉదాత్త భావాలను వ్యక్తపరచాలి. శైలి సహజ ప్రవాహంవలె ఉరకలెత్తుతూ అనుభూతులను కలిగిస్తూ హృదయంపై చెరగని ముద్రలను వేయాలి. శైలి అందం ఇలా ఇలా వుండాలని సిద్ధాంతీకరించి చెప్పడం సులభమే. కాని, ఈ అందాన్ని అలరించడం కష్టం. అక్కడే వస్తుంది అడ్డు.

నిఘంటువులు, పండితుల, వైయాకరణుల సహాయం అవసరం లేకుండా, చదవగానే అందరికీ అర్థమయ్యే విధంగా, భాషను సంస్కరించవలెనని మా ఆశయం. అదే నేటి సమస్య. మనమంతా భాషా సంస్కరణను కోరు తున్నాము. అంటే దాని అర్థం బాగా గాంభీర్యాన్ని స్నిగ్ధ సౌందర్యాన్ని మనం పోగొట్టుకుంటున్నామని కాదు. పైగా దాని సౌకుమార్యాన్ని ఇనుమారు తెచ్చుకుంటున్నాము. దాని ఫాయిదాను, వడ్డీ ఫాయిదాలతో లెక్కకట్టి చెల్లించి, సంపన్నవంతం చేయాలంటున్నాము. మనదేశంలో ఋజువర్తనగల మీ వంటి ధీశాలురు, భాషా సంస్కరణ సమస్యను తరచి తరచి అవలోకిస్తున్నారు. సంతోషం! (గురజాడ చనలు, జాబులు, జవాబులు, దినచర్యలు).

**ఆధార గ్రంథాలు :**

1. ఈశ్వరరావు సెట్టి - గురజాడ కవితల సంపుటి
2. కృష్ణమూర్తి భద్రిరాజు - తెలుగు భాషాచరిత్ర
3. సోమయాజి - తెలుగుభాషా వికాసం
4. రాజేశ్వరి శివుని - ఆధునిక భాషా నిర్మాణం

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# జానపద సాహిత్యంలో - యోగ శాస్త్ర విజ్ఞానం

- డా॥. ఎమ్. ఎన్. కృష్ణవేణి, గెస్ట్ ఫాకల్టీ, తెలుగువిభాగం, ఆంధ్రవిశ్వవిద్యాలయం, విశాఖపట్టణం.

జానపద సాహిత్యంలోని యోగ శాస్త్ర అంశాలను గురించి ఈ వ్యాసంలో వివరించబడింది. గార్లపాటి లక్ష్మయ్య యాగంటి పదాలులోను, వేమన పద్యాలలోను, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తత్త్వాలలోను, కొన్ని చోట్ల సరళంగాను, మరికొన్ని చోట్ల మర్మంగాను సూచించబడిన రాజయోగ, కుండలినీ, హఠయోగ, నాద, లయయోగ రహస్యాలు విపులంగా పేర్కొనబడ్డాయి.

**ముఖ్యాంశాలు :** జానపద సాహిత్యం- జోలపాట- యోగ రహస్యాలు- రాజయోగం - కుండలినీయోగం- షట్చక్రాలు-నాడులు -మర్మ కవిత్వం

భారతదేశాన్ని వేదభూమిగా, కర్మ భూమిగా కొనియాడడం పరిపాటి. అట్టి కర్మభూమిలో మోక్షసాధన అనేది ప్రధాన కర్తవ్యంగా భావిస్తారు. మోక్ష సాధనకు అవసరమైన భక్తి, కర్మ, జ్ఞాన మార్గాల గురించి పండితులు అనేక గ్రంథాలు వ్రాశారు. వేదాలకి, జానపద విజ్ఞానానికి పోలికలున్నాయి. వేదాలు అపౌరుషేయాలు. జానపదం కూడా అపౌరుషేయమే. వేదాలలో విషయావగాహనకు అనేక ఉపాఖ్యానాలుగా కథలు ఉన్నాయి. అలాగే జానపద సాహిత్యంలోను. వేదాలు మొన్న మొన్నటి వరకు మౌఖిక ప్రచారం కలవి. జానపదం కూడా మౌఖిక ప్రచారం కలదే. మోక్ష సాధనకు భక్తి జ్ఞాన,కర్మ మార్గాలలో జ్ఞానమార్గం చాలా ముఖ్యం అని కృష్ణుడు "నహి జ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే, తత్స్వయం యోగ సంసిద్ధ: కాలేనాత్మని విన్దతి" అని భగవద్గీతలో చెప్పాడు. దీన్నే లోక వ్యవహారములో వేదాంతమని అంటాము. వేదాంతంలో యోగ విద్య చాలా ప్రత్యేకమైనది. ఇట్టి యోగాన్ని గూర్చి జానపదులు తమకు తోచినట్లు నాలుకకు అనువైన పద్ధతిలో గేయరూపంలో పాడుకుని ఆనందించారు. జానపద వాఙ్మయం వాగ్రూపంలోనే చైతన్యం అవుతుంది కనుక యోగ వేదాంత సంబంధమైన గేయాలు నేటికీ దేశమంతటా లభిస్తున్నాయి.

వేదభాషకు, జానపద భాషకు చాలా వ్యత్యాసం ఉంది. వేదభాషను వ్యాకరణ గ్రంథాల ఆధారంగా తెలుసుకోవచ్చు. కాని జానపద భాష ఈ విధమైన లౌకిక వ్యాకరణానికి లొంగదు. దానికి జనపదుల భావనలే కొలమానాలు. వారు అర్థం చేసుకున్నది, వారికి తెలిసిన భాషలో ఇమిడ్చి పాడి ఆనందించటమే తెలుసు. ఈ ఆనందాన్ని పొందటానికి సందర్భం ఏదైనా కూడా పెద్దగా పట్టించుకోరు. మోక్ష సాధన అనేది ఎంతో బరువైన భావజాలం. కాని ఈ భావజాలాన్ని బిడ్డ పసిప్రాయంలోనే కాదు గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు కూడా అందించిన పురాణ గాథలు ఉన్నాయి. అంతే కాదు నేటికీ బిడ్డలను లాలించటానికి ప్రతి తల్లి పాడే ఈ క్రింది జోల పాట గమనిస్తే ఎంతటి యోగం దీనిలో ఇమిడి ఉందో తెలుస్తుంది.

"జో అచ్యుతానంద జోజో ముకుందా, రార
పరమానంద రామగోవిందా ॥జోజో॥

తొలుత బ్రహ్మాండంబు తొట్టిగావించీ, నాలుగు
వేదాల గొలుసులమరించి
బలువైన ఫణిరాజు పాన్పునమరించీ, అద్వైత
మనియేటి దూలమును వేసి ॥జోజో॥

తొమ్మిది వాకిండ్ల దొడ్డిలోపలనూ, క్రూరులగు
ఆర్గురూ ముగ్గురున్నారూ
తెలివిదెల్పెడి వాడు దేవుడున్నాడూ, వాని ప్రార్థిం
చండి వరుసతో మీరు ॥జోజో॥

పట్టవలె నార్గుర్ని పదిలంబుగానూ, కట్టవలె ముగ్గుర్ని
కదలకుండానూ
ఉంచవలె ఒక్కర్ని హృత్కమలమందూ, ఉండవలె
పండు వెన్నెల నిండుగానూ ॥జోజో॥

ఈడుగాని వాని కూడుండవలెను, జోడు గాని వాని
జాడ గన వలెనూ
మేడమీద నున్న మేలుగనవలెనూ, కోరి యా గోవింద
గురుని గన వలెనూ ॥జోజో॥
వీధి బాటలో గీతంబు చేయా, కోటలో భేరీ మృదం
గములు మ్రోయా
కోటలో మొనగాండ్రు కోలంది వేయా, దీటు లేని
ప్రభువు దొరతనము చేయా ॥జోజో॥
ఓంకార మనియేటి వొక తొట్టిలోనూ, తత్త్వమని యేటి
చలువలంబరచీ
వేడ్కలో పాపణ్ణి యేర్పాటు చేసీ, యేడు భువనములు
వారు ఏకమై పాడా ॥జోజో॥

ఈ జోలపాటలో యోగ శాస్త్ర సారాంశం మొత్తం ఉన్నట్టు అనిపిస్తుంది. ఆ పరమానంద స్థితిని ఆహ్వానిస్తూ బ్రహ్మాండమనే తొట్టెకు, నాల్గువేదాలనే గొలుసులు కట్టి, పాన్పుగా ఫణిరాజును వేయమని ఉంది. ఫణిరాజు అంటే పాములకు రాజు. పామును కుండలినీ శక్తికి ప్రతీకగా చెప్తారు. అంటే ఆ కుండలినీ శక్తిని ఇక్కడ ప్రస్తావించారు. అలాగే ఉన్నదంతా ఒకే శక్తి. ద్వైతం లేదని చెప్తూ అద్వైతం అనే దూలాన్ని వేసి, తొమ్మిది వాకిళ్ళ దొడ్డి అనగా నవరంధ్రాలతో కూడిన ఈ శరీరాన్ని, దాని లోపల క్రూరులైన ఆర్గురు, ముగ్గురు అంటే అరిషడ్వర్గాలు(కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు) అనేవి అలాగే త్రిగుణాలు( సత్వ, రజో, తమో) అనే విషయాలను ప్రస్తావించారు. తెలివి కల్గించే దేవుడు ఉన్నాడు వానిని ప్రార్థించి, పట్టవలె ఆర్గుర్ని, కట్టవలె ముగ్గుర్ని అని చెప్పడం వల్ల యోగ శాస్త్ర ప్రకారం శరీరంలో చైతన్య ప్రవాహాన్ని తెలిపే ముఖ్యమైన కేంద్ర స్థానాలుగా చెప్పబడే షట్ చక్ర స్థానాలను, ఆలాగే ముఖ్య గ్రంథులుగా చెప్పబడే బ్రహ్మ, విష్ణు, రుద్ర గ్రంథుల ప్రస్తావన చేసారని భావించ వచ్చు. ఎందుచేతనంటే కట్టవలె ముగ్గుర్ని కదలకుండాను అంటున్నాడు. ఈ మూడు గ్రంథులపైన ప్రభావం చూపడానికి ప్రాణాయామ పద్ధతులలో జాలంధర, ఉడ్యాణ, మూల బంధములు అనే విధానముల ద్వారా బంధించడం అనే పద్ధతి ఉన్నది కనుక ఆ రకంగా కట్టమని చెపుతున్నట్లు కనిపిస్తుంది. ఈ విధంగా మనసును బంధించి ఉంచి, ఒకే చోట ఏకాగ్రం చేయటంను ఒకే ఒక్క భావనను హృదయ కమలంలో ఉంచినట్లైతే ఆ పండు వెన్నెల ఉంటుంది అని చెప్పడం, మేడమీదున్న మేలు తెలుసు కోమనడం, ఈడు, జోడుగా కూడి ఉండి జాడ కనుక్కోమనడం ఇవన్నీ కూడా ఉన్నత స్థితియైన సహస్రారాన్ని చేరటం ద్వారా కేచరీ అభ్యాస ఫలితంగా కలిగే అనుభవాలను సూచిస్తుంది. అలాగే వీధి బాటలో గీతంబు చేయగా, కోటలో భేరీ మృదంగములు మ్రోయా అనే పదాలు యోగ విధానంలో లయ యోగ, నాద యోగ అనుభవాలను తెలుపుతున్నాయి. మనసు లయం అయినపుడు ఒక లాంటి నాదం వినవస్తుందని యోగ శాస్త్రం తెలుపుతుంది. అలాగే యోగానుభవాలలో గంటల ధ్వని, మృదంగ ధ్వనులు వంటివి వినవస్తాయని కూడా ఉన్నది. కోటలో మొనగాండ్రు కోలంది వేయా, దీటు లేని ప్రభువు దొరతనము చేయ అంటే బలమైన ఇంద్రియాలను దీటైన చైతన్య శక్తిచేత నిగ్రహించి ఓంకార అనే తొట్టిలో అంటే "తస్య వాచక: ప్రణవ:" అను పతంజలి సూత్రాన్ని అనుసరించి భగవంతుని నామంగా చెప్పబడు ఓంకార తత్త్వంతో నిండి ఉండాలనే భావన కనిపిస్తుంది.

ఇటువంటి అనేకమైన యోగ భావనతో కూడిన వాఙ్మయం భారతావనిలో కోకొల్లలుగా ఉంది. జానపదుల భావనలను అర్థం చేసుకుని ఆ భగవత్ తత్వాన్ని జనాలకు దగ్గరగా తీసుకు వెళ్ళటానికి సాహిత్యాన్ని అందించిన కవులు అనేక మంది ఉన్నారు. తత్వాన్ని బోధించేవి కనుక ఈ కవులు తెలిపిన విషయాలను తత్వాలు అని అన్నారు. సాధారణంగా ఈ తత్వాలయందు మర్మ కవిత్వం ఉంటుంది. అది తెలుసుకోవటం చాలా కష్టము. రాజ యోగమంత కూడా ఇలాంటి మర్మ కవిత్వమయంగానే

ఉంది. ఇలాంటి మర్మ కవిత్వాన్ని తెలుసుకోవాలంటే అట్టి మర్మమెరిగిన అనుభవ జ్ఞానుల సహాయం చాలా అవసరం.

అట్టి మర్మ కవిత్వాన్ని యోగ పరంగా రచన చేసిన కవులలో అన్నమయ్య, యాగంటివారు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, వేమన, సిద్ధప్ప, పరశురామ పంతుల లింగమూర్తి, మున్నగు అనుభవజ్ఞులైన యోగులు మహానుభావులెందరో ఉన్నారు.

## గార్లపాటి లక్ష్మయ్య :

గార్లపాటి లక్ష్మయ్యకే యాగంటి లక్ష్మయ్య అని పేరు. ఈయన వ్రాసిన యాగంటి పదాలే, ప్రసిద్ధగేయాలే యాగంటి లక్ష్మయ్యగా పేరు రావటానికి కారణం. ఈ కవి గౌరన లాగ నాథ సాంప్రదాయానికి చెందినకవి. నాథ సాంప్రదాయానికి ప్రాముఖ్యం ఇచ్చి హఠయోగ ప్రక్రియలు ఈ చరణాలలో వర్ణించటం కనబడుతుంది. యోగ సాంకేతిక విషయాలను పాటల్లో చెప్పిన ప్రముఖ వ్యక్తి యాగంటి లక్ష్మయ్య. ఈయన వ్రాసిన యాగంటి పదాలు గాన యోగ్యమైన వేదాంత తత్త్వాలు. యాగంటి పదాలలో యోగ తత్త్వాన్ని తెలుపుతూ కుండలినీశక్తి, చక్రాలు, పూరక రేచక కుంభక మరియు నాడీ శోధన ప్రాణాయామము, నాడులు, ఓంకారము మొదలైన వాటిని ప్రస్తావించాడు. నాడులను వివరించేటప్పుడు ఇడ, పింగళ నాడులను గంగాయమునలుగా పేర్కొన్నాడు. ఆరు చక్రాలను ఆరు కొండలని, సహస్రారంతో కలిపి ఏడుకొండలుగా చెప్పి కుండలినీ శక్తికి పర్యాయ పదాలుగా కుండలినీసతి, ముక్తి కాంత; అంగనామణి, నాగ కన్నియ అనే పదాలు వాడాడు. "కించిత్తు యమనియమ క్రియిదెలియ కుండినను

నంచెజీ యిష్ట లింగాభ్యాసి యగునా " (34)
"పరనిందకు నెప్పుడు పలుక బూనకే మనసా
పరులచిత్తము నొవ్వబలకకే మనసా' (52)
"పరధనము కాశపడకుమీ మనసా"

ఈ పదాలలో అష్టాంగములలోని యమనియమాలను తెలియని వాడు ఇష్ట దైవాన్ని దర్శించలేడని చెబుతూ యమనియమాలలోని అహింస, సత్యము, అస్తేయములను ప్రస్తావించాడు.

"ప్రాణాపాన వాయువులను బరగ నైక్యము జేసి
పూని కాయ సిద్ధి బొందు పుణ్యుడెవ్వడే (40)
"నిత్యప్రణవోంకార నికరమాలింపకే
ప్రత్యాహార ధ్యాన ఫలితమగునా?
"ఒడలు ప్రాణము మనసు నొకటిగా కుంటేను
కడు శివధ్యాన సంగతి గూడ గలడా"
"స్థిరమైన నిర్వాత దీపముండిన రీతి
నరయంగ నిస్తరంగాబ్ధియట్లన్
పరబిందు చిత్కశాంబరము దానైమనో
హరమైనసహజ లింగైక్యమది గాదా"

పై పదాలలో ప్రాణాయామము, ప్రత్యాహారం, ధారణ, ధ్యాన,సమాధులను ప్రస్తావించాడు. ప్రాణాపాన వాయువులను ఏకము చేయటం వల్ల కాయ సిద్ధి కలుగుతుందని, ఓంకారముతో కూడిన ప్రత్యాహారం ధ్యానమనే ఫలితాన్ని ఇస్తుందని, శరీరము, మనసు ఏకమైనపుడే ద్యానం సిద్ధిస్తుందని, స్థిరమైన దీపకాంతి లాగ ఉన్న స్థితే ఆ పరబ్రహ్మ తత్త్వాన్ని ఇస్తుందని వివరించాడు. శివ శివయన మేలు తుమ్మెదా, శ్రీ కంఠుడను పూవు తుమ్మెదా

సాకారమై యుండు తుమ్మెదా, ఆరు రేకుల పూవు తుమ్మెదా
వేరు సేయక నీవు తుమ్మెదా, అష్టదళముల మీద తుమ్మెదా
కష్టము నెరుగక తెమ్మెదా, తొమ్మది వాకిండ్ల తుమ్మెదా
ముమ్మూల కోనాల తుమ్మెదా, వేయిరేకులపూవు తుమ్మెదా
గురు పాదపద్మాలు తుమ్మెదా, శివుడంటేనె వినమేలు తుమ్మెదా

మూడు లోకమ్ములాయెనే తువెమ్మెదా, పరమై కాంతమున జూడు తుమ్మెదా
అది మీరునే వాసనలు తువెమ్మెదా, శివుజేరి భజియింపవే తుమ్మెదా
నీవు నెమ్మాది నుండవె తుమ్మెదా, వెండి పదురెండు తావుల తుమ్మెదా
నిన్ను కదలించ గలరటే తుమ్మెదా, అది వెలుగూను జగమెల్ల తుమ్మెదా
పువ్వు సద్యజూపు నీకు తుమ్మెదా, అంతరువు లేదేమి తుమ్మెదా
నిన్నుదరిశించు మంటీని తుమ్మెదా.

ఈ పై పదాలలో తుమ్మెదను యోగాభ్యాసిగా పోల్చి కవి యోగాన్ని వివరించాడు."ఆరురేకుల పూవు" అనేది స్వాధిష్ఠాన చక్రానికి అలాగే ఆరు చక్రస్థానాలకు ప్రతీకగా చెప్పాడు. 'అష్టదళములు' అనేవి ఎనిమిది యోగాంగాలు గాను, లేదా ఎనిమిది విషయవృత్తులను సూచిస్తూ వృత్తులను వదులుకోమని చెప్పాడు. 'తొమ్మిది వాకిళ్ళు' అంటే శరీరంలోని నవ ద్వారాలను సూచిస్తూ చెప్పాడు. "ముమ్మూల కోనాల" అంటే త్రికోణం అనేది బిందు స్థానాన్ని లేదా మూడు నాడులను (ఇడ, పింగళ, సుషుమ్న) లేదా రేచక, పూరక, కుంభకాది ప్రాణాయామ విధానాన్ని సూచిస్తూ చెప్పాడు. "పదిపదేనింట' అంటే ఇరవై అయిదు తత్త్వాలను గూర్చి, "వేయిరేకులు" అనగా సహస్రారాన్ని సూచించాడు. మూడు లోకాలు అంటే నిద్ర, కల, మెలకువ అనే అవస్థలను గురించి చెప్పి దానిని దాటిన స్థితి పొందితే వాసనలు నశిస్తాయని, ఇలా యోగ సాంకేతిక పదాలను ఉపయోగిస్తూ ఈ పదాలలో చెప్పాడు.

## వేమన :

వేమనకు ముందు తర్వాత కూడా యోగాన్ని గూర్చి చెప్పిన కవులు సాహిత్య చరిత్రలో అనేక మంది ఉన్నారు. కానీ వేమన లాగ సాంకేతికమైన యోగ శాస్త్రాన్ని జాను తెలుగులో చెప్పి ఇంటింటా వ్యాపింపచేసిన వాడు వేమన ఒక్కడే. వేమన తన పద్యాలలో యోగ సంబంధమైన అంశాలను కొన్ని చోట్ల సరళార్థంగాను, కొన్ని చోట్ల నిగూఢార్థంగాను తెలియచేశాడు. యోగ శాస్త్రమందు తనకు గల అనుభవ జ్ఞానాన్ని జోడించి మంత్ర, లయ, హఠ, రాజయోగ, సాంఖ్య యోగాది అంశాలను విస్తారంగా ప్రస్తావించాడు. వేమన జన్మ స్థలాన్ని గూర్చి పరిశోధించే క్రమంలో వేమన వ్రాసిన పద్యాలలో తన ఊరి ప్రస్తావన గాక గూడార్థంగా యోగాన్నే చెప్పాడని పరిశీలకులు చెబుతారు.

"ఊరు కొండ వీడు ఉనికి పశ్చిమ వీధి
మూగ సేతకెల్ల మొదటి యిల్లు
ఎడ్డి రెడ్డి కులమదేమని తెల్పుదు
విశ్వదాభిరామ వినుర వేమ"

ఈ పద్యంలో రెండు మూడు రకాల పాఠాంతరాలు వినిపిస్తున్నాయి. దీనికి సి. పి. బ్రౌను అనువాదంలో "దేవుడు నివసించు మన శరీరం (గ్రామము) అని, కొండ పట్టణం అనేది (శిరస్సు) అని, అతనికి వెనుక వీధిలో అంటే వెన్నెముక ఉన్నదని, అందులో నిశ్శబ్దము మొదటి ఇల్లని మనసుతో కొలిచి నిరంతరం చూస్తే ఇది ముక్తి మార్గం అగును" అని వివరించాడు. అలాగే మరొక పాఠాంతరంలో వేమన ఊరు కొండవీడు. అందులో వేమన ఉండేది పశ్చిమ వీధి అని అందు మూగసేత అంతటికీ మొదటి ఇల్లు అని మూగసేత అంటే ధ్యాన సమాధి అని ఆ సమాధిలో చూడగా చూడగా ముక్తి లభిస్తుందని అర్థం చెబుతూ ఈ సమాధి యోగానికి అనువైన గృహం ఉండటం హఠయోగ సాంప్రదాయం కనుక అటువంటి ప్రత్యేక మఠమైన వేమన ఇల్లు "మూకసేతకెల్ల మొదటి యిల్లు" అని చెప్పటానికి కారణం అయి ఉంటుందని అంటారు. అదే విధంగా

"బ్రహ్మజంపి విష్ణుభాగంబులో గల్పి
విష్ణు జంపి శివుని వెలయగల్పి
శివుని జంపి తాను శివయోగిగా వెలె
విశ్వదాభిరామ వినుర వేమ"

అనే పద్యంలో షణ్ముఖీ ముద్రను గూర్చి వేమన నిగూఢంగా వివరించాడు. షణ్ముఖీ ముద్ర వలన నాదానుసంధానం కలుగునని ఆ నాదావస్థలు నాల్గు రకాలని యోగోపనిషత్‌లోను, హఠయోగ ప్రదీపిక, హఠరత్నావళిలోను చెప్పబడింది. అవి 1, ఆరంభావస్థ, 2, ఘటావస్థ, 3, పరిచయావస్థ, 4, నిష్పత్యవస్థ. శరీరంలో ప్రాణశక్తి వెన్నెముక గుండా బ్రహ్మరంధ్రం చేరటానికి జరిగే సంచారంలో మూడు గ్రంధులు దాటాలి. మొదటిది బ్రహ్మగ్రంధి. హృదయంలో ఉండే అనాహత చక్రం దాని స్థానం. ఇది ఆరంభావస్థ తర్వాతది విష్ణుగ్రంధి. ఇది కంఠము నందుండి కుంభకం చేత ఛేదించ వలసి ఉంటుంది. ఇది ఘటావస్థ. మూడవది అయిన పరిచయావస్థ భ్రూమధ్యస్థానం అయిన ఆజ్ఞాచక్రం. ఇందులో మద్దెల ధ్వని వంటి నాదము విశేషంగా తెలియబడుతుంది.ఇది ఈశ్వరునికి పీఠం. అందుకే రుద్రగ్రంధిగా పిలవబడుతుంది. ఈ పద్యంలో బ్రహ్మను చంపి అంటేబహ్మాగ్రంధిని దాటి, విష్ణుని చంపి అంటే విష్ణుగ్రంధిని దాటి, శివుని వెలియగల్పి అంటే రుద్ర గ్రంధిని లీనం చేయటం అని శివుని చంపి అంటే రుద్రగ్రంధిని కూడా ఛేదించి ప్రాణము బ్రహ్మరంధ్రమున ప్రవేశించినపుడు నిష్పత్యవస్థ కలుగుతుందని అతడే నిజమైన శివయోగి అని వేమన భావం.

## పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి :

ఈయన తన తత్త్వాలలో కాలజ్ఞానాన్ని గురించే కాకుండా అమూల్యమైన అనేక యోగ రహస్యాలను నిక్షిప్తపరిచారు. వాటిలో కొన్నిటిని పరిశీలిస్తే ప్రాణాయామం, కుండలినీ యోగానికి సంబంధించిన షట్చక్రాలు, నాడులు.

1. వూది వూది పొయ్యి వూదేటప్పుడు, వూపిరి సమరస మెరుగవలెను (ప్రాణాయామం)
2. ఇడ పింగళల గడిచి యీ జీవం (నాడులు) హంసతో కూడ శుభకరమైన దెరుకా
3. షట్చ్రక్రముల గడిచి నడిమి వాకిలి తెరిచి (కుండలిని)
   నాగేంద్రుని లేపినదే ఎరుకా
4. కుంబ భేదించరా గురుని నీలో తెలియర (చక్రాలను మేల్కొనుట ద్వారా సుషుమ్న అనుభవం)
   కుండలి పైగనుండె చండతేజము గాంచరా
5. డెబ్బది రెండు వేల కాల్బలముల (72 వేల నాడులు)
6. పశ్చిమ ద్వారము పద్మరాగపు కాంతి (16 ముఖ్యనాడులు)
   పదియారు స్తంభాల బారుమండపం
7. మూడు కాల్వలు దాటలేరయ్యా, యిల మూఢ జనులు
   ఇడా పింగళల మధ్యమందున జతకూడిపాడ సరస్వతిని (మూడు నాడులు)
8. మూడు త్రోవలది సాకారం
9. షట్చక్రముల గడిచి నడిమి వాకిలి తెరచి (సుషుమ్న)
10. చక్షరాగ్రమునందు పశ్చిమ వీధి నిక్షేపమై వెలుగు (ధారణ)
    కోటలాటి కోటా జగతిలో ఏకోట లేదు
    వెయ్యి బురుజులు కోటైయున్నది, యేడు ఏరులు బారుచున్నది
    ఎగిరిపోయ గుజ్జమున్నది వెళ్ళిపోయే దే బాట యున్నది
    కొండల నడుమన కొంగ యున్నది, కొంగ ముక్కులో లోకమున్నది
    కోటి వీపములు వెలుగుచున్నది, కోరినవారికి ఫలమౌచున్నది
    ఆరు కొమ్ముల ఏనుగున్నది, ఐదు కోతులను మేపుచున్నది

అవలీల జూచుచున్నది అతిశయుమై నాటాడుచున్నది
మేఘము లేనిది వర్షమున్నది మేకలనైదు మేపుచున్నది
మేఘములోపల మేయుచున్నది మేలిమైన పైభోగ మున్నది
మూలాధారమునందు నున్నది, మూల మూలకే తిరుగు చున్నది
మూల స్థానము ఒకటైయున్నది మూల జ్యోతియై వెలుగుచున్నది
పదమూడామడ పట్నమున్నది పాపల నడుమ లింగ మున్నది
పాము శిరమునా పండు యున్నది, పరమ భక్తులకు యెరువై యున్నది
వీరబ్రహ్మము వాక్కై యున్నది పరమ భక్తులకు తెలిసితె బాగైయున్నది.

ఎగిరి పోయే గుర్రము అంటే ప్రాణము. పదమూడు ఆమడల పట్నము అంటే ప్రాణం ఇడా, పింగళల నుండి బయటకు ఉచ్ఛ్వాస రూపంలో 12 అంగుళాలు వరకు వచ్చి ఉండటం కావచ్చు.ఆరు కొమ్ముల ఏనుగు అంటే కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యము అనే అరిషడ్వర్గములు, అయిదు కోతులు అంటే పంచేంద్రియాలుము మూలాధారము నుండి సహస్రారము వరకు సంచరించు కుండలినీ శక్తి. కోట అంటే మానవ దేహము, ఏడు ఏరులు మనో బుద్ధి చిత్తాహంకారము మహత్తత్త్వ చిత్సత్తులు. కొండలు పర, అపర ప్రకృతులు, కొంగ లయశక్తి, ముక్కులోని లోకం శివలోకం,కోటి దీపాలు వెలుగు జ్యోతిర్మయ ఆవరణ, ఏనుగు స్మృతి, ఆరు కొమ్ములు షట్కోశాలు, అయిదు కోతులు పంచభూతాలు, మేఘము లేని వర్షం దహరాకాశ ఆనందం, ఐదు మేకలు శబ్ద,స్పర్శ,రూప,రస,గంధాలు పదమూడామడ పట్నము అయిదు భూతాలు, ఏడు మనోబుద్ధి అహంకారాదులు, పాపల నడుమ పరాపరప్రకృతుల నడుమ, లింగము అణమూర్తి పాము శిరమున పండు కేవలానందము లేదా ముక్తి కాంత అనే అర్థాలను భావించవచ్చు. బ్రహ్మం గారి కాలజ్ఞానంలో ఇట్టి భావనలు అనేకం. ఇదే విధమైన యోగ భావనలు కలిగిన మర్మ కవిత్వం అనేక చోట్ల లభ్యం అవుతుంది. ఈ తత్త్వాలలోని అర్థం తెలిసినా తెలియకున్నా నాటినుండి నేటి వరకు చాలా ప్రాంతాలలో భిక్షుకులు, కపట సన్యాసులు తమ ఉదర పోషణార్థం పాడుతూనే ఉన్నారు. వాటిలో కొన్నింటిని పల్లెప్రజలు పాడుకుని ఆనందిస్తున్నారు.

అలాంటి ఒక తత్త్వంలో యోగి లక్షణాలను అనేక ఉపమానాల ద్వారా చక్కగా వర్ణించారు.

"అరయ నాలుక జిడ్డు నంటకుండిన యట్లు, పరగ దామర నీరు పట్టనట్లూ
గరిమ బూడిద గచ్చకాయ నంటనియట్లు, బురదయును గుమ్మరపురుగంటనట్లూ
పొరలి సంసారమ్ము బొరయకుండెడు యోగి యరసి కోర్కెలయందు నంటబోరు
అవని మీదను నీడ యంటకుండనియట్లు తవిలి నీరను రవి తగులనట్లూ
అవలీల రూపంబు నద్దమంటనియట్లు, వివరింప మరి నీరు వెన్నంటనట్లూ
పర్వత గుహలందు పలుకు లంటనియట్లు దర్వి పాకంబు రుచి దగులనట్లూ
ఉర్విని జీడి లో విత్తు నంటనియట్లు గర్వులను నేగంటి ఘనుడంటనట్లూ"

ఈ క్రింది తత్త్వంలో మర్మంగా యోగ వేదాంత రహస్యాలను ఎలా నిక్షిప్తం చేసారో చూడండి

"మొనలు మీదుగ తలలు క్రిందుగ మొలచి యున్నది వృక్షమూ
మోద మలరగ మింటిమీదను మద గజము విహరించెరా
చిదిమిపట్టిన బంటుకైవడి చీమ యేనుగు మింగెరా
విర్ర వీగుచు కేక వేయుచు యోగ మంచము మింగెరా"

మొదటి పాదం 'ఊర్ధ్వమూలమధశ్శాఖ మశ్వత్థం ప్రాహురవ్యయమ్' అనే భగవద్గీతలోని శ్లోకాన్ని తలపిస్తుంది. పరాత్పరుని యిచ్ఛాశక్తి అవ్యక్తము నుండి త్రిగుణాత్మకమైన సర్గము వ్యక్తమగుటే దీనికర్థమనియు, మదగజము ఎరుక అని, చీమ అగ్నితత్వప్రధాన మైన లయశక్తి అని, ఈగ వ్యాన వాయువనియు, అహం బ్రహ్మాస్మి అను భావధారణము విజ్జివీగుట అని, శివోహం అనటమే కేక వేయడం అని, శబ్ద మనో బుద్ధి చిత్తములను నాలుగు పాదముల మనోమలపు మంచమును గారుడమను యోగ శక్తిచే లయమొనర్చుటే యిది తత్త్వార్థం అని శ్రీ ఆనంద నాద స్వాములు వారు చెప్పినట్టుగా బి. రామరాజుగారు తెలిపారు.

ఈ విధమైన యోగ వేదాంత సంబంధమైన మర్మ కవిత్వం చెప్పిన కవులు అనేకులు ఉనారు. వారిలో నంజయ్య, బాలపాపాంబ, దూదేకుల సిద్ధయ్య, ఈశ్వరమ్మ, నారాయణ యతీంద్రులు, త్యాగరాజు, చెంచు రామ కవి, నారాయణదాసు, ముత్యాల నరసింహయోగి, మొదలైన వారు ముఖ్యులు.

## ముగింపు :

అతి విస్తారమైన జానపద సాహిత్యంలో యమ, నియమ, ఆసన, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధులతో కూడిన అష్టాంగయోగం లేక రాజయోగం, కుండలినీ యోగంలోని షట్చక్రాలు, బంధాలు, వీటిని గురించి ప్రత్యక్షంగాను, మర్మంగాను, నిక్షిప్త పరచబడింది. ఈ వ్యాసంలో రేఖామాత్రంగా గార్లపాటి లక్ష్మయ్య యాగంటి పదాలు, వేమన పద్యాలు, పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి తత్త్వాలులోని యోగాంశాలను పేర్కొన్నాము. ఇతర కవుల జానపద వాంగ్మయాన్ని నిశితంగా పరిశీలిస్తే మరిన్ని యోగ రహస్యాలు బయటపడతాయి. యోగశాస్త్రంలోను, సాహిత్యంలోను లోతైన పరిజ్ఞానమున్న పండితుల సహకారం ఈ కృషికి ఎంతగానో దోహదం చేస్తుంది.

## ఉపయుక్త గ్రంథాలు :

1. తెలుగులో జానపద సాహిత్యము - బి.రామరాజు, హైదరాబాద్, 1991.
2. ఆంధ్రకవి తరంగిణి - చాగంటి శేషయ్య, పదవ సంపుటము, ఆనందతీర్థ ప్రెస్, రామచంద్రపురము
3. వేమన యోగము - మేడపాటి వెంకటరెడ్డి, ప్రకాశకులు శ్రీమేడపాటి రామకృష్ణారెడ్డి, ఆర్తమూరు, 1984.
4. తెలుగు యోగులు - మేడపాటి వేంకటరెడ్డి, ప్రకాశకులు శ్రీమేడపాటి రామకృష్ణారెడ్డి, ఆర్తమూరు.
5. హఠయోగప్రదీపిక - బ్రహ్మశ్రీ రాచకొండ అన్నయ్య శాస్త్రి,
6. వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్‌సన్స్, చెన్నపురి, 1954.
7. పతంజలి యోగదర్శనము - నోరి శ్రీనాథ వేంకటసోమయాజులు, శివకామేశ్వరి గ్రంథమాల, విజయవాడ.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ఆంధ్ర మహాభారతం - గిరిజనుల సామాజిక జీవనం

- డా॥. నూనావత్ రాంబాబు, సీనియర్ ప్రాజెక్ట్ ఫెలో, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఫర్ స్టడీస్ ఇన్ క్లాసికల్ తెలుగు, నెల్లూరు.

శ్రీమదాంధ్ర మహాభారతం తిరుమ తిరుపతి దేవస్థానం (T.T.D)వారు ప్రచురించిన 15 సంపుటాలను, 18 పర్వాలను తీసుకొని అందులో గిరిజనులకు సంబంధించిన అంశాలను, గిరిజనుల జీవనంలో భాగంగా గిరిజనుల సామాజిక జీవనం ఏవిధంగా ఉందనే కోణంలో ఆంధ్రమహాభారత ప్రస్థానాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన సందర్భంలో మొత్తం 18 పర్వాలలో 9వ పర్వంలో గిరిజన ప్రస్తావన ఎక్కువగా కనిపించింది. ఆదిపర్వం (రెండో భాగం), సభాపర్వం, అరణ్యపర్వం (మొదటిభాగం), అరణ్యపర్వం (రెండవ భాగం), ఎఱ్ఱాప్రగడ రాసిన అరణ్యపర్వ శేషము, తిక్కన సోమయాజి రాసిన భీష్మపర్వము, ద్రోణపర్వము, శాంతిపర్వము, అశ్వమేధ, మౌసల పర్వాలలో ఉన్న ఆదిమ గిరిజనుల్కెన ఏకలవ్యుడు, హిడింబి, ఘటోత్కచుడు కనిపిస్తారు. రాజసూయయాగంలో పాండవుల దిగ్విజయ యాత్రలో గిరిజన రాజ్యాల ప్రస్తావన, కిరాతక, ధర్మవ్యాధుని ప్రస్తావన, కౌశికుడు-ధర్మవ్యాధుని మధ్య జరిగిన ధర్మోపదేశాల సందేశం, ఘటోత్కచుని జన్మవృత్తాంతం, ఘటోత్కచుని యుద్ధ వర్ణన, 'లుబ్ధకపోతోపాఖ్యానం' బోయవాడు-పావురం మధ్య జరిగిన సంఘటనలు, మహాభారత యుద్ధం అనంతరం కిరాతకుల మధ్య అర్జునుడు యుద్ధం చేయలేక ఓడిపోవడం మొదల్కెన ఆదిమ గిరిజనులకు నంబంధించిన అంశాలు ఆంధ్రమహాభారతంలో ఎలా చిత్రించారో, వారి సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులను చర్చించి వారి సంస్కృతిని విశదీకరించడం, ప్రాచీన సాహిత్యంలో ఉన్న గిరిజనుల సామాజిక విషయాను తీసుకోవడం ప్రస్తుత కాలంలో పరిశోధన రీత్యా ఎంత్కెనా అవసరం ఉంది. తెలుగువారు ఎంతగానో ఆరాధించే పవిత్ర గ్రంథాలలో ఆంధ్రమహాభారతం ఒకటి. ఈ కావ్యంలో గిరిజన జాతి మూలాలు వెలికితీయానే ఉద్దేశంతో నన్నయ, తిక్కన, ఎఱ్ఱన రాసిన కవిత్రయ విరచితమైన ఆంధ్రమహాభారన్ని (తిరుమ తిరుపతి దేవస్థానం వారు తెలుగు వ్యాఖ్యానంతో ముద్రించింది.) తీసుకొని అందులోని ఆదిమ గిరిజనుల గురించి, వారి రాజ్యాలు గురించి, ఇంకా వారి యుద్ధ తంత్రాలు, ఆదర్శ జీవనం, ఆనాటి గిరిజనుల సామాజిక జీవనం ఏ విధంగావుంది మొదల్కెన అనేక అంశాలను, తద్వారా సమాజంలో ఆదిమ గిరిజనులు ఎలాంటి ప్రాచీన సాంప్రదాయాలను ఆనాటి సమాజంలో గిరిజన వీరుల ప్రతాపం, ప్రకృతితో ముడిపడిన ఆదిమ గిరిజన సామాజిక జీవనాన్ని మనం తెలుసుకోవచ్చు. ఈ విధంగా ఆంధ్రమహాభారతం గిరిజనుల సామాజిక జీవనం అంశం ద్వారా ఆదిమ గిరిజనులయిన బోయరాజ్యాలు, ఏకలవ్యుడు, 'లుబ్ధ కపోతోపాఖ్యానం' కిరాతకులు, ఆదిమ రాక్షస జాతయిన హిడింబి వంటి వారి గురించిన ప్రాచీన ఆదిమ గిరిజనుల ప్రస్తావనను పరిశీలించి, వివరించి సమర్పించడం నా పత్ర సమర్పణ ఉద్దేశం. 'శ్రీమదాంధ్ర మహాభారతము'15 నంపుటాలు,18 వర్వాలు మూల గ్రంథాలుగా గ్రహించాను. ఇందులోని సరళ వ్యాఖ్యానం ద్వారా ఆదిమ గిరిజనుల సామాజిక ప్రస్తావన ఏవిధంగా ఉంది అనేది మూలగ్రంథంగా గ్రహించడం జరిగింది. తర్వాత 'శ్రీమదాంధ్ర మహాభారతము' (రెండవ సంపుటి) రచన చిలుకూరి వెంకటేశ్వర్లుగారు,రామకృష్ణ మఠ ప్రచురణ, హైదరాబాద్. మహాభారత ఉపాఖ్యానములు' డా?ముది గొండ ఉమాదేవి, హైదరాబాద్,2018, కర్షకఆర్ట్ ప్రింటర్స్,హైదరాబాద్ వారిది ఉపయోగకరంగా ఉంది. 'భారవి -కిరాతార్జునీయము' తెలుగుసేత- కె.వి.సుందరాచార్యులు, ఎమెస్కో ప్రచురణ, ప్రాచీన

గిరిజనుల గురించి ప్రస్తావించిన పుస్తకం 'ట్రైబల్ లైఫ్' (ఆదిమ తెగల గిరిజనుల సమగ్ర జీవిత చిత్రణ) భూక్యా చినవెంకటేశ్వర్లు, ప్రచురణ యోజిత్‌బుక్ లింక్స్, 1994 మొదలైన గ్రంథాలు ఈ పరిశోధనకు ఉపయోగకరంగా ఉన్నాయి.అంతేగాక 'రామాయణం అరణ్యకాండలోని ఆశ్రమాలు-శ్రీరాముని దర్శనం' సూర్య ధనంజయ్, శీతల్ పబ్లిషర్స్ ద్వారా పరిచయం చేశారు.'ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగునాడు'-రచన పి.నరసింహారెడ్డి రాసిన ఆ గ్రంథం ఎంతగానో నాకు ఉపయోగకరంగా ఉంది. హైదరాబాద్, ఓంసాయి గ్రాఫిక్స్ వారు ప్రచురించిన ఈ గ్రంథం ఎస్వీ.రామారావు (నన్నయ దర్శనం, కసిరెడ్డి వెంకటరెడ్డి 'జానపద గిరిజన సాహిత్యం'). తెలుగు భారతి సాహిత్య పత్రిక ప్రచురించిన 'వనవీరులు మనవీరులు' మల్లీశ్వరి జోస్యుల రాసిన వనవాసీ ప్రచురణ ద్వారా వెలువడిన గ్రంథం. నూనావత్ రాంబాబు 'తెలుగులో గిరిజన కథలు-వస్తు, శిల్ప వైవిధ్యం' హైదరాబాద్ విశ్వవిద్యాయంలో సిద్ధాంత గ్రంథం, మరియు యార్లగడ్డ బాగంగాధరరావు రాసిన శ్రీమహాభారతము (ఆది,సభా పర్వాలు, వచనము, విశేష వ్యాఖ్య, మరొకటి శ్రీమహా భారతం (అరణ్యపర్వం, వచనము విశేషవ్యాఖ్య) మొదల్కెన గ్రంథాలను, నూనావత్‌రాంబాబు 'తెలుగు గిరిజనుల - సాహిత్యం, సంస్కృతి పరిశీలన' హైదరాబాద్ విశ్వవిద్యాయంలో పి.డి.ఎఫ్ అముద్రిత సిద్ధాంత గ్రంథం, నాకు సి.ఐ.ఐ.ఎల్, మైసూర్ లైబ్రరి, హైదరాబాద్ విశ్వవిద్యాయం లైబ్రరీ, హైదరాబాద్ సెంట్రల్ లైబ్రరీ మొదల్కెన ప్రచురణ సంస్థలు ప్రచురించిన పుస్తకాలు నాకు ఎంతగానో ఉపయోగకరంగా ఉన్నాయి.అందుకనే ప్రారంభంలో పూర్వగ్రంథాలు పూర్వ పరిశోధనలు కొంతవరకు పరిచయం చేయడం జరిగింది. పత్ర సమర్పణ నాలుగు భాగాలుగా విభజించడం జరిగింది.

## ప్రాచీన కావ్యాలలో గిరిజనుల సామాజిక జీవన నేపథ్యం :

ఇందులో గిరిజనుల పరిచయం, గిరిజన శబ్ద ప్రయోగం, గిరిజనుల సాంఘిక జీవనంలో వేషధారణ, పురుషుల వేషధారణ, పిల్లల వేషధారణ, గిరిజనుల స్వభావం, వృత్తి, వేట, కులాచారం, వ్యవసాయం, రాజ్యపాలన, అటవీ ఉత్పత్తుల సేకరణ, ఆహారం, వైద్యం వంటి అంశాలను ప్రస్తావించడం జరిగింది. అంతేగాక సాంస్కృతిక జీవనంలో భాగంగా పండుగలు, భక్తి, బలి, వినోద విలాసాలు, ఆటలు, పాటలు, మృగయావిహారం (వేట), మద్యపానం వంటి అంశాలతో పాటు ప్రాచీన కావ్యాలలో కొంతమంది ఆదిమ గిరిజనుల రాజ్యాలు, రాజుల గురించిన వివరాలు ఈ అధ్యాయంలో పరిశీలించి వివరించడం జరిగింది.

## ఆంధ్రమహాభారతం -గిరిజనుల పరిచయం :

ఆదిమ గిరిజనుల ప్రస్తావన గురించి, పాండురాజుని కిందముడనే ముని శపించడం, ఏకలవ్యుడు ద్రోణున్ని గురువుగా స్వీకరించడం, ఏకలవ్యుని బొటనమేని గురుదక్షిణగా ద్రోణుడు అడగడం, భీముడు తల్లి, సోదరులు అరణ్యావాసంలో చింతించడం, హిడింబి భీమున్ని మోహించడం, హిడింబాసురుని వధ, హిడింబిని భీముడు వివాహమాడటం, వారికి ఘటోత్కచుడు పుట్టుట, ధర్మరాజు రాజసూయయాగం తలపెట్టినప్పుడు పాండవులు దిగ్విజయ యాత్రలో గిరిజన రాజ్యాలను ఓడిరచడం, నలదమయంతులు అరణ్యాపాలు కావడం, అక్కడ నలుడు దమయంతిని ఒంటరిగా వదిలిపోవడం, దమయంతికి ఆదిమ గిరిజనుడ్కెన కిరాతకుడు సహాయంచేయడం వంటి అంశాలు ఎఱ్ఱాప్రగడ రాసిన అరణ్యపర్వం శేషంలో కనిపిస్తున్నాయి. అంతేగాక ధర్మవ్యాధుని ధర్మోపదేశం-కౌశికుడు అనే బ్రాహ్మణ ఉత్తముడికి ఉపదేశం చేయడం. ధర్మవ్యాధుడు జీవులను చంపి మాంసం అమ్ముకొని పొట్టనింపుకునే ఒక బోయ గిరిజనుడ్కెన ధర్మోపదేశం చేయడం, ఘటోత్కచుడి జన్మవృత్తాంతం, మాయాబలంతో యుద్ధం చేయడం, చివరకు కర్ణుడు చేతిలో చంపబడటం వంటివి, బోయవాడు-పావురం శరణాగతి రక్షణకోరడం, ఆ పావురం

తన శరీరాన్ని బోయవానికోసం త్యాగం చేయడం వంటి అంశాలు, చివరకు అడవిలో జీవించే కిరాతకు చేతిలో అర్జునుడు ఓడిపోవడం వంటి అంశాలు 'ఆంధ్ర మహాభారతం - గిరిజనుల పరిచయం'లో చెప్పడం జరిగింది.

## ఆంధ్రమహాభారతం - గిరిజనుల సామాజిక జీవనం :

శ్రీమదాంధ్రమహాభారతం (T.T.D)వారు ప్రచురించిన 15 సంపుటాలలో గిరిజన ప్రస్తావన ఉన్న 9 పర్వాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఈ 8 పర్వాలకు సంబంధించి ఇందులో ఆదిమ గిరిజనులను లోతుగా అధ్యయనం చేయడం ప్రధానం. తిరుమల తిరుపతి దేవస్థానంవారు తెలుగులో సరళవ్యాఖ్యాన సహితంగా ఉన్న శ్రీమదాంధ్రమహాభారతము 9 పర్వాలు. అవి 1. ఆదిపర్వం (రెండోభాగం) 2. సభాపర్వం 3. అరణ్య పర్వం 4. అరణ్య పర్వ శేషము 5. భీష్మపర్వం 6. ద్రోణ పర్వం 7. శాంతపర్వం 8. అశ్వమేధపర్వం 9. మౌసల పర్వంలో ఉన్న ఆదిమ గిరిజనుల సామాజిక జీవనం ఎలా, ఏవిధంగా వుందనే అంశాలను లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. ఇందులో ఉన్న ఆదిమ గిరిజనులకు సంబంధించిన అనేక అంశాలను వివరించడం ముఖ్య ఉద్దేశం.

ఇందులోని విషయాలను చూసినట్లైతే ఏకలవ్యుడు గురుదక్షిణ చెల్లించడం, హిడింబి వృత్తాంతం, భీమసేన హిడింబాసురుల యుద్ధం, భీముడు తల్లి అనుమతితో హిడింబిని వివాహమాడటం, హిడింబకు ఘటోత్కచుడు జన్మించడం, ధర్మరాజు రాజసూయయాగానికి పూనుకోవడం దానికి పాండవులు దిగ్విజయ యాత్ర చేయడం ద్వారా అనేక ఆదిమ గిరిజన రాజ్యాలను ప్రస్తావించడం వంటి అంశాలు, కిరాతార్జునీయంలో కిరాతకుడుగా దేవదేవుడు శివుడు అర్జునుడికి యుద్ధ వర్ణన ఉండటం, నలుడు దమయంతి అరణ్యంపాలుకావడం, దానిద్వారా దమయంతికి కిరాతక గిరిజనుడు అడవిలో దారి చూపడం, కిరాతకున్ని దమయంతి శపించడం వంటి అంశాలు అన్నింటికంటే ముఖ్యంగా ధర్మవ్యాధోపాఖ్యానంలో కౌశికుడు అయిన బ్రాహ్మణునికి ధర్మ సందేహాలను, ధర్మవ్యాధుడు అయిన ఒక కిరాతక ఆదిమ జాతికి చెందిన గిరిజనుడు ధర్మసందేహాలను తీర్చడం, కిరాతకుడ్కైన ధర్మం, అహింస, జీలవక్షణాలు, బ్రాహ్మణ విద్యను, సత్వ, రజ, తమోగుణాలు తెలియజేయడం, తల్లిదండ్రులు పూజించడం వంటి అంశాలను అతని పూర్వజన్మలో బ్రాహ్మణుడని ఒక శాపంవల్ల ఈ జన్మలో జీవనం కోసం మాంసం అమ్ముకొని బతికేవాడుగా కిరాతకుడుగా జన్మించినవాడనే భావన ధర్మవ్యాధోపాఖ్యానంలో వివరించడం జరిగింది. ఘటోత్కచుడి యుద్ధతంత్రంలో మాయాబలం, ద్రోణాచార్యాదులతో యుద్ధం చేయడం, అలంబుడు చంపడం, అలా యుధాసురుడు యుద్ధంచేసి చంపుట, ఘటోత్కచుడు చేసే మాయా యుద్ధంలో కౌరవులు కకావికలం అవ్వడం గమనించిన దుర్యోధనుడు ఎలాగొలా ఘటోత్కచుడిని చంపమని కర్ణుడుని కోరడం, దానితో ఇంద్రుడిచ్చిన శక్తి ఆయుధంతో ఘటోత్కచుడు నేలరాలడం జరుగుతుంది. అందుకు శ్రీకృష్ణుడు ఘటోత్కచుని మరణాన్ని సంతోషంతో గంతులేస్తూ అర్జునుడికి చెప్పడం, దానికి పాండవు ఆశ్చర్యానికి లోనవ్వుతారు. అప్పుడు శ్రీకృష్ణుడు కర్ణుడు ఘటోత్కచునిపై ఇంద్రుడిచ్చిన ఆయుధాన్ని ప్రయోగించడంచేత కర్ణుడిశక్తి పూర్తిగా నశించింది. దానిద్వారా అర్జునుడికి కర్ణుడి నుండి ప్రమాదం తప్పినందుకు కృష్ణుడు సంతోషాన్ని వెలిబుచ్చాడు.

లుబ్ధ కపోతోపాఖ్యానంలో కపోతం చేసిన త్యాగానికి బోయవాడు పరివర్తన చెందిన దివ్య మానవుడుగా రూపొందుట. ద్వారకానగరం కాలగర్భంలో కలిసిపోవడం, అక్కడ వున్న ద్వారకావాసులను, రాణులను రక్షించడంలో అర్జునుడు బోయలతో యుద్ధం చేయడం, ఆ యుద్ధంలో అర్జునుడు బోయులను నిలువరించలేకపోవడం. అర్జునుడు ఏకలవ్యుడి కుమారుడు యజ్ఞాశ్వం నిషాద

రాజు దేశానికి వెళ్ళడం, ఆ దేశ ప్రభువు ఏకలవ్యుడి కుమారుడ్కైన నిషాదదేశ సైన్యాన్ని ఓడిరచడం వంటి అంశాలతో వివరించడం జరిగింది.

**ఆంధ్రమహాభారతం-రచన విశేషం :**

'ఆదికవి నన్నయ' రాసిన ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం సగభాగం వరకు గిరిజన ప్రస్తావన ఉన్న పద్యాలలోని రచనా విశేషాలను చూడడం జరిగింది. అలాగే 'ఎఱ్ఱాప్రగడ' రాసిన అరణ్యపర్వ శేషములోని రచనా విశేషాలను బోయవాడ్కైన ధర్మవ్యాధో పాఖ్యానంలలో ఉన్న మరియు ఇతర పద్యాలలో ఉన్న రచన విశేషాలను వివరించడం జరిగింది.'తిక్కన సోమయాజి' రచనలో యుద్ధ వర్ణనలు, భీష్మపర్వం, మౌసలపర్వంలో ఉన్న ఆదిమ గిరిజనుల ప్రస్తావన ఉన్న పద్యాలలోని రచనా విశేషాలను వివరించే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ విధంగా శ్రీమదాంధ్ర మహాభారతములోని రచన విశేషాలను వివరించడంతో పత్ర ముగుస్తుంది.

**ఫలితాంశాలు :**

గిరిజనులు, గిరులనగా పర్వతాలను ఆశ్రయించడం వల్ల పర్వతవాసులు అయ్యారు. ప్రాచీన కాలానికి చెందిన గిరిజనుల వృత్తాంతం, రామాయణం, మహాభారతం, ప్రబంధాలు మొదల్కైన పురాణ కావ్యాల్లో చోటు చేసుకుంది. ప్రాచీన కావ్యాలలో ఆదిమ గిరిజనుల గురించిన ప్రస్తావన అనేక సందర్భాలలో ఉంది. అలాంటి ప్రాచీన కావ్యాలలో ఉన్న గిరిజనులను వెలికితీయడానికి, ఆంధ్రమహాభారతం-గిరిజనుల సామాజిక జీవనం కొంతవరకు ఉపయోగకరంగా ఉంటుంది.

రామాయణ, మహాభారతాలలో ఉన్న ప్రముఖ పాత్రల్కెయిన 1. శబరి 2. గుహుడు 3. ఏకలవ్యుడు 4. ధర్మవ్యాధుడు 5. గిరిజన రాజులు 6.గిరిజన రాజ్యాలు గురించిన అనేక విషయాలను వెలికితీయడం జరిగింది. ప్రాచీన కావ్యాలలో గిరిజనుల గురించిన అంశాలు తెలియజేయడానికి, మూలాలలో గిరిజనుల ఉనికి ఎలావుంది, ప్రస్తుత కాలంలో దాని కొనసాగింపుగా వారు ఎంత దుర్భరంగా జీవనం కొనసాగిస్తున్నారు అనే అంశాలను నా ప్రాజెక్టు ద్వారా కొంతమేరకు భవిష్యత్ తరానికి తెలియజేయడానికి ఉపయోగపడుతుంది. ఆంధ్రమహాభారతంలో గిరిజన వీరులు, గిరిజన రాజ్యాల ప్రస్తావన ఉంది. అంతేగాక వీరుల విలువిద్య, రాజ్య పాలన, ఏద్కైనా మాట ఇచ్చినఎడల తప్పకుండా నెర వేర్చే వీరత్వం, త్యాగం, సహాయం వంటి అనేక అంశాలను నా పత్ర సమర్పణకు ద్వారా నిరూపితమవుతుంది.

ధర్మవ్యాధుని ధర్మనిరతి, పెద్దలపట్ల అణకువ, దయ, బ్రహ్మజ్ఞానం, జీవక్షణాలు, ప్రేమ, అనురాగం వంటి సద్గుణాలు కలిగిన ఒక గిరిజనుడే తత్త్వ సిద్ధాంతం అనే ఈ ధర్మవ్యాధుని ద్వారా సమాజ శ్రేయస్సు జరుగుతుంది, ధర్మాధర్మాల గురించిన విశ్లేషణ అది ఆనాటి నుండి ఈనాటి వరకు సమాజానికి ఉపయోగకరంగా ఉన్నజ్ఞానం, ధర్మవ్యాధుని ప్రస్తావన మహాభారతంలో ప్రస్తావించడం జరిగింది.ఈ విధంగా'ఆంధ్రమహాభారతం- గిరిజనుల సామాజిక జీవనం' నా పత్ర పరిశోధన ఫలితాలు ఇలా ఉన్నాయని నేను గమనించాను. అందుకనే ఇంకా సూక్ష్మంగా ఆదిమ గిరిజనుల గురించిన పరిశోధనలు లోతుగా అధ్యయనం జరగాలని ఆశిద్దాం.

**అనుబంధం :**

అనుబంధంలో నా పత్ర ఉపయోగపడిన శ్రీమదాంధ్ర మహాభారతం సరళ వ్యాఖ్యానంలో 9 పర్వాలకు సంబంధించి 8 సంపుటాలను తీసుకోవడం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన 18 పర్వాలలో 15 సంపుటాలలోని 9 పర్వాలయిన 1. ఆదిపర్వం 2. సభా పర్వం 3. అరణ్యపర్వం 4. అరణ్యపర్వ శేషము 5. భీష్మ పర్వం 6. ద్రోణపర్వం 7. శాంతిపర్వం 8. అశ్వమేధ పర్వం 9. మౌసల పర్వాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరచడం జరిగింది.

నాకు ఉపయోగపడిన పుస్తకాలను మరియు ప్రముఖ ప్రచురణ సంస్థల పుస్తకాలు, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణలు, ప్రముఖ సి.ఐ.ఐ.ఎల్ గ్రంథాలయ పాఠ్య పుస్తకాలు ఉపయుక్త గ్రంథ సూచిలో పొందుపరచడం జరిగింది.

### ప్రయోజనం :

గిరిజనుల సంస్కృతిలో కన్పించే అనేక అంశాలు తెలుగు ప్రాచీన కావ్యాల్లో అనేక సందర్భాలలో కని పిస్తున్నాయి. అలాంటి ఆదిమ గిరిజనుల గురించి సాంఘిక, సాంస్కృతిక, సామాజిక జీవనం కొన్ని కావ్యాల్లో స్థూలంగానూ, మరికొన్ని కావ్యాల్లో విపులంగానూ కనిపిస్తుంది. ప్రాచీన కావ్యాలలో కొన్ని సందర్భాల్లో ప్రత్యేక పేర్లతోనూ, మరికొన్ని సందర్భాల్లో సామూహికంగానూ పిలువబడ్డారు. మహాభారతంలో ఈ జాతుల గురించి చెప్పే సందర్భంలో శబర, పుళింద, బోయ, కిరాత, భిల్ల వంటి ప్రత్యేక శబ్దాలు కనిపిస్తున్నాయి.

### ఆంధ్ర మహాభారతం :

#### నన్నయ :

ఆది, సభా, అరణ్య పర్వాల్లో ఆదిమ గిరిజనుల గురించి అనేక సందర్భాల్లో ప్రస్తావించారు. వారిలో శబర, పుళింద, కిరాత, నిషాద, లుబ్ధ శబ్దాలతోపాటు, పర్వత నివాసులు, అరణ్య నివాసులు, పర్వతీయులు మొదల్కైన గిరిజనుల ప్రస్తావన ఉంది.

#### తిక్కన సోమయాజి :

భీష్మ, ద్రోణ, శాంతి, అశ్వమేధ, మౌసల పర్వాల్లో గిరిజనుల్ని గూర్చి వర్ణిస్తూ కిరాత, శబర, బోయ, లుబ్ధ, నిషాద శబ్దాల్ని ప్రయోగించాడు. ద్రోణపర్వం చతుర్థాశ్వాసంలో 'కిరాతశబరసేనల' ప్రస్తావన ఉంది. శాంతిపర్వం తృతీయాశ్వాసంలో లుబ్ధ కపోతోపాఖ్యానం ఉంది. అశ్వమేధ పర్వం చతుర్థాశ్వాసంలో అర్జునుడు ఏకలవ్యుని కుమారున్ని జయించిన వర్ణన వర్ణించబడింది.

#### ఎఱ్ఱాప్రగడ :

ఎఱ్ఱన అరణ్యపర్వ శేషములో ఆదిమ గిరిజన ప్రస్తావన ఉన్నది. ధర్మవ్యాధుడు మాంసం అమ్ముకొని జీవించే ఒక ఎరుకవాడు అయినా, అతను జన్మాంతం జీవహింస చేసినా, గొప్ప క్షణాలు కలిగిన వాడిగా తన వృత్తిని చిత్రించాడు. అనేక సందర్భాలలో ఆదిమ గిరిజనుల ప్రస్తావన అరణ్యపర్వ శేషంలో వివరించాడు. ఈ విధంగా ఆంధ్రమహాభారతంలో పెక్కుసార్లు ఆదిమ గిరిజనుల ప్రస్తావన ఉంది. నా ప్రాజెక్టులో నేను సేకరించిన అనేక పుస్తకాలలో ఈ ఆదిమ తెగల్లోని 'సవరలే' ప్రాచీన గ్రంథాల్లో 'శబరులనీ', రామాయణంలోని శబరి ఆదిమ తెగకు చెందిందేననీ, ఐతరేయ బ్రాహ్మణంలోని పుళిందులే 'ఎరుకలనీ', 'జోస్యం చెప్పేకోయులే' 'కోయదొరలనీ', ఒకప్పుడు వనాల్లో జీవించిన వనచరులే 'బంజారులనీ, అలనాటి వాల్మీకులే నేటి 'బోయలనీ' పూర్వం విల్లమ్ములు ధరించి యుద్ధాలు చేసినవారే 'భిల్లులనీ' కొందరు సాహిత్య, సాంస్కృతిక, చారిత్రక శాస్త్రవేత్తలు ప్రమాణాలతో నిరూపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా అనేక పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. 'ఆంధ్రమహాభారతం గిరిజనుల సామాజిక జీవనం అనే అంశాన్ని తీసుకోవడం ద్వారా ప్రాచీన ఆదిమ గిరిజనుల గురించి నా ప్రాజెక్టులో భాగంగా నేను అనేక అంశాలను గమనించడం జరిగింది. ఈ పరిశోధన ఆదిమ గిరిజనుల గురించి మరికొన్ని ప్రాచీన గ్రంథాల మీద లోతుగా అధ్యయనం చేసి, ఆదిమ గిరిజనుల మూలాను వెలికితీయడానికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని భావించవచ్చు.

### ఉపయుక్త గ్రంథసూచి :

1. ప్రతాప్, ఆర్ .ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాతు, హైదరాబాద్ : ఆదివాసి సాంస్కృతిక పరిశోధన సంస్థ, 1995.
2. రామాచార్యు,బి. తెలుగు కావ్యాల్లో -గిరిజన సంస్కృతి. హైదరాబాద్ : 1993.

3. వెంకటేశ్వర్లు,చిలుకూరు.శ్రీ మదాంధ్ర మహాభారతము(1,2). హైదరాబాద్ : రామకృష్ణ మఠం, 2018.
4. వేణుగోపాల్,విట్ట. ప్రాచీనాంధ్ర సాహిత్యంలో -గిరిజనజీవన చిత్రణ(18వ శతాబ్దం వరకు). హైదరాబాద్:
5. సత్యనారాయణ, కంభంపోటి.ఆంధ్రు సంస్కతి -చరిత్ర-1. హైదరాబాద్ : హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 1981.
6. శ్రీమదాంధ్ర మహాభారతము(సరళ వ్యాఖ్యాన సహితం).సంపుటము(1-15)తిరుపతి : తిరుమ తిరుపతి దేవస్థానము, 2013.
7. సూర్యాధనంజయ్. రామాయణ అరణ్యకాండలోని ఆశ్రమాలు -శ్రీరాముని దర్శనాలు. హైదరాబాద్ :శీతల్ పబ్లికేశన్స్, 2009.
8. సూర్యనారాయణ,ఎమ్.భారతదేశం గిరిజనసముదాయాలు. హైదరాబాద్: తెలుగుఅకాడమి, 2005.
9. ఉమాదేవి,ముదిగొండ. మహాభారత ఉపాఖ్యానము. హైదరాబాద్ కిషన్ ఆర్ట్ ప్రింటర్స్, 2018.
10. రంగాచార్యు, బృందావనం. గుహుడు. నాగుపాలెం రోహిణి పబ్లికేషన్స్, 1986.
11. చంద్రశేఖరరెడ్డి,డి. (సం.) తెలుగు వ్యాఖ్య. సుందరాచార్యు,కె.వి. భారవి కిరాతార్జునీయము హైదరాబాద్ ఎమెస్కో బుక్స్, 2012.

★★★

# సంక్లిష్టత ఎందుకు?

- డా॥. పి. ఎ. సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ కళాశాల (అ), రాజమహేంద్రవరం.

సంక్లిష్టత అంటే ఏమిటి? భాషాపరంగా సంక్లిష్టత అంటే త్వరగా అర్థంకాకపోవడం ప్రయత్నం కొంత అవసరమైతే తప్ప అవగామనకు రాకపోవడం.

ఇలా బుద్ధిపూర్వకంగా ఆయాసంగా అర్థం చేసు కోవాల్సిరావటం ఎందుకు? అన్న విషయాన్ని పరిశీలిద్దాం.

భాష ఎందుకు? భావ వినిమయం కోసమనేది సమాధానం. భాష ఉన్నది కేవలం భావ వినిమయం కోసం మాత్రమేనా? మరెందుకయినానా? అని తర్కించు కున్నప్పుడు సంక్లిష్టత ఎందుకు? అన్న ప్రశ్నకు సమాధానం వచ్చే అవకాశం ఉన్నది.

భావవినిమయానికి మొదటి మాట - పాట - కవిత - పద్యం, వచనం, వచనకవిత - మరో పార్శ్వంలోంచి చూస్తే మొదటి మాట - కథనం - కథ - కథానిక - నవల - నవలిక.

'మాట'తాలూకు వాగ్రూప, లిఖిత రూపాలు పై రెంటి పార్శ్వాలలోను ఉంటాయి.

అంటే 'మాట' ఆయా ప్రక్రియ ఉడుపుల్ని తొడక్కున్న దన్నమాట. ఈ తొడుగుల్లో వైవిధ్యం వల్ల సంక్లిష్టత పుడుతుంది.

అసలు ఈ వైవిధ్యం ఎందుకు అంటే ఆయా భౌతిక, మానసికావసరాలకోసం - అని మనకు తెలుసు.

మాట పాట ఎందుకయ్యింది. అంటే ఆనందంకోసం, ఆనందం పాటలోంచి ఎలా పుట్టుకొచ్చింది. పాటలోని పదార్థాలవల్ల. పదార్థాలలో శ్రవణ సుభగత్వం తోపాటు, వస్తువు, భావుకత, రచనాసంవిధానం లాంటి ముడి సరుకంతా ఏకమై ఆనందానికి దారితీసిందన్నమాట.

అయితే ఈ ఆనందంకోసం ఈ సంక్లిష్టతను విప్పడానికి కష్టపడాలా? భాషద్వారా వచ్చే ఆనందానికి సంక్లిష్టతను దాటవలసిందేనా? సహజంగా శాస్త్రంలో అయితే విషయ పరమైన సంక్లిష్టత, కావ్యంలో భాషాపరమైన సంక్లిష్టత ఉంటాయి. ఇక్కడ మనం భాషాపరమైన సంక్లిష్టత గురించే చర్చిస్తున్నాం.

సృజనకు ఉపయోగించే భాషా వినియోగం రకరకాల అల్లికలతో ఉంటుంది. సృజనను వలచిపెట్టడానికి వ్యాఖ్యాతలు, విమర్శకులు అవసరమవుతారు. కొంత అనుభవం వచ్చాక వ్యాఖ్యానం శుష్కంగా ఉండవచ్చు.

మాటల్ని పాటలుగా, కథలుగా, కవితలుగా అల్లడం కళ, అంతేకాదు అది లలిత కళ. అంతేకాదు లలితకళల్లో అగ్రస్థానంలో ఉన్నట్టుగా గణించడబడుతుంది.

ఇంతటి ప్రాముఖ్యమైన రచనాకళ సాదా సీదాగా ఉంటే చవుకబారు దవుతుందనో, నేలబారుదవుతుందనో మొత్తం మీద దానికి ఉత్కృష్టత ఆపాదించడానికి నానా హంగులు అవసరమవుతాయి.

అందుకే రచనాకళకు కళాత్మకమైన భాష అవసర మయ్యింది. కళాత్మక ప్రయోగాలు అవసరమయ్యాయి. రచన పుట్టిన ప్రతీసారీ ప్రత్యేకంగా ఉండాలి చర్విత చర్వణంగా ఉండకూడదు. అవసరాన్ని మించి పునరావృత్తం కాకూడదు.

పాడిందే పాడరా పాచి పళ్ళదాసరి అన్నట్టుగా రచన ఉంటే అది నిత్యనూతనం కాజాలదు. నిత్య నూతనంగా లేకపోతే అది ఆనందాన్ని ఇవ్వలేదు.

ఆనందమే దాని మౌలిక ప్రయోజనం. ఇక్కడ ప్రయోజనం అనేది భావావేశపరమైనది మాత్రమేకాదు. బౌద్ధికం కూడా! బౌద్ధిక ప్రయోజనం భౌతిక ప్రయోజనం గారూపాంతరీకరించబడుతుంది. (ఒక ఐడియా జీవితాన్నే మార్చేసినట్టు).

కాబట్టి ఆనందమే జీవిత పరమార్థం అనుకుంటే రచనాకళ పరమార్థం ఆనందమే.

కళ ఆనందాన్ని ఉత్పన్నం చెయ్యాలంటే అది అందంగా ఉండాలి. అందం ఆనందం కాబట్టి మరి అందంగా ఉండాలంటే అది సాదాసీదాగానో, చర్విత చర్వణం గానో కాకుండా సంక్లిష్టంగా ఉండాలన్నమాట.

రచన; సృజన హోదా పొందాలంటే కళాత్మకం అయి తీరాలన్నమాట. రచన కళాత్మకం అయ్యిందంటేనే అది ఆనందం ఉత్పన్నం చేయగలదనిలెక్క.

అంటే సృజనకు సంక్లిష్టత మూల ధనం అన్నమాట. మూలస్తంభం అన్నమాట. పునాదులు లేని పేకమేడలు కుప్పకూలిపోతాయిమరి.

అందుకే ప్రభు సమ్మితాలు, మిత్ర సమ్మితాలకంటే కాంతా సమ్మితాలకు పెద్దపీటవేసారు. సంక్లిష్టత సృజన స్వభావం కాకపోతే 'కళ' కాజాలదు.

కళకు కళాత్మక భాషకావాలి. లేకపోతే రచన మామూలు భోగట్టా అయిపోతుంది. మామూలు భోగట్టా ప్రభావితం చేయలేదు.

అంటే భాష కేవలం సమాచార వినిమయం కోసం మాత్రమే కాదన్నమాట. ప్రభావితం చేయడానికికూడా.

ప్రభావశీలత కలిగి ఉండాలంటే కళాత్మకంగా ఉండాలి. కళాత్మకంగా ఉండాలంటే క్లిష్టంగా ఉండాలి క్లిష్టంగా ఉండాలంటే చిత్రవిచిత్రంగా ఉండాలి. చిత్ర విచిత్ర అభివ్యక్తి కోసం ప్రత్యేకమైన పనితనం చూపించాలి.

ఈ ప్రత్యేకతలో పనితనం; పనితనంలో ఇతరులకు కష్టసాధ్యమైన సంక్లిష్టత, సంక్లిష్టతలో కళ ఉందన్నమాట.

సంక్లిష్టత అనేది వైయక్తికం. ఒకరికది సరళం కూడా! సంక్లిష్టత కేవలం కష్ట సాధ్యమైన అంశం మాత్రమేకాదు. విభిన్నం మాత్రమే కాదు వినూత్నం కూడా!

అందుకే కళ ఆశ్చర్యాన్ని, తద్వారా ఆనందాన్ని కలిగిస్తుంది.

సమాచార వినిమయం కోసం వాడేభాష మనిషి సృజన దాహం తీర్చాల్సివచ్చింది కాబట్టి అది మెరుగులు దిద్దుకుని కళాత్మక భాష అయ్యింది. ఆ మెరుగే సంక్లిష్టత విభిన్నత, వినూత్నతనూ!

మాట పాటై పద్యమై కావ్యమై, కథనమై, ఇతిహాసమైన క్రమంలో భాషకు ఇంత సంక్లిష్టత అవసరమయ్యింది.

సంక్లిష్టతే కవి పండితులకు కీర్తిని, కనకాన్ని కురిపించింది. వాళ్ళకది విన్యాసమైది. ఆటపట్టైంది.

ఈ సంక్లిష్టతవల్లనే భాష; ప్రజలభాష, పండితుల భాషగా విడిపోయింది. పరాయిదైపోయింది. అర్థ తాత్పర్యాల కోసం తాతలు దిగిరావాల్సినవచ్చింది.

ముకుతాడు వేసి భూమార్గం పట్టించాల్సివచ్చింది.

ప్రస్తుతం రచనాకళ రెండంచుల ఖడ్గంగా చలామణిలో ఉన్నది. దాని ఒక అంచు భాషా సంక్లిష్టత, రెండో అంచు విషయ సంక్లిష్టత. పదును, అంచులేని కత్తి కత్తికాజాలదు.

విషయ సంక్లిష్టత అంటే విషయాన్ని సంక్లిష్టంగా చెప్పటం కాదు; విషయమే సమకాలీన సమాజానికి సంక్లిష్టం కావడం.

పీడితులు, స్త్రీలు, దళితులు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు విముక్తి కోరుకోవటం సంప్రదాయ సమాజానికి కొరుకుడు పడని సంక్లిష్టవిషయం.

విషయ సంక్లిష్టత సంక్లిష్ట సమాజంలోంచి; భాషా సంక్లిష్టత కవిపనితనంలోంచి పుట్టుకొచ్చి సంగమిస్తాయి. అసంక్లిష్ట సంగమమే కళ. అదే రెండంచుల ఖడ్గం. భౌతిక, మానసిక, రాజకీయ, సామాజిక దుఃఖ విమోచనా ఆయుధం.

ఊకదంపుడు మొనాటనీకి అదోపెద్ద విరుగుడు. అదే ప్రగతి రథచక్రం.

కళ అందులోను రచనాకళ సర్వమానవ విమోచనా ప్రదాతగా, వికాస దిక్సూచిగా మనిషికి బహుకరించబడింది.

సంక్లిష్టతకు విభిన్నత వినూత్నత బొమ్మబొరుసు లాంటివి. అవిలేపోతే సంక్లిష్టతేలేదు. సంక్లిష్టత లేక పోతే కళేలేదు. కళే లేకపోతే కళాత్మక గతమూ, జ్ఞాపకమూలేదు. అవి లేకపోతే లౌకిక ఆనందం లేదు. అలౌకిక ఆనందం అసలేలేదు.

సంక్లిష్టత కళాత్మ, కావ్యాత్మ!

**ఆధార గ్రంథాలు :**

1) కాంతిమయి - సంజీవదేవ్
2) కరచాలనం - వేగుంట మోహన్ ప్రసాద్
3) మిసిమి - మాసపత్రిక

★★★

# అభ్యుదయ కవితావేత్తగా కుందుర్తి

- డా॥. ఎన్. రజని, తెలుగుశాఖ, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

కుందుర్తి ఆంజనేయులు వచన కవిత్వం చాలా సరళంగా, స్పష్టంగా, సూటిగా ఉండాలని కోరుకున్న అభ్యుదయ వచనకవి. కలం కత్తిలాగా పదునైనదే, కత్తి కన్నా పదునైనది అన్న సత్యాన్ని సాహిత్య కృషి ద్వారా నిర్ద్వంద్వంగా రుజువు చేసిన కవి కుందుర్తి.

కుందుర్తి పేరు వినగానే 'నయాగరా జలపాతం', 'తెలంగాణ ఉద్యమం' రెండు స్ఫురిస్తాయి. నిజంగానే వారి కవిత్వం నయాగరా జలపాతం వలె నిరంతర ప్రవాహ స్వభావము తెలంగాణ ఉద్యమస్ఫూర్తి కలిగినవే అని స్పష్టమవుతుంది.

కుందుర్తి తాను ఎప్పుడూ కవిత్వంలో నూతనత్వాన్ని, చలనస్వభావం కలిగిన అభ్యుదయాన్ని కోరుకున్నారు. నిజానికి ఈ పత్రం రాసేముందు కొన్ని కవితలను విద్యార్థులకు పాఠం రాసే ఉద్దేశంతో చదివినవేతప్ప, ఒక పరిశోధక విద్యార్థిగా చదవలేదు. అయితే ఇప్పుడు ఈ సదస్సుకోసం ఆయన రచనలను, వ్యాసాలను చదువుతున్నప్పుడు ఎంతగా అభ్యుదయాన్ని కోరుకున్నాడో, ఎంతగా అభ్యుదయవాదంతో మమేకమయ్యాడో అర్థమయింది. వచనకవితా పితామహుడే కాదు. అభ్యుదయ వచన కవితా పితామహుడని పిలుచుకోవచ్చు అని అనిపించింది.

కుందుర్తి ప్రజాజీవితంలో అభ్యుదయాన్ని కాంక్షించాడు. సాహిత్యం ద్వారా, ముఖ్యంగా కవిత్వము, రచనల ద్వారా అభ్యుదయ భావాలను వెలువరించాడు. ఆలోచనలోనూ, ఆచరణలోనూ అభ్యుదయ శీలి కుందుర్తి. మనం ఇంతకుముందే చెప్పుకున్నట్టుగా నూతనత్వాన్ని ఎట్లా కోరుకున్నాడో కుందుర్తి మాటల్లోనే విందాం.

ఇప్పుడు సృష్టించిన కొత్త మరొక శతాబ్దం తర్వాత నిలువలేక అప్పటికి వచ్చిన కొత్తకు తట్టుకోలేక కాలగర్భంలో కలిసిపోయినా నాకు సమ్మతమే. కానీ ఇప్పుడు కొత్తను సృష్టించ యత్నించడం మాత్రం ముమ్మాటికీ గొప్పే. చెప్పినదే చెప్పడం కంటే కొత్తగా చెప్పడం మేలు అంటారు.

వీరేశలింగం, గిడుగు, గురజాడలు అభ్యుదయ మార్గాన్ని స్థిరపరిచారని, జాషువా సమకాలీన పరిస్థితులను చుట్టూ ఉన్న సమాజాన్ని నిశితంగా గమనిస్తూ అభ్యుదయ కవిత్వానికి తొలిబీజాలు నాటిన ప్రజాకవి అని చెప్తారు. అభ్యుదయ యుగ ప్రారంభానికి ఇదంతా పూర్వరంగంగా ఉపయోగపడిందని అభిప్రాయపడతారు కుందుర్తి.

తాను చదువుతున్న చదివిన తెలుసుకున్న ప్రతి రచయితనూ నూతన దృష్టికోణంతో, అభ్యుదయ దృక్పథంతో పరిశీలించారనే విషయం అర్థమవుతుంది.

అభ్యుదయ మార్గంలో పయనించి విప్లవం దాకా ఒక ప్రభంజనంలా వచ్చిన శ్రీశ్రీ గురించి శ్రీశ్రీ కవిత్వంతో ఎట్లా అభ్యుదయ మార్గానికి బాట వేశాడో, అప్పటిదాకా ఉన్న కవిత్వాలను, కవులను శ్రీశ్రీ ఎట్లా ప్రభావితం చేశాడో, ఒక ఆరాధనతో, ఇష్టంతో, అభ్యుదయ మార్గం పట్ల ఎనలేని విశ్వాసంతో తన అభిప్రాయాలను ఇట్లా ప్రకటిస్తాడు. కాల్పనికోద్యమ మార్గంలో పయనిస్తున్న కవుల్నీ, ప్రజల్నీ ఎలుగెత్తి కేకేసి 'ఆగండ్రా' అన్నాడు. అతడు ముందే జాగ్రత్తపడి తెచ్చుకున్నాడు కాబోలు పంట్లాం జేబులోనుండి తీసి ఎర్రజెండా చూపించాడు. అంతటితో కాల్పనికోద్యమం అనే రైలు ఆగిపోయింది. అభ్యుదయ మహాప్రస్థానం ఆరంభమైంది అంటూ శ్రీశ్రీ పట్ల,అభ్యుదయం పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకుంటారు.

అభ్యుదయ మార్గం పట్ల తనకున్న ఇష్టాన్ని, శ్రీశ్రీ పట్ల తనకున్న అభిమానాన్ని కలిపి, శ్రీశ్రీ కవితాతత్త్వమే

అభ్యుదయం అని ఎంతో విశ్వాసంగా ప్రకటిస్తారు. శ్రీశ్రీ కాదు, పెనుగాలి కాదు, జంఝా మారుతం, ఇంతకంటే గట్టిమాట ఏదైనా ఉంటే అదైనా సరే అంటారు. శ్రీశ్రీ పట్ల కుందుర్తికి ఉన్న అభిమానానికి ఇదొక మచ్చుతునక మాత్రమే.

అభ్యుదయ కవితా మార్గం పట్ల అచంచల విశ్వాసం ఉంది. కనుకనే కాల్పనికతావాద ఉద్యమం తరువాత వచ్చిన అభ్యుదయ పథానికి శ్రీశ్రీ ఎట్లా మార్గదర్శనం చేశాడో, కుందుర్తి మాటల్లోనే విందాం.

శ్రీశ్రీ తాను వస్తూవస్తూ వందలమంది ఫ్యాక్టరీ కార్మికులను, కొంతమంది రైతులను వెంట తెచ్చుకున్నాడట. పైగా వాళ్ళందరినీ పతితులార, భ్రష్టులార, బాధాసర్ప దష్టులార ఏడవకండేడవకండి - నేనున్నాను అంటూ భరోసానిస్తూ అభ్యుదయ కవితా సింహాసనాన్ని అధిరోహించాడు శ్రీశ్రీ అంటారు.

సాహిత్యంలో అనేకమైన మార్పులు చోటు చేసుకున్నప్పటికీ నిజమైన మార్పు, సాహిత్య విలువలను తలక్రిందులు చేసిన మార్పు అభ్యుదయ సాహిత్య యుగంలోనే కలిగిందనే విషయాన్ని నిర్వివాదంగా నమ్మారు కుందుర్తి.

అభ్యుదయ కవితాతత్త్వం దాని అంతర్గత శక్తి వల్లనే అది నిలుస్తుంది. చరిత్రే దాని జయాపజయాలను నిర్ణయిస్తుంది అనే నమ్మకం కుందుర్తిది. అంతేకాదు ఆ సమకాలీన సమయంలో వచ్చిన వచన కవిత, దిగంబర కవిత, విప్లవ కవిత - వీటన్నిటికీ అభ్యుదయ కవిత్వమే పునాది అని భావిస్తారు.

వచన కవిత తెలుగు కవిత్వంలో ప్రక్రియాపరంగా వచ్చిన విప్లవంగా భావిస్తాము. వచనకవిత, అభ్యుదయ భావన కవలపిల్లలని కుందుర్తి భావన. అభ్యుదయ భావనతోనే వచన కవిత్వం వ్యాప్తి చెందిందనే ఆలోచన వారి మాటల్లో కనిపిస్తుంది.

"అభ్యుదయ కవిత్వానికి సామాజిక స్పృహ ప్రాణం వంటిది. ఆ సాహిత్యం మన సాహిత్యంలో వచ్చిన అన్ని విప్లవాలలోనూ సంపూర్ణమైనదీ హేతుబద్ధమైనది[5] .ఈ మాటలతో కుందుర్తి ఎంతగా సమాజాన్ని గురించి, సామాజిక స్పృహతో ఉన్నారో, ఎంతగా ప్రగతిశీల భావాలతో ఉన్నారో, ఎంతగా అభ్యుదయాన్ని ఆకాంక్షించారో స్పష్టంగా తెలుస్తుంది.

అయితే ఇంతటి అభ్యుదయ కాంక్ష కలిగిన కుందుర్తి మొదట విశ్వనాథ వారి అభిమాని. అయితే ఒకానొక సందర్భంలో విశ్వనాథ గారి ఉపన్యాసం వినడానికి వెళ్ళిన కుందుర్తికి, ఆ సభలోనే ఉన్న శ్రీశ్రీ మహాప్రస్థానం కావ్యం వినడం అనుకోకుండా జరిగింది. మహాప్రస్థానం శైలి, అందులోని నవ్యత ఎంతో నచ్చాయట. అప్పట్నుంచీ శ్రీశ్రీ అభిమానిగా మారారు కుందుర్తి. అయితే శ్రీశ్రీ కవితాశైలిని, శ్రీశ్రీని వ్యక్తిగతంగా అభిమానించడమే కాకుండా అతని కవిత్వం సమసమాజానికి, ముఖ్యంగా కార్మిక కర్షకులకు మేలుచేస్తుందనే నమ్మకం కలిగింది కుందుర్తికి. సమాజంలో మార్పుకు శ్రీశ్రీ చూపిన అభ్యుదయ మార్గమే అవసరమని విశ్వసించారు. అప్పట్నుంచే తానూ అభ్యుదయ మార్గంలోనే కవిత్వం రాయాలని నిర్ణయించుకున్నారు.

నిజానికి కుందుర్తికి బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం చిన్నప్పట్నుంచీ స్నేహితులు. గుంటూరులోని బ్రహ్మసమాజం దగ్గర రైలుపట్టాల మీద కూచుని విప్లవం, మార్క్సువాదం, అభ్యుదయం, సాహిత్యం అన్న అంశాల గురించి చర్చించుకునేవారట.

బ్రహ్మసమాజానికి వచ్చే పెద్దల ముందు తమ ప్రతిభ, పాండిత్యాలను నిరూపించుకోవాలనే కోరిక ముగ్గురికీ ఉండేది. వారందరిలో కుందుర్తి గారు బిడియస్తుడు. ఏల్చూరి చెప్పే విషయంలో అయోమయం ఉన్నా ధైర్యంగా మాట్లాడేవాడు. రామదాసు కొంత చొరవతో పెద్దవాళ్లను పరిచయం చేసుకునేవాడు.

ముగ్గురూ మూడు రకాల మనస్తత్వం కలిగిన వారైనా అందరికీ కలిసిన అభిప్రాయ ఐక్యత "నవ్యత" అనే అంశం. నవ్యతను సాధించడమే వీరి ప్రధానలక్ష్యం.

ముగ్గురూ కలిసి బ్రహ్మసమాజ నిర్వాహకులను ఒక సభ ఏర్పాటు చేయమన్నారు. అప్పటికే ఉన్న నవ్యకవిత్వం కాకుండా 'అతి నవ్యకవిత్వం' అని వారి కవిత్వాన్ని ప్రకటించుకున్నారు. అయితే ఆ 'అతి నవ్యకవిత్వమే' ఆ సభలోనే అభ్యుదయ కవిత్వానికి అంకురార్పణ జరగనుందని, సభానిర్వాహకులైన తెలికచర్లకూ తెలియదు. సభలో కవిత్వం చదివిన కుందుర్తి మిత్ర బృందానికి తెలియదు. కానీ ఆ సభే సాహిత్యంలో ఒక చారిత్రాత్మక మార్పుకు నాందిగా నిలిచిందనే విషయం మాత్రం నిజం.

ఆనాడు ఆ సభలో జరిగిన చర్చలో ఛందస్సు లేకపోతేనే నిజమైన కవిత్వం బైటికి వస్తుందని కుందుర్తి దబాయించి చెప్పిన జవాబే, భవిష్యత్తులో ఒక కవితా సిద్ధాంతంగా రూపొందింది. ఆ సిద్ధాంత రూపకల్పనకు తానే బాధ్యత వహించవలసి వస్తుందని కుందుర్తి ఆనాడు ఊహించలేదు.

శ్రీశ్రీ ప్రారంభించిన సాహిత్య విప్లవానికి 'నవ్యకళా పరిషత్తు' సభలో మలిదశ ప్రారంభమైంది. సాహిత్య రంగంలో అభ్యుదయ కవితా విప్లవం సర్వవ్యాప్తం కావడానికి అవసరమైన తొలిబీజాలు ఈ సభలో పడ్డాయి అని చెప్తారు కుందుర్తి. గుంటూరులో సరస్వతీ టాకీసు హాల్లో ఏర్పాటుచేసిన నవ్యకళాపరిషత్తు సభకు విశ్వనాథ గారిని, చలాన్ని పిలిచారు. విశ్వనాథ తన మొదటి గురువు కనుక అతని ముందు తన కవిత్వాన్ని ఘనంగా వినిపించాలని కుందుర్తి తాపత్రయం. ఆ సభకు కార్మికులు, కర్షకులు చాలా మంది వచ్చారట. ఆ సభలో 'జయిస్తుంది' అనే కవిత చదువుతుంటే ప్రేక్షకులనుంచి చప్పట్ల రూపంలో గొప్ప స్పందన వచ్చిందని, అట్లా ఆ సభలో చదివిన కవిత్వం ముందుతరాలకు అభ్యుదయ కవితా మార్గాన్ని అందించిందని స్పష్టమవుతుంది. 'నవ్యకళా పరిషత్తు' పేరుతో జరిగిన మొదటి, చివరి సభ అదే. అందుకే కుందుర్తి నవ్యకళాపరిషత్తు జీవితకాలపు అధ్యక్షునిగా తనను తాను ప్రకటించుకున్నారు.

కుందుర్తి, ఏల్చూరి, బెల్లంకొండ అనే ముగ్గురు యువ మిత్రులు కలిసి, ప్రాంతీయ ఉద్యమాలను, సంఘటనలను వస్తువుగా చేసుకొని అభ్యుదయ కవితా మార్గంలో సంచలనం సృష్టించారు.

కుందుర్తి వ్యక్తిగత జీవితాన్ని, సాహిత్య జీవితాన్ని విడదీసి చూడలేము. ఆయన నమ్మిన అభ్యుదయ వాదాన్నే తాను విడనాడలేదు. అంతే సామాన్యమైన జీవితాన్ని గడిపారు. సామాన్య ప్రజల జీవితాల్లో మార్పులకై రచన చేశారు. అట్లాంటి రచనా పద్ధతినే అభిమానించారు. అందుకే శిష్ట్లా అనే కవి తనను చేసిన ఇంటర్వ్యూలో ఇలా చెప్పారు.

వస్తువుకా, శిల్పానికా, రీతికా దేనికి మీరు ప్రాధాన్యమిస్తారు అని అడిగిన ప్రశ్నకు నిస్సందేహంగా వస్తువుకే అని చెప్పారు. అంతేకాదు అభ్యుదయ కవిత్వం కావ్యవస్తువుతోనే ప్రారంభమైంది అని చెప్పారు.

అయితే తాను శ్రీశ్రీ, శిష్ట్లాల ఉద్యమస్ఫూర్తితో ప్రభావితమయ్యాను. కానీ, ఏ రచనా ప్రభావానికీ, ఏ రచయితకూ తాను లొంగలేదని, తనకంటూ ఒక ప్రత్యేకమైన శైలి ఉందని స్పష్టంగా చెప్పారు.

అదే ఇంటర్వ్యూలో తనకు అత్యంత ఆప్తుడైన శీలా వీర్రాజు అభ్యుదయ కవిగా మంచి రచనలు చేస్తున్నాడని చెరబండరాజు రచనాశైలి కూడా బాగుంటుందని తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

ఏ రచననైనా శాస్త్రీయ దృక్పథంతో, మార్క్సిస్టు దృక్పథంతో పరిశీలించాలి అనేది వారి అభిప్రాయం. 'సంపూర్ణ వచన కవిత్వంలో మొట్టమొదటి కావ్యం నా 'తెలంగాణ'. అందులో అనేకవిధాలుగా ఫ్యూడలిజం విశ్వరూపాన్ని క్లాస్ ఎక్స్‌ప్లాయిటేషన్‌ను కళ్ళకు కట్టినట్టు చూపించే ప్రయత్నం చేశాను. ఎందుకంటే ఎక్కడో ఒక ఘట్టంలో పాఠకుడి హృదయాన్ని మార్క్సిజం వైపు మళ్ళించగలుగుతాననే ఆశతో ... అని అంటారు. తన వ్యాసాల్లో ఒక చోట.. ఈ వాక్యంతో కుందుర్తికి ఉన్న

అభ్యుదయ దృక్పథం, అభ్యుదయ భావన స్పష్టంగా తెలుస్తుంది. సంఘంలో అభ్యుదయం సాధించేందుకు మాత్రమే కవిత్వం రాయాలి. తాను నమ్మిన అభ్యుదయ సిద్ధాంతాన్ని తనవరకే పరిమితం చేసుకోకుండా, కవిత్వం రాసేవాళ్ళు అభ్యుదయాన్ని సాధించడానికి మాత్రమే వారు రచన చేయాలి అనే సూచనను కూడా ఇచ్చారంటే కవిత్వరచన ఎవరి కోసం అనే స్పష్టత, అభ్యుదయాన్ని, మార్పును కోరుకున్న రచయితగా, కవిగా వారు ఎంత స్పష్టమైన అభిప్రాయాన్ని కలిగి ఉన్నారో కూడా అర్థమవు తుంది. నా కవితా లక్ష్యమే సామాజిక ప్రయోజనం అని కూడా చెప్తారు. తన టార్గెట్ కూడా సామాన్యుడే అనే విషయాన్ని స్పష్టం చేస్తారు.

ప్రజాదృష్టితో రాసే అభ్యుదయ కవిత్వమే నిజమైన కవిత్వమనే నమ్మకంతోనే, తన రచనలకు మార్క్సిస్టు భావననే ప్రాణమని చెప్తారు.

గుర్రం జాషువా రాసిన గబ్బిలం నికార్సయిన అభ్యుదయ కవిత్వంగా అభివర్ణిస్తారు. అభ్యుదయ కవిత్వం పుట్టకముందే పుట్టిన అభ్యుదయ కవి జాషువా అని కుందుర్తి అభిప్రాయం.

అభ్యుదయ, విప్లవ కవిత్వాల మధ్య పెద్దగా భేదాన్ని గుర్తించలేదు కుందుర్తి. క్షీణ ప్రబంధ యుగం మీద, దాని లక్షణాలతోనే కొత్తరూపంలో అవతరించిన, భావకవిత యుగం మీద జరిగిన తిరుగుబాటే అభ్యుదయ కవిత్వం అని భావిస్తారు. అభ్యుదయ కవిత్వం సమాజంలో ఒక పెనుమార్పును కలిగిస్తుందనే బలమైన విశ్వాసం వారి మాటల్లో కనిపిస్తుంది. అనేకమైన మార్పులు సాహిత్యంలో వచ్చినప్పటికీ, నిజమైన మార్పు, విప్లవాత్మక మైన మార్పు, పునాదులను కదిలించిన మార్పు, సాహిత్యపు విలువలను తలక్రిందులు చేసిన మార్పు అభ్యుదయ సాహిత్యయుగంలోనే కలిగిందనే విషయం నిర్వివాదాంశం ...... అని అనడంలో వారికున్న విశ్వాసం ప్రకటితమవుతుంది.

శ్రీశ్రీ రాసింది మాత్రా ఛందస్సా, వచన గేయమా అనే విషయం పక్కన బెడితే, ఆధునిక కవిత్వానికి సంపూర్ణ మైన ప్రజాదృక్పథాన్ని కల్పించినవాడు శ్రీశ్రీ అనడంలోనే కుందుర్తి అభ్యుదయ దృక్పథం స్పష్టమవుతుంది. అధునాతన కవితాకాశంలో శ్రీశ్రీ ఉదయించిన కవి మిత్రుడు. అభ్యుదయ కవిత్వంలో అతని స్థానం అట్టిది అని తన 'దండియాత్ర' కావ్యంలో నిర్ద్వంద్వంగా ప్రకటిస్తాడు. శ్రీశ్రీ గురించి ఇంకొక మాట చెప్తారు. ఆయన 'మహానియంత' అని మొత్తం ప్రపంచాన్ని తానే ఏలాలనుకొని, అంతటా తన వంటి గుండాలను ఏర్పాటు చేసుకున్నారట. కానీ పైకి మాత్రం మీ రాజ్యం మీరేలుకోండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చాడట. శ్రీశ్రీ మీద తనకున్న అభిమానంతో వ్యంగ్య ఛలోక్తులు విసిరిన సందర్భాలు కూడా కొన్ని ఉన్నాయి.

'తెలంగాణ' కావ్యంలోని కొన్ని అభ్యుదయ భావనలు ఇప్పుడు తెలుసుకుందాం. ఆ కావ్యానికి ముందుమాట రాస్తూ గోపీచంద్ గారు రాసిన మాటలు కుందుర్తి అభ్యు దయ దృక్పథాన్ని పట్టిస్తాయి. ఇది తెలంగాణ కన్నీటి గాథ, గుండెలను కదిల్చెడి ఎముకలను విదిల్చెడి, నెత్తురుల ప్రిదిల్చెడి తెలంగాణ కన్నీటి గాథ అని వర్ణిస్తారు. పైగా అదే కావ్యంలో తన విజ్ఞప్తిలో పనికిమాలినది, చారిత్రక పరిణామంలో మరీ పాతదైపోయిన ఫ్యూడల్ వ్యవస్థపై తెలంగాణ ఉద్యమం ఒక పెద్ద తిరుగుబాటు. దానిని ప్రతిభావంతంగా చిత్రించగలిగితే నేను కృత కృత్యుణ్ణి అని అన్నాడంటేనే, ఒక ఉద్యమాన్ని, ఒక చారిత్రక మార్పును, ఒక ప్రబల విజయాన్ని ఆకాంక్షించిన అభ్యుదయ వాదిగా కుందుర్తి మనకు కనిపిస్తారు.

ఈ దేశం ఎట్లా ఉందో దేశపటాన్ని ఈవిధంగా వర్ణిస్తారు. దరిద్రుడు వేసుకున్న అతుకుల బొంతలాగా మంచి చిల్లుల నుంచి కారిపోతుందట. అధర్మపు వానలాగా ఉన్న దేశపటాన్ని మార్చాలనే తపన కనిపిస్తుంది.

కాలాన్ని కొలిచేందుకు క్యాలండర్లు పంచాంగాలూ కాదు, ఆ కాలపు ప్రజల కష్టాలు, జీవిత గాథలు కావాలంటారు.. ఈ మాటలే కుందుర్తికి సామాన్య ప్రజలపట్ల ఉన్న ఆర్ధ్రతను పట్టిస్తాయి.

"ప్రగతిశిశువు జననంతో అధర్మానికిక కరువు" అంటూ ప్రగతిని కాంక్షిస్తారు. అధర్మం జయిస్తుందనే భావనను వెలిబుచ్చుతారు.

'నగరంలో వాన' కవితా సంపుటిలోని 27కవితలలోని కొన్ని కవితలలో అభ్యుదయ ధోరణులను రేఖామాత్రంగా పరిశీలించే ప్రయత్నం చేస్తాను.

నగరంలో కురిసే వానకు తెలుసు
గొడుగు జీతపు రూకల్లో మిగిల్చి
కొనగలగడం వట్టిమాటని ...... అంటూ చిరుద్యోగి జీవితాలను అక్షరీకరిస్తారు. ఉన్నవాడు ఉన్ని సూటు లేనివాడికి లేనేలేదు అంటూ సామాన్య మానవుని జీవితాన్ని చిత్రిస్తాడు. ఉన్నవాళ్ళకు లేనివాళ్ళకు మధ్య అంతరాలు ఎందుకనే ప్రశ్న అంతర్లీనంగా వినిపిస్తాడు.

"నమస్సులు" కవితలో పాతమేడలు పడిపోయి కొత్తగోడలు లేచాయి. అప్పటికే మొగ్గలు పట్టిన అభ్యుదయ మహాభావాలు ఆనందంలో పూచాయి అనడంలో కొత్తగోడలు లేవడం అభ్యుదయానికి నాంది. మొగ్గలు పువ్వులయ్యాయి అనడం అభ్యుదయ భావాల వ్యాప్తికి సంకేతంలాగా భావించొచ్చు.

ప్రజల భాషలో ముల్లోకాలు వినేంత బిగ్గరగా భావాలను ప్రతిపాదిస్తున్నానంటారు మరో కవితలో ...

ఇంకొక కవితలో అభ్యుదయ కవి ఉనికిని ప్రశ్నిస్తాడు.

నీ గుణం ఛందస్సులో లేక
వ్యాకరణం నీ రూపమే కాక
అలంకారాలు అసలే పట్టించుకోక
ఎక్కడయ్యా మరి నీ ఉనికి? అని ప్రశ్నిస్తాడు. వెంటనే ఆ కవిని తానే వెతికి పట్టుకున్నానంటాడు. కొత్తంటే గొంతు పిసుక్కునేవాళ్ళు, కొరివి దయ్యాలు, వెనక్కి నడిచే వారు అంటూ ప్రగతికి విరుద్ధమైన వారిని విమర్శిస్తాడు. పత్తాలేని నిన్ను శ్రమపడి సత్తాలేని నేను సాధించబూనుకున్నాను అంటూ ఆశాభావాన్ని ప్రకటిస్తాడు.

రెండు చిన్న పదాలతో 'ఏదీఏదీ ఆ పువ్వు పేదల పాలిటి చిరునవ్వు' అంటూ అదే అభ్యుదయంగా వర్ణిస్తాడు.

ప్రజాశక్తి పట్ల తనకున్న అచంచల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ....

ప్రత్యక్షంగా ప్రజలశక్తి
ప్రకృతిని గెలుస్తున్న చోటుకు నేనే వెళ్తున్నాను అంటూ ప్రకటిస్తాడు.

నిజమైన జనధర్మం పలికే నోరు
లోకంలో కవిది ఒకటే
నిజమైన జనధర్మం పలికే తీరు
లోకంలో కవిత ఒక్కటే ... అంటూ కవుల బలాన్ని కవిత్వ బలాన్ని కవిత్వం, సాహిత్యం ప్రజల ధర్మాన్ని పలికే తీరును ధృడంగా పలుకుతాడు.

ఇట్లా కుందుర్తిని అభ్యుదయ కవితావేత్తగా నిరూపించడానికి ఎన్నో చెప్పవచ్చు. అభ్యుదయ కవిగా కుందుర్తిని సాహితీలోకానికి పరిచయం చేసింది 'నయాగరా' కావ్యం. అభ్యుదయతత్త్వం నిండి వున్న కావ్యంగా చెప్పుకోవచ్చు.

చివరగా అభ్యుదయ కవిత్వంపట్ల కుందుర్తి అభిప్రాయాలతో ఈ పత్రాన్ని ముగిస్తాను.

అభ్యుదయ కవితావిప్లవం తెలుగు సాహిత్యంలో నన్నయ కాలంనుంచి వచ్చిన అన్ని విప్లవాల్లోకి మౌలికమైనదీ, సమగ్రమైనదీ. తరతరాల నాటి కవిత్వపు విలువలనూ, విశ్వాసాలను అది కూకటి వ్రేళ్ళతో కూల్చివేసింది. పునాదులను కదిలించింది. సుమారు 1910 సంవత్సర ప్రాంతంలో ప్రారంభమై పాతిక సంవత్సరాలు సాగిన భావ కవిత్వోద్యమాన్ని చావుదెబ్బ కొట్టింది. ఈ ప్రభావంతో ఉన్న కవులందరి ఆశయమూ ఒకటే.

కవిత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకుపోవాలి. పండిత వర్గాల చెరనుంచి విడిపించాలి. ఎవరికి ఇష్టం ఉన్నా లేకున్నా అభ్యుదయ సాహిత్యోద్యమం మార్క్సిజం ప్రచారం చేసిన ఊహలకే ప్రభావితమైన ఉద్యమమని చెప్పకతప్పదు.

వచన కవిత్వం ఇంకా ప్రజలకు చేరువవ్వాలి. అట్టడుగు వర్గాల కవిత్వమైన జానపద సాహిత్యం వైపే నడవాలి. అలా జరిగినప్పుడే అభ్యుదయ కవిత్వోద్యమ లక్ష్యం నెరవేరుతుంది అనే స్పష్టమైన అవగాహన కుందుర్తికి ఉంది కనుకనే ఆయనను అభ్యుదయ కవితావేత్తగా గుర్తిస్తాము.

1. కుందుర్తి వ్యాసాలు పేజి.నెం. 11 (స్వతంత్ర)
2. కుందుర్తి వ్యాసాలు పేజి.నెం. 29 (ఆంధ్రదర్శిని)
3. తెలుగు కవితకు వెలుగు తోరణాలు (ఆం.ప్ర) 1967, పేజి.నెం.(కుం.వ్యా)
4. మా నిషాద కావ్యం
5. సాహిత్యంలో సామాజిక స్పృహ, పేజి.నెం. 211 (కుం.వ్యా)
6. తీరా నేను కాస్తా ఎగిరిపోయాక, పేజి.నెం. 18
7. కుం.వ్యా - పేజి.నెం.29
8. కుం.వ్యా - పేజి.నెం.292
9. కుం.వ్యా - పేజి.నెం.293
10. కుం.వ్యా - పేజి.నెం.294
11. కుం.వ్యా - పేజి.నెం.90
12. కుం.వ్యా - పేజి.నెం.189

★★★

# శివతాండవ కావ్యం - వర్ణనామృతం - పుట్టపర్తి

– డి. ఉదయ కుమారి, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రచురణల కేంద్రం, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

ప్రముఖ విమర్శకుడు, అనువాదకులు, పాటవం కలవాడు, అద్భుతమైన సాహితీ విమర్శకుడు. పాండిత్యం అసామాన్యం - పాండిత్య ప్రతిభ, గ్రంథ విశ్లేషణలు ప్రత్యేకించి వీరి రచనలో స్పష్టంగా కన్పిస్తాయి. విజయనగర సామాజిక చరిత్ర వీరి రచనల్లో ఒక మైలురాయి. వీరి సాహితీ ప్రతిభకు దర్పణం. అనువాద రచనలో అందెవేసిన చెయ్యి.

యుగానికొకరు పుడతారు. వారిలో పుట్టపర్తి ఒకరు. వాగ్గేయ కృతికర్తగా కూడ వీరిని మనం చూడవచ్చు. శతాధిక గ్రంథకర్త. సాహిత్య వీధుల్లో విహారం చేస్తూ సామాజిక, సాంస్కృతిక మార్పులను గుర్తిస్తూ, తద్వారా వచ్చే ప్రయోజనాలను విశ్లేషిస్తూ వస్తున్న సాహితీ శిల్పి పుట్టపర్తి వారు. బహుభాషా దురంధరుడు. మహాకవిగా కూడా వీరిని పేర్కొనవచ్చు. పరిశీలనా పటిమ వీరి సొంతం. వీరు సాహితీ స్రవంతి అని చెప్పుకోవచ్చు. ప్రత్యేకించి వీరి శివతాండవ కావ్యాన్ని పేర్కొనవచ్చు.

ఈ శివతాండవ కావ్యం శివతాండవాన్ని, శివకేశవ అబేధాన్ని ఆవిష్కరింపజేసింది. ఇందులో మనకు మూడు భావ స్రవంతులు దర్శనమిస్తాయి. భావస్రవంతులు అనుసంధానమై ఈ కావ్యంలో సంగమించాయి. శివతాండవ వర్ణన, శివకేశవ అద్వైత ఆవిష్కరణ, తాత్త్వికాద్వైత వర్ణన ముప్పిరిగొని ఈ కావ్యంలో సాక్షాత్కరిస్తాయి. మొత్తానికి చూస్తే, నిర్మాణ దృష్టిలో ఐదు భాగాలు కన్పిస్తాయి.

ఈ కావ్యంలో శివుని తాండవము, పార్వతీదేవి లాస్యము అద్భుతమైన రీతిలో వర్ణించబడ్డాయి. శివుని తాండవానికి సంధ్య సిద్ధం కావటంతో ప్రారంభమౌతుంది. ఈ తాండవాన్ని చూడటానికి జలదాంగనల రూపంలో దేవతలు అందరూ వచ్చారట. పక్షులు వేదాలను గానం చేస్తున్నాయట. చెట్లు పూలను రాల్చుతున్నాయట. శివునికి సేదదీర్చటం కొరకు చల్లని గాలులు సిద్ధమౌతున్నాయట. తుమ్మెదలు శృతి పాడుతున్నాయట. శృతిని తాళగతులు అనుసరిస్తున్నాయట. ప్రకృతి సైతం ఆనంద భాష్పాలను రాలుస్తుందట. చిగురుటాకులు శివతాండవంపై గుసగుస లాడుతున్నాయట. సంధ్యాదేవి శివతాండవం కొరకు ఎదురుచూస్తుందట. సూర్యుడు శివతాండవం గూర్చి చెప్పడం కొరకు పరుగెడుతూ ఉన్నాడట.

శివతాండవంలోని రెండవ భాగం నాందిగా ప్రస్తుతింప బడుతున్నది. శివతాండవ ఔద్ధత్యాన్ని చెప్పే శ్లోకమిది.

“అర్ధేం దూత్ఫల్లకేతం స్మిత రుచి పటలీదంశితం గౌర వర్ణం లూర్తీ యీకం వహంతం నయన మహికుల ప్రత్నభూషా వితానం వృత్తారంభాట్టమాస ప్రవి చరితకకు వ్చక్రమానందకందంతం వందే నీలకంఠం త్రిదశపతి శిరశ్చుంబిపాదాబ్దిపీఠం

ఔద్ధత్యభరితమైన ఈ శ్లోకంలో అద్భుతమైన సౌందర్యం ఉంది. శివుని చిరునవ్వు మూసి ఉన్న మూడవ కంటిపై పడటం ఇందులోని అందం.

ధిక్కారముల దిక్కటిల్ల దశ
దిక్కుల మారుత దీర్ఘకృతములు
ఝణుఝణుఝణుత స్వనములకును
ప్రతిననదము లీనగ ననధి భంగములు
శూలంబున నాభీలత లేనగ
గీలా చయములు లేబిహాసములు
ధగధగితములై నిగుతగ నగవులు
గగన తలస్థల బెగడ దేవతలు
నీ వృత్తములో నిఖిల వాఙ్మయము తానముగా మరి
గానముగా గను
తాండవించగా తరుణం బైనది

ఖండేందుధరా కదులుము నెమ్మది

మూడవ భాగం కవి ప్రార్థనతో ప్రారంభమౌతుంది.

తలపైని చదిలేటి అలలు తాండవమాడ
నలల త్రోపుడుల గ్రొన్నలి పూవు కదలాడ
మొనసి ఫాలముపైన ముంగురులు చెరలాడ
గనుబొమ్మలో మధుర గమనంబులు నడయాడ
గడిగి మూడవ కంట గటిక నిప్పులు రాల
గడు బేర్చి పెదవిపై గటిక నవ్వులు వ్రేల
ధిమధిమ ధ్వని సరిద్గిరి గర్భములు తూగ
సమితసంబంధ హాహాకారములు రేగ
ఆడెనమ్మా శివుడు పాడెనమ్మా భవుడు.

వైవిధ్యం, వర్ణనా సామర్థ్యం రెండూ శివతాండవ కావ్యంగా చెప్పుకోవచ్చు. తరగలను చిరుగాలి పొరలు లేపినట్లు, చిగురుటాకుల గాలి వగలు పోయినట్లు, నగవులలోలె వలపు బిగువు జారినట్లు ఈ విధంగా అద్భుతంగా శివుడు నాట్యమాడాడు. నాట్యం, సంగీతం మేళవించే సహజంగా ఉన్న కావ్యమిది. తన తాండవం ద్వారా అద్భుతమైన నాట్యాన్ని చూపరులకాకర్షణగా నిలుస్తాడు శివుడు. తంబూర నాదం తన కంఠస్వరాన్ని మృదుమధురంగా విప్పార్చింది. తాండవ వర్ణన తరువాత శివకేశవా ద్వైతాన్ని, తాత్వికాద్వైతాన్ని అంతర సాధ్యంగా చూపారు పుట్టపర్తి. సుఖదు:ఖాలు, స్వర్గ నరకాలు, భూమ్యాకాశాలు, చెట్లు, విత్తనాలు ఇవన్నీ ఎలుగెత్తి చాటుతాయి. హరిహరాద్వైతం ఇందులో ప్రతి పాదించ బడింది. ప్రపంచం అంతా హరిహరాద్వైతమే అని ప్రతిపాదించబడింది.

శివతాండమెంత ఉధృతంగా సాగిందో శివలాస్యం ప్రారంభమౌతుంది. పార్వతీదేవి సౌందర్య ప్రవాహంతో లాస్యం చేస్తుంది. ఆవేశంతో శివుడు ఆమెతో కలిసి నాట్యం చేస్తాడు. దిక్కులు పిక్కటిల్లేట్లు చేసే నాట్యం శివతాండవం. అద్భుతమైన భావన అద్భుతమైన నాట్యం, లాస్యం వెరసి శివతాండవం.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# మునివాహనుడు నాటకం - సామాజిక స్పృహ

- డా॥. వి. శ్రీదేవి, కళాశాల అధ్యక్షులు, ప్రభుత్వ కళాశాల, చేబ్రోలు, గుంటూరు జిల్లా.

"కులం ద్రోచమంటు గోలపెట్టెడు జాతి
పెరగలేదు గుండెపెంచలేదు
హెచ్చు తగ్గులందు పెచ్చు మీరెడు జాతి
మనగలేదు, శాంతి కనగ లేదు" !

ప్రగతి శీల దృక్పథం కల రచయిత చెప్పిన మాటలు "మునివాహనుడు" నాటకంలో రచయిత మొదటి నుండి చివరి దాకా మానవాళి మనుగడకు అడ్డంకులైన వాటిని దూరం చేయాలని జనులుందరూ శాంతియుతమైన జీవితం గడపాలని ఆదేశించారు. కులం, మతం, గోత్రం లాంటి వాటిని రూపుమాటడానికి చేసిన ప్రయత్నం "మునివాహనుడు" నాటకంలో కనిపిస్తుంది. సమత, ఐక్యత, మానవతా దృక్పథంలాంటి భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి మునివాహనుడు నాటక కర్త ఆచార్య కొలకలూరి ఇనాక్ గారు.

రచనయతి పై విషయాలన్నింటిని సూటిగా పాఠకు లకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నాటక ప్రక్రియను ఆశ్రయించారు."రచయిత తాను చెప్పవలసిన విషయాన్ని అందించవలసిన సందేశాన్ని త్వతిత గతినిసామాజికుల హృదిలో నాటటానికి "నాటకం" అనువైన సాధనమైంది"

## సమాజం :

మానవుడు సంఘ జీవి మనిషికిసహ జీవనం, సమాజ సహకారంలేనిదే మనుగడ సాగదు భౌతిక అవసరాలే కాదు, మానసిక, మేథో వికాసానికి కూడా సమాజ సహకారం మనిషికి అవసరం మానవ కళ్యాణానికి మార్గం చూపేది సమాజం అయితే ఏ రచయిత అయినా సాహిత్య సృష్టి చేసేటప్పు ప్రత్యక్షంగానో పరోక్షంగానో తాను నివ సిస్తున్న సమాజంతో పాటు, న వ్యక్తిగతమైన జీవితం కూడా తనచరయనలో ప్రతిఫలిస్తుంది.

## కావ్యం - సమాజం :

సాహిత్యంలో అంతర్భాగంగా వున్న వాటిలో కావ్యం ఒకటి అనేక ప్రక్రియల్లో ఒకటైన కావ్యం ప్రధానంగా రెండు రకాలు 1) శ్రవ్యకావ్యం 2) దృశ్యకావ్యం, నాటక దృశ్య కావ్యం

## నాటకం - సమాజం :

తెలుగు నాటకం పుట్టడానికి కారణాలు ఎన్ని ఉన్నా, ఆలస్యంగా అవతరించినా తెలుగు సాహితీ ప్రపంచంలో విశిష్టమైన స్థానాన్ని చేజిక్కించుకుంది. వ్యక్తుల అవసరాలకోసం ప్రయోజనాలకోసం వచ్చిన సాహిత్యం పది కాలాల పాటు నిలుస్తుంది ఇలా వచ్చిన వే ఆధునిక ప్రక్రియలన్ని కూడా ఇందులో నాటకం ఒకటి.

## సమకాలిన సామాజిక ఆలోచన ప్రభావం :

ప్రకృతి ప్రయోగశాలలో నిత్యం పరిశోధించిన మనిషి క్రొత్త, క్రొత్త విషయాలను తెలుసుకొని ముందుకు సాగిపోవడం ఆలోచనలకు పదను పెట్టడం జరిగింది. పాత ఎంత అండగా ఉన్నా "కొత్త" కోసం అన్వేషించడం ఫలిం సాధించడం కనిపిస్తుంది. సమాజంలో మనిషి అవసరం వచ్చినపుడు అవసరం అను వచ్చినప్పుడు అవసరం అనుకున్నప్పుడు విషపూరితమైన ఆలోచనలకు తావివ్వడమేనది నేటి సమకాలిక సమాజంలో లేకుండా పోలేదు .

## కులం-మతం :

"సాంఘిక స్థాయిని నిర్ణయించడానికి మనిషి తనకు తాను బుర్ర అరల్లో, పొరల్లో హద్దులు ఏర్పరచుకున్న ప్రగతి నిరోధక భావాల్ల కులం ప్రముఖమైంది" ఆదిలో ఈ కులాలు లేవు.

ప్రకృతి శక్తులను భయపడిన మనిషి అర్థం కాని ప్రకృతి రహస్యాలకు భీతి చెంది తనకు తెలియని

అతీంద్రియ శక్తి ఏదో ఉందని భావించాడు. తాను నమ్మినదాన్ని విడవకుండా దాన్నే దైవంగ భావించాడు. మనిషి నమ్మకం నుంచి పుట్టిన ఈ భావనే మతమైంది దేవుడైంది భయం-నమ్మకం మధ్య పుట్టినదే మతం.

**అస్పృశ్యత :**

స్త్రీ, శూద్రుడు, కుక్క కాకి అసహ్యకరమైనవి. సన్మార్గుడు వాటి వంక ఎప్పుడు చూడకూడదు. అని శతపథ బ్రాహ్మణం ఘంటా పథంగాచెప్పింది అస్పృశ్యలకు సంబంధించి అనేక సిద్ధాంతాలు ఉన్నాయి. ఈ సిద్ధాంతాల వెంటనడుస్తూ కాల వ్యాపన చేసే కంటే అస్పృశ్యుని తమలో ఒకడని భావించి మానవ జాతి వాడని ఎంది తరతమ భేదాలకు తావివ్వకుండా - ప్రగతి మార్గంలోనడిచిపోతే సాంఘిక దురాచారమైన ఈ అంటరాని తనం కనుమరుగయ్యే అవకాశముంది అయితే అంటరాని తనాన్ని రూపమాపడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి.

''తరాలుగా యూగాలుగా, అణగారిన జాతిగా ముద్ర వేయబడిన అస్పృశ్యుల బ్రతుకుల్లో వెలుగుల నింపడానికి ఆచార్య కొలకలూరి ఇనాక్ పడిన తాపత్రయం ప్రస్ఫుటంగా ఈ నాటకంలో కనిపిస్తుంది ''ముని వాహనుడు'' నాటకంలో కులం-కారణంగా అంటాయరని వాడు పడిన కష్టాలు కనిపిస్తాయి మతం కారన్‌గా చూడరాని వాడుపడిన హృదయ వేదన అగుపిస్తుంది వర్గ విభేదంమూలంగా చెప్పరాని వానిచీకటి ప్రబుతకులు కనిపిస్తాయి''

**మునివాహనుడు నాటకం :**

సాంఘిక పరిస్థితులు - ఇందులో వస్తుస్త్ర "అంటరాని తనం'' దేవాలయ ప్రవేశం అంటరాని వాడు దేవాలయ ప్రవేశం చేయడం కథావస్తువు చారిత్రక సత్యాన్ని సాంఘిక పరం చేయడం సమకాలిన సమాజాన్ని చిత్రించడం వల్ల ఇందులో సాంఘిక పరిస్థితులు సృష్టంగా కనిపిస్తాయి.

ఒక దళితునికి ఎంత భక్తి ఉన్నా దేవాలయం ప్రవేశం ఎందుకు జరగలేదూ ? ఎందకు అడ్డు గోడలు బలంగా కట్టినాము అని ఆలోచిస్తే అనేక మానవ సంకుచిత స్వభావాలు కనిపిస్తాయి. ఈ 'మునివాహనుడు'' నాటకంలోని వస్తువు పాతదే అయినా మనిషి భావాలు ఇంకా ఉన్నాయి. కాబట్టి చారిత్రక నాటకమే అయినా నేటి సాంఘిక పరిస్థితినే కలిగి ఉంది.

ఈ నాటకంలో ప్రథమాంకం నుంచి చతుర్థాంకం వరకు 'కులం' విశ్వరూపం సృష్టంగా కనిపిస్తుంది పంచమాంకంలో కుల వ్యవస్థ పునాదులు కదిలి, నేల పడి 'కులం' మానవత్వంలో కలిసి పోవడం, మానవత్వాన్ని నింపుకోవడం కనిపిస్తుంది.

ఈ నాట్కలో కులానికి ప్రతినిధులు ఆలయ అర్చకుడులో కంసారంగముని, అతని శిష్యుడు దేవదత్తుడు కుల నిర్మాలనకు ప్రతినిదులు వేదవేద్యుడు శ్రీ రంగ నాథుడు ''ఇక ఈ నాటక కథా నాయకుడు తిరుప్పాణ్, దళితుడు కావడం వల్ల అతని చుట్టూ అతని కోసం కథ అల్లడం వల్ల సాగడం వల్ల కుల నిర్మూలన తన చేతిలో లేక పోవడం వల్ల భక్తి ధ్యాసలో తిరుప్పాణ్ సాగిపోయాడే కాని ఆలయ అర్చకుడులో కసారంగమని ముని దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి మెలిగాడే కాని తనకు తాను 'కులం' సంకెళ్ళు తెంచుకోవడానికి ప్రయత్నించ లేదు'' నాటకంలో ఒకటి రెండు సందర్భాల్లో ....'' పోవుట నాక సాధ్యం కాదు. నన్నెవరాపలేదు నారంగడు నన్ను రమ్మన్న నన్నాపు వారెవరూ ? కాని మీ అనుమతి అర్థించు చున్నాను''

మరోక సందర్భంలో వేదవేద్యుడు తిరుప్పాణం గొప్పతనం గురించి మెచ్చుకుంటూ కులం ఏదైనా గుణం ప్రధానం భక్తి ప్రధానం అన్ని అన్నప్పుడు అతని మాటల్ని దేవదత్తుడు ఖండిస్తాడు.గాలి మాట గాలిపాట గాలికి పోవలసిందే అంటాడు. అప్పుడే వేద వేద్యుడు.

''దివ్యకవితా తపశ్చర్య భవ్యగాన
దీప్తి, నిర్ణిద్ర భక్తి, తదేక దీక్ష
దేశ భవితవ్య మే రీతి తేజరిల్లు'' - ఇలా అంటాడు

అది విన్న దేవదత్తుడు హరి ! హరీ ! సరి, సరి అంటూ

"కలుషిత మై పోవుచుండే క్రమ భావ
జాలములు, దూషితమై పోసాగే ధర్మ
నియమములు, దేవుడే మైలయిన నింక
స్వర్గ సుఖములు నరకమ్ము సరస కురకు"

కులం శబ్దం,దళిత శబ్దం వినపడకుండా దేవదత్తుడు అరచేదులతో చెవులుక తాళం వేసుకుంటాడు

చదుర్థాంకంలో 'కులం' భగవంతునికి కూడా అంట కట్టడం కనిపిస్తుంది దేవుడు కూడా 'కులం' గోడల మధ్య బంటీగా ఉండవలసిందే అని అగ్రకులం దేవుల్ని ఆదే శిస్తుంది లోక సారంగముని శ్రీ రంగ నాధునికి చెప్పే మాటల్లో పై విషయం తెలుస్తుంది. ఈ నాటకంలో మతానికి గోడవలు గానీ, వ్యత్యాసం కాని లేవు ఉన్న దంతా కులమే. కులం గొడవే ఈ నాటకమంతా అల్లు కుంది.

## మానవీయత :

లోక సారంగముని తిరుప్పాణ్ ఆళ్యార్‌ను రాతితో కొట్టి గాయపరుస్తాడు. నుదిటినితన అరచేతులతో తుడుచు కుంటూ వెళ్లి పోతున్న తిరుప్పాణ్‌ను చూసి అక్కడే ఉన్న అదంతా చూసిన సవర్ణుడైన వేద వేద్యుడు దగ్గరకు చేరి 'నెత్తురు, మునిశ్వరుల రాతిదెబ్బ, ఉండు కట్టుకట్టనీ" అని తిరుప్పాణ్ నుదుటికి గుడ్డ కడతాడు. ఇక్కడ రక్తం కారకుండా గుడ్డ కట్టిన వాడు సవర్ణుడు. కట్టించుకున్న వాడు అవర్ణుడు. అంటారని వాడు, ఇలా కట్టినందుకు అస్పృశ్యున్ని ముట్టినందుకు వేదవేద్యుని సవర్ణ కులం నుంచి వెలేస్తాను ముని, దేవదత్తుడు అయినా వేద వేద్యుడు లెక్క చేయడు, ఈలెక్క చేయకపోవడమే మానవీయత.

ఈ నాటకంలో మొట్టమొదట మానవతా దృష్టిలో తిరుప్పాణ్‌ను చూసిన సవర్ణుడు వేదవేద్యుడు, వేద వేద్యునితో తొలుత విభేదించినా ఆ తరువాత తప్పు తెలుసుకొని మనిషి తత్వాన్ని గ్రహించి తానుకూడా మానవత్వా వరుసలో ఉన్న మనిషి ప్రక్కన దేవదత్తుడు చేరతాడు వేద వేద్యుని పలుకుల్లో ఉన్న వాస్తవికతను ఆలోచన లోచనాలతో గ్రహించిన ముని, ఎటూ తెల్చుకో లేని స్థితిలో ఉన్నప్పుడు కలో రంగుడు కనబడి సత్య స్వరూపాన్ని జీవుని వేదనను, భక్తుని ఆవేదనను మునికి చెప్పినప్పుడు జ్ఞానసిద్ధిని పొందిన ముని మానవతా మూర్తుల్లో తాను చేరిపోతాడు.

మానవీయత ఆదినుండి వున్న వాడు వేదవేద్యుడు అనాతి కాలంలోనే పొందిన వాడు దేవదత్తుడు ఆ తరువాత అలవర్చుకొన్నవాడు. లోకసారంగముని ఇక వీళ్ళందరి దేవుడు శ్రీరంగనాధుడు మానవత్వం మనిషి మనిషి ఎదలో ఉన్నప్పుడే వ్యక్తుల మధ్య ఉన్న తార తమ్యాలు నశిస్తాయని చెప్పినవాడు.

★★★

# శ్రీశ్రీ కథలు - నవరసాలు

- వేదాంతం బాలమురళీకృష్ణమాచార్యులు, గుంటూరు.

ఆధునిక కాలంలో తెలుగు కవిత్వాన్ని మరో మలుపు తిప్పిన మహాకవి శ్రీశ్రీ గారు. తొలుత అభ్యుదయ భావాలతో ఆ తర్వాతి కాలంలో విప్లవ భావాలతో తమదైన ముద్రతో రచనలు చేసిన శ్రీశ్రీ కథాల సాహిత్యాన్ని కూడా వెలువరింపజేశారు. అయితే శ్రీశ్రీ కథలు రాశారన్న విషయం కొందరికి తెలియక శ్రీశ్రీకథలు కూడా రాశాడా? అని వింతగా అడుగుతారు. కానీ శ్రీశ్రీ 35కథలను రాశారు. ఇంకా ఇతరదేశాల్లోని సాహిత్య కథలను అనువాదం చేశారు కూడా. శ్రీశ్రీ రాసిన తొలికథ 1926 సంవత్సరంలో వెలువడింది. దాని పేరు 'ఆనంద మందిరము'. ఈ కథ ఆనాటి 'లలిత' మాస పత్రికలో వెలువడింది. శ్రీశ్రీ రాసిన ముప్పై ఐదు కథల్లో తొమ్మిది కథలు ప్రత్యేకంగా నవరసాలకు సంబంధించినవి. ఒక్కోరసానికి సంబంధించి ఒక్కో కథ రాయగా అవన్నీ ఆనాటి 'జ్యోతి' మాస పత్రికలో 1976 ఆగష్టు నుండి 1977 మే వరకు అచ్చయ్యాయి. నవరస భరితమైన ఆయా కథల ఇతివృత్తాలను పాత్రల్ని గురించి తెలుసుకుందాం.

## అద్భుత రసం :

శ్రీశ్రీ 'లెనినిజం' పేరుతో అద్భుత రసంతో కూడిన కల్పిత కథను రచించారు. ఈ కథ మరణించిన లెనిన్ తిరిగి జన్మించాడన్న భావనతో 'జన్మ-పునర్జన్మ'ల ఇతి వృత్తంతో కొనసాగింది. లెనిన్ సమాధి దగ్గర అసంఖ్యాకమైన ప్రజలు పూలదండలతో రోజూ నివాళు లు అర్పిస్తారు. ఒకరోజు 'ఇవాన్' అనే వ్యక్తి లెనిన్ సమాధి దగ్గరకి వచ్చేసరికి ఎటూ మనుషుల అలకిడి లేకపోవడంతో ఆశ్చర్యపోయాడు. ఆ తర్వాత వార్త పత్రిక ద్వారా అసలు విషయాన్ని తెలుసుకోగలిగాడు. లెనిన్ కు ప్రాణప్రతిష్ఠ చేసే ఆధునిక వైద్య ప్రయోగాలు అంత రిక్షంలో జరుగుతున్నాయని తెలుసుకుని పూలదండను పూలదండను భక్తిగా అక్కడే వదిలేసి ఇంటికి వెళ్ళి పోయాడు ఇవాన్. మరల ప్రాణం పోసుకుని లెనిన్ తిరిగి వస్తున్నాడన్న వార్త తెలిసి ఆయనకు స్వాగతం పలకడానికి అమెరికా వంటి దేశాలు పోటీపడ్డాయి. చివరకు అంగోలాలో ఆయన అడుగుపెట్టడానికి, అంగోలాలో స్వాగతం అన్న తీర్మానం నెగ్గింది. అయితే అంతరిక్షంలో పునర్జన్మను పొందిన వ్యక్తి సజీవుడిగా ఉండడానికి అనుకూల వాతావరణం ఇంకా అభివృద్ధికాలేదన్న సత్యాన్ని ప్రముఖ వైజ్ఞానికవేత్తలంతా అంగీకరించడంతో అంగోలా ప్రజలతో పాటు యావత్ప్రపంచ ప్రజలంతా ఆశాభంగం చెందారు. మున్నందు వాతావరణ శాస్త్రం బాగా అభివృద్ధి చెందిన తర్వాత తమ ప్రయత్నాలు మళ్ళీ ప్రారంభించ వచ్చన్న అభిప్రాయానికి శాస్త్రజ్ఞులు రావడంతో లెనిన్ సమాధి తిరిగి పునరుద్ధరించబడింది.

ఎప్పుడూ ఎక్కడా జరగని విషయాన్ని నిజంగా జరిగిందని తెలిపితే అది అద్భుత రసానికి ప్రతీక అవుతుంది. ఈ కథలో కూడా లెనిన్ కి ప్రాణప్రతిష్ఠ చేశారని అతడు తిరిగి జన్మించాడని, శాస్త్రవేత్తల పరి శోధనతో అవి సాధ్యమైందనీ, వాతావరణం దానికి అనుకూలంగా లేదని తెల్పుతూ, అద్భుతరసాన్ని ప్రతిఫలింపజేశారు. మరణించిన వ్యక్తికి తిరిగి ప్రాణం పోయడం మానవులకి అసాధ్యమైన విషయంకదా. అంటే ఇది కల్పన మాత్రమే.

## రౌద్రరసం :

'నింపాదిగా కోపం చెయ్యి' అన్న పేరుతో రౌద్ర రసకథను రాసిన శ్రీశ్రీ దీనిలో పాత్రల ప్రస్తావన లేకుండా కేవలం ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్న చందముగా కొనసాగిన్తూ వైవిధ్యాన్ని ప్రదర్శించారు. ఒక వ్యక్తి ఇంకొకరితో మాట్లాడుతూ ఈ విధంగా అంటాడు. - 'నాకు సమాజంపై కోపంగా ఉంది'. ఎందుకంటే లైబ్రరీలో డిటెక్టివ్ నవల ఆసక్తిగా చదివేడప్పుడు, సహపాఠకులు

స్వాతంత్ర్య ప్రియత్వంతో గోడల పై 'సైలెన్స్' అని ఉన్నా వాటిని లెక్కచేయకపోవడం, బస్సులో 'నోస్మోకింగ్' అని ఉన్నా లెక్కచేయక చుట్టకాలుస్తున్న ఒకాయన మితిమీరిన ప్రవర్తన...... ఇలాంటి సందర్భాలెన్నో నాకు కోపాన్ని కలిగించాయి. నాలో అగ్ని పర్వతాలు బ్రద్దలయినట్లు ఆగ్రహం చెలరేగింది. ఆ సమయంలో నాచేతిలో రివాల్వర్ ఉంటే ఎంత జాభాను తగ్గించే వాడినో కానీ నాకా అదృష్టం లేకపోయింది. కాని అప్పుడే నాకు జ్ఞాపకమొచ్చింది నింపాదిగా కోపం చెయ్యి అన్న నీతి బోధ మనసులో ఒకటి నుండి ఇరవై అంకెలు లెక్కపెడితే కోపం పోతుంది అన్న సూత్రం గుర్తుకొచ్చింది. దాన్ని ఆచరణలో పెట్టగానే నాకు కొంత మనశ్శాంతి కలిగింది. క్రోధం లాంటి అంతరంగ శత్రువుతో పోరాడాల్సివస్తే నింపాదిగా కోపం చెయ్యి అనే సూత్రం పాటిస్తే విజయం కలుగుతుంది అని తోటి వ్యక్తితో చెబుతాడు.

కోపం వచ్చినప్పుడు ఇరవై అంకెలు లెక్కబెడితే కోపాన్ని నియంత్రించవచ్చున్న సత్యాన్ని ఈకథ ద్వారా తెలిపారు.

## హాస్యరసం :

'అరవంలో కోడిగుడ్డు' అనే పేరుతో హాస్యరసాన్ని రాశారు శ్రీశ్రీ. ఈ కథలో తాత, మనువడైన వాడపల్లి వెంకటసుబ్రహ్మణ్య శ్రీనివాసరావు అను రెండు పాత్రలుంటాయి. మనుమడు ఎప్పుడూ అరవం పరీక్షలో కోడి గుడ్డు వస్తుంది అంటే మనుమడు సున్నా అన్నమాట. ప్రతి నెలా రాసే పరీక్ష లన్నింటిలో మంచి మార్కులు తెచ్చుకుంటూ ఒక్క అరవంలో మాత్రమే కోడిగుడ్లు పెడుతూ ఉంటాడు. ఇవి నిజమైన కోడిగుడ్లయితే ఎంత బాగుండును నా ఆహార సమస్య కొంతవరకైనా తీరేదికదా అనుకుంటాడు తాత. చివరకి నాగరిలిపి హిందీ గానీ లేదా ఆంగ్లము కానీ ఇప్పట్లో అమలయ్యే అవకాశాల్లేనందున ఎలాగైనా అరవలిపినే మనుమడు జయించేలా చెయ్యాలనుకున్నాడు. చూచి ద్రావిడ భాషల్లో ఒకటైన తెలుగులిపితో కుస్తీ పట్టించడంతో ఏ మాయోపాయాలు అవసరం లేకుండానే తెలుగు లిపిపై మీస్టరీ సిద్ధించేట్లు చేశాడు. ఫలితంగా ఈ సారి టెస్టులో అరవంలో కోడిగుడ్డుకు బదులు వెరీ గుడ్డు అని ప్రశంస వచ్చింది.

సున్నాలు నిజంగా కోడిగుడ్లైతే ఆహారసమస్య తీరి పోతుందంటూ చమత్కారంతో కూడిన హాస్యాన్ని ప్రయోగించారు కవి.

## భయానకరసం :

శ్రీశ్రీ 'దైవభీతి' అనే పేరుతో భయానకరస కథను రాశారు. ఈ కథలో కందిగింజల శేషయసెట్టిగారి రామయ్యశెట్టి తాను చిన్ననాటి మిత్రులు. రామయ్యశెట్టికి భక్తి, భయం నానాటికీ ఎక్కువౌతున్నాయి. రామయ్యశెట్టికి ఒక కొడుకు ఉన్నాడు, ఆ కొడుక్కి ఒకనాడు ఉదృతంగా జర్వం రావడంతో అతడు భయపడ్డాడు. డబ్బు ఎంత ఖర్చు పెట్టినా జబ్బు నయం కాకపోవడంతో రామయ్య కి నిజంగానే భయం వేసింది. తన కొడిక్కి బాగుంటే తిరుపతికి వచ్చి తలనీలాలు సమర్పిస్తానని శెట్టి మొక్కుకున్నాడు. జర్వం తగ్గుముఖం పట్టింది. కానీ మరల జర్వం రావడంతో శెట్టి కొడుకు మరణించాడు. ఏమయినా తలనీలాలు దేవుడికి సమర్పించే తీరుతానని శెట్టి నాతో అన్నాడు. అలాగే చేశాడు. అలా చెయ్యకపోతే తన ప్రాణానికే ముప్పు వస్తుందని నా మిత్రుని భయం.

ఈకథలో శెట్టికి దేవుడంటే భయమెక్కువ అన్న అంశాన్ని నొక్కి వక్కాణిస్తూ భయానక రసాన్ని ప్రతిఫలింపజేశాడు.

## శృంగారరసం :

'మదనకదనకథ' అనే పేరుతో శ్రీశ్రీ శృంగార రసకథను వెలువరించగా ఇది జ్యోతి మాస పత్రికలో 1976 డిశెంబర్ సంచికలో ప్రచురితమైంది. డాక్టర్ మదనమోహన్, జమిందారిణి ఈకథ లో ప్రధాన పాత్రలు. వీరిరువురూ ఒక రైలులో యాధృచ్ఛికంగా కలిసి నప్పటికీ కొద్దిసమయంలోనే వారిలో ప్రేమ చిగురుస్తుంది. ఇంతలో తుని స్టేషన్ లో రైలు ఆగడం, అక్కడ రాణిగారి విడిది గృహంలో ఇరువురూ ఏకాంతంగా ఉండడం, జరిగాయి. డాక్టర్ అప్పటికే తన పరిశోధనలతో తక్కువ వయసు

నుంచి ఎక్కువ కావడం ఎలాగో కని పెట్టేశాడు. డాక్టర్ కన్నా రాణి వయసు పెద్దదికావడంతో మరల వయస్సు తగ్గించేందుకు మందు కనుగొనడంలో సఫలీకృతు డయ్యాడు. అయితే పరిశోదనలు చేసి ఆ రహస్యం ఎవరికీ చెప్పకుండా ప్రయోగశాలను మార్చేసి తిరిగి రాణి దగ్గరికి వచ్చాడు. రాణి యుక్తవయస్సు వచ్చిన అమ్మాయిగా మారి ఉండడాన్ని చూసి ఆనందాన్ని పొందాడు. ఇరువురూ అన్యోన్యంగా కొంతకాలంముండి ఆ తర్వాత ఆశ్రమాన్ని ఏర్పాటుచేసుకున్నారు. డాక్టర్ బాబాగా, ఆమె శిష్యురాలిగా మారింది. డాక్టర్ ఆధ్యాత్మిక వాది కావడంతో అందరూ అతనిని ప్రశంసిచారు.

## భీభత్సరసం :

శ్రీశ్రీ భీభత్సరసానికి సంబంధించిన కథను కుళ్ళు పేతుళ్ళూ అనేపేరుతో రాశారు. ఈ కథలో ఆస్తికుల్ని మానసిక స్వాతంత్యం లేని వారని తెల్పుతూ, వారి మనస్సు నిండా కుళ్ళు పేతుళ్ళూ ఉన్నాయంటూ నాస్తికవాదానికి జైకొట్టారు శ్రీశ్రీ. భీభత్సానికి స్థాయీ భావమైనా జుగుస్సను ప్రతిఫలింపజేశారు. ఈకథను ఆధునిక వచనకవితారూపం వలె రాయడం విశేషం.

## శాంతరసం :

'బ్రూహిముకుందేతి' అనేపేరుతో శ్రీశ్రీ శాంత రసకథను వెల్లడించగా అది 1977లోని జ్యోతి మాసపత్రిక ఫిబ్రవరి నాటి సంచికలో ప్రచురితమయింది. జగత్ప్రసిద్ధ తమిళగాయనీమణి గురించి సాగిన కథ ఇది. ఆమె గానంలో శాంతరసం ఉట్టిపడుతుంది. అందుకే ఆమెకు అభిమానులెక్కువ. ఆవిడ సంగీతంలో శాంతరసం స్థాయీ భావానికి వచ్చిన దశలో ఆమె ఉచితంగా సంగీతాన్ని పంచి పెట్టడం ఆరంభించింది. ఒకనాడు ఆమె ఢిల్లీలో 'బ్రూహి ముకుందేతి రసనే పాహిముకుందేతి' అంటూ పాడిన పాటలో శాంతరస వృష్టిలో ప్రేక్షకులంతా తడిసి పోయారు. ఆమెను పుణ్యాత్మురాలని అందరూ మెచ్చు కున్నారు.

ఈకథలో గాయని జీవితంలోని ఘటనల ద్వారా శ్రీశ్రీ శాంతరసాన్ని వ్యక్తీకరించారు.

## కరుణరసం :

కరుణరసం ఒలికించేకథరాసి నా పాఠకుల్ని ఏడి పించదలచుకోలేదంటూనే 'కన్నీటికబుర్లు' అనే కరుణరస కథను అందించారు శ్రీశ్రీ. దీనిలో వివిధ తెలుగుకకవుల 'కరుణరస' కవితల్ని మనకి గుర్తుచేశారు. ఎవరైనా ప్రముఖుడు చనిపోయినపుడు మన పత్రికల్లో సంపాద కీయాలు కురిపించే కుంభవృష్ఠి కన్నిటిని దుయ్యబట్టారు. రచనల్లో శృంగార, కరుణ రసాలకే కాక వీర రసానికీ ప్రాధాన్యత ఇవ్వాలని శ్రీశ్రీ ఆకాంక్షించారు.

## వీరరసం :

శ్రీశ్రీ 'వెలుతురు కిరణాలు' అనే పేరుతో వీరరసకథను పాఠకలోకానికి అందించారు. ఒక వీరుడైన గెరిల్లా యోధుడి గురించిన కథ ఇది. పోలీసులపై గొడ్డలితో విరుచుకుపడ్డ యోధుడ్ని పోలీసులంతా కలిసి జైలు సెల్లులో పెట్టి రహస్యాల్ని గురించి ప్రశ్నించారు. అయితే అతడు ఏ సమాధానం ఇవ్వకపోగా పోలిసులపై తిరగబడడంతో తుపాకీ గుళ్ళతో అతడ్ని చంపమని ఉన్నతాధికారి ఆదేశించాడు. తుపాకీ గుళ్ళను సంతోష పూర్వకంగా స్వీకరించాడు వీరుడు. చనిపోయే ముందు అతని కళ్ళకి మార్క్స్, లెనిన్, స్టాలిన్, మావోల వర్ణచిత్రాలు మాత్రమే కన్పించాయి.

నవరసాల నాయకుణ్ణి
కవనం నా ఆయుధం
ఈ శతాబ్ది నేలుతుంది
బీభత్స రసాయనం

అని పలికిన శ్రీశ్రీ తమ 'కథల్లో నవరసాలను ప్రతిఫలింపజేసి పాఠకుల్లో తమదైన చెరగని ముద్ర వేసుకున్నారు. ఈ కథలన్ని అందుకు తార్కాణాలే.

**ఆధార గ్రంధాలు :** 1. కథలు-అనువాదకథలు - శ్రీశ్రీ 2. తెలుగుకవుల చరిత్ర - కందుకూరి వీరేశలింగం. ★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు కవిత్వంలో 'ఆసిఫా' ప్రకంపనలు

**– డా॥. వెల్దండి శ్రీధర్,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్ - తెలంగాణ.

గత కొన్ని ఏండ్లుగా దేశ వ్యాప్తంగా మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. 'నిర్భయ' సంఘటన, 'దిశ' సంఘటన, 'ఆసిఫా' సంఘటనలు సభ్య సమాజాన్ని ఒక్క కుదుపు కుదిపేశాయి. ఆసిఫా సంఘటన తరువాత దేశ వ్యాప్తంగా ఎంతో మంది కవులు స్పందించి ఆమెకు మద్దతుగా, అత్యాచారాన్ని వ్యతిరేకిస్తూ విలువైన కవిత్వం రాశారు. తెలుగు కవులు కూడా మొత్తం ఆసిఫా బానో కోసం విలపించారు. జమ్ముకశ్మీర్‌లోని కతువా జిల్లా రసనా గ్రామంలోని సంచార పశుపాలక బకర్వాల్ తెగకు చెందిన మహమ్మద్ యూసూఫ్ అనే ముస్లిం చిన్న కూతురు ఈ ఆసిఫా. జనవరి 10న సమీప అడవిలో గుర్రాలను మేపుతున్న ఆసిఫా కొన్ని గుర్రాలు కనిపించక పోవడంతో వాటి కోసం వెదుకుతోంది. 'నీ గుర్రాలు నేను చూశాను. అడవిలో ఉన్నాయి. చూపిస్తా పద..' అని సంగ్రా అనే యువకుడు ఆసిఫాను నమ్మించి ఆ చిన్నారికి బలవంతంగా మత్తు కలిగించే మాత్రలు మింగించి దగ్గరలోని గుడి (దేవీస్థాన్)లో దాచిపెట్టి సంగ్రాతోపాటు మరికొంత మంది నాలుగు రోజులపాటు ఆ చిన్నారి పాశవికంగా సామూహిక అత్యాచారం చేశారు. విషయం బయటికి పొక్కి పోలీసులకు చేరడంతో ఆమెను దారుణంగా కర్రతో కొట్టి, గొంతు పిసికి చంపేశారు. చివరికి చనిపోయిందో లేదోనని అనుమానించి తలపై బండరాయితో మోది ఉసురు తీశారు. ఈ వార్త దావానలంలా దేశమంతా వ్యాపించి అటు మీడియా ఇటు సినీ ప్రముఖులు, క్రీడాకారులు, రాజకీయ నాయకులతో పాటు మానవత్వమున్న ప్రతి ఒక్కరూ స్పందించి ఆసిఫా అఘాయిత్యం పట్ల తమ సానుభూతిని ప్రకటించారు. అనేక భాషల కవులు, రచయితలు, కాలమిస్టులు చాలా తీవ్రంగా ఈ దర్ఘటనను ఖండించారు. తెలుగు కవులు, రచయితలు కూడా చాలా ఘాటైన కవిత్వం, వ్యాసాలు రాసి తమ మద్ధతును ప్రకటించారు. గతంలో నిర్భయ సంఘటన జరిగినప్పుడు, మొన్న మహారాష్ట్రలో రైతుల మహాపాదయాత్ర జరిగినప్పుడు కూడా తెలుగు కవులు తాము పీడితుల వైపు నిలబడతామని తమ కవితల ద్వారా చెప్పకనే చెప్పారు. ఆసిఫా పట్ల తెలుగు కవుల ఆక్రోశం, ఆవేదన, నిరసన, ధర్మాగ్రహం వివిధ పత్రికలలో, ఫేస్ బుక్‌లో, వాట్సాప్‌లో, ఇన్‌స్టాగ్రాంలలో, ట్విట్టర్లలో, కవిసంగమంలో ప్రకటితమై ఆ చిన్నారికి నివాళిని అర్పించింది. కులమతాలతోపాటు, దేశ లౌకికత్వాన్ని , దేవుడ్ని కూడా బోనులో నిలబెట్టింది ఈ సంఘటన. మానవత్వం మరణించిన చోట, రాక్షసత్వం పెట్రేగిన చోట కవుల కలాలు లావాలా జ్వలించాయి.

"ఎవరి దేవుళ్లపై వాళ్లు వొంటికి పోసి రండి
'ఆసిఫా' ఆత్మకు శాంతి గీతం పాడేముందు
..............................................
మతంలోంచి కులంలోంచి
తెగబలిసిన ఉన్మాదంలోంచి
మొలిచిన ప్రతి అంగాల్ని తెగ్గోసుకొని మాట్లాడండి
ఓ నా ఎర్రిబాగుల తల్లుల్లారా
ఆడపిల్లల్ని ఎంతకాలం కంటారే
ఇకనైనా రంపాల్ని కనండమ్మా
కొడుకుల అంగాలు తెగిపోవాల..
..................................
ఆడ చనిపోయింది నీ చిట్టి చేతులు కాదు తల్లీ
అమ్మల మాంసం తిని నెత్తురు తాగి బలిసిన
మదమృగాల దేవుడు" -పల్లిపట్టు

ఆసిఫాపై జరిగిన రాక్షస క్రీడ మనసు మూలలో తొలుస్తుంటే హృదయం ఒక అగ్నిపర్వతంలా రగిలి పోయినప్పుడు ఇలాంటి కవితలే పుడుతాయి. ఈ

కవితలోని ప్రతి అక్షరంలో కవి ఆవేదనను పట్టి చూపు తుంది. మనిషి మీద ఒక ఆగ్రహం, ఒక ఛీత్కారం, ఇక ఏమీ చేయలేనితనం నుండి పుట్టిన ఒక అసహాయత కనబడుతుంది. ఆ నిశ్శక్తి నుండే కవి తల్లులను మీరిక ఆడపిల్లల్ని కాదు కనేది. మగాడి మగతనాన్ని తెగనరికే రంపాల్ని కనాలంటాడు. నిజంగా ఇదొక దు:ఖం నుండి పొంగిన కవిత. ఆసిఫా సంఘటనను ఆసాంతం ఒడిసి పట్టుకొని మగజాతి మీద ఉమ్మేసే కవిత. 'అంగపిచ్చి దేవుళ్ల సావు దరువు'ను వినిపించిన కవిత.

"సబ్ ఠీక్ హై అనే ఇంకా చెప్పుకోవాలా?
ఆసిఫా, నిర్భయ, ఆయేషా, శ్రీరెడ్డి
ఒక్కొక్క పేరూ ఒక్కో ఉద్యమం అవ్వాలి కదా!
వయసూ, బట్టలూ దాటి ఇప్పుడు మతమూ కులమూ
ఛిద్ర జీవితాలకు ఎన్ని కారణాలో...
........................................
కత్తుల్తోనే పుట్టి, కర్కశత్వంలో పెరిగి
ఆడది అనుభవించడానికే ఉందని నమ్ముతూ
ప్రాణికున్న ప్రాణాన్ని, యోనుల అరణ్య రోధననీ
వికటాట్టహాసాల మధ్య వినోదిస్తున్న రోజుల్లో
తొలిచే ప్రశ్న ...
ఇప్పుడు మనం మనుషులుగా మారిపోగలమా?
ఒక్కసారి గొంతు విచ్చి అరవగలమా??" - శిలాలోలిత

భేటీ బచావ్.. భేటీ పడావ్' అంటూ నినాదాలైతే చాలానే ఇస్తూ వస్తున్నాం కాని వాస్తవానికి జరిగేది ఏమిటి? అని ఈ కవయిత్రి ప్రశ్న. ఒక్కటి కాదు రెండు కాదు చరిత్ర పొడుగున ఎన్నో ఉదంతాలు మన చేతికి తగిలి నిజంగా మనం మనుషులమేనా? అని ప్రశ్నిస్తాయి. అయినా మన దాకా రాలేదు కదా అనే ఒక మధ్య తరగతి మనస్తత్వంతో బతికేస్తూ సర్దుకుపోతున్నాం. కాని ఉద్యమాల్ని నిర్మించి మళ్లీ మరో చిన్నారికి ఇలాంటి పరిస్థితి రాకుండా ఏమైనా చేస్తున్నామా? ఒట్టి గొంతులు మూగబోయిన బండమనుషులంగా తయారవుతున్నాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. పోలీసులే రక్షిస్తారు అనే ఒక మూఢత్వపు ముసుగులోనే బతుకు తాన్నం. ఇంకా ఎన్నాళ్లు ఇలా?

"రెక్కలు విరిచి, పీల్చిపిప్పిచేసిన
అపహననలన్నీ
ఏ మతరథాలకైనా
అంటిన మరకలేననీ తెలుసు!
పితృవాక్యపాలకా
అన్ని తోటల పూలూ
కమలంకు నకళ్లు అవవనీ తెలుసు
ఒక కుంకుమ పువ్వు రాలిందని
నీ పాలలో దానిని కలపను
గాడిదలకాపరిలా
ఏ అభాండమూ నీపై మోపను
గుర్రాలు కాస్తున్న
రింగణా మాయమెలా అయ్యిందని?
యీ బాధ" - జి. వెంకటకృష్ణ

ఆ రాముడిని, కమలం పువ్వును నిలదీసి ఆ 'బాలస్వరం' అడిగే ప్రశ్నలకు సమాధానం లేదు మనదగ్గర. ఈ దేశంలో నిమిషానికి నాలుగు రేప్‌లు జరుగుతున్నాయి. కామపు నాలిక పొడవెంతో మనం అంచనా వేయలేం. మరి నరులు గీసుకున్న గిరులేవి? అని కవి ప్రశ్న. అవేవీ లక్ష్మణ రేఖలై కాపాడలేవా? అయితే ఇన్ని అఘాయిత్యాలు ఎందుకు జరుగుతున్నాయి. జింగనా ల్లాంటి బాల్యం మాయమెట్లా అయిందని కవి బాధతో మెలితిరిగిపోతాడు. గాయపు నొప్పేదో దేహాన్నమంతా సలుపుతున్నప్పుడు పుట్టిన కవిత ఇది.

"చిన్నారీ!
మా చేతకానితనాన్నే స్రవిస్తున్న
గాయాల దేహమైందానివి
దుక్కపు ఎక్కిళ్లను
అసహాయంగా మోసందానివి
కసిగా శపించు
నీ భయోద్విగ్న నేత్రాలతో

నిప్పులెగజిమ్ముతూ శపించు
మా నిస్సిగ్గు నిర్వాకాలన్నీ కాలికూలనీ
ఈ అసమర్థ ప్రపంచం బద్దలైపోనీ..."

- వర్ఘుల శివకుమార్

గుడిలో విగ్రహాల సాక్షిగా పసిమొగ్గ మీద జరిగిన పాశవిక దాడికి మానవజాతి ఏమని సమాధానం చెబుతుంది? కనీసం క్షమించమని అడగడానికి కూడా ముఖం చెల్లని పరిస్థితి. దేవుడూ! శోభాయాత్రలతో ఊరేగింది చాలు. ఇక ఈ శవయాత్ర వెనుక నడూ. లేతప్రాయాలకు కూడా భరోసానివ్వలేని గుడ్డిచూపును ప్రశ్నించమంటాడు కవి. కవులేం చేస్తారు? మహా అయితే నాలుగు క్యాండిళ్లు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటిస్తారు. ఇంకా కావాలంటే వాళ్లకున్న పాండిత్యంతో ఒక కవిత రాయడానికి పాళీలు దులుపుతారు. అంతకంటే ఏమీ చేయలేం మమ్మల్ని 'శపించు' అంటాడు కవి ఆవేదనగా.

"ఎలా ఇలా బ్రతకాలి?
ఇలా ఎలా సీతాకోకచిలుకలు ఎగరాలి?
ఇప్పుడు శాస్త్రవేత్తలు కొత్త సూది మందు కనిపెట్టాలి
కొన్ని పసిగుడ్లకు మృగవాంఛ సోకకుండా వేయాలి
అది టీకా మాదిరి పనిచేయాలి!" - గుబ్బల శ్రీనివాస్

పువ్వులా పరుగెడుతున్న పసిపాపల వెనక తల్లిదండ్రులు కూడా సీతాకోకచిలుకలై వాళ్ల నీడలో భయంగా పరుగెడుతుంటారు. ఎక్కడికి వెళ్లినా చాలా జాగ్రత్తగా ఉండమని చెప్తారు. పాఠశాలకు వెళ్తుంటే దారిలో మదమెక్కిన కుక్కల నుండి తప్పించుకోవాలని ఆ తల్లి తన మనసును కూడా పుస్తకాల సంచిలో పెడుతుందంటాడు కవి. చివరికి మానాన్ని తీసి ఇంట్లోనే పెట్టి మృగాళ్ల చప్పుళ్లకు దూరంగా పారిపోవాలని హెచ్చరిస్తుంది. ఇంతెందుకు అమ్మాయిల్ని చూడగానే మృగవాంఛ సోకకుండా ఏదైనా సూది (టీకా) మందిస్తే బావుండు అంటాడు కవి. ఆడదనగానే ఇంత భయంగా బ్రతకాలనే ఒక ఆదర్శ సమాజాన్ని నిర్మించుకున్నాం మనం. ఇక

"ఈ దేశంలో స్త్రీ ఉద్యమమే కాదు పెద్దఎత్తున మొదలవ్వాలి పురుష ఉద్యమం. మేమంతా అత్యాచారులం కాదు. మేము రేపిస్టులం కాదు. అంటూ మీరంతా నిరూపించుకోవాల్సిన సందర్భం. మేము కూడా మనుష్యులం. మానవీయ కోణాలం. ఎలుత్తెండి అన్నలారా! తమ్ములారా! తండ్రులారా! తాతలారా!మీ పక్కనే మేమూ. మీతోనే మేమూ..." అంటారు సత్యవతి కొండవీటి.

"చిన్నమెదడు కాముకుడై కాలుతుంటే
వృషణాల్లో వీర్యం నిండుకొని
అంగనరాలు సలసలా సలుపుతుంటే
ఎక్కడపడితే అక్కడ స్కలించడమేనా?
ఓ సంకరజాతి మృగమా!
విసర్జనకు కూడా విలువలుంటాయిరా!"

- అశోక్ ఆవారి

విలువలతో బతకాల్సిన మనిషి వలువలు విప్పడమే నేర్చుకుంటే ఎట్లా? ఆధునిక మానవపరిణామంలో ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందంటాడు ఈ కవి. మానవీయత, నైతికత గాలిలో దీపాలైన సందర్భంలో ఉన్నాం. ఒక్క అసహజ మరణమో, ఒక్క సామూహిక అత్యాచారమో ఏదీ ఎవ్వరినీ ఇక్కడ మార్చలేదంటాడు.

"ఇపుడు గోడలతో లేసిన గోపురాలను
పడగొట్టాలి...
గుడి చుట్టూ ఇటుకలై రాళ్లయి ఇనుప పహారాలై
లేసిన చీకటి ధ్వజ స్తంభాల కూకటి వేళ్లతో
పడగొట్టాలి..." -ఆనందాచారి

పశువులు కూడా అసహ్యించుకునే రాక్షసక్రీడకు ఆలవాలమైన గుడి గోడలను పగులగొట్టాలంటాడు కవి. ఆసిఫాకు స్మారకంగా కళ్లను కాగడాలుగా చేసి ఆకాశమై మేల్కోవాలంటాడు. రెండు కాళ్ల జంతువుల దాడులకు నెలవయ్యే గోడలు వద్దు నీడలు వద్దు అన్నింటినీ నేలమట్టం చేసి చదును చేయాలి. కాపలాగా నిలబడాలి

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

అని ఆ చిట్టితల్లి ఎదుర్కున్న నరకాన్ని తలుచుకొని దుక్కాగ్ని అవుతాడు కవి.

"అమలుకు నోచుకోని
అభయ హస్తాలు నిర్భయ చట్టాలు
ప్రేమోన్మాదంలో
ఆసిడ్ దాడులు కత్తుల పోట్లు
మర్మాంగాల్లో మాయని మచ్చలు
దాహం తీరని కామపిశాచాల నడుమ
లేస్తూనే ఏ పూటకాపూట కొత్త భయం"

- కళ్యాణి కుంజ

గాలిలో దీపాలైపోయిన ఆడబతుకుల గురించి ఒకింత ఆక్రోషంగానే విరుచుకు పడ్తుంది కవయిత్రి. వయసుతో పనిలేని మాంసపు ముద్దల వేటలో మృగాలు కొన్ని మనుషుల ముసుగువేసుకొని బయలుదేరు తున్నాయి. రొమ్ముపాలు తాగిన పిల్లలే ఇప్పుడు రక్త మాంసాలడుగుతుంటే నేను వేట బాణాన్నై చీల్చిచెండాడు తానని హెచ్చరిస్తుంది కవయిత్రి.

"గుండెను రంపంతో కోసినంత
నెప్పిగా ఉంది ఇవాళ
........................
రేపటి భారతావనిపై పువ్వులా విరియాల్సిన
ముఖం మొగ్గగానే తుంచేసినందుకు
బతికుండగానే చర్మాన్ని
కతితో వొలిచినంత వేదనగా ఉంది ఇప్పుడు
వాళ్లు మనుషులు కాదు
ఏ క్రూరమృగాలకో పుట్టినవాళ్లు
మతభేదాలకి పసిగుడ్డుపై అరాచకం
కూతురులాంటి పిల్లని
బలాత్కరించి బలితీసుకున్న దుండగం
అభం శుభం ఎరుగని పాపని
పామును కొట్టినట్లు కొట్టి చంపేసిన రాక్షసత్వం
అంతా పుణ్యభూమిలోనే జరుగుతోంది
అంతా ధర్మభూమిలోనే దాపురిస్తోంది"

- మెట్టా నాగేశ్వరరావు

ఆసిఫా సంఘటనకు కదిలిపోయిన ప్రతి కవి 'తరగనిద్వేషం'తోనే రగిలిపోయాడు. కరుణ, మానవత్వం నేర్పని మతాలు, మతగ్రంథాలు, దేవుళ్ల భజనలు ఎందుకు? వాటి కన్నా చిత్తుకాగితాలు నయమంటాడీ కవి. అందరం కలిసే ఉండాలి. రేపు అందరం ఈ మట్టిలోనే కలిసిపోయేవాళ్లం. ఒకే అగ్నిలో బూడిద కావాల్సిన వాళ్లం. మన మధ్య తేడాలు ఎందుకని కవి ప్రశ్నిస్తాడు. ఇప్పుడిది నిర్భయ భారతం కాదు. బహు భయంకర భారతం అని నేటి భారతదేశ పరిస్థితిని ఎత్తి చూపుతాడు. సంస్కారహీనుల్ని, కర్కశహృదయుల్ని, పాషాణం ఒంటబట్టించుకున్న నరరూప రాక్షసుల్ని ఈసడించుకుంటాడీ కవి.

కొన్ని వందల మంది కవులు విలువైన కవిత్వపు వాక్యాలతో ఆసిఫాకు నివాళినర్పించారు. కొత్తతరం కవులు కలం పట్టి ఆయుధంలాంటి కవితలతో ఆసిఫా సంఘటన పట్ల తమ సానుభూతిని వ్యక్తం చేశారు. 'హో ఆయుధం' -రేణుకా అయోలా, 'శనార్తులు జేసుకుంట అడుగుతాన' - రమాదేవి బాలబోయిన, 'దు:ఖనది'-చొక్కర తాతారావు, 'నిజమేకదా' -లావణ్యసైదీశ్వర్, 'దేవుడా!' -దిల్ఖుష్ సాలర్, 'పసినలుసు' - కృష్ణ గుగులోతు, 'ఆసిఫా' - స్వాతి శ్రీకర్, 'ష్...' - ఎం. ప్రగతి, 'దేవత చచ్చిపోయింది' - వాహెద్, 'క్షమించు తల్లీ' - వనపట్ల సుబ్బయ్య, 'దేవుని వర్షన్' - శారదా పువ్వాడ, 'చిన్నారిపై ప్రే (కా)మ వాంఛ' - ఝాన్సీ శ్రీనివాస్, 'సేచ్ఛా పిపాస' - పుష్యమీ సాగర్, 'మలినాలు కడగండి' - సమ్మెట విజయ, 'మరణశాసనం' - సురేష్ మోతుకూరు, ఆకాశం నడుస్తుంది' - ఇబ్రహిం నిర్గుణ్, 'ఇన్సంట్ జస్టిస్' - దయాకర్ వడ్లకొండ, 'మళ్లీ జన్మించు తల్లీ' - సుశీరాం, 'దేవుడి సాక్షిగా' - సాబిర్, 'ఇంటికంటే గుడి పదిలం' - బ్రహ్మచారి మారేడుకొండ, 'ఏమి రాయను' - రవికుమార్ కాసుల, 'దేవుడు మరణించాడు' -వేణుగోపాల్... ఇట్లా ఎంతో మంది ఆసిఫా మీద మానవీయాక్షరాలను కురిపించారు.

"ఆసిఫా
నా కవిత్వం నెత్తురుకక్కుకుంటోంది
ఇప్పుడు నావి రక్తాక్షరాలు
నిన్ను మట్టిలో కాదు
మనసులో ఖననం చేసుకుంటున్నా
నిన్ను కాపాడలేని నా చేతుల మీద
నాను నేనే ఉమ్మేసుకుంటున్నా"

- డా. ఎండ్లూరి సుధాకర్

అభం శుభం చూడకముందే అత్తరు సీసాలా ఎనిమిది ముక్కలైన ఆసిఫాను కాపాడుకోలేని దౌర్భాగ్యానికి కవి తనలో తానే కుమిలిపోతాడు. బంగారం లాంటి జీవితం బుగ్గిపాలైందే! అని ఒక నిస్సహాయత నుండి క్రోధంతో కొన్ని రక్తాక్షరాల్ని రాలుస్తాడు. ఒక మనిషితనం జారవిడుచుకున్న తరువాత, ఒక అబలత్వం అలుము కున్న తరువాత ఇలాంటి అక్షరాలే రాస్తారు ఏవరైనా.

దేశాన్నంతటినీ కుదిపేసిన ఆసిఫా సంఘటనకు తెలుగు కవులు అనునాదమై తాము రాసే అక్షరాల నిండా నెత్తురును నింపి, పౌరుషాన్ని పూసి ఒక మానవత్వపు తడితో అద్భుతమైన కవిత్వం రాశారు. ఈ అక్షరాలు మనసున్న ప్రతి వ్యక్తినీ కదిలించాయి. అయితే ఇంత విపత్కర పరిస్థితిలో కూడా ఈ సంఘటనను మతకోణంలో చూసి చనిపోయింది మా మతం పాప కాదని కొంత మంది రెండు వర్గాలుగా చీలిపోవడం కూడా విడ్డూరం కలిగిస్తుంది. ఇంతటి ఘోరకలిని కూడా మత దృక్కోణం నుండి చూస్తున్న వారి ఔన్నత్యానికి చేతులెత్తి నమస్కరించడం మినహా మనం చేయగల్గింది ఏమీ లేదు. మత విషయాన్ని కాసేపు పక్కకుపెడితే ఆ చిట్టి తల్లి ఆ నాలుగు రోజులు పడిన నరకయాతన ఊహించుకుంటేనే ప్రాణం ఉండగానే మనల్ని మనం మంటల్లో కాల్చుకున్న గగుర్పాటు కలుగుతుంది. ఈ సందర్భంలో కనిపించని ఆసిఫా కోసం వెతుకుతూ ఆమె తండ్రి అన్న మాటలు గుర్తుచేసుకోవాలి. "We searched for Asifa everywhere but did not search inside the 'Temple' we knew that it is a very sacred place" మతమేదైనా గుడి అందరికీ పవిత్రమైందే. అలాంటి గుడిని వేదికగా చేసుకొని ఈ ఘోరకలికి పాల్పడడం నాస్తికులను కూడా కలచివేసింది. దేవుని మీద దోసెడు మన్నెత్తిపోస్తూ జరిగిన హత్యాకాండను ఖండిస్తూ పగిలిపోయిన ప్రతి కవి పీడితుల వైపు నిలబడేవాడే. కవిత్వమై ఎంత రగిలిపోయినా, ఎంత మండిపోయినా, ఎంత కుంగి పోయినా ఇలాంటి మరో సంఘటన జరగకుండా చూడడమే ఆసిఫాకు మనం అందంచే నిజమైన నివాళి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# శ్రీరామనామ - వైశిష్ట్యం

- డా॥. వై. విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ సాంస్క్రీట్ యూనివర్శిటీ, తిరుపతి.

శ్రీమన్నారయణుని అవతారాల్లో మానవజాతికి హితమూ, ఆదర్శమూ అయినది శ్రీ రామావతారం. సీతారామలక్ష్మణులూ, భరతశత్రుఘ్నులూ తెలుగు వారికేకాక, విశ్వమానవ కుటుంబానికే నిరంతర స్మరణీయమూర్తులు. అందరి హృదయాల్లో ఆనంద మూర్తియై రమించేవాడు రాముడు. రామశబ్దం పరమాత్మ వాచకం కూడా మాధవత్వంలో దాగిన మానవత్వాన్ని బహిర్గతం చేసింది రామావతారం. రామకృష్ణావతారాలు శ్రీమన్నారాయణుని సంపూర్ణావతారాలు. ఇందులోని సీతారామలక్ష్మణులు అన్నివిధాలా మనకు ఆదర్శ ప్రాయులు, పాతివ్రత్యానికి సీత, పితృవాక్యాపరిపాలనకు, ధర్మాచరణకూ, సత్యసంధతకూ, ఏక పత్నీ వ్రతనిష్ఠకు శ్రీరాముడు, సోదరత్వదీక్షకు, పరదారావిముఖతకు, త్యాగనిరతికీ సౌమిత్రి, చిరస్థాయిగా నిలిచారు. శ్రీరాముని దివ్యచరిత్రను కీర్తించిన వాల్మీకి ప్రపంచ వాఙ్మయంలో ఆదికవిగా కీర్తిమంతుడైనాడు. శ్రీమద్రామాయణం ఆది కావ్యాంగా ఖ్యాతి గడించింది. శ్రీరాముడు వంటి ఉత్తమ గుణసంపన్నుడు మరొకడు లేడని వాల్మీకియే కాదు విశ్వమంతా ముక్తకంఠముతో కీర్తించి ప్రశంసించిది. ఆ మహాగుణ సంపద దేశకాలాలకు అతీతంగా సృష్టి వున్నంతకాలం స్థిరంగా వుంటుంది. సద్గుణ సంపదతో రమించువాడు, ప్రజలను సంతోషపెట్టువాడు కనుక ఆ మహాత్మునికి రాముడన్న పేరు సార్థకమైంది. రాముడు భారతీయులకే కాదు మానవజాతికే ఆదర్శమూర్తి.

దశరథునకు పాయసాన్నము వలన ముగ్గురు భార్యల ద్వారా నలుగులు పుత్రులు కల్గినప్పుడు జేష్ఠపుత్రునకు ఒక విశిష్ట నామకరణం చేయవలెనని వశిష్టమహర్షిని దశరథుడు సంప్రదించాడు. వశిష్ఠుడు ఆలోచించి అందరిని పవిత్రులుగా చేయునది భగవన్ మంత్రజపం కనుక "అనంతావైమంత్రాః" అన్నట్లుగా అనంతమైన మంత్రములతో ఉత్తమోత్తమమైన అష్టాక్షరీమంత్రంలోని పంచమాక్షరమైన రా అను అక్షరమును, పంచాక్షరీ మంత్రంలో "ఓమ్ నమశ్శివాయ" అన్న మంత్రంలోని మ అను అక్షరం ను కలిపి రామ అని నామకరణం చేశారు. రమ్ క్రీడాయామ్ అను ధాతువును క్రీడించుట అని అర్థము రాముడు అనగా క్రీడించువాడు అని అర్థము. "క్రీడతో బాలకస్ మేవ చేష్టమ్ తస్య" అన్న శ్రీవిష్ణు మహాపురాణంలోని వాక్యానుసారం క్రీడించువాడు భగవంతుడు. ఒక బాలుడు బొమ్మలతో క్రీడించినట్లు భగవంతుడు భూతములతో క్రీడించుచున్నాడు అని అర్థము. రాముడు కూడూ లీలగా అనగా అనాయాస క్రీడగా మానవునిగా, తండ్రి యందు, తల్లియందు, సోదరులయందు, తన్ను ఆశ్రయించినవారి యందు విరోదులందు, దుష్టులందు, శిష్టులందు, ఏ విధంగా ప్రవర్తించవలెనో ఆచరించి చూపించాడు. కనకనే రామనామములోని రమ్యత్వం, క్రీడత్వం, స్పష్టమవు తుంది. రాముడు శ్రీరాముడుగా వ్యవహరింపబడ్డాడు, శ్రీ యే రామావతారమున సీతగా అవతరించినదిగా కదా సీత కోసమే జనకుని యజ్ఞం, సీత కోసమే రాముని మిథిలాపుర గమనం, సీత కోసమే అరణ్య సంచారం కిష్కిందా గమనం, సీత కోసమే లంకా గమనం, అసుర సంహారము ఈ విధంగా రామాయణ కథ సర్వము సీత చరితమే అని విన్నదే కదా. సీత యెప్పుడునూ మానసికంగా, వాచకంగా, శ్రీరాముని యందే అంతర్లీనమైవున్నది. కావున కేవలం రాముడు కాక శ్రీరాముడు యనియే ప్రసిద్ధుడయినాడు. శ్రీరామాయణ మని గ్రంథమునకు కూడా పేరు. అందువలననే రామకోటిరాయు భక్తులెల్లరూ శ్రీరామ అని రాయుదురు. ఈ శ్రీరామనామములోని మహత్వం ఎంత గొప్పదంటె

అజేయమైన రామభాణం సహితం శ్రీరామనామం ముందు పని చేయలేదు. శ్రీరామ తత్వం అనగా శ్రీరాముడు అందరివాడు. నీవాడు, నావాడు, అందరికీ ఆదర్శ ప్రాయుడు. కనుకనే యుగయుగాలకు సహితం ఎన్ని అవతారములు యెత్తిన భగవంతునికి కూడా శ్రీరామ నామము ఆదర్శం. కనుకనే మహాభారతంనందు కాని శ్రీ భాగవత మహాపురాణం నందు గాని శ్రీరామ నామస్మరణ లేకుండ లేదు. రామాయణం వలె అధిక భాషలలో ప్రకటింపబడినది మరియొక గ్రంథములేదని నొక్కివక్కాణించవచ్చు. అంతేకాదు ఆయా భాషలలో కూడా ఉత్తమోత్తమం రామాయణమే.

మన దేశాన్ని ఏక సూత్రంతో బంధించినదే శ్రీరామ చరితమే. కవల పిల్లలు పుడితే రామలక్ష్మణులు అని పేరు పెట్టడం మన ఆచారం. భారతీయ జీవన విధానంలో రామ చరిత్రం అంతర్లీనమైవున్నది. రామకథ తెలియని భారతీయుడు వుండడు. ఋగ్వేదంలో శ్రీరాముని పవిత్ర నామము స్మరింపబడినది. వాల్మీకి ద్వారా వేదమే రామాయణ రూపంలో అవతరించినది అని ఆర్ష వాక్యం. నిరాకార పరమాత్మ సాకారమైన తత్త్వం శ్రీరాముడు. రామాయణం సాక్షాత్తు వేదమే. రామ నామము మధురాతి మధురం. పలుకుటకేకాక భావించి ఆనందించుటకు రామ నామము మహత్వపూర్ణమైనది. రాముడు అయోధ్య వాసులనే తరింపచేసినాడు. రామనామము త్రిలోక వాసులనూ తరింపజేస్తుంది. శివుడు నిరంతరమూ జపించేది రామ నామాన్నే. మూడు సార్లు రామ, రామ, రామ అంటే వెయ్యిమార్లు చెప్పినట్లు అవుతుంది. కటపయాది వర్గసూత్రంలో రా, యవర్గంలో రెండవ అక్షరం మ, పవర్గంలో ఐదవ అక్షరం కాగా 2 x 5 = 10 ఒకసారి రామా అంటే పది అనే సంఖ్యకు సంకేతం రామ.రామ. రామ. 10 x 10 x 10 = 1000 అవుతుంది. కనుకనే శివుడు పార్వతికి రామ, రామ, రామ, అని పలికితే సహస్రనామోచ్చారణతో తుల్యమని ఉపదేశించినాడు. సుగుణాల రాశి శ్రీరామచంద్రుడు. ఏ కోణంలో చూచిన శ్రీరాముడు సామాన్యులకు, మాన్యులకు, యోగులకు, త్యాగులకు మొత్తం విశ్వానికే ఆరాధ్యమూర్తి. రామునితో సమానమైన మరో దైవం లేదని ఢంకా భజాయించి చాటి చెప్పిన కంచర్ల గోపన్న మాట మూత్యాల మూట. ఆదర్శ మానవుడనై శ్రీ రాముణ్ణి చక్రవర్తిగా, పురుషోత్తముడుగా, యోగీశ్వరుడుగా, పరమాత్మగా, ఎవరు ఎలా భావిస్తే వారికి అలా సాక్షాత్కరించి వారిని రక్షిస్తాడు శ్రీరాముడు. అందుకే అందరూ రామ రాజ్యం కావాలని కోరుతుంటారు.

కాళిదాసు రఘువంశంలో ప్రాచీన సూర్యవంశ క్షత్రియుడైన రాముడు ఆపదలలోను ధైర్యం వదలని ఆదర్శ పురుషుడుగా, అవతారపురుషుడుగా వర్ణించ బడ్డాడు. రామో విగ్రహవాన్ ధర్మః. ధర్మగుణ మొత్తాన్ని తీసుకొని దానికి మానవాకారాన్ని కల్పించినట్లైతే అది శ్రీరాముడుగా తయారవుతుందని అన్నాడు మారీచుడు. ఒక రాక్షసుడే ఈ విధంగా స్తుతించాడంటే ఆ రాము డెంతటి సుగుణ సంపన్నుడో తెలుస్తుంది. శరణాగతిరక్షణ అనేది రాముని స్వభావంలో ఒక భాగం కాదు. ఆయన పరమపవిత్రంగా భావించిన ఉపాశించిన మంత్రం. శ్రీరాముడి ధర్మమార్గంలోని ప్రయాణమే రామాయణం. ధర్మమే దేహం గల శ్రీరాముడు విశ్వశాంతికి, సమాజ ప్రగతికి, ధర్మం ఒక్కటే మార్గం అని ఆచరించి చూపాడు. వ్యక్తి ధర్మానికి, రాజధర్మానికి రామాయణం చక్కటి దర్పణం. రాముడు పట్టాభిషిక్తుడు కావలసిన శు భతరుణంలో తండ్రి ఆజ్ఞ మేరకు వనానికి వెళ్లవలసి నపుడు కొంచెముకూడ చింతించలేదు.

మానవ జీవత చరిత్రలో శ్రీరాముని జననం ఒక క్రొత్త కాంతిని నింపింది. సత్యాన్ని, ధర్మాన్నీ, మేళవించుకున్న జీవితం సర్వతోముఖ కాంతులలో ఎలా ప్రకాశిస్తుందో నిరూపించినది. శ్రీరాముని జీవితం దాంపత్య జీవన వైశిష్ట్యానికీ, జననీ జనక భక్తి పారమ్యానికి, సోదరత్వ సంపదలకూ, ధార్మికా పరిపాలనా వ్యవస్థకూ దుష్ట శిక్షణకూ శిష్ట రక్షణకు ఇలా యెన్నో మంచి గుణాలకు

మంచి భావాలకు మంచి మనుగడకు మార్గాన్ని నిర్దేశించినది. దేవ భాషయైన సంస్కృత భాషలో, ఆంధ్రభాషలో కాని అగ్రస్థానం వహించిన గ్రంథాలన్నియు కూడా అధికంగా శ్రీరామ తత్త్వామృత బోధకాలే. భారతదేశం నందు విశేషించి ఆంధ్రదేశము నందు ఒక రామాలయం కానీ, ఒక ఆంజనేయాలయం కాని లేని వూరులేదని చెప్పవచ్చును. మనలోని దైవికశక్తులని ఆవిష్కరించడానికి ధార్మికజీవనం ఒక్కటే ఉత్తమ మార్గం. శ్రీరాముడు నియతంగా పాలించిన ధర్మమూ, సత్యమూ మానవజీవితానికి ఆదర్శగుణ సంపదలు. మనం ఆ మహా సంపదలకు వారసులం కావాలి. ఆ సంపదలను ఆనందంగా అనుభవించాలి. తోటివారికి పంచిపెట్టాలి. శ్రీరామనామామృతాన్ని గురించి వ్రాయడం అలవికాని, అంతులేని పని. (ప్రస్తుతానికి నా చిరు ప్రయత్నం విరమిద్దాం) శ్రీరామ చరితామృత సంద్రంలో మునిగి రమిద్దాం!

**ఆధార గ్రంథాలు :**

1. రామాయణ వ్యాసాలు - శ్రీచల్లా రాధాకృష్ణ శర్మ
2. బాలశౌరిరెడ్డి రామాయణ కాలంలో భారతీయ సంస్కృతి బి.వి.యస్. పబ్లికేషన్స్, వడివేలుపురం మద్రాసు
3. రామారావు పడాల వాల్మీకి రామాయణం, విశాలాంధ్ర పబ్లికేషన్స్, హైదరాబాద్.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# "కన్నతల్లి" కథలో - "తల్లి ప్రేమ వ్యవసాయం"

- శ్రీమతి దూలం స్వరూప
డిగ్రీ కాళాశాల అధ్యపకురాలు,
టిఎస్‌డబ్ల్యుఆర్‌డిసి, వరంగల్ ఈస్ట్

- డా॥. పంతంగి వెంకటేశ్వర్లు
అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విభాగం అధిపతి,
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

పెద్దింటి అశోక్ కుమార్ సుప్రసిద్ధ కథారచయిత అనే విషయం అందరికీ తెలిసిందే. వీరు రాసిన కథల్లో కన్నతల్లి కథ ఒకటి కాగా, ఈ కథలోని విషయంశాలను పరిశీలించగా అందులో కన్నతల్లి ప్రేమ పర్యవసానాలను తెలియజేయటమే ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యం.

కుటుంబంలో కన్నతల్లి పాత్ర అద్వితీయమూ, అమోఘమూ అనే విషయం కూడా అందరకీ తెలిసిందే. కాని ఈ కథ ద్వారా ఇంకా గొప్ప విషయాలు తల్లి పాత్ర ద్వారా రచయిత మనకు తెలియజేశారు. కొడుకు జన్మించిన తర్వాత దురదృష్టవశాత్తు భర్త చనిపోయినప్పటికీ, ఆ తల్లి ఎంతో ధైర్యంతో వ్యవసాయం పనులు చేస్తూ, కొడుకును అపురూపంగా పెంచుకున్న కన్నతల్లి పాత్ర ఈ కథయందు చాలా గొప్పదిగా మనకు కనబడుతుంది. ఒకవేళ కుటుంబ యజమాని లేదా ఒక స్త్రీ యొక్క భర్త చనిపోయినా, స్త్రీలు కుంగిపోవడం మానేసి ధైర్యంగా ముందడుగేసి పిల్లల కోసం కష్టపడాలనే విషయాన్ని పాఠకులు గ్రహిస్తారు. తల్లిగా తాను ఎంత శ్రమపడినా తన కొడుకు కోసమేనని భావించి కొడుకు క్షేమాన్ని కోరుతుంది. అటువంటి తల్లి పాత్ర సృష్టి, నిజ జీవితంలోని పాత్రలుగా మన కళ్ళకు కట్టినట్టుగా ఉంటుంది. అల్లారు ముద్దుగా పెరిగిన కొడుకు తల్లి కష్టం తీర్చడానికి సంపాదనకోసం దుబాయికి వెళ్తానంటే. వద్దని వారిస్తుంది. చివరకు బంధువుల ఒత్తిడితో పంపించిన తనకు కొడుకు తిరిగి మూడు నెలలకే తిరిగి వచ్చినా, తన కొడుకును ఎంతగా ఓదార్చుతుంది. బంధువులు, స్నేహితులు ఎవరైనా సరే బాగా సంపాదిస్తేనే గౌరవిస్తారు, ఆదరిస్తారు. దరిచేరుతారు. కాని కన్నతల్లి అలా కాదు. తన కొడుకు తన కళ్ళ ముందుంటే చాలు ననుకుంటుంది. కొడుకును ఎంతగానో ఓదార్చుతుంది. అతనికి మానసికి పరమైన ధైర్యాన్ని నూరుపోస్తుంది. పల్లెటూరి జీవితాల్లో మంత్రాల నెపం వుంటుంది. ఆ మూఢ నమ్మకంతోనే తన భర్త చనిపోయినా కూడా కన్న తల్లి యాదవ్వ చాలా ధైర్యంతో జీవితాన్ని ప్రారంభించి కొడుకును పెంచుతూ, కష్ట పడుతూ మహిళా రైతుగా సఫలమౌతుంది.ఈ కథ ద్వారా పాఠకలుకు, శ్రోతకులకు కనువిప్పు కలుగుతుంది. వలస వెళ్ళి సంపాదనలేకుండా తిరిగి వచ్చిన వారిని ధైర్యపరచాలి. డబ్బు సంపాదనే ప్రధానం కాదనే విషయం తల్లిపాత్ర ద్వారా తెలియవస్తుంది.

ఇక కథలో మహిళా వ్యవసాయదారులకు సంబంధించిన అనేక పనులుసూచించబడినాయి. కొడుకు పెంపకం కోసం మహిళా వ్యవసాయ దారులు ఎలా కష్టపడుతుంటారో తెలియజేశారు రచయిత. సాదారణంగా ఉదయాన్నే లేచి పశువులకు గడ్డి వేయడం, నీళ్ళు తాగించి, వాటితో పొద్దంతా నాగలి దున్నుతారు. ప్రతి నిత్యం కోడికూయకముందే నిద్ర నుండి లేస్తారు. ఇలా రోజువారీ దినచర్యలు జరుగుతున్న క్రమంలో ఒక్కొక్కసారి అత్యవసరం మేఱకు పాలిచ్చే బర్రెలను ఆవులను, మేకలను అమ్ముకుంటారు. తమ పొలంతో పాటు ఇంకా వ్యవసాయం చేయడం చేతనైతే కౌలుకు తీసుకొని పొలం సాగు చేస్తారు. చేతగాకుండా పోతే తమ పొలాన్ని ఇతరులకు కౌలుకు ఇస్తారు. మహిళ వ్యవసాయదారులు ఎడ్లు, గేదెలు, ఆవులు, లేగలు మొదలైన పశువుల పట్ల జాలి, దయను కలిగి ఉంటారు. ఇలాంటి విషయాలు కన్న తల్లి కథలో యాదవ్వ పాత్ర ద్వారా పాఠకులు తెలుసు

కుంటారు. అంతే కాక వ్యవసాయదారులు సమయానికి తమ పశువులకు మేత, నీళ్ళను అందిస్తారు. అందించ లేకపోతే ఈ కథలో కన్నతల్లి యాదవ్వ దుఃఖపడుతుంది. పశువుల పట్ల కూడా స్త్రీ తన కన్నతల్లి ప్రేమను చూపి స్తుంది. తన కొడుకు పట్ల ఎలాంటి ప్రేమను కలిగి ఉ ంటుందో అలాగే అన్ని జీవుల పట్ల తన ప్రేమను యాదవ్వ ప్రకటిస్తూ, తల్లి ప్రేమ ఇలా ఉంటుందని పాఠకులు గ్రహించుకునేలా చేస్తుంది. మూగ జీవాలతో వ్యవసాయ దారులది విడదీయరాని బంధం. మనుషుల వలనే మూగ జీవులది కూడా ఒక ప్రాణమే అనే భావనలను కలగి ఉంటారు. మూగ జీవాలు తమ శ్రమతో కూడిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాకపోతే పొలం అమ్ము కోవాలని చూస్తారు. అలా వచ్చిన డబ్బుతో ఏదైనా దేశానికి వలస వెళ్ళి బాగా సంపాదించాలని అనుకుంటారు. తప్పనిసరి పరిస్థితుల్లో మూగ జీవులను భూమిని అమ్ముకోవల్సి వచ్చినప్పుడు ఎంతో కష్టపడి సంపాదించు కున్నవి మా నుంచి దూరమౌతున్నదని విపరీతంగా దుఃఖిస్తారు. సాధారణంగా వ్యవసాయ కుటుంబంలోని స్త్రీలు, తమ వ్యవసాయ పనులతోపాటు, చేను నాట్లు వేయడానికి వెళ్ళి బదులుగా తమ చేనులో ఇతరుల చేత నాట్లు వేయించు కోవడానికి సహాయం తీసు కుంటారు. చేను పనుల్లో గుత్త పనులు కూడా చేస్తుం టారు. ఉదాహరణకు ఒక ఎకరం పొలం తాటువేస్తే ఎంత డబ్బు కావాలో ఎంత సమయం పూర్తి కావాలో మాట్లాడుకొని ఆ పనులు పూర్తి చేసి డబ్బులు తీసు కోవాలనుకునే పనులను గుత్త పనులు అంటారు. వ్యవసాయ కుటుంబంలోని స్త్రీలు ఇతర పురుషులను తమ్ముడా లేదా అన్న అని పిలిచే సంప్రదాయం కనిపిస్తుంటుంది. అంతే కాక పొద్దు పొడవక ముందే చేను పనుల్లో నిమగ్నమై వుండడం వంటి విషయాలను కన్నతల్లి కథలోని తల్లి యాదవ్వ పాత్ర ద్వారా తెలుసుకుంటాము. ఈ కథలో తల్లి తన కొడుకును బాగా కాపాడుకుంటూ, కష్టం రాకుండా ఉండాలనే తపనతో ఈ పనులన్నీ చేస్తుంటుంది.

సాధారణంగా వ్యవసాయాధారిత కుటుంబాల్లో ఒక కుటుంబ ఆర్థికంగా ఎదుగుతుందనే భావనలు ఇతరు లకు లేదా పాలివాండ్లకు కల్గినా, పగతో రగిలి పోతుం టారు. దాయాదులు లేదా అన్నదమ్ములు ఎదుగుదలలో పోటీపడుతుంటారు వేరు పడిన తర్వాత అందునిమిత్తం పగను పెంచుకుంటారు.

ఈ కథలో పాలివాండ్ల పగల మధ్య కన్నతల్లి తన ప్రేమను పంచడానికీ ప్రయత్నిస్తుంటుంది. పొలంగట్టు వద్ద మరియు కాలువపారే వద్ద కావాలని కయ్యంలోకి దిగేవారితోనూ, పొలం వద్ద కాపలాలేనిసమయంలో ఒడ్లకు గుండ్లుపెట్టి నీళ్ళు వృధాపోయేలా చేస్తుండగా, కన్నతల్లి అడ్డుకుంటూ, దాయాదులకు కూడ తల్లి ప్రేమను పంచాలనుకుంటుంది. ఇలా పాలివాండ్ల బాధలు పడలేక తక్కువధరకే పొలం అమ్ముకొని, అమ్మినపుడు వచ్చిన డబ్బుతో కొడుకును వేరే దేశానికి వలస జీవనం కోసం పంపిస్తుంది. తన కొడుకు విదేశాలు వెళ్ళి సంపాదించకుండా, అప్పులు తీర్చకుండానే సందర్శన వీసా అని తెలియక వెళ్ళడం వలన ఏజెంటు మోసం వలన తిరిగి స్వదేశానికి వస్తాడు. అలా వచ్చిన కొడుకు పట్ల బంధువులు, అప్పులు ఇచ్చినవారు కఠినంగా వ్యవహరిస్తుండగా, కన్నతల్లి యాదవ్వ తన కొడుకును ఎన్నో విధాలుగా ధైర్యం చెప్పి మళ్ళీ సంపాదించు కోవచ్చునని ఓదార్చుతుంది. ఇలాంటి ఓదార్పు దొరకని వారు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. కన్నతల్లి కాబట్టీ తన కొడుకు నారాయణ విదేశాలకు వెళ్తానంటే మొదలు వద్దని వారించింది. ఇక్కడ ఉండి సంపాదించు కోవచ్చునంటుంది. అందరూ ఒత్తిడి చేయడం వలన కొడుకు విదేశాలకు వెళ్ళడానికి అనుమతి స్తుంది. వెళ్ళిన కొడుకు అక్కడ సంపాదించలేక, తిరిగి వచ్చినపుడు కోప్పడకుండా, కోల్పోయిన భూమి, జాగలు తిరిగి సంపాదించుకోవడం పెద్ద కష్టమేమి కాదని, తన

కొడుక్కి ఆత్మస్థైర్యాన్ని ఇస్తుంది. ఇదంతా కూడా కన్నతల్లి కథలో యాదవ్వ చేస్తున్న తల్లి ప్రేమ వ్యవసాయంగా పాఠకులు భావించుకునేలాగా రచయిత తన కథను రాసి పాఠకులకు అందించారని చెప్పుకోవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**

1. "కన్నతల్లి" - పెద్దింటి అశోక్‌కుమార్. ప్రజాశక్తి దినపత్రిక, కరీంనగర్ జిల్లా కథలు మొదటి సంపుటి.
2. "కథానిక స్వరూప స్వభావాలు" - పోరంకి దక్షిణామూర్తి,

★★★

# తెలుగులో హైకూ ప్రక్రియ - ఒక పరిచయం

- డా॥. గ్రైని రవి

ఆధునిక తెలుగు సాహిత్యంలో జపాన్ సాహిత్య ప్రభావంతో వచ్చిన సాహిత్యప్రక్రియ హైకూ. తెలుగులో మొదటి సారిగా హైకూ గురించి ప్రస్తావన రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ గారి "గాథాసప్తశతి" అను గ్రంథం అనువాదానికి కట్టమంచి రామలింగారెడ్డి గారు రాసిన పీఠికలో కనిపిస్తుంది. తర్వాత డా. సంజీవదేవ్ గారు రాసిన వ్యాసాల్లో హైకూను గూర్చిన అనేక అంశాల్ని చెప్పారు. హైకూల రచన ఇస్మాయిల్, గాలి, నాసరరెడ్డి మొదలైన వారు ప్రభావవంతంగా ప్రారంభించారు. ఏ ప్రక్రియకులేని ఒక గొప్ప తాత్విక నేపథ్యం హైకూకి ఉంది. ఇది జపాన్ వారి 'జెన్ బౌద్ధం'లో నుంచి రూపుదిద్దుకున్నది. 'జెన్' అంటే ధ్యానం. ధ్యానమనే పదానికి నిజమైన అర్థం మనస్సు మీద ముద్ర పడిన విషయం. సంపూర్ణమైన ఏకాగ్రత, అలా ఏకభావన పొందిన క్షణాల అనుభూతిని కేవలం అనుభూతి గానే అందించే ప్రయత్నం హైకు చేస్తుంది. అనుభూతి వెలుగు క్షణకాలమే కాబట్టి అతి చిన్నదైన మూడు పంక్తుల రూపాన్ని పొందింది హైకూ. ఏ వస్తువుతో అనుభూతి పొందినా ఆ అనుభూతి ఉంటుంది. కాని హైకూలోని అనుభూతి, యితర లౌకికాంశాల ప్రభావం లేనిది. ముఖ్యంగా ప్రకృతిలో స్వచ్ఛమైన ప్రేమను ప్రతిబింబించే బాల్యం మొదలైన మానవ జీవిత దశల్లో ఎక్కువగా అభివ్యక్తమవుతుంది. అందుకే హైకూల్లో ఈ వస్తువులు పదేపదే కనిపిస్తాయి..

హైకూలో వ్యక్తమయ్యే అనుభూతుల్ని తమ సమగ్ర జీవితానికి అన్వయించుకుని, ఒక విశిష్ట మానసిక స్థాయిని పొందడం జెన్ బౌద్ధ హైకూ రచయితల లక్షం. ఆ స్థాయిని అందుకునే మార్గంలో, మధ్యమధ్య అక్షర రూపం పొందిన అనుభూతులే హైకూలుగా సాక్షాత్కరించాయి. అయితే ప్రస్తుతం తెలుగు కవుల లక్ష్యం అది కాదు. ఒక స్వచ్ఛమైన అనుభూతిని ఒక దృశ్యంలోనికి ఆపాదించడం మాత్రమే వీరి లక్ష్యం. వారు పొందిన అనుభూతుల స్థాయి, వారి అభివ్యక్తి శక్తితో ఏకీభవించినప్పుడు పారవశ్యం కలిగించే హైకూలు రాయగలుగుతున్నారు అన్నది గమనించవలసిన విషయం.

ఇస్మాయిల్ గారు చెప్పినట్లు "హైకూ అంటే చంద్రున్ని చూపించే వేలు, ఏరుదాటాక దిగవిడిచే తెప్ప.చంద్రుడిని చూపించాక వేలు ఆవసరం లేదు. ఏరుదాటక తెప్ప అవసరం లేదు. తనని తాను రద్దుచేసుకుని తను అదృశ్యమైపోయి స్వతస్సిద్ధ వస్తుతత్వాన్ని ఆవిష్కరించడం హైకూ ప్రక్రియ చేసేపని". అంటాడు.ఇదే హైకూను మిగతా ప్రక్రియలన్నింటినుండి వేరు చేస్తుంది.ఇంకా వివరంగా చెప్పుకోవాలంటే హైకూ కవిత్వానుభవం వివరణ ద్వారా కాని, ఆలోచన ద్వారా కానీ, అలంకారాల ద్వారా కాని, ప్రవచనాల ద్వారా కాని అభివ్యక్తీకరించబడదు. దీనికి పదచిత్రం(ఇమేజ్) ఒక్కటే సాధనం. ఆ ప్రత్యేక అనుభూతితో స్పందించే పదచిత్రమొక్కటే ఈ హైకూల అనుభవాన్ని పట్టిస్తుంది.

17వ శతాబ్దంలో హైకూ కవితా పితామహుడగు జపనీయ కవి 'ఒషో' ప్రసిద్ధ హైకూ గమనించండి.

"ఎండిపోయిన కొమ్మమీద
కాకి ఒంటరిగా కూచుంది
చలికాలపు సాయంత్రం"

ఈ పదచిత్రంలో ఇచ్చిన మూడు వస్తువులూ - ఎండిపోయిన కొమ్మా, ఏకాకి కాకి, చాలికాలపు సాయంత్రం ఒకే రకమైన అనుభూతిని ప్రదర్శిస్తున్నాయి. ఈ మూడు మూర్తమైన వస్తువులే. ఆ హైకూలోని చలికాలం సాయంత్రపు ఒంటరితనపు దిగులుని అను

భూతించగలుగుతున్నాం. ఇది వేరేవిధంగా అంటే వట్టి బౌద్ధిక ప్రక్రియల ద్వారా సాధ్యం కాదు. ఇది ప్రత్యక్ష ఇంద్రియక అనుభూతి. ఇది ఆత్మాశ్రయం కాదు. మనస్సూ, వస్తువూ రెంటి కలయిక వల్ల పుడుతుంది.

హైకూ మూడు పాదాలలో పదిహేడు 'మాత్రలు' (సిలబుల్స్) కలిగిన త్రిపద. మొదటి పాదంలో ఐదు, రెండో పాదంలో ఏడు, మూడో పాదంలో ఐదు చొప్పున మాత్రలు ఉంటాయి.హైకూ 5-7-5 అక్షరాల నియమం. తెలుగులో పాటించడం సాధ్యంకాదం. జపనీయ భాషలో ఏకవర్ణ పదాలెక్కువ. తెలుగులో బహువర్ణ పదాలు ఎక్కువ కనుక జపనీయయ భాషలో చెప్పినట్లు 17 వర్ణాల నియమములు తెలుగులో అనుసరించడం కాకుండా కొంత వెసులుబాటుతో రాస్తున్నారు.

హైకూ అనేది పద్యం కాదు అది సైగచేస్తున్న చెయ్యి, సగం తెరిచిన ద్వారం, శుభ్రంగా తెరిచి పెట్టిన అద్దం. ప్రకృతికి తిరిగి వెళ్ళే మార్గం. మన సహజమైన,స్వచ్ఛమై తత్వానికి తిరిగి వెళ్ళి చూసుకునే మార్గం. ఇంకోలా చేప్పాలంటే బైట కళ్ళు మూసుకుని లోపల కళ్ళు తెరిస్తే హైకూ దర్శనం జరుగుతుంది.

'జెన్' అనేది ఒక జీవిత పద్ధతి. ఈ తాత్విక వైఖరి జపాన్ జాతి జీవనంలో గొప్ప మార్పు తీసుకువచ్చింది. ఒక మహత్తరమైన సంస్కృతిని సృష్టించింది. సామాన్య జనం యొక్క మనస్తత్వాన్ని కూడా సున్నిత పరుస్తుంది. ఒక జాతిని సౌందర్య ఆరాధకులుగా మలుస్తుంది. అదీ హైకూ యొక్క శక్తి.

జపాన్ దేశంలో మూడు వందల సంవత్సరాల నుండి పండిత పామర రంజకమై విలసిల్లుతున్న ప్రక్రియ హైకూ. ఎజ్రాపౌండ్ మొదలైన ఇమేజిస్టు కవులనూ ఈ ప్రక్రియ ప్రభావితం చేసింది. ఠాగూరు రాసిన "ఫైర్ ఫైల్స్"లో హైకూ ఛాయలను గమనించవచ్చు. జపాన్ భాషలో ధ్వనిసంకేతాన్ని 'ఓంజి' అంటారు. హైకూకు పూర్వం ఉన్న జపాన్ కవితా ప్రక్రియ "టంకా" ఏడుపాదాలలో ఉండి 5-7-5-7-7 ఓంజి ల చొప్పున ఉంటాయి.ఒషో మొదటగా 5-7-5 లను తీసుకుని హైకూగా మలిచాడు. దానికి అతను పెట్టిన పేరు "హొక్కు". హొక్కు అంటే 'ఆరంభకవిత' అని అర్థం. తర్వాత 'మసవొకషికి' అనే కవి 'హొక్కు' అనే పదాన్ని 'హైకూ'గా మార్చాడు.

పదిహేడు ఇంగ్లీషు వర్ణాలు గానీ, తెలుగు పదిహేడు అక్షరాలు గానీ జపాన్ 'ఓంజీ' లతో సమానంకావు. దీనికి కారణం జపాన్ వర్ణాలు ఏకవర్ణాలు, పదాలు కావటమే. వారికి వ్యక్తీకరణలో వెసులుబాటు ఎక్కువ. ఆ అక్షర నియమం పాటించి హైకూలు చెప్పినవారు తెలుగులో గాలి నారపరెడ్డి, ప్రసాద్, లలితానంద్ లాంటి వాళ్ళు ఉన్నారు. ఇస్మాయిల్ గారు దానికి వెసులుబాటు ఇచ్చి రాసి మెప్పించాడు.వర్ణ నియమం వున్న కవితా ప్రక్రియగా హైకూను నిలిపేది వ్యక్తీకరణ పద్ధతి మాత్రమే. ఇదే హైకూలో కీలక మైనది. హైకూ అంటే దృశ్యానుభమే, దృశ్యభావ చిత్రం మాత్రమే. కనిపించిన దేనినైనా, ఎలాగైనా చెప్పడం కాదు.కవికి విశిష్ట దృష్టికోణం ప్రధానం.

"బోటుని
దాని నీడకు కట్టేసి
పడవ సరంగు వెళ్ళిపోయాడు" (ఇస్మాయిల్)

"ఖాళీ పాత్ర
శూన్యానికిజ
ఆకారమిస్తూ" (లలితానంద్)

కేవలం ఇందులో చూపిన దృశ్యాలు మాత్రమే ప్రధానం కాదు. ఈ సంకేతాల్లోని తాత్వికమైన అంశాల్లోకి జొరబడాలి. జీవితంలోకి తొంగి చూడాలి. ప్రస్తా వించుకున్నట్లు లోపలి కన్ను తెరుచుకోవాలి. ఊహలను ఆజ్ఞాపింపజేసే దృశ్యాలు, ధ్వనులు, వాసనలు, నిత్య జీవిత సన్నివేశాలు హైకూకు ప్రధానం కనుక వీటికీ వ్యాఖ్యానాలు చెప్పితే సులువుగా అర్థం కావు. అది ఎవరికి వారు విడమరచుకొని అనుభవించుకోవలి.

ఒక భావచిత్రం ద్వారా సముద్రమంత భావాన్ని చెప్పగలగితే అది మంచి హైకూ అని గుర్తుపెట్టుకోవాలి.

పాఠకుడిలో తటాలున హృదయం వికసించిన లేదా మేలుకున్న అనుభవం హైకూ ఇస్తుంది.

"రైలుకు ముందే
మనసు పరుగు
ఆమెను చూడాలని"

"పొలం గట్టుపై
కాకుల క్యూ
నల్లంచు పచ్చచీర"

"మండుటెండలోనూ
చల్లగాలిజ
అమ్మ లాలన"

"హిమాలయాలు
మార్మిక పరిమళాలు వీచే
మల్లెపూలు"

"పిల్లలు
కేరింతల వర్షం
ఆకాశం తడిచింది"

వంటి హైకూలు గమనిస్తే హైకూలు తెలుగులో గాఢమైన ముద్ర ఎలా వేశాయోతెలుస్తుంది.

తెలుగు సాహిత్యంలో తనదైన ముద్ర వేసుకున్న హైకూలను అనేక మంది కవులు స్పృశించారు.1991లో పెన్నా శివరామకృష్ణ ' రహస్యద్వారం ' పేరుతో తొలి తెలుగు హైకూ కవిత్వ సంపుటిని తీసుకవచ్చాడు. "చినుకుల చిత్రాలు" (2000),2003 లో ర్యాలి ప్రసాద్ "రాలిన పూలు"ప్రచురించాడు. పెన్నా శివరామకృష్ణ 2006 లో రెండు హైకూ సంకలనాలను కూడా ప్రచురించాడు. ప్రపంచంలోని, భారతదేశంలోని వివిధ భాషలలో వచ్చిన కొన్ని హైకూలను తెలుగులోనికి అనువదించి "దేశదేశాల హైకూ" (పాలపిట్ట బుక్స్ ప్రచురణ, 2009) అనే మరో అనువాద రచనను కూడా పెన్నా శివరామకృష్ణ వెలువరించాడు. "ప్రపంచ వ్యాప్త కవితా ప్రక్రియ హైకూ", "హైకూ - స్వరూప స్వభావాలు" అనే శీర్షికలతో పెన్నా శివరామకృష్ణ రాసిన రెండు వ్యాసాలు కూడా "దేశదేశాల హైకూ" పుస్తకంలో ప్రచురింపబడినాయి. 1994లో గాలి నాసరరెడ్డి జపాన్ హైకూలను తెలుగులోకి అనువదించారు. ప్రస్తుతం తలతోటి పృథ్విరాజ్ ' ఇండియన్ హైకూ క్లబ్ ' ని స్థాపించి ఈ ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించి, విరివిగా రాస్తున్నారు. హైకూ సంకలనాలు, అవార్డులు ప్రదానం చేస్తున్నారు. బి.వి.వి. ప్రసాద్, ర్యాలి ప్రసాద్, లలితానంద ప్రసాద్, వెంకటరావు, హైకూ వరలక్ష్మి మొదలగు తెలుగు కవులు హైకూలు రాస్తున్నారు. హైకూలపై అనేకపరిశోధనలుకూడాజరిగాయి.వాటిలోకొన్ని

- తెలుగు హైకూ - ఒక పరిశీలన (2007-టియూ) - ఎన్. సత్య శ్రీనివాసు
- మినీ కవిత నిర్మాణ శిల్పం భావాభివ్యక్తీ (1986-హెచ్ సియూ) - ఎం.చంద్రిక
- మినీ కవితా ప్రయోజనం (1990-ఓయూ) - కె.విజయ్ కుమార్
- ఆధునిక తెలుగు లఘు కవితలు (2000-2006) - టి.సురేష్ (2010- హెచ్ సియూ)

ఈ మధ్య తెలుగు సాహిత్యంలో కొత్త కొత్త ప్రక్రియలు వచ్చాయి. అయితే కళాత్మకమైన హైకూలు రాయగలిగే వారు తక్కువ అవుతున్నారు. హైకూలపై దృష్టి పెట్టి ఈ ప్రక్రియను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు కవుల ముందుకురావాలి.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253

UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# అల్లం రాజయ్య కథలు - ప్రజా రాజకీయాలు

- *గంధసిరి రాజేష్*, తెలుగు విభాగం, కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్.

తెలుగు సాహిత్య లోకానికి, ముఖ్యంగా తెలంగాణ సమాజానికి అల్లం రాజయ్య పరిచయం అక్కరలేని సుప్రసిద్ధ రచయిత. 1970 నుండి 2000 వరకు సామాజిక పరిణామాలతో మూడు దశాబ్దాలుగా తెలంగాణ సమాజ చలనశీలత ప్రతిబింబాలుగా శక్తివంతమైన కథలను, నవలలను వెలువరించిన సృజనశీలి.

అల్లం రాజయ్య కరీంనగర్ జిల్లా మంథని తాలుకా లోని గాజులపల్లిలో 1952 జూన్ 5 వ తేదిన బుచ్చమ్మ, నర్సయ్య దంపతులకు జన్మించాడు. వీరిది మధ్య తరగతి వ్యవసాయిక కుటుంబం. అల్లం రాజయ్య గాజులపల్లిలో, తన అమ్మమ్మ ఊరైన వెన్నంపల్లిలో ప్రాథమిక విద్యను, హెచ్.ఎస్.సి. మంథని హైస్కూల్లో, బియస్సి వరంగల్ లో చదువుకున్నారు. మంథని పెద్ద టౌన్‌లో అగ్రకుల బ్రాహ్మణుల ఆధిపత్యం ఎక్కువ. తమను తక్కువ జాతి వారిగా, శూద్రులుగా చూడడం, జంతువులుగా ఈసడించుకోవడం, దళితులను అంటరానివారిగా చూడడం రాజయ్య అనుభవంలోకి వచ్చాయి. ఈ పరిస్థితుల నుండి జీవితంలోని అసమానతల గురించిన ఆలోచన ప్రారంభం అయింది. స్కూల్లో చదువు ఒకరకమైన జ్ఞానం, చూస్తున్న సమాజం ఒకరకమైన జ్ఞానం, పుస్తకాల ద్వారా వచ్చే జ్ఞానం ఇంకొక రకం. ఈ మూడింటి మధ్య సంఘర్షణ నుండి ఉన్న స్థితి బాగాలేదు అనే ఆలోచనలు చాలా ఎక్కువగా ఉండేవి. ఉన్న స్థితి మారాలి అన్న తపన పెరిగింది. ఆ తపన నుండి సాహిత్య సృజన మొదలైంది. అతను 8 వ తరగతిలో ఉన్నప్పుడు తొలి ఏకాదశి పండుగను గూర్చి "ఎందుకొచ్చినవ్ ఏకాదశి" అంటూ పండుగరోజు కూడా పిండి వంటలు చేసుకునే ఆర్థిక స్థోమత లేని వారికి పండుగ ఎక్కడుంది అని ఆ కథలో వివరించాడు.

తెలంగాణ రైతాంగ ఉద్యమం, సింగరేణి గని కార్మికోద్యమం, గిరిజన ఆదివాసి విప్లవోద్యమం, నక్సల్బరీ, శ్రీకాకుళ ఉద్యమాలు, దొరతనం, దోపిడీ, పీడనలు, వివక్షతలకు వ్యతిరేకంగా పల్లె ప్రజల తిరుగుబాటు మొదలైన ప్రజా ప్రతిఘటన ఉద్యమాలతో మమేకమై ఎదిగిన అల్లం రాజయ్య ఎనమిది నవలలు, వందకు పైగా కథలు, నాటకాలు, కవితలు, పాటలు, వ్యాసాలూ రాసారు.

వ్యాస పరిమితి దృష్ట్యా ప్రజా పోరాటాలను ప్రతిఫలించిన అల్లం రాజయ్య కథల్లో కొన్నింటిని పరిచయం చేయటం ప్రస్తుతం నా వ్యాసం ప్రధానోద్దేశం.

## అల్లం రాజయ్య కథలు :

అల్లం రాజయ్య కథా ప్రస్థానం 'శివసత్తి - శక్తి' అనే కథతో మొదలైంది. తెలంగాణాలో వట్టికోట ఆళ్వారు స్వామి తరువాత సజీవమైన చరిత్రకు అక్షరరూపం ఇచ్చి సృజనాత్మకత సాహిత్యరూపంగా మలచిన కథల శిల్పి రాజయ్య.

ఆయన కథలు గ్రామీణ దోపిడి, అణచివేత అసంబద్ధ సంబంధాలు, ప్రజాపోరాటాల, అమానవీయ, అప్రజాస్వామిక సంఘటనలకు చారిత్రక సాక్ష్యాలు. అంతేకాదు అవి అడవి పొడగున పరుచుకొన్న మట్టితీగల రక్త సిందురాలు. అక్షరాల్ని తూటాగ పేల్చిన అనుభవాల లావాల అగ్నికణాల రక్త జలపాతాలు. అల్లం రాజయ్య ఒక శ్రమజీవి, ఒక ఉద్యమకర్త, పీడిత జనం తరుపున కలం పట్టిన గొప్ప కథకుడు. 30 ఏండ్లపాటు ఉదృతంగా రచనోధ్యమాన్ని భుజానికెత్తుకున్న అలుపెరుగని కలం యోధుడు.

1974 సమయంలో పూర్తిగా గ్రామీణ సంబంధాలు, దోపిడి సంబంధాలు ఉన్నాయి. కనుక వాటిని మార్చక

తప్పదు అన్న అవగాహనకు వచ్చాడు. ఈయన మంచిర్యాలలో ఉత్తర తెలంగాణా వ్యవసాయ విప్లవోద్యమ నిర్మాణానికి, ఇదే సమయంలో "జగిత్యాల జైత్ర యాత్రకు" భూమిక విధిని అల్లం రాజయ్య చేపట్టాడు. నాడు దేశంలోనూ, మన రాష్ట్రంలోను వైరుద్యాలన్నింటిలో ప్రధానమైంది భూస్వాములకు, రైతాంగానికి మధ్య గల వైరుద్యం. ఈ ఫ్యూడల్ వర్గానికి ఇతర సామాన్య ప్రజానికానికి మధ్య ఉన్న వైరుద్యం మూలంగా 1970 తర్వాత వచ్చిన రైతాంగ ఉద్యమాలు, ప్రజాపోరాటాలు అల్లం రాజయ్య రచనలకు వస్తువులయ్యాయి.

"అల్లం రాజయ్య కథల, నవలల ఆధారంగా 1970 నుంచి 2000 దాకా సాగిన తెలుగు సమాజ చలనాన్ని, కనీసం తెలంగాణ సామాజిక చలనాన్ని రచించవచ్చు. లేదా ఆ కాలపు తెలుగు సమాజ చరిత్ర రచిస్తూ దాదాపు ప్రతి ప్రధాన ఘట్టానికీ అల్లం రాజయ్య కాల్పనిక రచన నుంచి ఉదాహరణలు ఇవ్వవచ్చు" అనే ఎన్. వేణుగోపాల్ గారి అభిప్రాయాన్ని అనుసరించి మూడు దశాబ్దాల తెలంగాణా సామాజిక, రాజకీయ పరిస్థితులను తెలుసు కోవడానికి అల్లం రాజయ్య గారి కథలు తోడ్పడ్డాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.

గొపిల్లను కాజేయడానికి వాచార్ సింగం, ఓదెలు చౌకిదార్ చేసిన విఫలయత్నం "శివసత్తి- శక్తి" కథ ఇతివృత్తం. గ్రామీణ జీవితంలో స్వేచగా జీవించే ఒక అత్యంత నిరుపేద అయిన ఒక గొల్లకులానికి చెందిన కత్తేరశాల అనే మేకల కాపరి తనకున్నరెండు మేకలను రక్షించుకోవడానికి పడిన తాపత్రయం, నిరు పెదకున్న కొద్దిపాటి జీవన ఉపాధి అయిన మేకలను కొల్లగొట్టే ప్రభుత్వ చట్టాలు, అటవీ అధికారుల దోపిడి విధానాలు ఈ కథలో వివరించారు రాజయ్య.

స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన ప్రజాస్వామ్య యుగంలో కూడా భూస్వామ్య దోపిడి ఎలా కొనసాగుతున్నదో, దోపిడి విధానాలను ఎంత కరంగా అమలు చేసే వారో "ఎదురుతిరిగితే" కథ తెలియజేస్తుంది. ఈ కథను పరిశీలించినట్లయితే ముఖ్యంగా మూడు అంశాలు నిరూపణకు వస్తాయి.

**భూస్వామ్య - వ్యవసాయ సంబందాలు :**

ఈ కథలో బొత్తాకొంరడు,లింగడు, కర్రేలింగాడు దొరపొలానికి నీరు పెట్టే పాలేర్లు. భూస్వాముల పంట పొలాలకు నీరు పెట్టే నీరటి కాండ్ల జీవిత సమస్యలను, వారి దుర్భర వ్యధా జీవితాలు ఎలా ఉండేవో తెలిపాడు.

**మాదిగల జీవితం-వైరుధ్యాలు :**

శ్రామికులంత మాదిగలు. శ్రమ పట్ల, శ్రమ చేసే మాదిగల పట్ల పెత్తందార్లలో చులకన భావం ఎలా ఉండేదో ఈ కథను బట్టి గ్రహించవచ్చు.

ఈ కథలో రెండు వర్గాలకు చెందిన స్త్రీలు మనకు కనిపిస్తారు. దళిత పేద వర్గానికి చెందిన గట్టు మల్లి, పోషి, మల్లమ్మ, భూస్వామ్య వర్గానికి చెందిన నర్సయ్య పటేలు భార్య రామక్క ధనిక స్త్రీ.

తన సమస్యలను ఎదురించి నిలబడినవాడే నిజమైన హీరో అని తెలిపిన కథ "హీరో". ఈ కథ ఉత్తమ పురుషలో చెప్పబడింది. రాయపోసడు ఈ కథలో ప్రధాన పాత్ర. బక్కచిక్కిన మూడడుగుల పదేళ్ళ పిల్లగాడు రాయపోసడు. పటేల్, దొర దగ్గర బర్లు కాసేవాడు. ఒకరోజు బర్లు,లేగలు మక్కచేనులోకి వెళ్ళినందుకు దొర తెల్లజోన్న కర్ర పికి రాయపోసని వెన్నుమొత్తం కమిలి పోయేట్లు కొడుతాడు. దీనికి ప్రతీకారంగా రాయపోసడు మట్టిపెల్లను తీసుకొని పటేల్ తలను గురిచూసి కొట్టాడు. పటేల్ తల పగిలింది.ఈ విధంగా చిన్నతనంలోనే పటేల్ను ఎదురించినందుకు రాయపోసన్ని రచయిత హీరోగా చిత్రించాడు. అణగారిన వర్గాల పిల్లలు తమ బాల్యాన్ని దొరల దగ్గర తాకట్టు పెట్టి జీతం ఉంది గొడ్డు చాకిరి చేసిన దొరల క్రౌర్యాని ఎలా బలయ్యేవారో వివరించాడు రాజయ్య. అంతే గాక రాయపోసాని తిరుగుబాటు ద్వారా వైయక్తిక వ్యక్తి చైతన్యాన్ని కాంక్షించాడు.

ఒక పెద్దింటి పెళ్ళికి హాజరైన పేదపిల్లల ఆలోచనలు ఏ విధంగా ఉంటాయో, చిన్నపిల్లల మనసులలో కూడా

ఏ విధంగా వర్ణ స్వభావం పాతుకొని ఉంటుందో, అప్పుడప్పుడె బీజరూపంలో తలెత్తుతున్న తిరుగుబాటు తత్త్వం ఎలా ఉంటుందో "కుర్చీ" కథలో తెలుసుకోవచ్చు. ఈకథలో ప్రధానపాత్ర సాంబడు. వాళ్ళ తల్లిదండ్రులు పనిచేసే యజమాని చిన్నకూతురు పెళ్లి చూడటానికి సాంబడు అక్కడికి వెళతాడు. అక్కడ ఉన్నటువంటి కుర్చీలో కుర్చోవాలనే కోరిక సాంబనిలో ఉంటుంది. కోరిక మేరకు యజమాని కుర్చీలో కూర్చుంటాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన దొర మనమరాలు సాంబడు కుర్చీలో కూర్చోవడం చూసి నల్లబూటుతో కొడుతుంది. దానికి ప్రతీకారంగా సాంబడు కుర్చీలో మలవిసర్జన చేసి ప్రతీకారం తిర్చుకుంటాడు. ఈ కథలో సాంబడి ప్రతీకారం కూడా వ్యక్తి చైతన్యమే.

30 సంత్సరాలైన పెళ్లి కాని యువతీ భారతి. భారతి దొరబిడ్డ. ఆమె చిన్నప్పటినుండి తండ్రి చేసే ఆకృత్యాలు చూసిచూసి విసిగి పోయింది. దొరగారి మూడంతస్తుల మేడలో పంజరంలోని చిలుకలా తన జీవనం ఇట్ల ఎన్నిరోజులు వెళ్ళదియాలో అన్న తీవ్రమయిన మానసిక వేదనతో తనలో తానే మాట్లాడుకోవడంగా ఈ కథంతా నడుస్తుంది. భూస్వామిక సంబంధాలలో స్త్రీలు పంజరం లోని చిలికవలె స్వేచ్ఛ లేకుండా ఉన్నారని తెలియ జేస్తుంది ''చిలుకా!నువ్వెటు వెళ్ళావు'' కథ. నాటి సమాజంలో పేద వర్గాల స్త్రీలకే కాదు, భూస్వామ్య ధనిక వర్గాల స్త్రీలకు తమ జీవితాలు తాముగా జీవించే స్వేచ లేదనే విషయాన్ని వెల్లడిస్తున్నది ఈ కథ. దుర్భరమైన దోపిడి సంబంధాల నుండి శ్రామికులకు ,గృహహింస నుండి స్త్రీకి విముక్తి అవసరమని చెప్పిన కథ ఇది.

ఒక విప్లవ కారుని లాకప్ జీవితం ఎంత చిత్ర హింసలతో కూడి ఉంటుందో గురువయ్య అనే కాని స్టేబుల్ తన వృత్తి రీత్యా తన కళ్ళ ముందు జరుగుతున్న హింసకు ఏ రకమైన సంఘర్షణకు లోనయ్యాడో, ఉద్యమకారుల పట్ల పోలీసుల క్రూరత్వం ఎంత అమా నుషంగా ఉంటుందో "మనుషులవేట" కథ తెలియ జేస్తుంది. అధికార పోలీసుల వ్యవస్థ స్వభావం, పోలీసు వ్యవస్థలో కింది స్థాయి ఉద్యోగుల స్థితిగతులు. అనధికార ఉద్యమకారుల జీవితాలు అనే ప్రధానమైన అంశాలను రచయిత ఈ కథలో చిత్రించారు.

వ్యక్తిగత తిరుగుబాటు నుండి సాముహిక తిరుగు బాటుకు ప్రజలు చైతన్యవంతులై, సంఘం నిర్మాణం చేసుకుంటూ తమ సమస్యలు తామే పరిష్కరించుకోవడం "సంఘం" కథలో ప్రధానాంశం. చావు కూడా బ్రతుకు కంటే విలువైన త్యాగంగా విప్లవోద్యమంలో అమరుడైన స్నేహితుని తల్లిదండ్రులకు, భార్యకు అతని మరణం గురించి తెలియపరచటం ఎంత మానసిక క్షోభకు గురిచేస్తుందో ఈకథ ద్వారా వివరించారు రాజయ్య.

భూస్వామ్య, పీడన స్త్రీల పట్ల భూస్వాముల అత్యా చారాలు, ప్రభుత్వ సంపదను ఉన్నత వర్గాలు దోచుకునే విధానాలు, దాని వలన సామాన్య ప్రజల దారుణమైన జీవన విధ్వంసం మొదలైన అంశాలను "ముసురు" కథలో గమనించవచ్చు.

సింగరేణి కార్మికుల జీవితాలను, ఆ జీవితాలలోని ఆర్థిక స్థితిగతులను, విధి నిర్వాహణలో జరిగే ప్రమాదాలను, హక్కుల కోసం పోరాడేతే ఎదురయ్యే నిర్బంధాలను ప్రతిబింబించిన కథ "రాజీ".

అల్లం రాజయ్య తన కథలలో ప్రధానంగా భూస్వామ్య, పెట్టుబడిదారులు గ్రామీణ ప్రాంతాలలోని శ్రామికులను అణగారిన వర్గాల ప్రజలను ఎలా పట్టిపిడిస్తున్నారో తన కథల ద్వారా వివరించి ప్రజలను చైతన్యపరచారు. " రాజయ్య గారి నవలల గురించి వ్రాయడమంటే తెలుగు సమాజం... ఇంకా నిర్దిష్టంగా చెప్పాలంటే ... తెలంగాణ చరిత్రను చెప్పడమే. ఇది గత మూడు నాలుగు దశాబ్దాల చరిత్రయే కాక రాబోయే కాలపు భవిష్యత్ చరిత్ర కుడా. గతాన్ని చదవడమంటే భవిష్యత్ ను సందర్శించడమే. ఈ రచనల్లో చరిత్ర, సాహిత్యం ఒకదానితో ఒకటి ముడిపడి ముందుకు

సాగాయి" అని జి. హరగోపాల్ గారు రాజయ్య గారి నవలల గురించి చెప్పిన మాటలు రాజయ్య కథలకు కూడా వర్తిస్తుంది.

అల్లం రాజయ్య కథలు ఊహల్లో పుట్టి , ఆకాశ విహారాలు చేసినవి కావు. రాజయ్య కథలు ప్రజా పోరాటాలు చిందించిన నెత్తురులో, శ్రమజీవుల చెమట ధారలో, బడుగు జీవుల కన్నీటి కాలువలు పారిన తెలంగాణ మట్టిలో పుట్టినవి. రాజయ్య కథల్లోని ఇతివృత్తాలు సమకాలీనత నుండి తీసుకోబడ్డాయి. ప్రతీ కథ వెనుక ఒక నిర్దిష్టమైన సంఘటనలు ఉన్నాయి. కనకనే రాజయ్య కథలు ఆనాటి సామాజిక పరిస్థితులు ప్రజలకు అర్థమయ్యేలా చేసాయి. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మానవ హక్కులకు పొంచి ఉన్న ముప్పులకు, పరిస్థితులకు ప్రతిబింబాలుగా నిలిచాయి. తెలంగాణ ప్రజల నిజ జీవితాలు, దోపిడీ, పోరాటాలు, ప్రతిఘటనలు, సమస్యలను, ప్రతి సంఘటనలను నిజాయితిగా, బాధ్యతాయుతంగా తన కథల్లో ప్రతిఫలింప చేసి సమాజాన్ని చైతన్యపరచారు అల్లం రాజయ్య.

★★★

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# నెల్లూరు జిల్లా డప్పుల విన్యాసం

– కె.వి. రమేష్ బాబు, పరిశోధక విద్యార్థి, ప్రాచ్యపరిశోధన సంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

ఈ తప్పెట్ల ఆటనే నెల్లూరు జిల్లాలో డప్పునృత్యం అనికూడా అంటారు. ఈ కళారూపాన్ని ఈ జిల్లాలో తిరునాళ్ళలో, జాతర్లలో, ఉత్సవాలలో, ఊరేగింపులలో ప్రదర్శిస్తారు. తప్పెట అనే పదం నెల్లూరు జిల్లాలో కనిపిస్తుంది. ఈ తప్పెటను మాదిగలు ఎక్కువగా వాయిస్తుంటారు.

పల్లెల్లో ఏదైనా ఒక విషయాన్ని ప్రజలందరికీ చెప్పాలంటే తప్పెట తీసుకుని ఊరంతా దండోరా వేస్తారు. తిరునాళ్ళకు జాతర్లలో ఎక్కువగా తప్పెట్లను లయబద్ధంగా వాయిస్తారు. దీని శబ్దం, లయ మనిషికి తెలియకుండానే గంతులు వేయిస్తుంది.

నెల్లూరు జిల్లాలో ఈ డప్పుల వాయిద్యంతో యల్లాయపాళెం గ్రామంలో పేరు గాంచిన రాష్ట్రస్థాయి కళాకారులున్నారు. ఒకప్పుడు సాధారణంగా ఈ జిల్లాలో ప్రతి గ్రామంలో జాతర్లకు, పెళ్ళిళ్ళకు, తిరునాళ్ళకు ఆనవాయితీగా డప్పు వాయించేవాళ్ళు. 1974-75 ప్రాంతంలో యల్లాయపాళెం గ్రామంలో వడ్లమూడి పెదరాఘవయ్య గారి కుమారుడు చనిపోయారు. ఈయన మిత్రుడు జక్కా వెంకయ్యగారు. రాఘవయ్య గారి కుమారుని అకాల మరణంతో గ్రామం అంతా విషాదంలో ఉంది కనుక ఆ బాధనుంచి ఉపశమనం పొందేందుకు ఏదో ఒక జానపద కళను తీసుకువచ్చి ఆ గ్రామంలో నేర్పిస్తే బాగుంటుందని ఆలోచించి కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం నుంచి బసవయ్య అనే ఆయనను తీసుకువచ్చి డప్పు వాయిద్యంలో శిక్షణ ఇప్పించాడు. ఇక అప్పటినుంచి అందరు అనగా ఇరవైమంది నుంచి ముప్పైమంది దాకా యూనిఫాం లాగా ఒకేరకమైన దుస్తులు వేసుకుని ఏ గ్రామంలో చిన్న కార్యక్రమం జరిగినా ఈ ఊరునుండి వెళ్ళి డప్పుల ప్రదర్శన ఇచ్చేవారు అగ్రభాగాన. ఎంతో నైపుణ్యంతో నేర్చుకున్న వీళ్ళు డప్పుల వాయిద్యంలో మంచి పేరుప్రతిష్టలు సంపాదించుకున్నారు. అనతికాలంలోనే అప్పటికే డప్పుల వాయిద్యం అంటే యల్లాయపాళెం అని పేరు మారుమ్రోగిపోయేది. అంత గొప్పగా ప్రదర్శించేవారు. 1990లో నెల్లూరు జిల్లాకు వచ్చిన అప్పటి మన రాష్ట్ర గవర్నరు కుమిత్ మన్‌జోషి గారు నెల్లూరులోని కస్తూరిభా కళాక్షేత్రంలో వీరి ప్రదర్శన చూసి నటరాజన్ అనే అవార్డు వడ్లమూడి రాఘవయ్య గారికి ఇచ్చారు. వడ్లమూడి రాఘవయ్య గారు తన శిష్యులను వ్యసనాలకు దూరంగా ఉంచి మంచి కళాకారులుగా తీర్చిదిద్దారు. అందులో తల్లు శీనయ్య ఒకడు. తరువాత ప్రొద్దుటూరు నుంచి చంటెయ్య అనే గురువును తీసుకువచ్చి కొంతకాలం నేర్చుకున్నారు. ఆయన తరువాత గుంటూరు జిల్లానుంచి మన్నెపల్లి పాములు అనే అతనిని తీసుకువచ్చి ఒక నెల రోజులు నేర్చుకున్నారు. ఆయనకు డబ్బులు ఇచ్చే సమయంలో రేడియో కేంద్రంలో ఉన్న డైరెక్టర్ గారిని కె.విశ్వనాథ్ నెల్లూరుకు వచ్చి తన సినిమాలోకి జానపద కళాకారులు కావాలి అని అడుగ్గా ఆయన యల్లాయపాళెం అనే ఒక గ్రామం ఉంది. ఆ ఊరిలో మంచి కళాకారులున్నారు. పాటలు బాగా పాడతారు డప్పులు బాగా వాయిస్తారు. అన్నిరకాల కళాకారులున్నారు అని విశ్వనాథ్ గారికి చెప్పారు. అప్పుడు విశ్వనాథ్ గారు యల్లాయపాళెం గ్రామానికి ఒక వ్యాను పంపి కళాకారులు కావలి ఆర్డీవో ఆఫీసుకు రావలసిందిగా కోరారు. అప్పుడు ఈ గ్రామం నుంచి కొందరు వెళ్ళారు. ఆర్డీవో ఆఫీసులో వీళ్ళను ఈ కళ ప్రదర్శించమని వారిలో కొంతమందిని 'సూత్రధారులు' సినిమాలోకి ఎంపిక చేసుకున్నారు. ఈ సినిమా షూటింగులో భాగంగా వీళ్ళు అన్నమయ్య దేవాలయం అన్నవరంలో వారం రోజులు ప్రదర్శించడం జరిగింది.

1993లో ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం పణిదం గ్రామంలో రాష్ట్రస్థాయి డప్పుల శిక్షణ కార్యక్రమం పెట్టింది. ఆ శిక్షణకు నెల్లూరు జిల్లా నుంచి యల్లాయపాళెం గ్రామానికి చెందిన తల్లు శీనయ్య గురువుగా ఎంపికై ఎనభై మంది కళాకారులకు అక్కడి కళాశాలలో ఒక నెల పదిహేను రోజులు శిక్షణ ఇచ్చాడు. తమిళనాడు, కడప, కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలో ఇప్పటికి శిక్షణ ఇస్తున్నారు. అణగారిన ఈ డప్పు కళకు ఒక డ్రస్‌కోడ్ పెట్టుకుని 2016 మార్చి 24న డప్పు కళాకారుల సంఘం ఏర్పాటు చేయబడింది. నెల్లూరు జిల్లాలో జిల్లా కార్యదర్శిగా శీనయ్య ఎంపిక అయ్యారు. ఇది ఈ జిల్లాలో డప్పుల వాయిద్యం మొదలైనటువంటి నేపథ్యం.

నెల్లూరు జిల్లాలో డప్పుల తయారీ విధానాన్ని గమనిస్తే ఈ డప్పులను పూర్వకాలంలో గంగిరేని, వేప, పెద్దరేగి లాంటి చెట్లకొయ్యలలో తయారు చేసేవారు. మొదట ఆ కొయ్యలను తీసుకువచ్చి గ్రామాలలో ఉండే కొలిమోళ్ళ దగ్గర ఇస్తారు. వాళ్ళు వాళ్ళ దగ్గర ఉండే బాడిసె, ఉలితో కొయ్యలను వంకరగా నాలుగు ముక్కలను చేస్తారు. వాటిని గుండ్రంగా పెట్టి అలిమేను గిన్నెలతో అతికిస్తారు. రెండు అడ్డవేళ్ళ వెడల్పు మూడు అంగుళాల పొడవు చేసి దానిని శీలలలో బిగించివేస్తారు. చనిపోయిన పశువుల దూడల చర్మాలు తీసుకువచ్చి అవి నాన బెడతారు. చింతగింజలు దంచి అన్నంలో ఉడకేసి ఆ తర్వాత బాగా నూరి ఆ బందనాన్ని తీసి కొయ్యకు పూసి చర్మాన్ని అతికించి తాళ్ళతో ఆ పక్క ఈ పక్క బాగా లాగి బరువుపెడతారు. వారం పదిరోజులు ఎండపెడతారు. ఆ తరువాత ప్రోగ్రాంకు వెళ్ళాలనుకున్నప్పుడు ఈ డప్పును సెగ చేయాలి. గడ్డి తాటాకులతో అలా వేడి చేసినప్పుడు మంచినాదం వస్తుంది. మనకు కావాల్సిన నాదం వచ్చేంతవరకు కాసుకోని ప్రదర్శనకు తీసుకెళతారు. ఆ శబ్దం రెండు మూడు గంటలదాకా ఉంటుంది ఆ సెగవల్ల. మళ్ళీ తగ్గిపోతుంది. తగ్గినప్పుడు మళ్ళీ సెగ పెట్టుకోవాలి. డప్పు నేర్చుకోవాలంటే కనీసం 30 మంది ఉండాలి. దీనిని ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా నేర్చుకోవచ్చు.

డప్పు నేర్పే క్రమంలో గురువు మొదటిరోజు ఒక పాటం నేర్పిస్తారు. దాన్ని ఆదితాళం అంటారు. అది ఎలా ఉంటుందంటే "జాంతాక్ తాక్ తాక్ జాంతాక్ తాక్ తాక్ జాంతాక్ తాక్" దీన్ని మొదటి పాటం అంటారు. దీనిలో మూడురకాల అడుగులు ఉంటాయి. ఈ పాటం నేర్చుకునే వాళ్ళందరికి చెప్పి వాళ్ళచేత వాయింపచేస్తారు. వాళ్ళందరు ఇది నేర్చుకున్నప్పుడు అడుగులు నేర్పిస్తారు. ఈ డప్పు వాయిద్యంలో 15 రకాల పాటలు ఉంటాయి.

జాంతాక్ తాక్ తాక్ జాంతాక్ తాక్ తాక్
జాంతతనక్ జాంతతనక్ నాక్ జాంతతనాక్
జగ్గినకక్కం నకాక్ జనన జగ్గినక్కం నకాక్ జనజన
జగ్గి జగ్గి జనకం నకంనాక్ జగ్గి జగ్గి జనకం నకం నాక్
జనాక్ నక్ నక్ జనాక్ నక నక్ జనాక్ నక నక్

దొండాకు, బీరాకు అనేది ఒక పాటం. ఇందులో మరల తొమ్మిది రకాల రథాలు ఉంటాయి. ఈ దొండాకు, బీరాకు పాఠాన్ని జాతర్లలో వీరంగం అంటారు.

దొండాకు బీరాకులో మొదటిపాటం
జగింతనకదిన జగింతనకదిన జగింతనకదిన దిగ్గి దిగ్గి
నాకదిన దిగ్గి దిగ్గి నాకదిన

దీనిని జాతర్లలో వీరంగం అంటారు. ఇది యాదవులు వీరతాళ్ళు వేసేటప్పుడు మాతమ్మలకు, ఆడదేవతలకు ఉత్సవాలు చేసేటప్పుడు ఇది ప్రాధాన్యం కలిగిన వాయిద్యం ఈ వీరంగం. జిగితాక్ జిగితాక్ జిగితాక్ జిగితాక్ జిగితాక్ దీనిని కొంచెం ముందుకెళ్ళి దొండాకు, బీరాకు పాఠంగా మలుచుకుని దొండాక్ దొండాక్ దొండాక్ దొండాక్ బీరాక్ బీరాక్ దొండాక్ బీరాక్ దొండాక్ బీరాక్ అని వాయిస్తారు. దీనిలో తిరునాళ్ళకు సంబంధించిన పాఠాలు మాతలు ఆడే ఆటను చిందరువు అంటారు. ఆ సందర్భంలో వాయించేవి.

జనగిరులు జజ్జినాక్ జనగిరులు జజ్జినాక్ జనగిరులు
జజ్జినాక్ జన - జజ్జినాక్ జన - జగ్‌నాక్
జగ్‌నాక్ జగ్గునాక్ జగ్ నాక్ - జన జగ్ నాక్ జగ్ నాక్
పులివేషాలు సందర్భంలో వాయించే పాతాలు
దిరి గిరి గిన్నక్ దిరిగిరి గిన్నక్ గిరిగిరి గిరిగిరి గిరజ
దిరిగిరిజ - జె జె జె జె జె
జగ్ నక నక జగ్గు నక నక జగ్గు నక జ - జె జె జె
జగ్ నక నక జగ్గునక నక న జ జె జె జె జె - జగ్గనక నక నక
జ జగ్గున నక నకజ

## కర్రసాములో వాయించే పాతాలు :

1. జరిగించక నాక్ జరిగించక నాక్ జరిగించక నాక్ జెజ్జెన జజ్జనజాం త జ్జాంతనకజ
2. తిరిగింతక తాక్ తాక్ తిరిగింతక తాక్ తిరిగింతకతాక్ జె జె జెజ్జన తజ్జాంతనకజ
3. జరిగిం చక నక కరిగించక కనక జరిగించక నక్ కరిగించ కనక
4. జన్నక్ నికనాక్ తన్నక నిక నాక్ జన్నక నికనాక్ తన్నక నికనాక్

ఇలా కొన్ని పాతాలు ఉన్నాయి. డప్పులు వాయిస్తుంటే డప్పుల కనుగుణంగా నైపుణ్యం గల అడుగులు వేస్తారు.

డప్పు విన్యాసాలతో మనుషులపై మనుషులు ఎక్కడం కింద నలుగురు పైన నలుగురు నిలబడి వాయించడం లాంటి విన్యాసాలు ఎన్నో చేస్తారు. సాధారణంగా డప్పు నేర్చుకోవాలి అంటే కనీసం 30 రోజులు పడుతుంది. పాతాలు అడుగులు నేర్చుకుని తిరునాళ్ళకు, జాతర్లకు కళాత్మకంగా వాయించాలంటే సంవత్సరం పడుతుంది.

నెల్లూరు జిల్లాలో ఈ డప్పు కళాకారులు యాల్లాయపాళెంలోనేకాక దామరమడుకు, గూడూరు, ఓజిలి, ముసునూరు, కసుమూరులలో ఉన్నారు.

ఈ విధంగా డప్పు విన్యాసం నెల్లూరు జిల్లా, యల్లాయపాళెం కేంద్రంగా రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందింది.

★★★

# తెలంగాణ గ్రామీణ సమాజం - కుల వృత్తులు

- కె. వెంకటేష్, పరిశోధక విద్యార్థి, తెలుగు విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైద్రాబాద్.

గ్రామాలు కులవృత్తుల వారి సమిష్టి కృషితో నిర్మించ బడిన ఒక స్వయం పోషక వ్యవస్థ. గ్రామాలలో ఉన్న ప్రతి వృత్తిదారుడు మరో వృత్తిదారునికి ఎల్లవేలలా సహాయపడుతూ గ్రామాలలో సాంఘిక జీవనాన్ని బలో పేతం చేయడం జరుగుతున్నది. అలాంటి గ్రామాలలో ప్రధాన జీవనాధారంగా నిలుస్తున్నది వ్యవసాయం. ఇలాంటి వ్యవసాయం మీద గ్రామాలలో ఒక వృత్తిదారుడు మాత్రమే కాకుండా అనేక ఇతర వృత్తుల వారు సైతం ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాలలో ఉన్న వృత్తిదారులను మనం పరిశీలించినట్లయితే వ్యవసాయానికి సంబంధించిన వృత్తులవారు, అదే విధంగా వ్యవసాయానికి సంబంధిం చిన పనిముట్లను తయారు చేసేవారు, మరియు గ్రామాలలో నివసించే వ్యక్తులకు సంబంధించిన అవసరాలను సమకుర్చే వృత్తుల వారు ప్రధానంగా నివసించేవారని మనం చెప్పుకోవచ్చు.

అందులో మొదటగా వ్యవసాయానికి సంబంధించిన వృత్తుల పరంగా వ్యవసాయ పనిముట్లు తయారు చేసే వృత్తులలో మనం పేర్కొంటే అందులో వడ్ల, కమ్మరి, మాదిగ మొదలైన వృత్తికులాలు గ్రామాలలో వ్యవసాయ పరంగా నిర్వహించిన పాత్ర చాలా గొప్పదిగా మనం చెప్పుకోవచ్చు.

వడ్రంగి / కమ్మరి వృత్తి:- ప్రధానంగా వ్యవసాయిక జీవనంలో క్రీయాశీలిక పాత్ర వడ్రంగి మరియు కమ్మరి వృత్తుల వారిది. వ్యవసాయదారులు ప్రధానంగా ఉపయోగించే వస్తువు "నాగలి". వ్యవసాయదారులు విత్తనాలు విత్తే సందర్భాలలో నాగలిని ఉపయోగించడం పరిపాటి. ఈ నాగలికి వడ్రంగి వారు కర్రతో నాగలిని తయారుచేస్తే, కమ్మరి వారు ఇనుము కర్రను అమర్చడం జరిగేది. అదే విధంగా పంటచేలలో ప్రధానంగా పెరిగే కలుపును తొలగించే సందర్భంలో ఉపయోగించే గుంటుక, గొర్రు, కొడువలి, పార పలుగు కు వడ్రంగి మరియు కమ్మరి వారిచే చేయబడేవి. ఇండ్ల నిర్మాణంలో దూలాలు, దర్వాజలు, తలుపులు, కీటకిలు తయారు చేయడంలో కుర్చీవడానికి మంచాలు, బల్లలు తయారు చేయడంలో ఆ రోజులలో ఊరు నిర్మించేటప్పుడు గాని, ఇండ్ల నిర్మించే సందర్భాలలో వడ్రంగుల పాత్ర కీలకం. ఇంటిని వారిచే సరియగు కొలతలతో ముగ్గు పోసిన తదనంతరం పనిని మొదలు పెట్టేవారు. ఇలాంటి ఎన్నో పనులను చేస్తూ గ్రామాలలో పనుల పరంగా క్రీయా శీలకంగా పాత్ర పోషించిన వీరు ప్రస్తుతం కంపెనీలలో తయారు అవుతున్న ఇనుప నాగళ్ళు, గొర్రుల, రెడిమేడ్ డోరుల తయారీ ముందు వీరి వృత్తి వెలవెలబోయి అనేక మంది వడ్ల మరియు కమ్మరి వృత్తులలో నేడు పట్టణాలలో వివిధ రకాల పనులు చేసుకుంటు జీవనాన్ని కొనసాగిస్తున్నారు.

కుమ్మరి వృత్తి :- వ్యవసాయం ద్వారా పండించిన గింజలన్ని ఆహారంగా మార్చుకోవటానికి ముఖ్యంగా ఉపయోగపడేది కుండ. అలాంటి ఎన్నో రకాల కుండ లను తయారు చేసి గ్రామాలలో తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నాడు కుమ్మరి. అందులో ప్రముఖంగా అన్నం వండడానికి ఉపయోగించే అటికెలు వీటినే బువ్వ కుండలుగా పేర్కొంటాం. పాలు కాయడా నికి, పెరుగు తోడేయడానికి ఉపయోగించే అటికెలు, వివాహ సందర్భాలలో ప్రముఖంగా పేర్కొనే ఆవిరెను కుండలు. దేవుని ముందు ఉంచే దీపంత, కంచుడు పాత్రలు, గౌడన్నలు గీసే కల్లుకు వాడే కుండలు ప్రత్యేకమైన భిన్న ఆకృతులలో తయారు చేసేవారు

కుమ్మరులు. తెలంగాణలో ప్రముఖంగా పేర్కొనే ప్రధాన పండుగలలో ఒకటైనా బోనాల పండుగలలో ఉపయోగించే బోనం కుండలను, ఇంట్లో గింజలను నిల్వవుంచడానికి ఉపయోగించే గాజెలను తయారు చేయడం ప్రధానంగా వీరి వృత్తిగా ఉండేది. అలాంటిది గ్రామాలలో ప్రజలు ప్లాస్టిక్ వాడకం ఎప్పుడైతే మొదలుపెట్టారో కొంత వీరికి ఆదరణ కరువైంది అనే మాట వాస్తవం. కాని ప్రస్తుతం వీరి వృత్తి మళ్ళీ జీవం పోసుకుంటునట్లుగా. గ్రామాలకే పరిమితం కాకుండా పట్టణాలలో విసృతస్థాయిలో మట్టి పాత్రల వాడకం గణీనీయంగా పెరగడం హర్షించదగ్గ విషయంగా మనం చెప్పుకోవచ్చు.

## మాదిగ (చర్మకార) వృత్తి :

వ్యవసాయమునకు ప్రత్యేక్షంగా సహకరిస్తున్న వృత్తులలో మాదిగలదీ ప్రత్యేకస్థానం. వ్యవసాయములో కొంత పెద్ద మొత్తంలో భూమి ఉన్న రైతుల వద్ద జీత గాళ్ళుగా ఉంటూ కష్టమైన ఎన్నో పనులను సునాయాసంగా చేసేవారు మాదిగలు. అదే విధంగా వీరు చనిపోయిన పశువుల నుండి తీసిన తోలుతో తయారు చేసిన తొండం, జోడు, వారు వంటి వస్తువులను వ్యవసాయానికి, నీరు పారించే క్రమంలోను, ఎద్దులను కాడెకు కట్టె సందర్భంలోను ప్రధానంగా ఉపయోగించేవారు. రైతులకు గ్రామాలలో వుండే జనులకు చెప్పులు కుట్టేవారు. అదే విధంగా వారు చనిపోయిన పశువుల నుండి తీసిన తోలుతో డప్పులను సైతం తయారు చేసేవారు. వీరు డప్పులను వివాహ మరియు పండుగల సందర్భాలలో చావు ఇంటి కాడ, ప్రభుత్వ అధికారులు ప్రజాపతినిధులు తెలియజేసిన సమాచారాన్ని ప్రజలకు చేరవేసే సందర్భాలలో ప్రధానంగా ఉపయోగించేవారు. వీరు వ్యవసాయ రంగాలలో స్త్రీ, పురుషులు కలుపుతీయడం, వరి నాట్లువేయడం, కోతలు కోయడం వంటి పనులు కూడా చేసేవారు. వీరిలో మనం గమనించే అంశం ఎమిటంటే వీరు సమాజంలో ఆర్థికపరంగా మాత్రమే కాకుండా సామాజికపరంగా అంటరానితనాన్ని ఎదుర్కొనే పరిస్థితి రావడం బాధాకరమైన విషయంగా చెప్పవచ్చు. ప్రస్తుతం గ్రామాలలో ఒకప్పుడు ఉన్నటువంటి అంటారాని తనం ఇప్పడు లేదని మనం చెప్పవచ్చు.

అదే విధంగా గ్రామాలలో నివసించే వ్యక్తులకు సంబంధించిన అవసరాలను సమకుర్చే వృత్తులలో ప్రధానంగా చేనేతవారు, అవుసలివారు, గౌండ్లవారు, గొల్ల /కుర్మలవారు, బెస్తవారు, తెనుగువారు, చాకలివారు, మంగలివారు, మాలవారు, ఎరుకలవారు, వడ్డెరలు, కొమటివారు, బ్రహ్మణులు ఎన్నో రకాల కులాలను మనం చెప్పవచ్చు.

## చేనేత (పద్మశాలి) వృత్తి :

చేనేత వర్గాల వారిది బట్టలు నేయడం ప్రధానమైన వృత్తి. మానవుడు ప్రధానంగా నాగరిక జీవనంలో తన వేశాదారణలో భాగంగా బట్టల వాడకం ఎప్పుడైతే మొదలుపెట్టాడో అనాటి నుండి వీరు మెలమెల్లగా బట్టలు నేయడం ప్రారంభించారు. ప్రపంచంలో తలెత్తిన పారిశ్రామిక విప్లవ ప్రభావం మన దేశంలో రాకముందుకు వీరి జీవనం సాఫీగా కొనసాగుతూ ఉండేది. ఎప్పుడైతే పారిశ్రామిక విప్లవ ప్రభావం మన దేశం మీద పడిందో, మన దేశంలో మొదట చేనేత వర్గాల వారి మీదే ఈ ప్రభావం చూపుడం, విదేశీయుల ద్వారా పరిచయం చేయబడిన అనేక పరిశ్రమల ముందు వీరి మగ్గం నిలువలేకపోయింది. వీరి బ్రతుకు భారమైపోయింది. ప్రస్తుతం గ్రామాలలో వీరి పరిస్థితి దయనీయంగా ఉందని మనం భావించవచ్చు.

## అవుసలి (స్వర్ణకార) వృత్తి :

గ్రామీణ ప్రాంతంలో ప్రధానంగా స్త్రీలు వివాహ, సంతోష సమయాలలో ఆలంకరణలో భాగంగా దరించే అభరణాలు తయారు చేసేవారు అవుసలి వృత్తివారు కేవలం స్త్రీలు మాత్రమే ధరించే నగలు మాత్రమే కాదు పురుషులు దరించే ముంజేతి కడెం, దండె కడెం, వంటి

అభరణాలను సైతం వివిధ ఆకృతులలో తయారు చేసేవారు. గ్రామీణ ప్రాంతాలలో కొంత ఆదరణ నేటికి ఉన్నప్పటికి కొంత మంది పట్టణాలలో పెద్ద పెద్ద బంగారు షాపులలో పనిచేయడం జరుగుతున్నది.

## గౌడు (కల్లు గీత) వృత్తి :

గ్రామీణ ప్రాంతంలో ప్రధానంగా గౌడ్‌లు కల్లుని అమ్మి జీవనాన్ని కొనసాగిస్తున్నారు గ్రామాలలో తాటి మరియు ఈత చెట్ల నుండి తీసుకొచ్చిన కల్లును వారి కుటుంబానికి చెందిన ఆడవారు కల్లు మండువల దగ్గర, ఇంటి దగ్గర కల్లును విక్రయిస్తారు. స్త్రీ, పురుషులు సమిష్టి కృషి అనేది ఈ వృత్తిలో మనకు కనిపిస్తూ ఉండడం ఒక విశేషం. ప్రధానంగా కల్లుతో పాటు తాటి చెటు నుండి లభించే ముంజలు, గేగులను సైతం విక్రయించడం జరుగుతున్నది. తెలంగాణ ప్రాంతంలో ఎక్కడ చూసినా ఒకప్పుడు తాటి చెట్ల ఆకులతో కప్పబడిన సపారాలు ఇంటి ముందర కానవచ్చేవి. ఇప్పడు అలాంటివి మచ్చుకైనా కనపడట్లేదు. వీరు కల్లు విక్రయించే కల్లు మండువలు నిత్య రాజకీయ వేదికలుగా ఉపయోగపడేవి. మలి దశ తెలంగాణ ఉద్యమం పోరాటంలో కల్లు మండువలు నిత్య సభలుగా వర్ధిల్లినాయి. కల్లుని కేవలం విశ్రాంత వర్గాల వారు తమ ఆనందం కోసం, శ్రామిక వర్గాల వారు తమ శ్రమ మరిచి పోవటానికి మాత్రమే కాకుండా ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే కల్లు ద్వారా పోషకాలు పుష్కలంగా లభిస్తు వుండడం వల్ల అన్నివర్గాల వారు కల్లుని సేవిస్తువుండడం విశేషం. గ్రామాలలో మద్యం షాపులు ఎప్పడైతే రావడం మొదలుపెట్టాయో కల్లుకు కొంత ఆదరణ తగ్గిపోయింది అని మనం చెప్పుకోవచ్చు.

## గొల్ల / కుర్మ వృత్తి :

గ్రామాలలో ప్రధానంగా అడవులలో మరియు వ్యవసాయ యోగ్యం కాని భూములలో గొర్లు మేకలను మేపుకుంటూ వాటిని విక్రయించునప్పడు వచ్చిన ఆదాయం ద్వారా తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. అదే విధంగా వారి గ్రామాలలో నీటి ఎద్దడి ఎర్పడప్పుడు వేరే గ్రామాలకు తరలివెళ్ళడం జరుగుతూ ఉంటుంది. ప్రస్తుతం కొండపొలం సినిమాలో వీరు ఎదుర్కొనే కష్టాలను కళ్లకు కట్టినట్లుగా చూపించడం జరిగింది. వీరి గొర్ల మందల నుండి సేకరించిన పెడను ఎరువుగా పొలాల్లో చల్లటం జరుగుతుంది. దీని ద్వారా పంట దిగుబడి అధికంగా పెరిగే అవకాశం

ఉంటుంది. వీరు ఆవులు, బర్ల నుండి తీసిన పాలు, పెరుగు సైతం విక్రయిస్తూ, తమ జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటారు. ప్రస్తుతం వీరు గ్రామాలలో అటవీ చట్టాల మూలాన కొండ ప్రాంతాలలో మేపలేక తీవ్ర ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. ప్రభుత్వాలు వీరి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గొర్లు, మేకలు మేత మేయడానికి ప్రభుత్వ భూములను మరియు శిఖం భూములపై అధికారాలు ఇచ్చినట్లాయితే కొంత వారి జీవనం సాఫీగా సాగుతుందని భావిద్దాం.

## తెనుగు (ముదిరాజ్) వృత్తి :

తెనుగు వారు ప్రకృతి పరంగా లభించే పండ్లు, కాయలు ఇతర కాలానుగునంగా కాస్తున్న వాటిని విక్రయించి జీవనాన్ని కొనసాగిస్తూ ఉండటం వీరి ప్రధాన వృత్తి. వీరినే ముదిరాజ్‌లు పేర్కొంటారు. ఒకప్పుడు పండ్లును విక్రయించి దాన్యాన్ని తీసుకునేవారు. కాని ప్రస్తుతం మారుతున్న కాలానుగుణంగా పండ్లను పైసలకు విక్రయించడం జరుగుతున్నది.

## బెస్త (గంగపుత్రులు) వృత్తి :

బెస్తవారి ప్రధాన వృత్తి చేపలు పట్టడం. చేపల అమ్మడం ద్వారా వీరు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. చేపలు పట్టడానికి నేటికి సంప్రదాయ పద్ధతులను అవలంబిస్తున్నారు. వీరు గాలాలు, వలల సహయంతో చేపలు పడుతూ జీవనం సాగిస్తున్నారు.

## చాకలి (రజక) వృత్తి :

గ్రామాలలో వుండే చాకలి వారు తాము గ్రామంలో

ఉన్న ఇండ్లను పంచుకోవడం జరుగుతుంది. వారికి వచ్చిన ఇండ్లలో బట్టలను ఉతకడం వీరి ప్రధాన వృత్తిగా మనం చెప్పుకోవచ్చు. వీరినే "రజకులు" గా మనం పేర్కొనవచ్చు. వీరు బట్టలను శుభ్రపరచడంతో పాటు గ్రామాలలో వివాహ వేడకలు, ఇతర పండుగుల సందర్భాలలో కూడా ప్రముఖ పాత్ర పోషించేవారు. గ్రామాలలోని ఇండ్లలలో జరిగే మంచి చెడు కార్యాలలో కూడా పాలు పంచుకోనే వారు. బట్టలను శుభ్రపరచడంతో పాటు ఇస్త్రీ కూడా చేసేవారు. ప్రస్తుతం మారుతున్న కాలనుగుణంగా రజకులు కొంత అభివృద్ధి చెందినట్లుగా చెప్పవచ్చు.

## మంగళి (నాయి బ్రాహ్మణ) వృత్తి :

మంగళి వారి ప్రధాన వృత్తి వెంట్రుకలు కత్తిరించడం అందులో భాగంగానే మీసాలు గడ్డాలు గీయటం, గుండు గీయటం జరుగుతున్నది. దానితో పాటు గొర్లు తీయటం, ఒళ్ళు పట్టటం కూడా చేసేవారు. వీరినే నాయి బ్రాహ్మణులుగా పేర్కొంటారు. మంగళి కూలానికి చెందిన స్త్రీలు గ్రామాలలో కాన్పుల సమయాలలో మంత్రసానిగా కూడా సేవలందించారు.

అదే విధంగా మంగలివారు ఆనేలు కోయటం, మెడనొప్పులను సరిచేయటం, కాలిలో ముల్లు తియ్యటం లాంటి వైద్య సంబంధమైన ఎన్నో పనులను సైతం చేసేవారు. దీనితో పాటు వివాహ, చావు, గ్రామాలలో పండుగల సందర్భాలలో బ్యాండ్ వాయించడం కూడా వీరి ప్రత్యేకతగా మనం చెప్పుకోవచ్చు.

## మాలల వృత్తులు :

గ్రామాలలో అంటరాని తనానికి గురియైన వర్గాలలో మాలవారు కూడా ఉన్నారు. వీరు ప్రధానంగా చెరువు వద్ద నీరడిగా సేవలందించేవారు. వీరు గ్రామ చెరువులోని నీటిని పరిరక్షించే పని అయిన నీరడిగా తూము విడవటం, కట్టడం చేయవలసి ఉంటుంది. దానితో పాటు ఊర్లో ఎవరైనా చనిపోతే వీరిలో బ్యాగరిగా ఉన్న వారు బొంద తీయటం, చితికి నిప్పు పెట్టిన సందర్భంలో చితికి కావలిగా ఉండటం వీరి ప్రధాన వృత్తిగా మనం చెప్పవచ్చు. కేవలం ఈ పనులు మాత్రమే కాకుండా వ్యవసాయ కూలీలుగా జీవనాన్ని కొనసాగిస్తూ ఉంటారు.

## ఎరుకల వృత్తి :

వీరిది పందుల పెంపకం ప్రధాన వృత్తిగా మనం చెప్పుకోవచ్చు. దీనితోపాటు వ్యవసాయంలో ఉపయోగించే తట్ట, గంప, గుమ్మి వంటి వాటిని బరిగె, బద్దలతో అలవోకగా అల్లటం వీరి ప్రత్యేకతగా మనం చెప్పుకోవచ్చు.

## వడ్డెర వృత్తి :

రాతి పనిచేసే వృత్తి వడ్డెరులది. గుట్టల నుండి మంచి రాయిని పగులగొట్టి, వాటిని సరియైన క్రమపద్ధతిలో మలిచి రాయిని విక్రయించడం మరియు ఇండ్లను కూడా నిర్మించేవారు. పెద్ద పెద్ద బండరాళ్ళను సైతం అలవోకగా ఎత్తిన వారు. వారు నిర్మించిన అనేక నిర్మాణాలను సైతం మనం పరిశీలించినట్లయితే అశ్చర్యానికి లోనుకావడం జరుగుతున్నది. వడ్డెరల పాత్ర ఇండ్ల నిర్మాణాలలో ప్రముఖమైనదిగా మనం చెప్ప కోవచ్చు.

## కోమటి వృత్తి :

గ్రామాలలో వున్న కోమట్లు షాపులను ఏర్పాటుచేసి నిత్యవసర వస్తువులను విక్రయించేవారు. వీరిలో కొంత మంది రైతులకు వ్యవసాయ తరుణంలో అప్పులను సైతం ఇచ్చేవారు. చాలా వరకు పలుకుబడి వుండి సరియైన సమయంలో డబ్బులను చెల్లించే వారికి ఉద్దెరలు సైతం ఇచ్చేవారు.

## పౌరోహిత్య వృత్తి :

ఈ వృత్తి ప్రధానంగా బ్రాహ్మణులు చేస్తారు. వీరు ఇంటి నిర్మాణ పనులకు వ్యవసాయ పనులకు మానవ జీవితంలో భాగమైన షోడశ కర్మలకు ముహూర్తాలు నిర్ణయిస్తారు. గ్రామాలలోని దేవాలయలలో పూజరులుగా పనిచేస్తారు.

తెలంగాణ సమాజంలో వృత్తి కులాలు పాత్ర గణనీయమైనది. నేడు వృత్తులలో వస్తున్న మార్పులను స్వాగతిస్తూ, వృత్తులను నమ్ముకున్న వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉంది.

**ఉపయుక్త గ్రంథసూచి :**

1. దత్తయ్య, అట్టెం. తెలంగాణ బిసీ వాద సాహిత్యం, ప్రణవం పబ్లికేషన్స్. 2021.
2. నరసింహం, వుప్పల. సబ్బండ వర్ణాల సారస్వతం. జ్ఞానం పబ్లికేషన్స్ హైద్రాబాద్. 2017.
3. వెంకట్ రెడ్డి, చాడ. 'రేకొండ' సామాజిక చైతన్యం గ్రామీణ స్థితిగతులు. నవచేతన పబ్లికేషన్స్ హౌజ్. హైద్రాబాద్.2020
4. సిధారెడ్డి, నందిని. కులవృత్తులు - తెలంగాణ సాహిత్యం. తెలంగాణ రచయితల వేదిక హైద్రాబాద్. 2008.

★★★

భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# ముదిగంటి సుజాతారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ నవలల్లో కుల వృత్తుల జీవన చిత్రణ

- డా॥ కొప్పు సుభాష్ చంద్రబోస్

ముదిగంటి సుజాతారెడ్డి రచించిన 'సంకెళ్లు తెగాయి' (1994) నవల ఒక మారుమూల పల్లెలో (క్షురక) మంగలి జీవితాన్ని ఆవిష్కరించిన నవల. "ఈరయ్య మంగలి పెట్టే చంకన పెట్టుకొని దొర రాజేశ్వరరావు గడివైపు నడిచాడు" అని ప్రారంభ వాక్యంతోనే కులవృత్తిపై గురిపెట్టడం కనిపిస్తుంది.

ఈ పల్లెలో 'ఈరిగా అని పిలవబడే ఈరయ్యది కులవృత్తియే జీవనాధారంగా నడుస్తున్న కుటుంబం. భార్య రంగి, ముగ్గురు కూతుళ్ళు పూలమ్మ చంద్రమ్మ, పద్మమ్మ ఒకే ఒక్క కొడుకు నారాయణ. అతని ఆస్తి 4 ఎకరాల మడి చెలక, మంగలి పెట్టి ఆ గ్రామానికి మోతుబరి రాజేశ్వరరావు భూస్వామి. బడుగువర్గాలను అణచి వుండే స్వభావం కలవాడు. కూతురు సుశీల, అల్లుడు డాక్టర్ అమెరికాలో స్థిరపడతారు. కొడుకు రాజేశ్వరరావు.సుశీల భర్తతో పసిబిడ్డతో పుట్టింటికి రావడంతో కథ ప్రారంభం. పుట్టువెంట్రుకలు తీసే సంప్రదాయ కార్యక్రమం ఒక భూస్వామి ఇంట్లో ఎంత ఆర్భాటంగా జరుగుతుందో ఇక్కడ చిత్రించబడింది. రోజులు తరబడి ఆ పల్లెకు చెందిన మంగలి, చాకలి, వంటి కులాల చాకిరీ కనిపిస్తుంది. భార్యకు జ్వరం, నీళ్లు లేక ఎండిన పొలంలో ఆగిపోయిన పని ఒత్తిళ్ల మధ్య రాజేశ్వరరావు ఇంటిలో వెంట్రుకలు తీయడానికి వస్తాడు. వీరయ్య "ఏందిరా! ఈరిగా నీకోసం ఎప్పటినుంచి చూస్తున్నాం. చిన్న దొర తయారయి ఎంతసేపయే! మునుపటి కాలం కాదురా ! నీకు మస్తీలు ఎక్కువైనయి. మునుపటి భయాలు లేవు. ఇప్పుడెందుకు మాట వింటరు." (పుట.6) ఇది రాజేశ్వరరావు దొర గద్దింపు వేడుక అనంతరం అక్కడికి వచ్చిన పెద్దలు, బంధువులు భోజనం చేసి వెళ్ళిపోతారు. డప్పులు వాయించిన వాళ్లకు, చాకలి, మంగలి పనివాళ్ళకు అందరికీ కలిపి సాయంత్రానికి పెరట్లో మిగిలిపోయిన అన్నం, కూరలు పెడతారు. "మాంసం బొక్కయినా మన దాకా రాలేదే" అని ఆశ్చర్యపోయాడు మేకలను కోసి కోసి అలసిపోయిన చాకలి అంజయ్య" (పుట:12) అనే ఆవాక్యం ఆ మొత్తం సంఘటనను మనముందుంచుతుంది. వీరయ్య కొడుకు నారాయణ మంచిగా చదువుకునేవాడు.

పల్లెల్లో బలహీనవర్గాల అణచి వేత పట్ల కలత చెందుతాడు. తన గ్రామంలో తండ్రి పడుతున్న యాతన, బానిసల్లా రాజేశ్వరరావు ఇంట్లో శ్రామిక కులాలు చేస్తున్న ఊడిగానికి బాధపడతాడు. తను చదువుతున్న కళాశాల లోనే రాజేశ్వరరావు కొడుకు రామేశ్వరరావు చదువుతాడు. కానీ నారాయణ అంటే రామేశ్వరరావుకు చిన్న చూపు తన బానిస కొడుకు తనతో సమానంగా చదువుకోవడం ద్వేషానికి కారణం అవుతుంది.కళాశాలలో వేదప్రకాష్ చరిత్ర అధ్యాపకుడు. నారాయణ విద్యార్థి. నారాయణ ఏకాగ్రత పట్ల, కష్టించి అధ్యయనం చేయడం పట్ల, సహనం పట్ల ముగ్ధుడు అవుతాడు. డిగ్రీ చివరి సంవత్సరం చరిత్ర పరీక్షలో నారాయణకి అందరికంటే ఎక్కువ మార్కులు వస్తాయి. ఉక్రోషం పెంచుకున్న రామేశ్వర రావు, వేదప్రకాషపై నిందమోపుతాడు. నారాయణతో ఇంట్లో పనులు చేయించుకొని ఎక్కువ మార్కులు వేసినట్లు ప్రచారం చేస్తాడు. వేదప్రకాష్ పై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నిస్తాడు. కానీ వేదప్రకాష్ ప్రేమతో రామేశ్వరరావుని దగ్గరగా తీసుకొని ప్రేరణ కలిగిస్తూ

మాట్లాడుతాడు. నారాయణ మంగలికులం వాడని, రామేశ్వర్రావు తన స్నేహితులతో పాటు అందరితో చెప్పి దూషించేవాడు. నారాయణ అన్నీ ఓపిగ్గా సహించేవాడు. నారాయణతో కాలేజిలో పోటీచేసి రామేశ్వరరావు దొంగ ఓట్లతో గెలుస్తాడు.అనల కూడా అదే కాలేజి విద్యార్థిని. నారాయణను ప్రతి విషయంలోనూ ప్రోత్సహిస్తుంది. ఆమె ద్వారా అనేక విషయాల్లో నారాయణ ఎంతో ప్రేరణ పొందుతాడు. ఇలా నారాయణ డిగ్రీ, ఎం.ఎ., చదువులు చదివి యు.జిసి స్కాలర్ షిప్ ను కూడా పొంది, పిహెచ్.డిలో చేరుతాడు. తన పరిశోధనకు కావలసిన విషయాలను సేకరిస్తూనే ఐ.ఎ.ఎస్ పరీక్షకు ప్రిపేరయ్యి, పరీక్ష రాసి సెలక్ట్ అవుతాడు. ఇలా నిమ్నకులంలో పుట్టిన ఒక సాధారణ వ్యక్తి తనకు కాలేజీలో పరిచయమైన వ్యక్తుల సహాయంతో, తను సముపార్జించిన అనంత విజ్ఞానంతో, తరతరాల దాస్యాన్ని కులాల సంకెళ్ళను తెంచుకొని బయటపడ్తాడు.

అనల డిగ్రీ రెండో సంవత్సరం విద్యార్థిని. ఒకరోజు అనల నారాయణతో వెళ్లి గందుకే ఇప్పటి పోరలెవ్వరూ గీపని నేర్చుకుంటలేరు. ఎవసాయం కూలిపని చేసు కుంటున్నారు. వరి కోతలు, చెరువు కొట్టే కాలంలో నాగార్జున సాగరం అని బెజవాడ అని దూరదేశాలకు పోతుండ్రు. కుండలు ఎవరికి కావాలమ్మ గిప్పుడు ! నేనేదో ముసలోన్ని గీపని ఒదులుకోక చేస్తున్న'' (పుట.108) అని తన వృత్తిలోని కష్టనష్టాలను ఏకరువు పెట్టాడు మల్లయ్య, కమ్మరం, వడ్రంగం, కంసాలి పనులు చేయడంలో వృత్తి పనితనాన్ని కళాత్మకతను అందులో ఇమిడివున్న విజ్ఞానాన్ని పరిశీలిస్తుంది, బంగారం పనులు చేసే వృత్తి పరికరాలను ఆసక్తిగా గమనిస్తుంది. వ్యవసాయానికి ఆధారమైన వడ్రంగి పనితనాన్ని గమనిస్తుంది. బండి చక్రాలు. నాగలి వంటి సాధనాలు చరిత్రలో ఎలాంటి మలుపులు తీసుకున్నది. నాగరికత వృద్ధిలో వాటి స్థానాన్ని మననం చేసుకుంటుంది. కమ్మరి కొలిమిలో ఇనుము సైతం ఎలా వంపులు తిరుగుతుందో కొడవలి, పార వంటి వస్తువులు తయారీ వెనుక ఎంత శ్రమ దాగి ఉందో విశ్లేషించుకుంటంది. చివరగా రాజేశ్వరరావు గడి చేరుకుంటుంది. ప్రజల్ని కొల్లగొట్టి తన ఆధిక్యతను ప్రదర్శించిన ఇంటి వైభవాన్ని తన అహంకారాన్ని గమనిస్తుంది. నారాయణ, ఈరయ్య వంటి చిన్న కులాల వాళ్లు ఎలా అణచి వేయబడింది గ్రహిస్తుంది. రాజ్యా లక్ష్మమ్మ కట్టుకున్న చీర వెనుక ఎంత దోపిడీ దాగివుందో విశ్లేషించుకుంటుంది. నారాయణ సివిల్స్ రాయడానికి ప్రయత్నిస్తాడు. అతనికి స్ఫూర్తిని ఇవ్వటానికి అనల కూడా కోచింగ్ తీసుకుంటుంది. నారాయణ బావ రాజయ్య పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణిస్తాడు. పూలమ్మ పుట్టింటికి చేరుకుంటుంది. పోలీసులు విచారణ పేరుతో కుటుంబాన్ని వేధిస్తారు. ఈ సంఘటనకు నారాయణ కదిలిపోతాడు. మొత్తం శక్తిని వినియోగించి పరీక్ష రాస్తాడు. రాతపరీక్షలో ఉత్తీర్ణుడు అవుతాడు. 'సమాజంలో ఎవరి స్థానం వారిది. అందరూ సమాజంలో ఒక్కంత ప్రాముఖ్య మున్న వారమనే గ్రహించాలి. బుద్ధి కుశలతతో, కార్యనైపుణ్యంతో అవకాశమిస్తే అందరూ ఒక్కలాగే ఉండగలుగుతారని కాలమే నిర్ణయిస్తుంది. అయితే ఎవరైనా హింసతో, తిరుగుబాటుతో క్రమశిక్షణ, చిత్తశు ద్ధులు లేకుండా మాత్రం సాధించలేరు. శ్రమతో తమ అస్థిత్వం తామే ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలి. అప్పుడే సమాజంలో క్రమంగా సమానత రాగలుగుతుంది అని వేద ప్రకాశ్ సాలోచనుడై నారాయణను దృష్టిలో పెట్టుకొని తన అభిప్రాయాలను చెప్పాడు.' (పుట.49) ఇందులో సమాజాభ్యుదయం కన్పిస్తుంది. నారాయణ కొత్త చైతన్యంతో వేదప్రకాశ్, అనల సహకారంతో బంగారు భవిష్యత్ వైపు అడుగేస్తాడు.సంకెళ్లు తెగాయి నవల పేరుకు తగినట్లుగా ఉంది. తరతరాలుగా సంకెళ్ళుగా ఉన్న కులాన్ని, కులాంతరాల్ని తెంచి వేయాలనే సంకేతం. కుల భావన పట్టణాల్లోకంటే పల్లెల్లో ఎక్కువగా ఉన్నట్లు చిత్రించింది. నవల, ఈ నవల వివిధ కులవృత్తుల ఆవిష్కరణ, దోపిడీతనం, చైతన్య రహితమైన భావజాలం,

వారి ఎదుగుదలను ఎలా నిరోధిస్తుందో వ్యక్తీకరించింది. ఇది క్షురక వృత్తిపై వచ్చిన తొలి నవల అవుతుంది. 'బతుకుతాడు' (2004) గౌడ వృత్తి జీవితాన్ని చిత్రించిన నవల 'బతుకుతాడు' రచయిత నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్. రచయిత స్వయంగా గీత కార్మికుడు. రచయిత కుటుంబ కథయే ఈ నవల నేపథ్యం. ఈ నవల 15 భాగాలుగా ఉంది. ఈ నవలలోని కథ ప్రధానంగా మూడు కుటుంబాల మధ్య నడుస్తుంది. ఈ మూడు కుటుంబాలు కూడా కులవృత్తిని నమ్ముకున్నవే. కుటుంబం పెద్ద ధర్మయ్య గౌడ్. ధర్మయ్య గౌడ్, లింగమ్మల సంతానం భూమయ్య గౌడ్, నారాయణ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ కూతుర్లు. సత్తవ్వ, ఎల్లవ్వ, నర్సవ్వ.

"నా నేనేమి సేతూ ... నేనెట్ల బతుకుడు

........................................

పొద్దాడు ఎల్లింది
పొట్ట నింపుద్దకుంటి,
మూడొద్దులే పారింది.
మురిపించి పోయిందే..." అని పాటపాడుతూ

నారాయణ గౌడ్ తాటి చెట్టుమీద గోల చేస్తున్నాడు. అనే పాటతో నవల ప్రారంభమవుతుంది. వీరిది తెలంగాణలోని జగిత్యాల దగ్గర హన్మాజీపేట గ్రామం. ధర్మయ్య గౌడ్ పెద్దకొడుకు భూమయ్య గౌడ్, ఊర్లో ఉండి తాటి చెట్లు ఎక్కుతున్న తన తండ్రి, తండ్రిలాంటి నారాయణ గౌడ్ ఎంత బ్రతిమిలాడినా వదిలిపెట్టడు. ఈ విషయం తెలిసిన నారాయణ గౌడ్ తల్లిదండ్రులు లింగమ్మ, ధర్మయ్య గౌడ్, భార్య లక్ష్మి వచ్చి ప్రాధేయ పడతారు. అయినా వదలడు. లక్ష్మి ఊర్లోని బగరి రాజన్న, గడిగొప్పుల రాయమల్లును తీసుకొచ్చి వారితో చెప్పించిన వినడు లక్ష్మణరావు పటేలు. చివరకు తమ్ముడు లక్ష్మణ్ గౌడ్ వచ్చి కట్లు విప్పబోటుంటే లక్ష్మణ గౌడ్ బజార్లోకి నెట్టుతాడు లక్ష్మణరావు పటేల్. ఈ సందర్భంలో కులస్థుల నిరంకుశ ధోరణిని మన కళ్ళ ముందుంచాడు రచయిత.నారాయణ గౌడ్ భార్య లక్ష్మి నారాయణ గౌడికి నలుగురు పిల్లలు, శ్రీనివాస్ గౌడ్ గంగవ్వ తిరుపతి, మంగవ్వ. నారాయణ గౌడ్ ఆర్థికంగా వెనుకబడి ఉంటాడు. ఎంత కష్టపడినా వృత్తిలో ఎదుగుదల లేక కుటుంబమును పోషించడమే కష్టమవుతుంది. తన భార్యకు జ్వరం వచ్చినా సరైన వైద్యం చేయించలేని స్థితిలో ఉంటాడు. గీత కార్మికుల శ్రేయస్సును కాంక్షించే విధంగా గౌడ సంఘం చేసే పోరాటాలు, మండల కేంద్రమైన జగిత్యాలలోని గౌడ సంఘం దగ్గర మామూలు (పన్ను) కట్టడం ఆ పన్ను ప్రతి సంవత్సరం పెంచడంతో పాటు పడే ఇబ్బందులు పడుతుంటారు. తాళ్ళను పంచుకునే విధానంతో పాటు తాటి, ఈత చెట్లలోని రకాలు, తాటి చెట్లకు చెల్లించే పన్ను గురించి ఇందులో చిత్రించబడ్డాయి.లక్ష్మణ్ గౌడ్ బొంబాయిలో ఆర్థికంగా నష్టపోయి అనారోగ్యంతో మరణిస్తాడు. లక్ష్మణ్ గౌడ్ మరణంను జీర్ణించుకోలేని తల్లి లింగమ్మ కొన్ని రోజులకు బావిలో పడి చనిపోతుంది. తర్వాత ధర్మయ్య గౌడ్ మరణిస్తాడు.లక్ష్మణ్ గౌడ్ సంతానం శ్రీనివాస్ గౌడ్ రాధ. రాధను చెల్లె ఎల్లవ కొడుకుకు ఇచ్చి వివాహం చేసాడు. కట్నం దగ్గర కొంత మనస్పర్థలు వస్తాయి. చివరికి లక్ష్మణ్ గౌడ్ డబ్బులు ఇచ్చిన రాధను సరిగా చూసుకోదు అత్త, చివరకి రాధకు విడాకులు ఇచ్చింది. రాధకు మళ్ళీ పెళ్లి చేయడం కష్టమైనప్పటి కొండగట్టు దగ్గర హిమ్మత్‌రావు పేటకు చెందిన రాజయ్యతో పెండ్లి చేశారు.

ఇదే సమయంలో "రాష్ట్రంలో మల్లా సుబ్బమ్మ మద్యపాన నిషేధ ఉద్యమం లేవదీసింది. రాష్ట్రంలో సారానిషేధ ఉద్యమం తీవ్రస్థాయిలో ఉన్న సందర్భంలో నారాయణమూర్తి 'దండోరా ! 'పేరుతో ఒక సినిమా తీశాడు. ఈ సినిమా ప్రజల జీవితంపై విశేషమైన ప్రభావాన్ని చూపింది.. అక్టోబర్ ఒకటి నుండి సారా నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి అధికారికంగా ప్రకటించాడు."సారానిషేధంలో గీత కార్మికుల కళ్ళలో ఆనందాన్ని నింపి వారి కల్లు అందరూ తాగడంతో గిరాకి పెరిగి వారి ఆదాయాన్ని పెంపొందించింది. ఇదే

అదునుగా కల్లుకు పన్ను పెంచుతారు జగిత్యాల సొసైటీవారు. జగిత్యాల విధానాలతో తాము వేరుగా మాములు చేయించడానికి జితేందర్ రావు కలిసి కమిషనర్‌కు అప్పీలు చేయడంతో కళ్ళు దుకాణం సాంక్షన్ అవుతుంది. దీనికోసం నారాయణ గౌడ్ తన ఆస్తినంతా అమ్ముతాడు. అతనికి ముందు ఇస్తాన్న డబ్బులు తోటి వృత్తిదారులు ఇవ్వకపోవడం లాంటి విషయాలతో పాటుగా అబ్కారి అధికారుల లంచగొండితనం మొదలగు విషయాలు మన ముందుంచాడు. చివరికి లక్ష్మణ్ గౌడ్ కొడుకు చిన్న శ్రీనివాస్ గౌడ్ కూడా తాళ్లు గీయడం నేర్చుకొని గీత వృత్తిదారుడిగా మారుతాడు. చివరికి నారాయణ గౌడ్ ఉన్న ఆవులు అమ్మి సొసైటీకి పెట్టడంతో బతకడం కష్టమవుతుంది. "ఈ సందర్భంలో ఈ కుల వృత్తులన్నీ కూడు పెట్టని కులవృత్తులే" అనే ముగింపు పలుకులతో ముగుస్తుంది. ఈ నవలలో మూడు తరాల జీవితాలను చిత్రించాడు రచయిత.

★★★

# తెలుగులో స్త్రీవాద రచయితలు - విభిన్న కోణాలు

- **ఎల్. పద్మజ,** పరిశోధక విద్యార్థిని, తెలుగు శాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలు స్త్రీలోని ఉత్తమ గుణాల్ని కీర్తిస్తూ, స్త్రీని గౌరవించాలని పేర్కొంటూ కట్టుబానిసలుగా తయారు చేశాయి.

పురాణ సాహిత్యమంతా స్త్రీలు ఇష్టపూర్వకంగా బానిసత్వాన్ని వరించే పద్ధతిని బోధించింది. పాతి వ్రత్యానికి, పవిత్రతకు, స్వామి భక్తికి నాటి స్త్రీ ప్రతీక అయింది. మంచి భార్య అయితేనే ఆమెను ఉత్తమజాతి స్త్రీయని పొగిడేవారు. నల-దమయంతులు, సీతా - రాములు, సావిత్రీ-సత్యవంతుల కథల్లా స్త్రీ, భర్త పట్ల విధేయతతో ప్రవర్తించాలని, త్యాగం చేయాలని నాటి సాహిత్యం నిర్దేశించింది. పతివ్రతగా మాత్రమే ఆనాటి స్త్రీకి వ్యక్తిత్వముండేది. పురాణాలలో సాహిత్యమంతా స్త్రీని పుట్టు బానిసగా బ్రతకాలని స్పష్టీకరించాయి.

ప్రబంధయుగం వచ్చేసరికి కవులు స్త్రీని ఆటవస్తువుగా, అంగడి బొమ్మగా చిత్రించారు. ఈ యుగం నాటి కవులు రాజుల్ని ఆశ్రయించి వారి అభిరుచులకు అనుగుణంగా అడుగులకు మడుగులొత్తుతూ, తమ కావ్యాల్ని కమనీయంగా రాశారు.

ప్రబంధ యుగంలో అక్కడక్కడ సజీవపాత్రలు కూడా ఉన్నాయి. పెద్దన-వరూధిని, తిమ్మన-సత్యభామ, రాయల-గోదాదేవి, రామకృష్ణుని-నిగమశర్మ అక్క, పింగళిసూరన-కలభాషిణి, సుగాత్రి పాత్రలు ప్రబంధ సాహిత్యానికి మణిపూసలు.

15-19 వ శతాబ్ది మధ్యకాలంలో తాళ్ళపాక తిమ్మక్క నుండి తరిగొండ వెంగమాంబ వరకు తెలుగు కవయిత్రు లున్నా వారి రచనా పరిధి భక్తి, శృంగార పరిధిని దాటలేదు. స్త్రీలగొంతు 20వ శతాబ్దిలోనే విన్పించటం ప్రారంభ మైంది.

ఆధునికయుగంలో కట్టమంచి వారి "ముసలమ్మ మరణం" లో నాయిక ముసలమ్మ లోక కళ్యాణార్థం మరణిస్తుంది. రాయప్రోలువారు స్త్రీని వాత్సల్యమూర్తిగా, దాక్షిణ్యమయిగా, వివేకవతిగా చిత్రించారు. స్త్రీ అంటే కేవలం భార్య మాత్రమే కాదు. మాతృమూర్తి, సోదరి, కూతురు కూడా అని గుర్తు చేశారు. వీరు ఒక్కొక్క సమస్యకు, ఒక్కొక్క పరిష్కారమార్గం చూపుతూ లలిత, అనుమతి, కమల మొదలైన స్త్రీ పాత్రల్ని సృష్టించారు. విశ్వనాథవారు కిన్నెరను సౌందర్యరాశిగా, సుకుమారిగా, మహాశీలవతిగా రూపొందించారు. భర్త అనుమానాలకు గురయ్యే భార్య దీనస్థితిని అబ్బూరి రామకృష్ణారావు గారు "మల్లికాంబ" లో చిత్రించారు. అడవిబాపిరాజు గారి స్త్రీ పాత్రలు కళాజగత్తులో తేలియాడుతాయి. వీరు స్త్రీలను కళాపిపాసులుగా, సర్వ విద్యాపరిపూర్ణులుగా, ప్రేమ స్వరూపులుగా, ప్రజ్ఞామూర్తులుగా అభివర్ణించారు.

అభ్యుదయ కవిత్వంలో స్త్రీ సమస్యలు ప్రతిబింబించే విధంగా అనేక కవితలు వచ్చాయి. తిలక్, దాశరథి, పట్టాభి, శ్రీశ్రీ, నారాయణ బాబు మొదలైన అభ్యుదయ కవులు సమాజంలోని స్త్రీకి సముచితమైన స్థానం ఇవ్వాలి అని కోరుకున్నారు. నవమాజంలోని రుగ్మతల్ని సాహిత్యంలోకి జొప్పించేటప్పుడు స్త్రీని కవితా వస్తువుగా తీసుకోవడం అక్కడక్కడ ఈయుగంలో కన్పిస్తుంది.

దిగంబర కవులు కూడా స్త్రీకి జరిగే అన్యాయాల్ని, అక్రమాల్ని గూర్చి తమ కవితల్లో వ్యక్తం చేశారు. చెరబండరాజు "రక్తఘోష" అనే ఖండికలో...

"కైపెక్కిన కళ్ళతో
కనిపించిన స్త్రీనల్లా కరిచి
కారు చీకట్లో కార్లో
నగరం అవతల కన్నె పిల్లలకు

కడుపుల ముడుపులు కడుతున్నావని
అక్షరాల తెలసిందిప్పుడు"

అని అనడంలో స్త్రీల అభ్యుదయాన్ని దిగంబర కవులు విస్మరించలేదనే విషయం మనం గమనించాలి.

విప్లవ కవుల్లో చెరబండరాజు, గద్దర్, వరవరరావు మొదలైనవారు స్త్రీవిముక్తిని కోరుతూ కవిత్వం రాశారు.

తెలుగు సాహిత్యంలో జాతీయోద్యమ, కాల్పనిక, అభ్యుదయ, భావ, దిగంబర, విప్లవ కవిత్వోద్యమాల తరువాత అత్యంత ప్రభావం చూపిన కవిత్వం స్త్రీవాద కవిత్వోద్యమం.

ఆంగ్లంలో "ఫెమినిజం" అన్న పదానికి "స్త్రీవిముక్తి/ స్త్రీ స్వేచ్ఛా ఉద్యమం/స్త్రీ విమోచనోద్యమం" అని అర్థం. సమాజం, కుటుంబం, పనిచేసే చోట అణిచివేత, దోపిడీకి గురవుతున్న స్త్రీ యొక్క పరిస్థితి మార్చడానికి స్త్రీ, పురుషులు చేపట్టే చైతన్యవంత కార్యక్రమమే "స్త్రీవాదం" అని ఫెమినిస్టు స్టడీ సర్కిల్ నిర్వచించింది.

1789 ఫ్రెంచి విప్లవం తర్వాత స్వేచ్ఛా, సమానత్వ భావాలు ప్రచారంలోకి వచ్చాయి. భారతదేశంలో మేరీ హాల్ స్టోన్ క్రాఫ్ట్ రాసిన "విండికేషన్ ఆఫ్ ది రైట్స్ ఆఫ్ విమెన్" - స్త్రీల హక్కులు, కుటుంబ వ్యవస్థల పరిధుల గురించి రాసిన మొదటి పుస్తకం.

కాత్యాయని విద్మహే ప్రకారం స్త్రీవాద కవిత్వం ప్రధానంగా ఈ లక్షణాలను కలిగి ఉంటుంది.

(1) స్త్రీల ఉనికి, (2) కుటుంబంలో తమస్థానం, (3) కుటుంబం నుండి బయటకు వచ్చినపుడు సమాజ స్పందన, (4) సామాజిక సమూహాలు, సామాజిక పరిణామాలను తమ పద్ధతిలో వీక్షించడం.

శ్రీ ప్రాచీనకాలం నుంచి ఒక పక్క స్త్రీని మాతృ మూర్తిగా, ఇంటికి దీపంగా, త్యాగశీలిగా భావిస్తూనే మరో పక్క బానిసగా, వ్యక్తిత్వం, స్వేచ్ఛలేని వ్యక్తిగా పరిగణించారు.

శ్రీ కందుకూరి సంఘ సంస్కరణోద్యమం ద్వారా స్త్రీవిముక్తికి మార్గం వేయబడింది.

శ్రీ చలం స్త్రీకి లైంగిక స్వేచ్ఛ, వివాహం స్వాతంత్ర్యం ఉండాలని తన రచనలలో నొక్కి వక్కాణించాడు.

శ్రీ రంగనాయకమ్మ రచనలో స్త్రీ స్వేచ్ఛను గురించిన ఆలోచనలకు పునాది పడింది.

శ్రీ భావ, అభ్యుదయ, విప్లవ కవిత్వాలలో స్త్రీకి సముచిత స్థానం ఇవ్వబడింది.

శ్రీ రంగనాయకమ్మ, తెన్నేటిలత, మల్లాది సుబ్బమ్మ, వాసిరెడ్డి సీతాదేవి మొదలైన రచయిత్రుల రచనలు కొత్తభావాలను రేకెత్తించాయి.

తొలి స్త్రీవాద రచయిత్రి-ముప్పాళ రంగనాయకమ్మ. వీరి ప్రసిద్ధ స్త్రీవాద నవల-"జానకీ విముక్తి" 1978 లో రాయబడింది. అయితే తెలంగాణా నుండి బండారు అచ్చమాంబ - 'అబలా సచ్చరిత్ర రత్నమాల' (1905) లో స్త్రీల పాతివ్రత్యం, పురుషాధిపత్యాలతో స్త్రీల బాధలను వివరించారు.

శ్రీ ముదిగంటి సుజాతారెడ్డి రాసిన స్త్రీవాద నవల "ఆకాశంలో విభజన రేఖల్లేవు" మరియు "ఇసుర్రాయి" - అనే కథల సంపుటి చాలా సుప్రసిద్ధమైనవి. తెలంగాణ నుండి పాకాల యశోదారెడ్డి రాసిన "ఎచ్చమ్మ కథలు", "మావూరి ముచ్చట్లు ప్రసిద్ధ కథా సంపుటాలు" స్త్రీల బాధలను ప్రత్యేక కోణంలో చూపిస్తాయి.

1993 లో ఆస్మిత పత్రిక "నీలిమేఘాలు" అనే పెద్ద స్త్రీవాద కవితా సంకలనం ప్రచురించింది. ఇందులో వసంత కన్నాభిరాన్ రాసిన "స్త్రీగా రాయటమంటే", ఓల్గా రాసిన "సంకెళ్ళు తెగుతున్న సంగీతం" అనే వ్యాసాలు స్త్రీవాద దృక్పథాన్ని, దాని పరిధిని చక్కగా వివరించాయి. వసంత కన్నాభిరాన్ రచించిన, "కఠోర షడ్జమాలు" స్త్రీవాద సాహిత్యానికి సైద్ధాంతిక భూమికను ఇచ్చింది. జయప్రభ, కొండేపూడి నిర్మల, ఘంటసాల నిర్మల, విమల మొదలైనవారి కవితలు వివాదాలు రేపాయి. అయితే

ఎస్వీ సత్యనారాయణ ఈ వివాదాలను ''స్త్రీవాద వివాదాలు'' అనే గ్రంథంలో పరిష్కరించారు.

శ్రీ రేవతీ దేవి : ఈమె "శిలాలోలిత" అనే కవితా సంకలనం 1983 లో ప్రచురించారు. ఈ సంకలనానికి ఫ్రీపర్స్‌ఫ్రంట్ పురస్కారం లభించింది. తొలితరం స్త్రీవాద కవయిత్రిగా రేవతీదేవిని ఎక్కువమంది పేర్కొంటారు. చేకూరి రామారావు ''శిలాంతర్లోలిత'' అనే వ్యాసం రచించడంతో ఈమె ప్రఖ్యాతి పొందింది.

శ్రీ ఓల్గా : (పోపూరి లలిత కుమారి) : 1972 లోనే ఓల్గా "ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి" అనే స్త్రీవాద కవిత రాయడం గమనార్హం.

''రచయితలు మేధావులుగా ప్రకాశిస్తారు. రచయిత్రులు తమ అందమైన శరీరంతో ప్రకాశించాలని మార్కెట్ నిర్దేశిస్తుంది. స్త్రీల సాహిత్యకృషి పురుషులు నిర్మించిన సాహిత్యోద్యమ రథచక్రాల కింద పడిపోయింది'' - అని ఓల్గా తెలియజేసారు.

శ్రీ సావిత్రి : 1984లో సావిత్రి రచించిన బందిపోట్లు కవిత సంచలనం సృష్టించింది. స్త్రీవాద కవితా స్వభావాన్ని పూర్తిగా అందిపుచ్చుకున్న తొలి కవిత - బందిపోట్లు. సావిత్రిగారు ఈ కవితలో పురుషాధిక్యాన్ని కుప్పపోసినట్లు చూపించారు. పాఠం ఒప్పచెప్పకపోతే "పెళ్ళి" చేస్తానని పంతులుగారన్నప్పుడూ, ఆఫీసులో "నా మొగుడున్నాడు" అని అన్నయ్య అన్నప్పుడూ, వాడికేం "మగమహారాజు" అని అడామగా వాగినప్పుడూ కవయిత్రికి అర్థమైపోయింది.

శ్రీ అబ్బూరి ఛాయాదేవి "విన్నావా" అనే కవితలో స్త్రీ పట్ల సమాజం ఎలా ప్రవర్తిస్తుందో తెలిపారు. సమాజం స్త్రీని అనుక్షణం ''నువ్వు ఆడదానివి, గీత దాటకూడనిదానివి, మచ్చపడితే మాయనిదానివి'' అంటుందంటారు.

శ్రీ జయప్రభ : 1987 లో స్త్రీవాదం అనే పదాన్ని మొట్టమొదటిసారిగా ప్రయోగించారు. స్త్రీవాదంపై తొలి ఎం.ఫిల్, పిహెచ్.డి. చేసిన వ్యక్తి.

ఈమె రాసిన ప్రసిద్ధ కవితలు : పైటను తగలెయ్యాలి, యశోధరా వగపెందుకే, వామనుడి మూడో పాదం, చూపులు, మొదలైనవి.

శ్రీ కొండేపూడి నిర్మల : నడిచే గాయలు కవితలో వేశ్యల శారీరక, మానసిక హింసను వర్ణించారు. లేబర్‌రూంలో ప్రసవ సమయంలో ఒక స్త్రీపడే శారీరక బాధను ఎంతో సహజంగా వర్ణించారు. అంతేకాకుండా "మదర్ సీరియస్" అనే కవితలో ఒక వృద్ధస్త్రీ ఆవేదనను చక్కగా వ్యక్తీకరించారు.

శ్రీ విమల : స్త్రీవాదంలో విప్లవ కవిత్వాన్ని రచించిన కవయిత్రి. ఈమె రాసిన 'అడవి పొంగిన రాత్రి' కవితా సంకలనాన్ని విప్లవ రచయితల సంఘం ప్రచురించింది. విమల కవిత్వంలో మార్క్సిస్టు ఫెమినిస్టు ధోరణి కనిపిస్తుంది.

శ్రీ పాటిబండ్ల రజని : అయ్యో! పాలింకి పోవడాని కున్నట్లు - మనసింకిపోవడానికీ మాత్రలుండే ఎంత బావుండు! అని చెప్పిన ప్రసిద్ధ రచయిత్రి.

వీరే కాకుండా ఘంటసాల నిర్మల, మందరపు హైమ వతి, కె.వరలక్ష్మి, బి.పద్మావతి, రావులపల్లి సునీత, చల్లపల్లి స్వరూపరాణి, షాజహానా, త్రిపురనేని శ్రీనివాస్, చలం, బుచ్చిబాబు, ఇస్మాయిల్, శివసాగర్, మలయశ్రీ మొదలైన సుప్రసిద్ధ రచయితలెందరో సామాజిక స్పృహతో, తిరుగుబాటు చైతన్యంతో రచనలు చేసారు. స్త్రీ జనోద్ధరణ కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి తక్షణ కర్తవ్యమని చాటి చెప్పారు.

శ్రీ స్త్రీ ఒక వ్యక్తి కాదు. ఒక శక్తి. స్త్రీ మాతృమూర్తియే కాదు, మానవతామూర్తి కూడా.

★★★

# హోసూరు కథలు - వృద్ధుల సమస్యలు

- ఎన్. కృష్ణ
పరిశోధక విద్యార్థి, తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,తిరుపతి.

- ఆచార్య మూలె విజయలక్ష్మి
తెలుగు అధ్యయన శాఖ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,తిరుపతి.

మానవుని జీవితంలో వృద్ధాప్యం కూడా ఒక దశ. మారుతున్న సామాజికపరిస్థితుల్లో సమిష్టి కుటుంబ వ్యవస్థ స్థానంలో వ్యష్టి కుటుంబ వ్యవస్థకుప్రాధాన్యం కలగడంతో వృద్ధుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఉపాధిఅవకాశాల కోసం, సంపాదన కోసం తల్లిదండ్రులను వదలి పరాయి ప్రాంతాలకో, దేశాలకో వెళ్ళిపోతున్నారు. వృద్ధులను గాలికి వదిలేసి తమజీవితాలలో వెలుగులు నింపుకొంటున్నారు. డబ్బుకు, ఆస్తులకు ఇచ్చినంత

ప్రాధాన్యత తల్లిదండ్రులకు ఇవ్వడం లేదు.స్వార్థంతో ఆస్తులను చేజిక్కించుకున్నాకతల్లిదండ్రులను పట్టించుకోవడం లేదు.

పిల్లలను తల్లిదండ్రులు ఆప్యాయత, అనురాగాలతో చూస్తారు. వారు పెద్దవారైనా అభిమానంలో మార్పు ఉండదు. కానీ ఆ పిల్లలే పెద్దవారయిన తర్వాత తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్నారు. వృద్ధులను నిరాదరించినా పిల్లలు కష్టాల్లో ఉంటే ఆదుకుంటారు. చరమ దశలో ఆస్తిపాస్తులపై చూపిస్తున్న ఆసక్తి వృద్ధులపైలేదు, నిరాదరిస్తున్నారు. తల్లిదండ్రులను ఒప్పించి,ఒప్పించకనో, తమ దారి చూసుకొంటున్నారు. రెక్కలు రాగానే వృద్ధుల సంరక్షణను వదలి సంపాదన వైపు మొగ్గుచూపుతున్నారు. వృద్ధులు నిరాసక్తితో, నిర్లిప్తంగా కాలం వెళ్ళదీస్తున్నారు.

పి.నీలావతి రాసిన "కూరాకవ్వ" కథలో కృష్ణగిరి జిల్లా హోసూరు దగ్గరచిన్నపల్లెలో గౌడుసానమ్మ ఉంటుంది. తోటగిరి గ్రామంలోని ఒక ముసలమ్మ రోజూకూరాకు అమ్మకుంటూ గౌడుసానమ్మ ఇంటికి వస్తుండేది. ఇద్దరూ కష్టసుఖాలు పంచుకునేవారు. ఒకరంటే ఒకరికి ఎంతో అభిమానం.

కూరాకవ్వకు పెళ్ళై ఇద్దరు పిల్లలు పుట్టాక ఆమె భర్త చనిపోతాడు.అప్పట్నుంచి ఎంతో కష్టపడి పిల్లల్ని పెంచి పెద్దచేస్తుంది.ఇద్దరికీ పెళ్ళిళ్ళు చేస్తుంది.కూరాకవ్వ కూతురు భర్త తాగుబోతు. పెళ్ళాం, పిల్లల్ని సక్రమంగా చూసుకోడు.అందుకని కూరాకవ్వ కూరాకు అమ్మినడబ్బులో పదోపరకో కూతురికి ఇస్తుండేది. కోడలికి అది నచ్చక భర్తతో చెప్పి చీవాట్లు పెట్టిస్తుంటుంది.

కూరాకవ్వను వేరే కాపురం పెట్టిస్తుంది. కూరాకవ్వ కొడుక్కు ఒక కొడుకుఉంటాడు. వాన్ని కూడా కూరాకవ్వ దగ్గరకు రానివ్వరు. ఆ విషయాలన్ని గౌడుసానమ్మకు చెప్పుకొని బాధపడ్తుంది కూరాకవ్వ. గౌడుసానమ్మ ఆమెను ఓదార్చి బియ్యం, పప్పు ఇచ్చి సహాయపడ్తుంది. కూరాకవ్వ కూరాకు అమ్మి, సంపాదించిన ధనాన్ని గౌడుసానమ్మ దగ్గర దాచి పెట్టుకునేది.

ఒకసారి కూరాకవ్వ కొడుకు గౌడుసానమ్మ దగ్గరికి వస్తాడు. తన భార్య చాలా రోజుల నుంచి కడుపునొప్పితో బాధపడ్తున్నదని చెప్తాడు.కడుపులో గడ్డలుఉన్నాయని ఆపరేషన్ చేయకపోతే బతకదని డాక్టర్లు చెప్పారని బాధపడ్తాడు.తన ఇంటి కాగితాలు పెట్టుకొని పదివేల రూపాయలు అప్పుగా ఇవ్వమంటాడు.గౌడుసానమ్మ ఏమీ మాట్లాడకుండా ఇంట్లోకి వెళ్ళి డబ్బు తెచ్చిస్తుంది.

కొన్ని రోజుల తర్వాత కూరాకవ్వ కొడుకు,కోడలు వస్తారు. అప్పుడు గౌడుసానమ్మ తాను ఇచ్చిన డబ్బులు కూరాకవ్వవని చెప్తుంది.ఆ ఇంటి పత్రాలు కూరాకవ్వ

పేరుతో వారి పుట్టింటివారు ఇచ్చారని చెప్తుంది. గౌడు సానమ్మ ఆమె భర్త చీవాట్లు పెట్టి బుద్ధిమాటలు చెప్తారు.ఇద్దరూ పశ్చాత్తాప పడ్డారు.మరుసటి రోజు నుంచి కూరాకవ్వ కొడుకూ, కోడలూ కూరాకు అమ్మటానికి వస్తారు. కూరాకవ్వ మాత్రం మనువన్ని ఆడించుకుంటూ సంతోషంగా ఉంటుంది.

అగరం వసంత్ రాసిన 'అంశంకి' అనే కథలో ఒక ముసలామె ఉంటుంది.ఆమె చాలా రోజులపాటు అంశంకి అంశంకి అంటూ ఉంటుంది. కొడుకులకుఅర్థం కాదు. తిట్టారు.వృద్ధురాలు బాధపడ్తుంది. చివరకు డాక్టరు దగ్గర చూపించాలని హోసూరు ధర్మాసుపత్రికి తీసుకెళ్తారు. అక్కడ చేర్చినా అదేపాట పాడుతుంది.

అంశంకి అంశంకి అని. అంశంకి అంటే అర్థం తెలీక అక్కన్నుంచి బస్తీలో ఉన్నస్వామి డాక్టరు దగ్గరకు తీసుకొని వెళ్తారు. ఆ స్వామి డాక్టరు అంశంకి అంటేబేదులు అని చెప్తాడు. ముసలామెకు బేదులు లేదే ఎందుకు అలా చెప్పింది అనుకుంటారు. డాక్టరు ముసలమ్మను చూసి అర్థం చేసుకొని అసలు రహస్యాన్ని బయటపెడ్తాడు.

మీ ఊర్లో బేదులోడు ఉండాడా అని అడుగుతాడు. మా ఊర్లో బోండాలుఅంగడి పెట్టుండాడు అని చెప్తారు. మీ ముసలామె అతనికి పది వేలుఇచ్చిందంటా అని చెప్తాడు డాక్టరు. అంతే డాక్టరు చెప్పిందే ఆలస్యం ముగ్గురూడబ్బు కోసం పరిగెత్తుతారు. డాక్టరు డబ్బే దేవుడు కాసులే కైలాసం అంటాడు.ముసలామె మీ సావాసాలకు ఈ లోకానికి ఒక నమస్కారమని కళ్ళు మూసుకుంటుంది.

అగరం వసంత్ రాసిన'ఇటెంకీ టెంక'అనే కథలో ఒక భార్యాభర్త ఉంటారు. వారికి ఒక అబ్బాయి ఉంటాడు. రామవ్వ వృద్ధురాలు. ఆమెకు కొడుకు, కోడలుఉంటారు. రామవ్వ కొడుకు భార్య మాట జవదాటడు, తల్లిని పట్టించుకోడు.రామవ్వ కొడుకును కష్టపడి చదివించింది. కోడలు మీ అమ్మ బట్టలు ఉతకను, భోజనం చేసిపెట్టను, వేరే చేసుకొని తింటే తినమను,ఉంటే ఉండమను అని వేరు పెట్టిస్తుంది. ఈ విషయాలు అబ్బాయి తల్లి దండ్రులకు చెప్పి బాధపడ్తుంది రామవ్వ. చేతిలో డబ్బులేకుంటే అమ్మనీ, అబ్బనీ చూసేది లేదు. ఎలాంటి కాలం వచ్చింది అంటుంది ఆ అబ్బాయి తల్లి. భర్త చనిపోయే ముందు చెప్పినా వినకుండా ఎకరా పొలం కొడుకుకు రాసిస్తుంది. అప్పటి నుంచి బతుకు కష్టాలపాలవుతుంది. వానికి నాలుగు తగిలించి తిరిగి నీ పేరుపై నేల రాయిస్తానుఅంటాడు అబ్బాయి తండ్రి.

నన్ను చూసి 'అమ్మా' అనే మాట వాని నోటి వెంట రాలేదు. ఇంక నాకు ఎకరానేల ఏమిటికి, ఈ ప్రాణం ఎందుకు అని బాధపడ్తుంది రామవ్వ.

అగరం వసంత్ రాసిన 'గొడ్లని గువ్వల్ని చూసి నేర్చుకోమ్మా'అనే కథలో ఒక ఇంటిలో అమ్మ, కొడుకు, కోడలు ఉంటారు. కొడుకు, కోడలు వేరే దేశానికి వెళ్ళిపోవాలని వాళ్ళమ్మను ఒప్పించడానికి ప్రయత్నిస్తుంటారు. వాళ్ళమ్మ వేరే దేశంలోపిల్లలు ఇబ్బంది పడతారేమో అని దిగులుపడుతుంది. ఎందుకమ్మా అడ్డమొస్తావు.

ఆ దేశానికి వెళ్ళితే లక్షలు లక్షలు జీతాలు వస్తాయి. ఒక సంవత్సరానికే కారు,బంగళా కొనవచ్చు అని వాళ్ళమ్మకు నచ్చ చెప్తారు. ఏమో వేరే మనుషులు, భాషలు,భోజనాలు మీకు కష్టం కలుగుతుందేమో అని బాధపడ్తుంది. అయినా ఆ డబ్బు మన చేను పిడికిలి మన్నుకు సరితూగుతుందా చిన్నా. నేలను నమ్ముకొని బతికే రైతులం మనం. ప్రపంచానికే అన్నం పెట్టే సంస్కృతి మనది అంటుంది వాళ్ళమ్మ. ఆవు దూడను చూడమ్మా, దూడ పెద్దయ్యేదాకా పాలిస్తుంది ఆవు.ఆ తర్వాత నీ బతుకు నువ్వు బతుకు అంటుందిఅని ఆవు దూడలోనే అనంత అర్థాన్ని వాళ్లమ్మకు చూపిస్తాడు కొడుకు. గువ్వనుచూడు అత్తమ్మా, గుడ్లని పొదిగి పిల్లల్ని చేస్తుంది. రెక్కలచ్చిన తర్వాత ఎగిరిపొమ్మంటుంది. గువ్వల్ని చూపించి గుండె పగిలే సమాచారం చెప్తుంది కోడలు.

అమ్మ గుండె ఆరోగ్యమయిన గుండె పగల్లేదు. రాయి మాదిరిగా అయిపోతుంది. తల్లిని వదిలి రెక్క లచ్చిన పక్షులు విమానం ఎక్కి ఎగిరిపోతారు.

పిల్లలు దగ్గరుండి తల్లదండ్రుల బాగోగులు చూసు కోకపోతే ఆస్తి పాస్తులపైకూడా మమకారం కోల్పోతారు. బిడ్డలపై మమకారంతో ఎదురు తెన్నులు చూస్తూనిరాశతో కాలం గడువుతారు. లేదంటే వృద్ధాశ్రమాలను ఆశ్రయిస్తున్నారు.సంపాదనా పరులయినా, సంపన్ను లయినా తల్లిదండ్రులను నిరాదరించకూడదని, ఆప్యా యతతో అక్కున చేర్చుకోవాలని, బాధపెట్ట కూడదని, కష్టసుఖాలు కలబోసుకొని కడదశలో ప్రశాంత జీవనం అందివ్వాలని ఈ కథలుసందేశాన్నిస్తున్నాయి.

★★★

# తమిళంలో మహాభారతాలు

- డా॥. వి. పళని, సహాయాచార్యులు, తెలుగు శాఖ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం.

భారత ప్రాశస్త్యాన్ని నన్నయ చెప్పిన పద్యం పసిద్ధమైంది-

సీ॥ "ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతి విచక్షుణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభుల్ మహాకావ్యమనియుఁ
లాక్షణికులు సర్వలక్షణ సంగ్రహమని
యైతిహాసికులితిహాసమనియుఁ
బరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చ
యంబని మహిఁ గొనియాడుచుండ

ఆ॥ వివిధ వేద తత్త్వవేది వేద వ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణు సన్నిభుండు విశ్వజనీనమై
పరగుచుండఁజేసె భారతంబు" (ఆది, 1-32)

మహాభారతం వేదార్థసారం, పురాణ సర్వస్వం, తత్త్వనీతి సంగ్రహం, పురుషార్థ నిర్ణాయకం వేయి మాటలెందుకు భారతం భారతీయ సమాజ సర్వస్వం.

ద్రావిడుల్లో ఇంతటి ఉత్కృష్టమైన భారతేతిహాసాన్ని పరిపూర్ణంగా అనువదించుకుని ఆనందించినది ఒక్క తెలుగువారు మాత్రమే. నన్నయభట్టు మహాభారత బద్ధ నిరూపితార్థం ఏర్పడగా 'జగద్ధితముగా' తిక్కన సోమయాజి "హృదయాహ్లాదిగా', 'నానా రసాభ్యుదయోల్లాసిగా', 'బుధసంతోషంబు నిండారగా' తుద ముట్టన్ రచియించినాడు. ఎఱ్ఱనామాత్యుడు పురాణ ప్రబంధముల మేలు కలయికగా భారతాన్ని అనువదించి తెలుగు వారిని ధన్యుల్ని చేశారని పండితుల ప్రశంస.

తమిళ భాషలో ద్రావిడ భాషల్లో భారతేతిహాసాన్ని పరిశీలించడం ప్రస్తుత ఉద్దేశ్యం. అతి ప్రాచీనమైనదని భావిస్తున్న తమిళ భాషలో వెలువడిన భారతాన్ని పరిశీలిస్తే, తమిళంలో భారత రచన క్రీ.శ. నాలుగు, ఐదు శతాబ్దాల్లో జరిగినట్లు తెలుస్తున్నది. (తమిళ సాహిత్య చరిత్ర, పుట 170, ము. వరదరాసన్) అయితే కొందరు సంగం సాహిత్య కాలంలోనే క్రీ.పూ.500, క్రీ.శ.200 మధ్య భారత రచన జరిగినట్లు అభిప్రాయ పడుతున్నారు. (తమిళాంధ్ర భారతాలు తులనాత్మక పరిశీలన, పుట 72. వి.ఎస్. రాఘవన్) ఈ భారత కర్తపేరు పేరుందేవనార్ ఈ కవి సంగం కాలంలో వెలువడిన అగనానూఱు, నట్రిగై, కుఱుంతొగై, ఐంగుఱునూఱు, పురనానూఱు అనే ఐదు గ్రంథాలకు దైవ ప్రార్థనా పద్యాలను రచించి చేర్చినాడు. అంతేగాని ఇతడు సంగం కాలం నాటి కవి కాదన్న వివాదం తమిళ పండితుల్లో ఉంది. ఈ పెరుందేవనార్ రచించిన భారతం ఇప్పుడు దొరకడం లేదు. అయితే 'తొల్కాప్పియం, యాప్పరుంగళం' అనే గ్రంథాల వ్యాఖ్యానాల్లో ఆయా వ్యాఖ్యాతలు ఈ భారతంలోని పద్యాలను లక్ష్యాలుగా చూపి ఉన్నారు. ఇవి 'అగవళ్' ఛందస్సులో అక్కడక్కడా వచనంతో సంగం సాహిత్య ధోరణిలోనే ఉన్నాయి. ఇందువల్ల ఈ భారతాన్ని సంగం కాలపు రచనగానే అత్యధికులు అంగీకరిస్తున్నారు. కాబట్టి ద్రావిడ భాషల్లో మొట్టమొదట వెలువడిన భారతాను వాదంగా దీన్ని పరిగణించవచ్చు.

తమిళ సాహిత్యంలో పెరుందేవనార్ అనే పేరుగల కవులు ఎనిమిది మంది ఉన్నారు. భారత రచన చేసిన వారికి ఇది బిరుదనామమై ఉన్నట్లు కొందరి ఊహ. (తమిళాంధ్ర భారతాలు తులనాత్మక పరిశీలన, పుట 72) తమిళంలో వెలువడిన భారతాల్లో 'భారతవెణ్బా' మరొకటి. దీని కర్త పేరుకూడా పెరుందేవనార్. ఇది వెణ్బా ఛందస్సులో ఉంది. తమిళంలో గ్రంథాన్ని అది రచించ బడిన ఛందస్సులోనే పేర్కొని వ్యవహరించడం పరిపాటి. తిరుక్కురళ్, తిరుప్పావై, భారత వెణ్బా వంటివి ఇందుకు

ఉదాహరణలు. భారత వెణ్బా కావ్యం కూడా మధ్యలో వచనాలు కల్గిన చంపూ కావ్యం. ఇందులోని పద్యాలు 'సెందమిళ్ (శుద్ధ తమిళం) లోను, వచనాలు సంస్కృత పదభూయిష్టమైన శైలిలోను ఉన్నాయి. పద్యాల మధ్య కథా సంబంధాన్ని కొనసాగించడానికే వచనాలు కన్పిస్తు న్నాయి. ఈ భారత రచన క్రీ.శ. తొమ్మిదవ శతాబ్దంలోని పల్లవ రాజైన నందివర్మ కాలంలో జరిగింది. సుమారు 12 వేల పద్యాలతో ఇది రచింపబడినప్పటికీ ప్రస్తుతం 840 పద్యాలు మాత్రమే లభిస్తున్నాయి. ప్రస్తుతం దొరుకుతున్న గ్రంథ భాగంలో సంస్కృతాంధ్ర భారతాలలో లేని, ప్రజావ్యవహారంలో ఉన్న అనేక విషయాలు కన్పిస్తున్నాయి. కృష్ణుడు సహదేవుణ్ణి, కర్ణుడు కుంతిని పరీక్షించడం లాంటి జానపద కల్పనలు (Folk Eliments), గ్రంథారంభంలో తమిళ సంప్రదాయాన్ని అనుసరించి వినాయకస్తవం ఉన్నది. పెరుందేవనార్ ప్రతి పాత్రకు ఒక విశిష్ట గుణాన్ని ఆపాదించి పోషించడం కన్పిస్తుంది. పెరుందేవనార్ పోషించిన కర్ణ, సహదేవ పాత్రలు ప్రత్యేక మైనవి. మాయా బ్రాహ్మణుడు రెండవ పర్యాయం కర్ణుని శిరోమణిని యాచించి, భోజనం తర్వాత దానమియ్య వచ్చని అంటారు. అయితే కర్ణుడు ''జీవితం క్షణ బంగురం, మాట అంతకన్నా నిలకడ లేనిది, ఈ క్షణమే తీసుకో'' మని ఇచ్చివేయడం. అందుకు బదులుగా బ్రాహ్మణుడు 'వేల్' అనే శక్తినియ్యబోగా, కర్ణుడు నేను ప్రతి దానాలను స్వీకరించను దీనిని నీ కుమారుడైన అర్జునునికిచ్చి నా పై ప్రయోగింపచేయుమని చెప్పడం, కర్ణుని వదాన్యతకు, ధర్మనిరతికి ప్రతీకలుగా నిలుస్తు న్నాయి. ఈ సన్నివేశం సంస్కృతాంధ్ర భారతాల్లో కన్పించదు. అయితే దాదాపు ఇటువంటి సన్నివేశం భాసనాటకమైన 'కర్ణభారం'లో ఉంది.

పెరుందేవనార్ శివకేశవ అభేదాన్ని పాటించిన సహనశీలిగా కన్పిస్తాడు. ఈయన కాంచీ నగరంలోని వరదరాజ స్వామిని స్తుతించి తన విష్ణుభక్తిని చాటు కున్నారు. అదేవిధంగా పద్మవ్యూహ ప్రవేశాన్ని నిరోధించ డానికి సైంధవుడు పరమేశ్వరుడు ప్రసాదించిన మాలను భీముని పైకి విసిరివేయగా శివభక్తాగ్రేసరుడైన భీముడు నిలిచిపోయి, శివమాలకు నమస్కరించి, తన వంశస్థు లందరు శివభక్తులనేనని చెప్పడం చూస్తే కవి శైవ, వైష్ణవ విభేదాలకు అతీతుడని చెప్పక తప్పదు. తర్వాతి కాలంలో వెలసిన హరిహరనాథ తత్త్వానికి ఇటువంటి కవుల ఆశయమే బాటలు వేసిందని భావించడంలో దోషం లేదనిపిస్తుంది.

తమిళంలో వెలువడి మనకు పరిపూర్ణంగా లభిస్తున్న భారతం 'విల్లి భారతం'. 'విల్లిపుత్తూరార్, విల్లిపుత్తూ రాళ్వార్' అనేవి ఈ కవికి ఉన్న పేర్లు, విల్లి తండ్రి వీరరాఘవుడు వైష్ణవాగ్రేసరుడు. అందువల్లనే తన కుమారునికి విల్లిపుత్తూరాళ్వార్ అని నామకరణం చేసి ఉంటాడు. విల్లి పుత్తూరుకు చెందిన 'పెరియాళ్వార్' లేదా 'విష్ణుచిత్తుడు' అని ఈ పేరుకు అర్థం. ఈ కవిని గురించి తెలుసుకోవడానికి ఆయన కుమారుడు 'వరందరువార్' రచించిన 'శిరప్పాయరం' ఇంకా 'పులవర్ పురాణా'లు ఆధారం. అయితే ఈ రెండు గ్రంథాలలో కూడా విల్లిని గురించిన విషయాల్లో భేదం ఉన్నది.

తిరువున్నైపాడి దేశపు రాజైన 'వరపడియాడ్కొండాన్' కోరిక ప్రకారం, విల్లి భారతం రచించాడు. ఈ రాజు తెలుగువాడని కొందరి అభిప్రాయం. ఈ విషయాన్ని చరిత్రకారులు తేల్చవలసి ఉంది. ఈ రాజు 1331 మొదలు 1383 వరకు రాజ్యమేలినట్లు శాసనాలు చెపుతున్నాయి. విల్లి పెన్నా తీరంలో యాగంచేసి సోయ మాజియై, భారత రచనకు పూనుకున్నాడు. ఈ విషయంలో విల్లికి తిక్కన సోమయాజితో పోలిక కన్పిస్తుంది. ఇరువురూ పెన్నా తీరవాసులే, సోమయాజులే, భారత సంహిత రచనాధురీణులే.

విల్లి కాకతీయ ప్రతాపరుద్రుని ఆస్థానకవి అయిన అగస్త్య భట్టు సంస్కృతంలో రాసిన 'బాలభారతాన్ని' అలాగే నన్నయ, తిక్కనల భారతాలను ఆదర్శంగా తీసుకుని భారతం రచించాడు. శ్రీమన్నారాయణుని చరిత్ర వర్ణించే

అవకాశం ఈ భారత రచన వల్ల తనకు లభించినట్లు చెప్పుకున్నాడు. ఈ అభిప్రాయాన్ని బట్టి విల్లి రచనలో భక్తి తత్త్వమే ఉంటుందని అనుకోవాలి. కానీ విల్లి తన భారతాన్ని కావ్యధోరణిలోనే నడిపినట్లు తెలుస్తుంది. ఈయన ప్రధాన భారత కథను మాత్రమే అనువదించాడు. ఉపాఖ్యానాలను పూర్తిగా విడిచి పెట్టాడు. ఇందులో సుమారు నాలుగు వేల పద్యాలున్నాయి. మణి ప్రవాళ శైలిలో వెలసిన యాభై సర్గల గ్రంథం ఇది. 'కథను విడువకుండా, విసుగు పుట్టించకుండా ఆసక్తికరంగా చెప్పే శక్తి విల్లికొక్కనికే ఉంది' అని 'పులవర్ పురాణం' ప్రశంసిస్తున్నది. విల్లి కవి ధర్మజుని పట్టాభిషేకం వరకే రచించాడు. ద్రావిడ భాషల్లోని మహాభారతాలు చాలా వరకు ఇలాగే కన్పిస్తున్నాయి. 'కన్నడ కుమార వ్యాస భారతం', అరుణాబ్జ 'తుళు మహాభారతం' మలయాళ 'చెరుశ్శేరి భారతం' వంటివి ఇందుకు ఉదాహరణలు.

విల్లి కూడా పెరుందేవనార్ వలె కర్ణుని పాత్ర ఉదాత్తమైనదిగా తీర్చాడు. సుయోధనునికై ప్రాణత్యాగం చేసినవాడుగా, ఔదార్యగుణ సంపన్నుడుగా, ఇంద్రుని గుర్తించి కూడా కవచకుండలాలు దానమిచ్చిన ధార్మికుడిగా, యుద్ధ భూమిలో సైతం బ్రాహ్మణునికి తన సుకృతాన్ని ధారపోసిన మహాదాతగా విల్లి సృష్టించిన కర్ణుడు ప్రకాశిస్తున్నాడు.

భారత వెణ్బా కర్త పెరుందేవనార్ తన భారతంలో కృష్ణుని తర్వాత మరెవ్వరికీ లేని గొప్పతనాన్ని సహదేవునికి కల్పించాడు. పాండవ దూతగా కౌరవసభకు వెళ్ళే సందర్భంలో కృష్ణుడు సహదేవుని అభిప్రాయం అడిగాడు. అప్పుడు సహదేవుడు 'కృష్ణా! నీవు చేయదలచినదేదో నాకు తెలియదు. నీ మాయలు మానవులకు అర్థంకావు. నీ ఇష్టమును జరిపించు' అంటాడు. కృష్ణుడు నా ఇష్టప్రకారం చేయమని చెప్పితివి. ఎందుకని? ప్రశ్నించగా 'మా దాయాదులిరువురికి పోరు పెట్టి, రాజులందరిని హతమార్చి, భూభారం తీర్చదలచినావు. ఇదే కదా? నీ సంకల్పం' అని సమాధానం ఇచ్చాడు. అందుకు శ్రీకృష్ణుడు 'నా సంకల్పం అంతయు నీకు తెలుసా? ఈ సహస్ర స్తంభ మండపంలో ఏ స్తంభంలో, ఏ రూపంలో నేనున్నానో చెప్పు' అని మాయమవుతాడు. సహదేవుడు ఆ మండపంలోనికి వెళ్ళి పరమాత్మ ఉన్న స్తంభాన్ని పూజించి, నమస్కరిస్తాడు. అప్పుడు నారసింహ రూపంలో కృష్ణుడు స్తంభంలోంచి బయటకు రాగా, సహదేవుడు ఆయన పాదాలను పట్టుకొని ధ్యానిస్తాడు. కృష్ణుడు సహదేవుని లేవనెత్తి ఆలింగనం చేసుకొని 'నీకేమి వరం కావాలో అడుగు? ఇస్తాను?' అని అంటాడు. "మేము చాలా కష్టాలను అనుభవించాం. మా ధర్మజుడు కొన్నాళ్ళు ఈ పుడమిని పరిపాలించునట్లు అనుగ్రహించు". అని సహదేవుడు అర్థిస్తాడు. పెరుందేవనార్ సృష్టించిన సహదేవుడు త్రికాలవేది. భారత యుద్ధోద్దేశ్యాన్ని స్పష్టం చేసిన వాడుగా కన్పిస్తాడు. సహదేవుని ప్రాశస్త్యాన్ని ప్రకటించే ఇటువంటి సన్నివేశం సంస్కృత, తెలుగు భారతాల్లో కన్పించదు.

విల్లి భారతంలో సహదేవుడు పెరుందేవనార్ సహదేవునివలె త్రికాల వేదిగానే కాక, విప్లవవాదిగా కూడా కన్పిస్తాడు. భారత యుద్ధం జరగకుండు ఉపాయం ఏమిటని కృష్ణుడు అడుగగా, సహదేవుడు 'నీ కాళ్ళు చేతులు కట్టి నిన్నుచెరలో ఉంచవలె, ద్రౌపది తల గొరిగించవలె, అర్జునుని సంహరించవలె, కర్ణుని రాజుగావింపవలె. పార్థునొక్కని సంహరించిన పదునెనిమిది అక్షౌహిణుల వీరులు రక్షింపబడెదురు' అని చెప్పాడు.

ఈ సందర్భంలో తిక్కన సహదేవుడు కూడా 'ధార్తరాష్ట్రులు పాలీక చలంబునం బెనఁగ నిట్లుం గూడు దీవయ్యెనె?' 'అట్టి సంధి పెంపారఁగ నేర్చునే?' ఉచితమైనది కయ్యము! (ఉద్యోగ, తృతీయ 95,96) అని స్పష్టంగా చెప్పడం కన్పిస్తుంది.

అదేవిధంగా పెరుందేవనార్ భారతంలో కృష్ణుడు ద్రౌపది అభిప్రాయాన్ని అడిగినపుడు కూడా ఆమె కృష్ణుని సమీపంలో నిలిచి తన కేశపాశాన్ని చూపి కంట నీరు పెట్టుకొని వెక్కి వెక్కి ఏడ్చింది. అప్పుడు శ్రీకృష్ణుడు 'నీ

జుట్టును ముడి వేయిస్తాను. ధైర్యంగా ఉండు, ఇక నీ శత్రువుల భార్యలు జుట్టు విరబోసుకుంటారని' అంటాడు. అప్పుడు ధర్మరాజు ఆడవారు, పిల్లలు, పిచ్చివారు వీరు ముగ్గురూ ఒక్కటే అని శ్రీకృష్ణునితో అంటాడు.

విల్లి భారతంలో కూడా కృష్ణ, సహదేవులు తిరిగి వచ్చిన తర్వాత, ద్రౌపది వారి ఎదుట నిలిచింది. సహదేవుడు సంధి మంచిది అన్నాడు. ద్రౌపది శ్రీకృష్ణుని పాద పద్మాలపై పడి ఏడ్చింది. ఓ కృష్ణా! ప్రహ్లాదుని, గజేంద్రుని కాచినావు. నా భర్తల సమక్షంలో ఆ గుడ్డివాని కొడుకు నా జుట్టు పట్టి ఈడ్వగా, కట్టుబట్టలు ఒలువగా, మానమును కాచి రక్షించినావు. నన్ను సభలో అవమానించిన నీచుడు విదిలించే ఐదూళ్ళలో వీరు నివసిస్తే విరబోసిన ఈ జుట్టును ముడి వేసేదెప్పుడు?' అంటుంది. విల్లి సృష్టించిన ద్రౌపదిలో మానుషత్వము, స్వతంత్రత కన్పిస్తాయి. పాత్రచిత్రణలో విల్లిపై తిక్కన ప్రభావం కూడా ఉందేమో అనిపిస్తుంది.

ఈ సందర్భంలో తిక్కన ద్రౌపది, ధర్మరాజుమాటలు నచ్చక పద్దెనిమిది పద్యాల్లో తన దైన్యాన్ని, అవమానాగ్నితో మండుతున్న హృదయాన్ని ఆవిష్కరించింది. ఈ సన్నివేశంలో ద్రౌపది చైతన్యమూర్తి ఆమె ఆంగికావస్థను, ఆవేశానికనుగుణంగా తిక్కన ఇలా వర్ణించాడు.

"ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడి గమ్మన విడ్చి, వెండ్రుకల్
దావల చేతఁబూని, యసితచ్ఛవిఁబొల్చు మహాభుజంగమో
నా విలసిల్లివ్రేలఁగ. మనంబునఁ బొంగు విషాద రోషముల్
గావఁగలేక బాష్పముగ్రమ్ముఁగ దిగ్గన లేచి యార్తయై" (ఉద్యోగ, తృతీయాశ్వాసం-114)

వ. గోవిందు ముందటం బెట్టి యిట్లనియె.

క॥ ఇవి దుస్ససేనుర్రేళ్ళం, దవిలి సగము దైవ్విపోయి దర్శనయని, కౌం
రవుల కడఁ దీఱుమాటల, యవసరమునఁ దలపవలయు నచ్యుత! వీనిన్"

(ఉద్యోగ తృతీయాశ్వాసం-116)

అని స్పష్టం చేసింది. ఈ వెండ్రుకల ఉడుకు ఆరవలెనంటె దుస్ససేనుని తనువు ముక్కలు ముక్కలై పడి ఉండడం చూడాలని ఆక్రోశించింది. 'కఱ్ఱి విక్రమంబు గాల్పనే?' అని ఆవేశంతో ప్రశ్నించింది. తిక్కన చేతిలో ద్రౌపది శృంగార, వీర, కరుణ రసస్ఫూర్తిగా, స్వతంత్రభావ దీప్తిగా, పౌరుషమూర్తిగా, చైతన్యంతో దర్శనమిచ్చి తన సహజమైన వ్యక్తిత్వంతో మనల్ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది.

అదేవిధంగా ఉలూచి కుమారుడైన ఇరావంతుని వృత్తాంతం కూడా తమిళ భారతాల్లో ప్రత్యేకంగా కన్పించే విశేషం. తమిళంలో ఇతన్ని 'అరవాన్' అంటారు. అర్జునుని పుత్రుడైన ఇరావంతుడు 'కలిబలి'గా ఆత్మార్పణ చేసిన ఘటన కరుణ రస శోభితంగా ఉంది. తమిళంలో ఇంకా 'అరణిలై', 'విశాఖ భారతం', నలవెన్బా, ఆది పర్వాల్ అన్దాది, మహాభారత శతకం వంటి భారత కథ కల్గిన గ్రంథాలు కన్పిస్తున్నాయి.

మొత్తం మీద తమిళ ప్రజలకు భారతం కంటే రామాయణంపైనే అభిమానం. కంబ రామాయణానికి వచ్చిన ప్రశస్తి తమిళంలో మరో కావ్యానికి లేదని చెప్పడం కూడా అతిశయోక్తి కాదు. అతి ప్రాచీనమైన తొల్కాప్పియంలోనే భారత, రామాయణాల పేర్లు కొన్ని కన్పిస్తున్నాయి. అందువల్ల సంగం సాహిత్య కాలానికే తమిళులకు భారత స్పృహ ఉన్నదని చెప్పవచ్చు.

## ఆధార గ్రంథాలు :

1. తమిళ వాఙ్మయ చరిత్రము, ము. వరదరాజన్, అనువాదం- తిమ్మావజ్ఝల కోదండరామయ్య, సాహిత్య అకాడమి, ఢిల్లీ.

2. కన్నడ సాహిత్య చరిత్ర, ఆర్వీయస్. సుందరం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు.
3. దక్షిణ భారత సాహిత్యములు, చల్లా రాధాకృష్ణశర్మ, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు.
4. తెలుగు కన్నడ భారతముల తులనాత్మక పరిశీలనము (తిక్కన, కుమార వ్యాసుల విరాటోద్యోగ పర్వములు) డా॥ బి.వి.ఎస్. మూర్తి, (తి.తి.దే. వారి ఆర్థికసహాయం)
5. తమిళాంధ్ర భారతముల తులనాత్మక పరిశీలనము, శ్రీ వి.ఎస్. రాఘవన్, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి. హైదరాబాదు.
6. మలయాళ వాఙ్మయ చరిత్రము, పి.కే. పరమేశ్వరన్ నాయర్, (డా॥ దివాకర్ల వేంకటావధాని). సాహిత్య అకాడమీ, ఢిల్లీ.
7. పంపకవి-తిక్కన, శ్రీ గడియారం రామకృష్ణశర్మ.
8. తిక్కన భారతం - మలయాళ భారతం, డా॥ ఎన్. భక్తవత్సలరెడ్డి, తిక్కన తిరునాళ్ళ 716వ వర్ధంతి సప్తాహ సంచిక, నెల్లూరు.
9. శ్రీమదాంధ్ర మహాభారతం, తి.తి.దే., తిరుపతి.
10. విక్రమార్జున విజయ, పంప, కన్నడ సాహిత్య పరిషత్తు, బెంగళూరు
11. గదాయుద్ధ, రన్న, కన్నడ సాహిత్య పరిషత్తు, బెంగళూరు.
12. గదుగిన భారత - ఒందు సాహిత్య అధ్యయన, జవరేగౌడ, కర్ణాటక విశ్వవిద్యాలయం, ధారవాడ.
13. మహాభారత కిళిప్పాట్టు, ఎళుత్తచ్చన్.
14. మహాభారతము - సాహిత్య అకాడమి, ఢిల్లీ.
15. ఆంధ్రసాహిత్య చరిత్ర, పింగళి లక్ష్మీకాంతం, హైదరాబాదు
16. తిక్కన, కుమార వ్యాస భారతముల తులనాత్మక పరిశీలన, జగన్నాథాచార్, అనంతపురం.
17. భారత కథా మంజరి - కుమారవ్యాస.

★★★

BHAVAVEENA
VOL. 19, ISSUE. 1, JANUARY - 2022.
ISSN NO. : 2456-4702 - RNI NO. APTEL/2003/12253
భావవీణ
UGC care List Group -1 Journal
under Arts and Humanities Category

# ఆధునిక తెలుగు సాహిత్యం- వ్యవహారిక భాష విశిష్టత

**డా. జి. శ్రీనివాస రావు,** అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ,
ఏ పి జె ఏ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పటాన్ చెరువు, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## 1.ఉపోద్ఘాతం:-

తెలుగు సాహిత్యంలో వ్యవహారిక భాష అంటే రోజువారీ వాడుకలో ఉపయోగించే భాష; సాహిత్యాన్ని పండితుల దాటి సామాన్య ప్రజలకు చేర్చిన భాషా విప్లవం ఇది. గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు వంటి సంస్కర్తల కృషితో ఇది ఆధునిక తెలుగు సాహిత్యానికి పునాది అయింది.

ఆధునిక తెలుగు సాహిత్యంలో భాష ప్రజల జీవనానికి దగ్గరైంది. గ్రాంథిక భాష స్థానంలో వ్యావహారిక భాషకు ప్రాధాన్యం పెరిగి, సామాన్యుల మాటలు, ప్రాంతీయు మాండలికాలు, నూతన పదజాలం సాహిత్యంలోకి ప్రవేశించాయి. సాధారణంగా 1850--1875 తర్వాతి కాలాన్ని ఆధునిక తెలుగు సాహిత్య వికాసానికి ప్రారంభ దశగా పరిగణిస్తారు

2.గ్రాంథిక భాష అనగా గ్రంథరచనకు ఉపయోగించే భాష. ప్రాచీన తెలుగు కావ్యాలు, గ్రంథాలలో ఉపయోగించిన భాషను గ్రాంథిక భాష అంటారు. దీనిని కావ్యభాష, సాహిత్య భాష అని కూడా అంటారు.

## 2.గ్రాంథిక భాష :-

మన ప్రాచీనమైన గ్రాంథికం మన పాలిటి అమృత భాషాదారమని, మనం గ్రాంథికాన్ని మరచితే మన దేశాన్ని మరచినట్టే అని, గ్రాంథికం మన సంస్కృతి ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తుందని గ్రాంథిక భాషాభిమానులు వాదిస్తున్నారు.

## 2.1.గ్రాంథిక భాష -- లక్షణాలు :

సంస్కృత పద ప్రయోగాలు పుష్కలంగా ఉంటాయి.
వ్యాకరణ నియమాలను తప్పనిసరిగా పాటించాలి.
ప్రాచీనత కలిగి ఉంటుంది. భాష గాంభీర్యం కలిగి ఉంటుంది.
స్థిరమైన భాషను కలిగి ఉంటుంది. సంస్కృత భాషా ప్రభావానికి లోనవుతుంది.
వ్యవహారిక, గ్రామ్యపదాలకు చోటు ఉండదు.
అన్ని దేశ్య పదాలు అనలే కనిపించవు. పండిత కవుల ఆదరణ ఉంటుంది.
నిండు, ము లతో కూడిన పద ప్రయోగాలు ఎక్కువగా కనబడతాయి.

**ఉదా:** పుష్పంబు, వనంబు, నామంబు, వృక్షంబు, వృక్షము, కలము, ఫలము మొదలగునవి.
ప్రస్తుతం వాడుకలో లేని అర్థసంపాదనం లేదా అరుదైన పదాలతో కూడిన పదప్రయోగాలు కనబడతాయి.
ఉదా: వాడు, అరుగు

## 3.వ్యవహారిక భాష :-

కావ్యాలు, గ్రంథాలలో వాడే వ్యాకరణబద్ధమైన గ్రాంథిక భాషకు భిన్నంగా, మాటల్లో వాడే భాషే వ్యవహారిక భాష. ఇందులో భావ ప్రకటనకు ప్రాధాన్యం ఉంటుంది; కఠినమైన వ్యాకరణ నియమాలకు అంత ప్రాధాన్యం ఉండదు..

## 3.1.వ్యవహారిక భాష విశిష్టత మరియు ముఖ్య లక్షణాలు:-

### 3.1.1. వ్యావహారిక భాషకు ప్రాధాన్యం

ఆధునిక రచయితలు పాఠకులకు సులభంగా అర్థమయ్యే మాట్లాడే భాషను ఉపయోగించారు. దీనివల్ల సాహిత్యం పండితులకే పరిమితం కాకుండా సామాన్య ప్రజలకు కూడా చేరువైంది.

గురజాడ అప్పారావు రచించిన 'కన్యాశుల్కం' వ్యావహారిక భాషా ప్రయోగానికి ప్రముఖ ఉదాహరణ. పాత్రల స్వభావం, వృత్తి, సామాజిక స్థితి ఆధారంగా వారి మాటలను సహజంగా మలచడం ఈ నాటకంలోని ప్రత్యేకత.

### 3.1.2.సహజత్వం, సరళత

ఆధునిక సాహిత్య భాషలో క్లిష్టమైన సమాసాలు, అరుదైన సంస్కృత పదాల కంటే సులభమైన పదాలు ఎక్కువగా కనిపిస్తాయి. వాక్య నిర్మాణం సహజంగా ఉండటం వల్ల భావం వెంటనే పాఠకుడికి చేరుతుంది.

### 3.1.3. మాండలికాల వినియోగం

తెలంగాణ, రాయలసీమ, కోస్తా ప్రాంతాల మాండలికాలు ఆధునిక కథలు, నవలలు, నాటకాలు, కవిత్వంలో విస్తృతంగా ఉపయోగించబడ్డాయి. మాండలిక భాష పాత్రలకు ప్రాంతీయ గుర్తింపు, జీవం, వాస్తవికతను అందిస్తుంది.

### 3.1.4. సామాజిక వాస్తవికత

ఆధునిక రచయితలు రాజులు, దేవతలు, పురాణ పాత్రలకే పరిమితం కాకుండా రైతులు, కూలీలు, స్త్రీలు, దళితులు, కార్మికులు, మధ్యతరగతి ప్రజలు, అట్టడుగు వర్గాల జీవితాలను చిత్రించారు.

అందువల్ల భాషలో కూడా వారి రోజువారీ మాటలు, సామెతలు, నుడికారాలు, వృత్తిపరమైన పదాలు చోటు చేసుకున్నాయి.

### 3.1.5. నూతన పదజాలం

పాశ్చాత్య విద్య, విజ్ఞానం, పారిశ్రామికీకరణ, రాజకీయ ఉద్యమాలు, ముద్రణా రంగం, పత్రికా సంస్కృతి ప్రభావంతో తెలుగు భాషలోకి అనేక ఆంగ్ల, ఇతర భాషా పదాలు వచ్చాయి. ఆధునిక భావాలను వ్యక్తపరచడానికి కొత్త పదాలను సృష్టించడం, పాత పదాలకు కొత్త అర్థాలను ఇవ్వడం కూడా జరిగింది.

### 3.1.6. భావవ్యక్తీకరణలో స్వేచ్ఛ

ఆధునిక కవిత్వం సంప్రదాయ ఛందస్సు, అలంకార నియమాలకే పరిమితం కాలేదు. వచన కవిత, స్వేచ్ఛా వృత్తం, ప్రతీకలు, సంకేతాలు, అంతర్ముఖ భావాలు విస్తరించాయి. ఆధునిక కవిత్వంలో రూపభేదం భాషా భేదానికి కూడా కారణమైంది.

### 3.1.7. సంభాషణాత్మక శైలి

నాటకాలు, కథలు, నవలలు, వ్యాసాల్లో సంభాషణలకు ప్రముఖ స్థానం లభించింది. పాత్రలు మాట్లాడే భాష ద్వారా వారి వ్యక్తిత్వం, ఆలోచనా విధానం, సామాజిక స్థాయి బయటపడుతుంది.

### 2.1.8. సామెతలు, జాతీయాలు, నుడికారాలు

ప్రజల నిత్యజీవితంలో వాడే సామెతలు, జాతీయాలు, స్థానిక నుడికారాలు ఆధునిక రచనలకు సహజత్వాన్ని, హాస్యాన్ని, భావోద్వేగాన్ని అందించాయి.

### 3.1.9. స్త్రీ, దళిత, ప్రాంతీయ స్వరాలు

ఆధునిక సాహిత్యంలో స్త్రీల అనుభవాలు, దళితుల బాధలు, ప్రాంతీయ అస్తిత్వాలు, సామాజిక అసమానతలు ప్రధాన విషయాలుగా మారాయి. ఈ కొత్త అనుభవాలను వ్యక్తీకరించడానికి భాష కూడా వైవిధ్యాన్ని సంతరించుకుంది.

### 3.1.10. వివిధ సాహిత్య ప్రక్రియల అభివృద్ధి

ఆధునిక యుగంలో నవల, కథ, నాటకం, వ్యాసం, జీవితచరిత్ర, ఆత్మకథ, పత్రికా రచన, వచన కవిత వంటి ప్రక్రియలు అభివృద్ధి చెందాయి. ప్రతి ప్రక్రియకు తగిన ప్రత్యేక భాషా శైలి ఏర్పడింది.

### 4. గ్రాంథిక--వ్యావహారిక భాషల సమన్వయం:-

ఆధునిక తెలుగు సాహిత్యం పూర్తిగా గ్రాంథిక భాషను విడిచిపెట్టలేదు. అవసరమైన సందర్భాల్లో గ్రాంథిక పదజాలాన్ని, సంస్కృత సమాసాలను ఉపయోగిస్తూనే, ప్రజల మాటలలోని సరళతను స్వీకరించింది. అందువల్ల

ఆధునిక సాహిత్య భాష గ్రాంథిక, వ్యావహారిక, మాండలిక భాషల సమన్వయ రూపంగా అభివృద్ధి చెందింది. కవిత్వ భాషను ఒకే రకమైన భాషా లక్షణాలతో పరిమితం చేయలేమని విమర్శకులు భావిస్తున్నారు.

**5.ముగింపు:-**

ఆధునిక తెలుగు సాహిత్య భాష యొక్క ప్రధాన విశిష్టత ప్రజాజీవితానికి దగ్గరగా ఉండటం. వ్యావహారికత, సరళత, సహజత్వం, మాండలిక వైవిధ్యం, సామాజిక చైతన్యం, నూతన పదజాలం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఈ భాషకు ప్రత్యేకతను కల్పించాయి. గురజాడ, కందుకూరి, శ్రీశ్రీ, చలం, విశ్వనాథ సత్యనారాయణ, దాశరథి, సినారె తదితర రచయితల ద్వారా ఆధునిక తెలుగు సాహిత్య భాష మరింత విస్తరించి, సమాజంలోని అనేక వర్గాల స్వరాలను ప్రతిబింబించింది.

**ఆధార గ్రంధాలు:-**

1. వ్యవహారిక భాషా వికాసం.. గిడుగు వెంకట రామమూర్తి
2. కన్యాశుల్కం..... గురజాడ అప్పారావు.
3. జనవాణి.... తాపీ ధర్మారావు
4. ప్రతిభ నవ్య సాహిత్య పరిషత్ పత్రిక... పిడుగు రామ్మూర్తి
5. తెలుగు భాషా చరిత్ర.... భద్రిరాజు కృష్ణమూర్తి
6. ఆంధ్ర భాషా వికాసం. ..గంటి జోగిసోమయాజులు
7. తెలుగు వ్యాకరణం / తెలుగు వాక్యం. చేకూరి రామారావు.
8. తెలుగు వికీపీడియా

* * *

BHAVAVEENA
Vol. 19, Issue. 1, January (2) 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావ వీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# Yoga : Consciousness Inhibition

*- B.Venkateshwarlu*

Yoga is a Science f Consciousness to develop the sixth sense to its fullness and to enjoy a blissful and peaceful life. Yoga is the inhibition of the modifications of the mind. This means that it prevents the contents of the mind from taking different forms. Yoga is the inhibition of the modifications of the mind. This means that it prevents the contents of the mind from taking different forms. One can achieve control, suppression or inhibition of the activities and modifications of the mind by constant practice of yoga and non-attachment.

**Key Words** : Consciousness, Upanishads, Bhagatgita, Patanjali Yoga Sutras.

**Introduction** :

According to the International Health Organization definition of health is absolute physical, mental and social well-being. And it is not just the absence of disease or illness. In the 21st century, when science and technology are in full swing, man is losing his mental health due to extreme stress due to excessive chemicals, even if he is not great. Man is under pressure to control his mind while sending satellites to the planet Mars. While man is looking for a way to control his inner self that is able to control the external world with scientific knowledge.

Addressing the United Nations General Assembly, Indian Prime Minister NarendraModi said, "Yoga is an incredible gift that ancient India has given to the world. Yoga is so useful for the physical, mental and social well-being of the world. The decision was announced by the United Nations on December 11, 2014.The emergence of yoga in this context, what is yoga? Let us try to understand in detail its basic principles, the qualifications required to practice yoga, the research going on around the world, especially the benefits and disadvantages of yoga and the role and responsibility that India has to play in this moment.

**Origin of Yoga :**

Yoga has been a physical, mental and spiritual practice in India for over 6,000 years. The Pashupati (Shiva) mudras of the Indus Valley Civilization prove this point, based on the Upanishads, the Patanjali Yoga Sutras and the Bhavatgita.

What is Yoga?

The word yoga is derived from the Sanskrit root **yuj**. Use is a combination of what is meant by a combination with what is meant by the soul with the Supreme (a combination of body and mind in the secular sense).

**Principles of Yoga :**

Although 6,000 years of historical evidence is available, it is now available to us. PatanjaliMaharshiPatanjali Yoga Sutras codified in 196 Sutras in the 2nd century BC. Divided into four levels, Samadhi, Sadhana, Vibhuti and Kaivalyam, Kaivalyam Siddhi refers to the 8-limbed practice of Ashtanga Yoga for Siddhi.

**Yama** :

Non-violence, truth, asceticism, celibacy and abstinence, which are related to social values.

**Niyama** :

Chastity, happiness, penance, study and devotion to God are related to personal duties.

**Asana** :

(**Yogasanas**: These are to achieve control over the body.

**Pranayama** :

That is to achieve mental control through breathing.

**Pratyaharam** :

Introversion of the mind through sensory restraint.

**Dharana** :

Achieving concentration.

**Dyanam** :

Introspection through endless concentration.

**Samadhi** :

Achieving the highest state of consciousness. (This is what we call mastery)

These eight limbs are like stairs. Samadhi is not possible unless one practices one step starting with Yaman. Although there are many types of yoga (eg: Bhakti Yoga, Karma Yoga, Jnana Yoga) it is called Raja Yoga as the king of yogas. Yoga tools like the ones in the world are somehow dependent on it.

What qualifies for accomplishment?

The first qualification required for the practice of universal yoga is to be born as a human being. This is what we all have. For this, Patanjali said that all people, irrespective of race, caste or gender, can accept it. The question of how and when to do it is best to do it in the evenings on an empty stomach.

(Instruction : Experienced gurus can get the best results if they practice yoga as per their instruction. Anyone can practice everything from reducing minor ailments to naming status.)

Ongoing research around the world

1. Many universities and institutes have been conducting experiments in Papacham for a long time and have come up with many valuable facts.
2. 95-97 percent of muscle movements have been shown to be possible due to sunscreens.
3. Pranayama purifies the nerves and cells in the body and DNA Research by AIMC (All India Medical Council) has shown that dynamism.
4. Research conducted by the Hindu University of Benares has found that practicing yoga dilates blood vessels, thereby reducing blood supply and reducing heart disease.
5. Research conducted by Deva Sanskriti State University in Haridwar states that long-term yoga practice can reduce the symptoms of aging.

**Benefits of Yoga:**

1. Those that cannot jog outside in the face of increasing urban population and can do yogasanas on the veranda of the house or on the terrace to avoid getting polluted.
2. Physical health through yogasanas, peace of mind through pranayama.
3. Reduces stress.
4. Depression promotes self-improvement.
5. Controls high blood pressure.
6. Putting diabetes under control.
7. Reduces heart related diseases.

8. Good medicine for asthma.
9. Diamond in asanas reduces acidity.
10. Sasakasana eliminates liver problems. Tadasanam is useful for relieving back pain.
11. The mind is the leading cause of 75% of diseases in the world. The only way to do this is to control the mind. Pranayama can control the breath, control the breath with the mind, and control the thoughts with the mind.

**Role of India in Yoga :**

India should set up a university to research yoga in the context of its global acceptance and explore its implications and benefits for global prosperity and opportunities for world peace.

**Role of International Day of Yoga :**

The idea of an International Day of Yoga was first proposed by the current Prime Minister of India, NarendraModi, during his speech at the United Nations General Assembly (UNGA), on 27 September 2014. The International Day of Yoga has been celebrated annually on 21 June since 2015.

**He stated :** Yoga is an invaluable gift of India's ancient tradition. It embodies unity of mind and body; thought and action; restraint and fulfillment; harmony between man and nature; a holistic approach to health and well-being. It is not about exercise but to discover the sense of oneness with yourself, the world and the nature. By changing our lifestyle and creating consciousness, it can help in wellbeing. Let us work towards adopting an International Yoga Day.— NarendraModi,UNO General Assembly

**International Day of Yoga - 2015:**

The first International Day of Yoga was observed around the world on 21 June 2015. The Ministry of AYUSH made the necessary arrangements in India. 35,985 people, including NarendraModi and dignitaries from 84 nations, performed 21 asanas (yoga postures) for 35 minutes at Rajpath in New Delhi. The day was observed by millions across the world. NCC cadets entered the Limca Book of Records for the "largest yoga performance simultaneously by a single uniformed youth organisation" by performing at multiple venues.

The event at Rajpath established two Guinness world records awarded to the Ministry of AYUSH, and received by the minister ShripadYessoNaik. They were for the largest yoga class, of 35,985 people,[4] and for the largest number of participating nationalities (84 nations). In San Francisco, 5,000 participants gathered in the Marina Green park to practice yoga

**International Day of Yoga - 2016 :**

The ministry organized an event titled "The National Event of Mass Yoga Demonstration" at Chandigarh, which was to be attended by the Indian Prime Minister.

India's Permanent Mission to the UN organized celebrations at the United Nations on 20 and 21 June 2016. A special event titled "Conversation with Yoga Masters – Yoga for the achievement of the Sustainable Development Goals" was the centerpiece. JaggiVasudev was the main speaker at the event.

**International Day of Yoga – 2017:**

In Lucknow, the Indian prime minister NarendraModi participated in the

event and practiced yoga along with 51,000 participants. Many business leaders in India also took part in the event. In New York, thousands of participants gathered to practice yoga on Times Square. Japan created a Parliamentary League for the promotion of yoga just prior to the event, in April 2017. In China, the largest gathering was 10,000 participants in the city of Wuxi. In Athens, the event took place on 25 June as part of the Greek Open Yoga Day and in Kyiv, the event happened on 18 June and gathered a few hundred participants. In Ireland, participants met in the round room of the City Hall in Dublin. The theme for 2017 was "Yoga for Health".

**International Day of Yoga – 2018**:

The event in Dehradun was held at the Forest Research Institute. PM Modi led an estimated 50,000 volunteers to mark the fourth anniversary of International Yoga Day. The theme for 2018 was "Yoga for Peace". Over 100,000 people gathered at a yoga session in Kota, Rajasthan and performed yoga together, earning the city a Guinness World Record.

**International Day of Yoga – 2019:**

5th International Yoga Day was celebrated zealously in various parts of India.The main event was held in Ranchi and the Prime Minister of India, Mr.NarendraModi led a crowd of over 40,000 people, who attended this event there. The theme of this year's event was "Yoga for Heart". At this event, the prime minister addressed the people of India, stressing upon the importance of Yoga for the overall health of body, mind, society, and even our climate, saying "Let our motto be - Yoga for peace, harmony, and progress". He also said that the government would be working to make Yoga a pillar of the 'preventive healthcare and wellness' system.Around 1000 participants, after a month long practice, gathered at Laxmi Vilas Palace of Vadodara, on 20 June 2019, to perform 108 sun salutations which began at 4:30 a.m. till 6:10 a.m. non-stop to celebrate the 5th International Yoga Day.

**International Day of Yoga – 2020:**

The theme for the 2020 day is "Yoga at Home and Yoga with Family".The Ministry of AYUSH has launched the International Yoga Day (IDY) 2020 Theme-based campaign to make people do Yoga at home on 21st June amid the COVID-19 pandemic. The 'Yoga at Home, Yoga with Family' campaign has been launched in line with this year's theme of the Yoga Day, considering the lockdown guidelines, social distancing measures and restrictions imposed worldwide on movement of people.

The International Yoga Day 2020 will be aimed at highlighting the stress-relieving and health-building aspects of Yoga. This year, the International Yoga Day comes when the world is dealing with a health emergency, novel Corona virus.

**International Day of Yoga – 2021:**

The theme for the 2021 day is "Yoga for well-being". Because of the COVID-19 pandemic, the Indian mission to the United Nations organized an online celebration on UN WebTV in place of face-to-face yoga events

**Conclusion :**

Although many countries in the world today practice yoga, they only understand that yoga means asanas. These only work for physical health. However, it may take some time for them to practice pranayama and meditation, which

are essential for mental health. The true meaning and significance of yoga should be revealed to the world by the youth who have attained the age-old spirituality of India at this moment. Only then will yoga be able to prove itself to India as a work in progress for the world.

**Reference :**

1. Upanishads
2. Bhagavad-Gita
3. Pantanjali Yoga Sutralu
4. Yojana Books
5. Art of Living Founder Sri Ravi Shankar Speeches
6. The Founder of Isha : JagadguruJaggiVasudev Speeches

★★★

# Femistic Device of Subversion for Female Gender Representation in Divakaruni's The Palace of Illusions

***- K.Thamaraiselvi***
Research Scholar Department of English
Government Arts College (Men), Krishnagiri,
Tamilnadu, India.

***- Dr. K. Mangayarkarasi***
Assistant Professor, Department of English
Govt Arts & Science College for women Bargur,
Tamilnadu, India

In the current age Women's composing is an instrument of explanation and it has obviously gained energy a hotspot for one's sentiments and needs. Far from being obliging and slight, we presently believe females in the current age to be doubters. *The Palace of Illusions* is Chitra Banerjee Divakaruni's artful culmination examines how the male driven set - up of the general public has managed even in the epic Mahabharata. She shows the way that for many years from one side of the planet to the other women have been constrained to be in the limited position and the occasions of Mahabharata are portrayed by Panchali , thus her voice acquires comprehensive significance. *The Palace of Illusions* by Chitra Banerjee Divakaruni is a reasonable retelling of the Mahabharata folklore in an exemplification of women's activist perspective.

**Keyword :** Emancipation, Empowerment, Amalgamation, Martial and Extra-marital.

**Introduction :**

American writer Chitra Banerjee Divakaruni recently wrote *The Palace of Illusions* in 2008. It is a new story redesigning India's legendary Mahabharat. It considers being a movement. In the past, men in the world treated women as slaves and sick people. They are not allowed to rebel for their rights. Indian women are of three groups: women who follow tradition as a virtue, ii women who understand something good but still cannot escape.iii. Independent women. This article examines in depth the true causes of Draupadi's suffering. What did Draupadi do wrong? Why does Draupadi suffer? How do men dominate Draupadi in the world? Women are now in the right way to eliminate their myths. They began to claim their independence through physical means.

However, they cannot easily live a perfect life. They carry it in their lives. Their traditional fate is marriage, which still means almost surrendering to men. Masculinity comes from protection and therefore based on economic and social foundations. (Beauvoir) The role of a woman is significant in the family. She is a marvellous housewife and supports her husband and children. Her courage is her natural support. It has the power/capacity to link and bridge history.

The wife of these men is the legendary Panchaali-Draupadi, who has broken the relationship. Such a woman is Panchaali-Draupadi in the Mahabharata. There is little control over the voice in the epic. They must continue to serve men as fathers, brothers, and sons. That is the reason why Divakaruni puts women first in his books. She tells Panchaali her joys, doubts, struggles, successes, worries, and a unique way of seeing them in it.

**Eulogises the Charcharacter of Draupadi Epic Work :**

Everyone knows the Mahabharata story. The challenge between the Kauravas and the Pandavas in dice games, the Pandava alliance in the game, the Draupadi curse, and the quarrels between Kauravas and Pandavas are the significant part of this Panchaali mythology. As the great tragedy, it involves an element of surprise in its course of action. In *The Palace of illusions* also Panchaali's marriage comes as great anxiety with astonishment to the readers. Eventually, Arjuna won her in the guise of a Brahmin warrior, and she followed him to the forest only to get tied up in wedlock to the rest of the Pandava brothers. Without her consent, Kunti declares her as the wife of all the five brothers. Initially, Panchaali could not receive or interpret the words of Kunti but, she wanted to oppose the decision, as she felt like the wife of only Arjuna, but of no use. I looked at her my brain attempted to accept what she said. When she said that they all have to marry me, was she joking? No, that was clear from her face. Five husbands, I wanted to share? Are you crazy? I was going to tell you that I am married to Arjun already! But the prophecy of Vyasa came back on me and robbed me of my protests. (108)

The idea of modern people is to unite people in society by fighting for brotherhood and friendship. The war of attrition has been a recurring theme in many literary works. Shakespeare's Hamlet Acts 3 provides the necessary comments for myths and modern wars between nations. He claims that His Majesty is not dying but attracts everything around him, like a bay. You will never fight alone among rulers (Shakespeare, 135).

**Fusion Myth and History :**

Thus, the Mahabharata battle was between the Pandavas and Kauravas. It determined the future of the dynasty. The woman became a widow along with the children who lost their father. Hastinapur and its surroundings have become a desert for the dead and the poor. Vyasa comments on how women mourned the death of the Kinsman family on Mahabharata Street on Parva Street.

**Uncoverntional Polyandrous Marriage of Draupadi :**

Draupadi is the only way to end the terrible monotony. She realizes that her birth is as prominent as her brothers. That interest in her later becomes a desire to be the historian and controller of her destiny. She wants to be an acting agency because she wishes to redefine her role in life. As the poetic woman, she says that her life is a reaction to whips crack (1999:238). And who chose to support men as the highest goal of women. I'd bet, a man! I'm mine. With my life, I plan to do other things (26). This statement reveals the intentions of Draupadi to write down her destiny and not to be cramped to different dismal constructions. She decides how to proceed but forces others to face the consequences of her actions as an active agent.

In the novel Divakaruni, Draupadi appears to take the reins happily after Draupadi has accepted her birth story of being full of your own. She gives an illustration of her birth: Even before we'd done cheering, she'd even have the opportunity for your dad to welcome your brother. You look so silent and dark as he is.

Feel starvation by the smoke to take your hand and send most of it next to Sally. And Panchaali's portrait in Divakaruni is not the same as that of the Greek hero Aristotle. She comes from a royal family and is sturdy and independent. Those were the two negative flaws in the characters. It is difficult for readers to equate male and female characters. Forever with the reader, even if they finish reading the book. As attitudes move and affect their mind, Vyasa states in his prophecy about Panchaali:

"But your nature will speed up its process in your case.

What are you saying?

Your pride. Temperament, revenge." (40)

Destiny moves her forward in life, and she gets ready for the Swayamvara. Though her heart longs to marry Karna, the great warrior, it is again the fate that decides her life. Draupadi inquiries about the caste of Karna make him withdraw from the contest. Panchaali's conscience pricks for doing so in the court throughout her life but, she could not act otherwise to prevent destiny. Her judgement of Karna, and leaving his hand, remained an unwise decision on her part, as it throws her into further troubles: If I'd been wiser, I might have been able to call forth that love and, in that way, deflected the danger of the moment- a moment that would turn out to be far more significant than I imagined. But I was young and afraid, and my ill-chosen words (words I would regret all my life) quenched that light forever.

**Selfless and Pure Friendship of Krishna and Draupadi :**

